# SCP Reader

TELUGU

DWIGHT SMITH

## విషయ సూచిక

అధ్యాయము -1 ( పేజి 1 )

"నీవు నీ దేశ చరిత్రను లిఖిస్తున్నావు"

అధ్యాయము - 2 ( పేజి 5 )

"దేవుడు మనలను ఏమి చేయుమని చెప్పాడు?"

అధ్యాయము - 3 ( పేజి 10 )

"సంఘము ఎందుకు వున్నది?"

అధ్యాయము - 4 ( పేజి 17 )

"దేవుడు సంఘమునకు నాయకత్వాన్ని ఎందుకు ఇచ్చాడు?"

అధ్యాయము - 5 ( పేజి 32 )

"సంఘము దాని విజయాన్ని ఎలా నిర్వచించాలి?"

అధ్యాయము - 6 ( పేజి 43 )

"నీ ప్రాంతంలోని ప్రతి పురుషునికి, స్త్రీకి, పిల్లవానికి సువార్తను అందించాలి"

అధ్యాయము - 7 ( పేజి 53 )

"నూతన విశ్వాసులను విశ్వాస జీవితంలోనికి మరియు సంఘం కలిగియున్న సేవా ఉద్దేశ్యంలోనికి నడిపించుట"

అధ్యాయము - 8 ( పేజి 74 )

"నూతన సంఘములను స్థాపించుట"

అధ్యాయము - 9 ( పేజి 83 )

"ఇతర సంఘములను దీవించుట"

అధ్యాయము - 10 ( పేజి 85 )

"లోకములోనికి మిషనరీలను పంపుట"

అధ్యాయము - 11 ( పేజి 90 )

"ఈ రోజే అవకాశమున్న రోజు"

# అధ్యాయము – 1

## నీవు నీ దేశ చరిత్రను లిఖిస్తున్నావు

ప్రతి తరము వారు " దేవుడు చేసిన కార్యములను చూడుడి" అని ఇతరులకు చెప్పే విషయములలో వారి వంతు పనిని వారు నిర్వర్తించారు. ఆయన ప్రజలు అనుభవించి, ఆయన సువార్తను ఇతరులకు వివరించుటకు చిన్న, పెద్ద అద్భుతములు చేసే దేవుడాయన. కాని ప్రజలందరికి సువార్తను అందించే ఆయన ఆజ్ఞ విషయంలో ఇంతకు ముందెవ్వరునూ మన వలె చేయలేదు. ఉజ్జీవాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడానికి ప్రొటెస్టంట్ సేవా సంస్థల్లో ఒక నూతన ఒరవడి ఏర్పడింది. 18వ శతాబ్దపు మధ్యకాలం నుండి 19వ శతాబ్దం వరకు యూరోపియన్లు ప్రత్యేకించి బ్రిటిష్ వారు ఆ ఉధ్యమాన్ని నెలకొల్పారు. 1800 సంవత్సరపు చివరి కాలంలో నుండి 1900సంవత్సరం వరకు అమెరికన్ మిషన్ ద్వారా ఈ ఉధ్యమం కొనసాగింది. ఇంతకు ముందెన్నడు సంఘము చూడని విధంగా ఎక్కువ సంఖ్యలో మిషనరీలను పంపే విషయంలో WWII ఎంతో ప్రోత్సాహాన్నిచ్చింది.

20వ శతాబ్దపు ముగింపు కాలానికి ఆత్మ దేవుడు ఒక ప్రత్యేక విధానాన్ని ప్రవేశపెట్టాడు. పాశ్చాత్య దేశాలకు చెందని అనేక మంది మిషనరీలు అనేక దేశాల నుండి ప్రపంచ వ్యాప్తంగ సువార్త ప్రకటనకు వెళ్ళారు. యేసు క్రీస్తు సంఘము పాశ్చాత్య దేశమల యొక్క మూలముల నుండి ప్రపంచ నలుమూలలకు వ్యాపించడమనేది వాస్తవము యొక్క ప్రతిరూపమయి ఉన్నది. ప్రపంచ వ్యాప్తంగా లక్షలకొలది క్రైస్తవులు 1900సంవత్సరంలో చూడని ఉజ్జీవాన్ని నెలకొల్పారు. సంఘము శక్తితోను, శాశ్వతముగాను ప్రపంచమంతా స్థాపించబడినది. యేసు సంఘము ప్రతి తెగలోను, ప్రతి దేశములోను, ప్రతి ప్రాంతములోను ఉండెను.

నూతన ఆశీర్వాదములు కలిగిన సంఘములలోనికి ఉక్రెయిన్ సంఘము చేరెను. గత కొన్ని దశాబ్దాలుగా సువార్త శక్తి, దాని పరిపూర్ణత ఉక్రెయిన్ లోని సంఘము ద్వారా ప్రత్యక్షమగుచుండెను. 1990లో నున్న 1000 సంఘములు 13000 సంఘములుగా పెరిగాయి. 1989లో 10000 కొలదిగా ఉన్న యేసు అనుచరులు 1000000 మంది క్రైస్తవ విశ్వాసులుగా పెరిగారు. మరియు వందల సంఖ్యలో ఉన్న మిషనరీలు వేల సంఖ్యలో ప్రపంచమంతటా పంపబడ్డారు. 21 వ శతాబ్దపు ప్రారంభములో అనేక సంఘములలోని వారు కూడుకొని రెండు ప్రశ్నలు వేసుకున్నారు.
**ఒకటి**, ఉక్రెయిన్ కోసం దేవుడు ఏమిచేయాలనుకుంటున్నాడో?
**రెండవది**, దేవుడు ఈ దేశం కొరకు తాను చేయాలనుకున్నది చేస్తున్నప్పుడు అది ఎలా ఉంటుంది?

ఉక్రెయిన్ లో ఉన్న ప్రతి పురుషుడు, స్త్రీ, పిల్లవాడు దేవునితో సంబంధాన్ని కలిగి ఉండే అవకాశాన్ని మరల, మరల పొందుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడని ఒక నిర్ధారణకు వచ్చారు. వారు రెండు విషయాలలోను దేవుని యందు విశ్వాసముంచారు.
**మొదటిది**: ఉక్రెయిన్ లో 28000 సంఘాలు స్థాపించబడుట చూడాలని, లేదా ప్రతి పట్టణంలో, ప్రతి గ్రామంలో ఒక్క సంఘమైన ఉండాలని.
**రెండవది**: ప్రపంచ సువార్తీకరణలో 10000 మంది మిషనరీలను పంపుట చేత వారి వంతు కృషి ఉండాలని.

ఈ దర్శనము క్రీస్తు శరీరమునకు కొత్తదేమీ కాదు. భూమి మీద నా జీవితకాలంలో ఆయా సమయాలలో పలుచోట్ల దీనిని చూశాను. గత 30సం.లుగా ఫిలిప్పియన్స్, ఇండియాలలోని సంఘములు కలిగి యున్న దర్శనమిది. 1974లోని ఫిలిప్పియన్స్ సంఘము వారికి వారి దేశము నలుమూలల సువార్త వారి జీవిత కాలములోనే వెళ్ళవలెనని

దేవుడు ఆశించుచున్నాడని వారికి తెలుసు. ఆ సమయానికి దేశములో 4000 కంటే తక్కువ సంఘాలే ఉండేవి. వారి సంఘము కొరకు వారు చేయబోయేది ముందుగా చూసిన దానిని బట్టి 2000 సం. నాటికి దేశములో 5000 సంఘాలు ఏర్పడతాయని ముందే గ్రహించారు. 2000 సం.నాటికి 50000 సంఘాలు ఏర్పడాలని దర్శనము కలిగినవారై విశ్వాసముతో కొన్ని దశాబ్దాలు కష్టపడి పనిచేశారు. దేవుడు స్తుతింపబడును గాక. ఆయన తన శక్తి చేత వారిని వాడుకొని 2000సం. నాటికల్లా 50000 సంఘాలు స్థాపించాడు.

1980 మధ్య కాలానికి ఇండియాలో 150,000 సంఘములకంటే ఎక్కువ లేవు, కాని ఆ దినములలో ఇండియాలోని సంఘనాయకులు కూడుకుని రెండు సంవత్సరముల క్రితం ఉక్రెయిన్ సంఘ నాయకులు వేసుకొనిన ఆ రెండు ప్రశ్నలనే వేసుకొన్నారు. ఇండియాలో ఉన్న సంఘములకు సమాధానం స్పష్టమైంది. దేశాన్ని యేసు వైపు త్రిప్పుటకు 1000,000 సంఘాలను స్థాపించవలసిఉన్నది. గత 20 సంవత్సరములలో 400,000 నూతన సంఘాలు స్థాపించబడ్డాయి. 150,000 సువార్తికులు ఉద్భవించారు. 25,000 విశ్వాసులతో కూడిన ఒక సంఘము 150మిలియన్ల మందిగా మారారు. దేశస్థులు శిష్యులుగా మారడం వారు చూశారు.

**ఈ సంఘములు మనకు బోధించే విధులేమిటి? నాలుగు విధాలున్నాయి**.

**ఒకటి**, దేవుడు తన పనిని జరిగించేటప్పుడు వేరే ప్రాంతపు వారిని వాడుకొనుట ద్వారా జరిగిస్తాడు. ఇది మనకు వేరే సంస్కృతులకు మిషనరీలు వెళ్ళుటను బట్టి అర్థమవుతుంది. కాని స్థానికంగా వున్న సంఘము ద్వారానే అన్నివిధాలుగా సువార్త జరుగుట ప్రాముఖ్యము. ప్రతి గ్రామములో, ప్రతి పట్టణంలో యేసు క్రీస్తును నమ్మి సిలువను బట్టి మార్పునొంది అందరు చూచి గ్రహించునట్లుగా ఆయన మార్గములలో జీవించే సాధారణ ప్రజలు కావాలి. ప్రతి సందర్భము లోను, ప్రతి విధిలోనూ, విరామ కార్యకలాపాలలోనూ యేసుక్రీస్తు అనుచరులైన వారిద్వారా ఆయన పునరుత్థాన శక్తిని గురించి సాక్ష్యము చెప్పబడాలి. ఈ విశ్వాసులందరునూ కృపా సువార్తను, యేసుక్రీస్తు పునరుత్థాన కధనాలను చెబుతారు (ఎఫెసీ 3:10,11). ఈ విధంగానే దేవుని కుమారునిద్వారా అనుగ్రహింపబడిన సమాధాన సందేశము ప్రతి మానవ సంబందము లోను చూచి, తాకి, వినిరి. మన పరలోకపు తండ్రికి, ఖాళీ అయిన సమాధి పట్ల మనలో పెరుగుతున్న విధేయత ద్వారా సువార్తను ప్రకటించువారమైయున్నాము.

**రెండవది**, దేవుడు తన పనిని జరిగించేటప్పుడు సంఘములోని గొప్ప ఐక్యత ద్వారా పనిచేస్తాడు. ప్రతి దేశములోను సంఘ క్రమాలను వేరుపరిచే సిద్ధాంతాలు ఎన్నోకలవు. కాని కొన్ని దేశములలోని సంఘాలు వారిని ఏకముగా ఉంచే నిత్యత్వమును గూర్చిన లోతైన అర్థాన్ని గ్రహించారు గనుక అవి ఏకముగా ఉండి యేసు క్రీస్తు సువార్త ప్రకటించుటను బట్టి సంఘమంతటిని శిష్యులనుగా చేశాయి. యధావిధిగానే ఆ సంఘ క్రమ భేదాలు కొనసాగుతున్నాయి. కాని ఐక్యత అనేది దేవుని ఆదేశం నేరవేరునట్లు ఏమీ చేయాలో ఎవరు అర్థం చేసుకుంటారో వారు దాని పట్ల శ్రద్ధ వహిస్తారు. ఇది ఉక్రెయిన్లోనూ మినహాయింపు కాదు. ఉక్రెయిన్లో 10,00,000మంది ప్రొటెస్టంట్ విశ్వాసులు ఉండుంటే ఇంకనూ 4,70,00,000 మంది ఉక్రెయిన్లు పరలోకపు తండ్రి అనుగ్రహించే సమాధానాన్ని పూర్తిగా గ్రహించి అంగీకరించవలసి ఉన్నది. వాస్తవికతతో పోల్చుకుంటే ఈ తేడాలు బలహీనంగానే ఉన్నాయి.

**మూడవది**, దేవుడు తన పనిని జరిగించేటప్పుడు ఇప్పటికే ఉన్న సంఘాలను వృద్ధి చేయుటవలన మాత్రమే గాక నూతన సంఘాలను పెంచుట చేత పనిచేస్తాడు. అపొస్తలుల కార్యములలో నుండి ఈ పాఠాన్నే మనం నేర్చుకున్నాం. అపొస్తలుల కార్యములలో సంఘ స్థాపన గురించిఎక్కువగా బోధించబడనూ లేదు, వివరించబడనూ లేదు. కాని అది అర్థమవుతుంది. కాని సువార్త అపోస్తులుల ద్వారా, సంఘములో సాధారణమైన మనుష్యులలో నుండిన ఆసక్తి ద్వారా రోమా సామ్రాజ్యమునకు వెళ్ళినప్పుడు ప్రజలు సువార్తకు స్పందించారు. వారు స్పందించినప్పుడు సంఘమై ఒక సమాజముగా ఏర్పడుటకు అడుగులు వేశారు.

ఫిలిప్పియన్స్, ఇండియా వారి నుండి నేర్చుకొనిన పాఠమును బట్టి ప్రజలు సువార్తకు స్పందించునట్లు సువార్త వారి గ్రామములకు వెళ్ళవలసివున్నది. అలా చేరునట్లు ఎన్నో మార్గాలున్నవి. కాని ఆ గ్రామమునకు లేదా పట్టణమునకు దూరముగా ఉండిన వారే ఎక్కువ ప్రభావం చూపుతున్నారు. వాస్తవానికి వారి స్వంత గ్రామము లేదా పట్టణములో నుండే సువార్త అందించబడడం ప్రభావవంతముగా ఉంటుంది. ఈ విధంగా సువార్త కేవలం వినబడుటయే కాదు కాని కనబడుతుంది కూడా. ఈ విధంగా సువార్త వారి స్వంత భాషలో వినిపింపబడి సొంత సంస్కృతిలో వారికి అర్ధమవుతుంది. అలాగుననే ఫిలిప్పియన్స్, ఇండియాలలో జరిగింది. ఈ దేశంలోని ప్రతి పురుషుడు, స్త్రీ, ప్రతి పిల్లవాడు వారి మధ్యలో నున్న సంఘములను చేరుకోగలరు. వాస్తవానికి దీని వలన కొన్నిసంఘములు అభివృద్ధి చెందుతాయి. అలాగున విస్తరించిన సంఘాలు దేవుని సువార్త అనేక ప్రాంతాలలో స్థాపించబడునట్లు ఆత్మదేవుని చేతిలో ఆయుధం కాగలవు.

**నాలుగవది**, దేవుడు తన పనిని జరిగించేటప్పుడు ప్రజలు వారి ప్రాంతం గురించి ప్రార్ధించుటకు ఆసక్తి చూపునట్లు చేయుట చేత పని చేస్తాడు. ఇది ఆశీర్వాదములతో కూడిన ఒక మర్మము. ఒక నిర్దిష్ట ప్రాంతములోని నిర్దిష్ట ప్రజల నిమిత్తము నేను ప్రార్ధించాలని తీర్మానించుకొన్నప్పుడు దాని నిమిత్తమై దేవుడు చేయాలనుకునే కార్యము విషయములో పాలిభాగస్థులగునట్లు ఇంతకముందెన్నడు లేని విధంగా నా హృదయం సంతోషిస్తుంది. సువార్త విషయంలో నేను బలవంతం చేయబడి నా హృదయమందు ఆనందించకపోతే నేనే మాత్రమును ప్రార్ధించలేను. కాని దాని కంటే గొప్పదేదో సంభవించింది. ఆ ప్రాంతములో ఉన్న ప్రజల నిమిత్తమై సువార్తకు నేను పాలిభాగస్థుడనైనప్పుడు ఆ సువార్తకు స్పందించు విషయంలో ఆ ప్రజలు ఎక్కువ బాధ్యులై ఉన్నారు. మనకు ఆ మర్మము చెప్పబడినది. నా ప్రార్ధనలకు సమాధాన మిచ్చేది దేవుడేనా? లేక ఇంతకు ముందెన్నడు వినని విధంగా సువార్తలోని అనేక విషయాలను నా ద్వారా కనుగొని వారి కళ్ళ ముందున్న సువార్త ఆశీర్వాదమును స్వతంత్రించుకొను ప్రజల ఘనతయా? ఇది మనకు గొప్ప మర్మమై మిగిలినది. నా ప్రార్ధనలకు సమాధానముగా దేవుడే పనిచేయుచున్నాడు అనునది మర్మము యొక్క గొప్పతనమై యున్నది. ఆత్మ దేవుని చేత నడిపింపబడుతూ దేశము నిమిత్తమైన దేవుని ప్రణాళిక మీద నేరుగా దృష్టి నిలిపి చేసే ప్రార్ధనా ఉద్యమము ఒక శక్తివంతమైన సాధనము. ఈ విదమైన ప్రార్ధనలు దగ్గరలో వున్న సంఘములలో ఇప్పటికే ప్రారంభించబడి ప్రతి గ్రామంలోనూ, పొరుగు ప్రాంతములోను చొచ్చుకొనిపోవుటకు ప్రారంభించెను. ప్రాంతముల కొరకు ప్రార్ధించుట కంటే కూడ ప్రజలు మరియు కుటుంబముల కొరకు ప్రార్ధించి శ్రద్ధ వహించుట మంచిది. ఈ విదమైన ప్రార్ధన దేశములో అన్ని సంఘములను గొప్ప ఐక్యత వైపు నడిపిస్తున్నది. ఎందుకంటే, యేసు క్రీస్తు ద్వారా తండ్రి దేవునితో మరల సమాధాన పరచ బడుటకు పిలువబడవలసిన వారితో పోల్చితే మా మధ్య లోని విబేధములు తెలిపోతాయని ఇది పదే పదే గుర్తు చేస్తుంది.

ఈ రోజు ప్రస్తుతం మనమున్న లోకంలో దేవుని మహోన్నత కార్యం ద్వారా ఒక మహత్తరమైన అవకాశం అనుగ్రహించబడింది. చారిత్రాత్మక డినామినేషన్లు మరియు నూతనముగా నిర్మించబడుతున్న డినామినేషన్ల మధ్య సహకారము దేశమును సంపాదించుటలో ఆత్మ దేవుని చేతిలో ఒక గొప్ప ఆయుధం కాగలదు. ఈ విధమైన ఐక్యతకు కావలసినది చాలా సులువైనది.

**మొదటిది**, మన జీవిత కాలములోనే దేశమును సంపూర్ణముగా శిష్యులుగా చేసే విషయంలో అందరూ కూడి దేవుని యందు విశ్వాసముంచుటకు సిద్ధమైన సంఘ ఉద్యమంగా మారాలి. చరిత్ర రెండు చాలా ప్రాముఖ్యమైన వాస్తవికతలను తెలుపుతుంది. మొదటిది మనము ఊహించిన దాని కంటే సంఘము ఎల్లప్పుడునూ పెద్దది. నేను, నా వలె అనేకులును అనుకొనిన దాని కంటే సంఘము ఎల్లప్పుడునూ పెద్దది. మనము ఎల్లప్పుడునూ జ్ఞాపకముంచుకోవలసినది లేఖనము ప్రేరేపితమైనది గాని వేదాంతము కాదు. ఏదయితే దేవుడు చెప్పుతాడో అది ఏ మాత్రము లోపము లేకుండా ఉంటుంది. దేవుని గురించి మానవుడు చెప్పునప్పుడెల్ల ఏదో ఒక లోపము ఉంటుంది.

**రెండవది**, మనము కలసి ప్రార్థించుకొనే మనస్సు కలిగి ఉండాలి. ఇలాంటి ఉద్యమం మన గురించి మనం ప్రార్థించుకోవడానికి అనుమతించట్లేదు గాని దేశములో ఏమి చేయాలని దేవుడు కోరుకుంటున్నాడని మనకు తెలుసో దాని కొరకు ప్రార్థించమని అడుగుతుంది. మన సంఘములను దీవించమని ప్రార్థించినప్పుడు పొరుగు సంఘాలను, డినామినేషన్లను దీవించమని మనం ప్రార్థించుట లేదని దాని అర్థం కాదు. దేవుని హృదయముతో కలసి ఫై వాటన్నిటి కొరకు ప్రార్థిస్తున్నామని దాని అర్థము. ప్రతి పురుషుడు, స్త్రీ, పిల్లవాడు దేవునితో సంబంధాన్ని కలిగి ఉండే అద్భుతమైన అవకాశాలు కలిగి ఉండునట్లు ప్రార్థించాలని దేవుడు కోరుకుంటున్నాడు.

మన మందరం కలసి ఏవిషయాలు ప్రార్థించాలో దానికి అనేక మార్గాలున్నాయి. అతి ప్రాముఖ్యమైన విషయమేమిటంటే మనము నివసించే ప్రాంతంలో ఉన్న సంఘములో నాయకులు మరియు సభ్యులు కూడుకుని కలిసి ప్రార్థించ గలుగుటకు వారంలో లేక నెలలో ఒక దినాన్ని, ప్రదేశాన్ని నిర్ణయించుకోవాలి. ఇంకనూ అనేక మంది నాయకులు విశ్వాసులు కూడుకుని కేవలం దేశం కోసం, గ్రామాల కోసం, పట్టణాల కోసం, పొరుగుప్రాంతాల కోసం ప్రార్థించడానికై కూడుకోదగిన ప్రదేశాలను ప్రత్యేక సందర్భాలను కనుగొనాలి. తుదకు డినామినేషన్ నాయకులుకూడా వారితో ఇతర డినామినేషన్ నాయకులు కలసినప్పుడు ఆ ప్రాంతము నిమిత్తము, ఇంకనూ సువార్త వినవలసిన వారి నిమిత్తం ప్రార్థించాలి.

**మూడవది**, మనమందరము కలసి ఒకే గురిని కలిగి ఉండాలి. మన మందరము కలసి దేవుడు మనందరి నుండి ఆశించేది ఇదేనని నిర్ధారించుకుని ఉద్యమం చేపట్టాలి, ప్రతి స్త్రీ, పురుషుడు, పిల్లవాడు సువార్తను విని అనుభవించి చూచి దానికి స్పందించే అవకాశం కలిగివుండునట్లు చాలిన సంఘాలు ఉండవలెనని, దృశ్య సంబంధమైన కూడికలు లేక ఇతర కార్యకలాపాలు చేపట్టబడునట్లు మనము మా క్రమానుసారమైన సంఘాలను స్థాపిస్తున్నప్పటికిని దేవుడు ఆనందిస్తున్నాడని గ్రహించిన వారమై వాటికి అందరునూ హాజరుకావాలి. ఆయన సంతోషించునట్లు మన విధేయత కొనసాగింపబడుతూ, నశించుపోవుచున్న దేశంలో చొచ్చుకొని పోవుటను మనము నూతనముగా కనుగొనాలి.

**చివరికి**, మన జీవిత కాలములోనే సువార్తను సంపూర్ణంగా అందించుటకు వాడబడువారిలో ఒకర మగుటకు మన ప్రయత్నాలను రెట్టింపుచేసుకోగలము. అనేక సంఘాలను స్థాపించునట్లు అనేక సంఘములకు మనం బోధించగలము. నూతన సంఘములను స్థాపించుటయే వారి మొదటి ధ్యేయముగా ఉండే నాయకులకు మనము శిక్షణ ఇవ్వవచ్చు. మనము సువార్తను ప్రకటించడానికి మన ఆలోచనకు పదును పెట్టగలము. మన ప్రసంగాలు, మన కార్యక్రమాలు, సమాచారాలు ఈ పని మీదే దృష్టిసారిస్తాయి. ఉక్రెయిన్, తదితర ప్రాంతాలను జయించుటకు ఈ దినము మనకు మంచి అవకాశము. అవకాశపు ద్వారము ఎల్లప్పుడునూ తెరిచేఉండదు. తదుపరి సంవత్సరములో ఈ పనిని జరిగించునట్లు దేవుడు ఐక్యతను, సమర్పణను మనలో కలిగించునట్లు ప్రార్థనచేద్దాం. ఇప్పుడున్న దాని కంటే ఇది గొప్ప సత్యం. నీవు నీ దేశపు చరిత్రను లిఖిస్తున్నావు!

# అధ్యాయము – 2

## దేవుడు మనలను ఏమి చేయుమని చెప్పాడు?

సర్వలోకం నిమిత్తమైన దేవుని ప్రేమను పరిశుద్ధ గ్రంథం స్పష్టంగాను, నిశితంగాను వివరిస్తుంది. ఆయన తన అద్వితీయకుమారిని పంపిన తన ప్రేమ గొప్పది. ఆ కుమారుని బలియాగము ద్వారా ప్రతి వ్యక్తి దేవునితో సమాధానపడి పరలోకపు తండ్రితో ప్రేమ పూరిత అన్యోన్య సంబంధాన్ని తిరిగి పొందుకోగలడు. ఆయనతో సమాధానపడిన వారి జీవితాల ద్వారాను, ఆయన ప్రేమను భూమి మీద ప్రతి పురుషునికి, స్త్రీకి పిల్లవానికి కనబర్చుకోవటం ద్వారా తన కృపను ప్రత్యక్షపరచడము దేవుని ఉద్దేశ్యము.

దేవునితో సమాధానపడిన వారు సమిష్టిగా యేసు క్రీస్తు సంఘమని పిలువబడతారు. దేవుని ప్రజలు ప్రపంచ నలుమూలలా నున్న కోట్లాది స్థానిక సంఘాలలో దేవునితో సమాధానపడిన ఇతర విశ్వాసులతో కలసి కూడుకుంటారు. ఈ స్థానిక సంఘాలు వాటి పరిసర ప్రాంతాలలోను దేవుని ప్రేమా సువార్తను తీసుకుని వెళ్ళే ప్రాథమిక వాహకాలై యున్నవి. స్థానిక సంఘాలు వాటి కోసం మాత్రమే వున్నవి కావు. ప్రతి సంఘము దేవునికి చెందినదై దాని పరిసర ప్రాంతాన్ని కృపా సువార్తతో పూర్తిగా నింపే ఉద్దేశ్యంతో నున్నది.

ఈ పుస్తకం ఇప్పటికే ఉన్న సంఘాలు, నూతన సంఘాలు రెండింటిని వాటిపట్ల దేవుని ఉద్దేశం ఏమై ఉందో తెలియచేసి గ్రహింపచేసి వాటి విషయంలో వాటిని బలపరచే ఉద్దేశ్యంతో వ్రాయబడింది. ప్రతి పాత, క్రొత్త సంఘాలలో ఈ క్రింది విషయాలు ఉన్నప్పుడే దేవుని ఉద్దేశం నెరవేరుతుంది.

1. దాని నాయకులు దేవుడు వారి కనుగ్రహించిన వనరులను వినియోగించుకొనుటకు, దేవుని ప్రజలను సువార్త విషయంలో బలపరచుటకు తీర్మానించుకోవాలి.

2. దేవుని ప్రజలు తండ్రి దేవునితో అన్యోన్యసంబంధాన్ని కలిగి ఉండుటకు, వారు పొందుకొనిన కృపానుసారముగా అనుదిన జీవితంలో జీవించుటకు, దేవుడు వారి కనుగ్రహించిన వరములను వినియోగించుటకు పురికొల్పబడాలి.

3. సంఘమునకు దగ్గరగా నున్న ప్రతి పురుషుడు, స్త్రీ, పిల్లవాడు అంగీకార యోగ్యంగా సువార్తను మరలా, మరలా వినాలి.

సంఘ పరిసర ప్రాంతంలో నున్న ప్రతి పురుషుడు, స్త్రీ, పిల్లవాడు మరలా మరలా సువార్తను వినగలిగినప్పుడు సర్వసృష్టికి సువార్తను ప్రకటించాలను యేసు ఆదేశం మన ప్రాంతంలో నెరవేరుతుంది. ప్రపంచ వ్యాప్తంగా నున్న లక్షలకొలది సంఘములు దేవుని ప్రేమా, కృపా సువార్తలతో వారి బృందాలను నింపగల్గితే విశ్వవ్యాప్తమైన దేవుని ఉద్దేశ్యం నెరవేరుతుంది.

### ఇప్పటికేనున్న సంఘములు మరియు నూతనమైన సంఘములు :

ఇప్పటికేనున్న మరియు నూతన సంఘములు రెండునూ సువార్త సేవాలో, పరిచర్యలో కలసి పాలుపంపులు పొందవచ్చు. ఇప్పటికే ఉనికిలో నున్న సంఘములు సువార్త పరిచర్య యొక్క ఆవశ్యకతను గ్రహించి ఉంటాయి గనుక దానిని నూతన పద్ధతిలోమార్చుకొని విరివిగా జరిగించుకొనుటకు అవకాశముంటుంది.

సంప్రదాయలకు, కట్టుబాట్లకు అత్యంత ప్రాధాన్యత నిచ్చే సంఘములకు ఈ సువార్త సంబంధమైన సవాలు నిరుత్సాహంగా మారుతుంది. అయినప్పటికి కొన్ని సంవత్సరాల క్రితం స్థాపించబడిన కొన్ని సంఘములకు ఈ పరిచర్య ఏమాత్రం కష్టం కాబోదు. ఈవిషయంలో సాధారణమైన విషయాలను ఖచ్చితమైనవిగాను సంప్రదాయబద్ధంగాను మరల్చుట చాలా సులభము.

అన్ని స్థానిక సంఘములలోను ఖచ్చితంగా ఈ క్రింది పరిస్థితులుండవచ్చు,

1. దేవుని ఉద్దేశ్యాన్ని మరింత పూర్తిగా నిర్ధారించి అభివృద్ధి చేసుకొనే కొన్ని అనుకూల విషయాలు.

2. భవిష్యత్ ప్రణాళికకు అడ్డముగా నిలిచి వాటిని సరిచేసుకోదగిన కొన్ని ప్రతికూల విషయాలు, పాత ఆలోచనలు, పాత మార్గాలు మార్చుకొని నూతన విషయాలను నెరవేర్చుట చాలా కష్టమగుట.

అందువలన ఇప్పటికే నున్న సంఘాలు మార్పు చెందే కాలంలో, సువార్త ఫలించే కాలంలో అనేక కట్టుబాట్ల విషయంలో గడ్డు కాలాన్ని ఎదుర్కొంటాయి. వారిలోనూ ఈ మార్పు జరగాలంటే కనీసం ఆలోచనల సరళిలో, కార్యాచరణలో కొంత మార్పుజరగాలి!

1. కార్యక్రమాల కంటే ఉద్దేశాలకు ప్రాధాన్యత నివ్వాలి. సంఘ కార్యక్రమాలను జరిగించుటకంటే దేవుని ఉద్దేశాలను జరిగించుట చాలా ప్రాముఖ్యత కాగలదు.

2. అంతరంగిక విషయాల కంటే బహిర్గత విషయాలపై దృష్టి పెట్టాలి. పెద్ద పెద్ద మందిరాలను కట్టుట కంటే పరిసరాలలో నున్న ప్రతి పురుషునికి, స్త్రీకి మరియు పిల్లవానికి సువార్తను తీసుకొని వెళ్ళుట చాలా ప్రాముఖ్యం.

సంఘం నిమిత్తమైన దేవుని ఉద్దేశ్యాన్ని కనుగొనే ఉద్దేశ్యంతో ప్రయాణిస్తే నూతన సంఘాలు స్థాపించబడడం ఆవశ్యకమవుతుంది, మరియు సాధ్యమవుతుంది. మొదటిగా గమ్యమును పునరుద్ధరించుట, గురి మరియు ప్రణాళిక విషయములో నూతన సంఘములు అప్పటికే నున్న సంఘముల కంటే గొప్ప వనరులను ఆస్వాదిస్తాయి. అప్పుడు వారు ఒకే గమ్యము, గురి, ప్రణాళిక గలిగిన వారితో మైత్రి కలిగివుంటారు.

1. నాయకత్వ విధానాలు సవరించబడాలి.
2. స్థిరపడిపోయిన పారంపర్యాలు తొలగింపబడాలి
3. పవిత్రమైన విధానాలు ప్రవేశపెట్టబడాలి
4. దీర్ఘకాలిక దర్శనాలు పునరుద్దీకరించబడాలి

ఒక్క మాటలో చెప్పాలంటే నూతన సంఘములు స్పష్టమైన దర్శనంతో, కార్యక్రమంతో, విధానంతో ప్రారంభమవుతాయి. తరువాత అనుభవజ్ఞులైన వారి ద్వారా కొన్ని విధానాలను, ఆచారాలను మరియు పద్ధతులను స్వీకరిస్తాయి. దీనికి ముందైతే నూతన సంఘములు కొన్ని గురిలేని, సంబంధంలేని ఆచారాలకు కట్టుబడిపోయాయి..

అందుచేత నూతనంగా స్థాపించబడిన సంఘాలు మొదటి నుండే వారి గమ్య స్థానాన్ని, గురిని ఏర్పరచుకోవడం చాలాప్రాముఖ్యం. ఇప్పటికే కొనసాగుతున్న, నూతన సంఘాలకు స్థిరముగా నుండునట్లు ఒక గట్టి పునాదిని అందించే విధులను ఈపుస్తకం అందిస్తుంది. అందు విషయమై వాటిని ఈ క్రింది విషయాలలో బలపరుస్తుంది.

1. వారు ఎదుర్కొనబోయే ఆటంకాలన్నిటిని జయిస్తూ సువార్తను విస్తరింప చేయుటకు బలాన్ని పొందుకోవాలి.

2. సంఘ స్థాపన ఉద్యమాన్ని ప్రారంభించునట్లు అనేక నూతన సంఘాలను నిర్మించాలి.

3. సంఘ పరిసరాలలో నున్న ప్రతి పురుషునికి, స్త్రీకి, పిల్లవానికి సువార్తను తీసుకొనివచ్చే విషయంలో దృష్టి సారించాలి.

**ఆలోచన మరియు వాస్తవము** :

ఈ ఉద్యమాన్ని చేపట్టినప్పటినుంచే నున్న సంఘమైనా, నూతన సంఘమైనా కలిగి వున్న ఆదర్శాలకు ప్రస్తుతం వున్న వాస్తవికతకు మధ్య కొంత ఒత్తిడి ఉంటుంది. అది కొన్ని సార్లు స్పష్టంగా అర్ధమవుతుంది. బాధగాను ఉంటుంది. కాని గురియైతే స్పష్టంగా తెలియపర్చబడి దేవుని ఉద్దేశాన్ని నెరవేర్చుటలో సంఘానికి బాసటగా నుంది.

నిజానికి ఆలోచనకు, వాస్తవికతకు మధ్య నున్న బేధమే పరిచర్య ప్రయాణము ఎప్పటికైనా ముగించబడుట అసాధ్యమని నిరూపిస్తుంది. ప్రస్తుతము సంఘము వున్న పరిస్థితి, రాబోయే పరిస్థితి ఎలా ఉంటుందో దాని గ్రహింపు ఒక అసాధ్య పరిస్థితిని స్థానిక సంఘములో నెలకొల్పుతుంది.

ఈ విధమైన అగాధము విజయవంతంగా దాటుటకు దేవుని సహాయంపై ఆధారపడాలను భావన కలిగి ఉండాలి. నీవు ఈ ప్రయాణాన్ని జరిగించుటకు ప్రభువు సహాయపడకుండా గమ్యాన్ని చేరుకోలేవన్నది సత్యము. దేవునికి అసాధ్యమైనది ఏదియులేదు. మన ప్రయాణము ఆయా సమయాలలో నిరుత్సాహ పరుస్తున్నప్పటికి ఆయన సహాయం చేత సులభతరంగా మారి గమ్యస్థానాన్ని చేరుకోగలుగుతాము.

**పునాది మరియు నిర్మాణము** :

మన ఆలోచనలు, విధులు, పద్ధతులు, విధానాలపై దృష్టి పెట్టుట లేదు. అలాంటి సంఘారాధన క్రమాలు, విధి విధానాలు ప్రాముఖ్యమే గాని ఈ లోకంలో నెరవేరవలసిన దేవుని నిత్య ఉద్దేశానికి అవి ఏ మాత్రమును కేంద్రము కావు. దేవుని మహా కృపనుబట్టి ఎవరైతే వినూత్నమైన పద్ధతులను, విధానాలను కని పెడతారో వారి ద్వారా కార్యము జరిగిస్తాడు. సంఘ పద్ధతులు, క్రమాలు ఆయా పరిస్థితులను బట్టి, ప్రదేశాలను బట్టి ఏర్పరచబడతాయే గాని విశ్వవ్యాప్తమైనవి కావు కనుక వాటిపై దృష్టిపెట్టుట లేదు. కార్యక్రమాలనేవి సంఘారాధనలు జరుగునట్లు ఉపయోగపడే సాధారణ సాధనాలు. అవి సహాయము గాను, సరిపోవునట్లుండే వాటిని గట్టిగా చేపట్టాలి. ఒకవేళ అవి ఎక్కువ సమయం ఉపయోగకరంగా లేకపోతే విడిచిపెట్టాలి.

ఈ పుస్తకము దేవుని ఉద్దేశాన్ని నెరవేర్చే విషయంలో బహుగా తోడ్పడే కొన్ని విధానాలను గురించి మాట్లాడుతుంది. లేఖనానుసారమైన పునాది మన కలలకు, ఆశలకు, గురికి మంచి రూపాన్నివ్వాలి. విధి విధానాలు సంఘము నిమిత్తమైన దేవుని ఉద్దేశాలను కనుగొనుటలో నిక్షిప్తమై ఉన్నవి.

ఈ పునాదుల మీద అనుకూలంగా ఉండే పద్ధతులు ప్రతి ప్రదేశంలోనూ, ప్రతి సమయములోను దేవుని ఉద్దేశము నెరవేర్చబడుటకు సహాయపడతాయి. ఇది ఉద్దేశ్యంతో కూడిన పునాదే కాని విధానాల క్రమం కాదు. కార్యక్రమాల పద్ధతులు కాదు. ఇవి సార్వత్రికమైనవి, స్వీకరించదగిన ప్రమాణములు. ఈ పుస్తకములోని ప్రాముఖ్యమైన విషయాలు ఈ క్రింది విషయాలలో క్లుప్తీకరించబడినవి.

క్రీస్తు తన ప్రజలకు అనుగ్రహించిన నాయకులను పరిశుద్ధాత్ముడు బలపరుస్తూ వాడుకొనుటయే సంఘానికి ఉన్న బలం. ఈ నాయకులు అపొస్తలుల, ప్రవక్తల, సువార్తికుల, బోధకుల మరియు కాపరుల పరిచర్యను నెరవేరుస్తూ దేవుని ప్రజలను ఈ క్రిందివిషయాలలో నడిపిస్తారు.

1. తండ్రి అయిన దేవునితో అన్యోన్య (సన్నిహిత) సహవాసము పెంపొందించుకొనుట

2. పరిశుద్ధాత్మ ఆత్మ ఫలము నందు పరిపక్వత చెందుట

3. కృపా సాక్ష్యము (కథనము)లనుచెప్పుట

4. దేవుడు వారికిచ్చిన వరములను గుర్తించునట్లు చేసి, అభ్యసింపచేసి ఉపయోగించుకొనునట్లు చేయుట

5. దేవుని రాజ్య వ్యాప్తి నిమిత్తమై వారి ధనమును కేటాయించునట్లు ప్రోత్సహించుట

సంఘము నుండి దేవుడు ఆశించేదేంటంటే దేవుడు అనుగ్రహించిన సమయంలో సంఘమునకు పరిసర ప్రాంతంలోనున్న ప్రతి పురుషునికి, స్త్రీకి, పిల్లవానికి సమాధాన సందేశాన్ని ప్రకటించాలని.

**ప్రయాణము మరియు ప్రయోజనము** :

ఈ పుస్తకము, శిక్షణ కాలము స్థానిక సంఘములు వారి యొక్క ప్రయాణములో ఒకదాని తరువాత ఒకటి నెరవేరుతూ వారియొక్క గమ్యస్థానానికి తోడ్పాటునిస్తాయి. ఆ గమ్యమేమిటంటే సంఘపరిసరాలలో నున్న ప్రతి పురుషునికి, స్త్రీకి, పిల్లవానికి, యేసు క్రీస్తు దైవత్వాన్ని గురించిన సువార్త చెప్పటమే, నిజముగా సువార్త దృక్పధం కలిగి వున్న సంఘాలు ఈ క్రింది విధానములో గుర్తింపబడతాయి.

1. ఆ సంఘము ఏటు ప్రయాణిస్తుందో దానికి తెలుసు. అది గురి విషయంలో ఒక స్పష్టతను కలిగి ఉంటుంది. అందువలన వాటిని ఆ సంఘము గ్రహించగలదు.

ఎ. ఒకసారి పని సంపూర్ణమైన తరువాత, గురిని చేరుకున్న తరువాత తన స్వంత పరిస్థితి ఎలా ఉంటుందో, పరిసర ప్రాంతపు పరిస్థితి ఎలా ఉంటుందో ఆ సంఘము ముందుగానే ఊహిస్తుంది.

బి. యేసు క్రీస్తు ద్వారా ప్రతి మానవుడును దేవునితో సంబంధాన్ని కలిగి ఉండగలడని గ్రహించి అదియే దేవుని ఉద్దేశం అని తలంచి సంఘ పరిసరాలలో నున్న ప్రతి పురుషునికి, స్త్రీకి, పిల్లవానికి వారు గ్రహించగలిగిన రీతిలో పదే పదే సువార్తను ఆ సంఘము ప్రకటిస్తుంది.

2. ఆ సంఘము దాని గురిని ఎలా ఏర్పరుచుకోవాలో దానిని ఎలా జరిగించుకోవాలో ఆ సంఘానికి తెలుసు. ఆ సంఘము దాని గురి విషయంలో స్పష్టమైన అవగాహన కలిగి దానిని చేరుకొనునట్లు నిర్దిష్టమైన ప్రణాళికలను కలిగి వాటిని చక్కగా నెరవేర్చగలిగిన సామర్థ్యం కలిగిఉంటుంది. పురికొల్పబడిన సంఘం ఇలా వుంటుంది.

ఎ. తన దీర్ఘకాలిక ఉద్దేశ్యం పైనే సమస్తాన్ని ఏర్పరచుకొంటుంది.

బి. ఈ గురిని చేరుకొనుటకు నడిపించే ప్రాథమిక విలువలను తెలుపుతూ ఉంటుంది.

సి. స్పష్టమైన దర్శనాన్ని స్థాపించుకొని, ధృడమైన సమయ సందర్భాలను ఏర్పరచుకొంటుంది.

డి. దాని దర్శనాన్ని నెరవేర్చుకొనుటకు వాస్తవ రూపం దాల్చే గురులను ఏర్పరచుకొంటుంది.

3. దాని వనరులను ఎలా పురికొల్పుకోవాలో దానికి తెలుసు. ఆ సంఘ నాయకులు ఇలా ఉంటారు.

ఎ. వారికున్న వరములు వాటి ఉపయోగం అర్థం చేసికొని ఇతర నాయకులకు వున్న వరములతో వాటి కార్యకలాపాలతో సమన్వయ పరుస్తారు.

బి. సంఘములో ఉన్న వివిధ స్థాయిలలో నూతన నాయకులను కనుగొని వారికి శిక్షణను ఇస్తారు.

సి. సంఘానికి వున్న విలువలను, దర్శనాలను, ఉద్దేశాన్ని అందరికీ తెలియపరుస్తు సువార్త పరిచర్యను కొనసాగించే విషయములో అందరినీ ప్రోత్సహిస్తారు. కాని ఎవరైతే తిరుగు బాటు చేస్తారో వారి విషయంలో ఓపికగా ఉంటూ దృఢంగా వ్యవహరిస్తారు.

డి. దేవునితో అన్యోన్య సంబంధాన్ని పెంచుకోవటానికి, ఒకరి నొకరు సత్సంబంధాలు పెంపొందించు కొనుటకు, దేవుని ప్రేమకు సాక్షులుగా ఉండుటకు దేవుడు వారికిచ్చిన వరములను అనుదిన జీవితములో వినియోగించుటకు దేవుని ప్రజలను శక్తిమంతులను చేయుటకు చూస్తారు.

4. ఆ సంఘమునకు దాని పరిధిలోని వారిని ఎలా ప్రభావితం చేయాలో దానికి తెలుసు.

దాని పరిసర ప్రాంతానికి సువార్తను తీసుకొనిరావాలను స్పష్టత కలిగి ఉంటుంది. ప్రతి పురుషునికి, స్త్రీకి, పిల్లవానికి ఒకనిర్దిష్ట సమయములో దేవుని సువార్తను ప్రభావ వంతముగా తరచూ తీసుకొని రావటానికి ప్రణాళికలను పెంపొందించుకొంటుంది. దీనిని చేయుటకు పురికొల్పబడిన సంఘము క్రింది చర్యలను జరిగిస్తుంది :

ఎ. దాని పరిసరాలలో ఉన్న ప్రతి ఒక్కరి నిమిత్తమై అత్యాసక్తితో విజ్ఞాపన ప్రార్ధన చేయటానికి ప్రణాళిక కలిగి ఉంటుంది.

బి. మరింత ప్రభావవంతముగా సువార్త అందించునట్లు ఆ సమాజాన్ని గూర్చిన సమాచారాన్ని సేకరిస్తుంది.

సి. ఆ పరిసరాలలో ఉన్న నిర్దిష్ట గుంపుల వారిని సువార్తకు గురిగా ఎంచుకొని వారిని తరచూ చేరుకుంటారు.

డి. శిష్యులు వారిని విశ్వాస జీవితం లోనికి చేరుస్తూ నూతన శిష్యులుగా చేసి సంఘ ఉద్దేశపు సేవకు సహకారులుగాచేస్తారు.

ఇ నూతన గుంపులను స్థాపించుట చేత మరియు అనేక సంఘాలను కట్టుట చేత ఆ పరిసరాలలో దాని ప్రభావాన్ని పెంచుతారు.

యఫ్. సాధ్యమయ్యే చోట ఆ ప్రాంతములో నున్న ఇతర స్థానిక సంఘాలతో కలిసి సువార్త పని చేయుటకు చూస్తుంది.

జి. వేరే ప్రాంతములో నున్న ఇతర సంఘములను ఆ ప్రాంతములకు పిలిపించి సువార్తను అందిస్తుంది,

హెచ్. దేవుని రాజ్యాన్ని విస్తరింప చేయుటకు వ్యక్తిగత మరియు సమాచార వనరులను సాధ్యమైనంత ప్రభావవంతముగా వినియోగించుకొనుటకు ప్రయత్నిస్తారు.

ఐ. వారు కలిగియున్న గురిని చేరుకొనుటకు అభ్యంతరాలు కలుగకుండునట్లు ముందుగానే ఒక ప్రణాళికను సిద్దపర్చుకొని దానిని సమీక్షిస్తారు.

# అధ్యాయము – 3

## సంఘము ఎందుకు ఉన్నది?

ప్రపంచములో నున్న అనేక మంది ఈ రోజుల్లో అడుగుతున్న అతి ప్రాముఖ్యమైన ప్రశ్న "సంఘము ఎందుకు ఉన్నది". సమాధానం తెలుసుకోవడానికి నాయకత్వం ఎక్కువ బాధ్యత తీసుకొంది. ప్రతి తర్ఫీదు కళాశాలలోని పాఠ్యాంశాలు ఈ అంశాన్నిగూర్చి చెప్పినట్లు నటిస్తున్నాయి. స్థానిక సంఘ కాపరులు ఈ అంశంపై ప్రసంగాలు చేస్తున్నారు. పేరు మోసిన క్రైస్తవ సంస్థలువారికి సమాధానం తెలిసినట్లు కరపత్రాలను పంచుతున్నారు. ఖరీదైన సమాచారాన్ని సేకరిస్తున్నారు, అనేక దినాలు సెమినరీలు జరుపుతున్నారు. పెద్ద సంఘనాయకులైతే ఈ సమాధానం తెలుసుకోవడానికి ఆకలిదప్పులు కలవారు ప్రపంచం నలుమూలల నుండి వారి యొద్దకు వస్తుంటే వారి కోసం వారాంతమందు కూడికలు ఏర్పాటు చేసి చెబుతున్నారు.

అయితే, ఈ లోకంలో సంఘానికున్న పాత్రను మనము నిజముగా తెలుసుకొని ఉండి ఉంటే పాశ్చాత్య దేశాలలో సంతోషముగా లేని ప్రజలు క్రైస్తవ్యము పై ఎందుకు కాలు దువ్వుతున్నారు? ఒక బహిరంగ ప్రదర్శనను పరిచయం చేయుటకు ఒక ఆసక్తికరమైన కథను చెప్పుట కంటే చరిత్ర గణాంకాలే ఎక్కువ చెబుతాయి. ఒకవేళ అప్పటి ఫలితాలలో ఏమైన మార్పులు లేకుండా వుంటే అవి మనకు కొన్ని పద్ధతులను ఇస్తాయి. నేను చూసిన పద్ధతులన్నియు నాతో పాశ్చాత్య దేశాలలోని సంస్థల, క్రైస్తవ్యపు, స్థానిక సంఘ జీవితపు భవిష్యత్తు సత్యానికి దూరమై అతి హీనంగా మరుగైపోతుందని చెబుతున్నాయి. ఇక్కడ నన్ను తప్పుగా అర్థం చేసుకోవద్దు. సువార్త చనిపోతుందనో లేక యేసుని ఆ అనుచరులు మన దేశంలో లెక్కింపబడరనో నేను చెప్పడంలేదు. కాని వందల సంవత్సరాలుగా మనకు తెలిసిన సంస్థలు భవిష్యత్తులో గొప్ప ప్రమాదములో వుంటాయి.

ఈ సమయమందు ఇదంతా నాకెందుకు? అని నీవు ఆశ్చర్యపడుతూ వుండవచ్చు. నేను పాశ్చాత్య దేశానికి, దాని సమస్యలకు ఎక్కడో దూరంగా వున్న ఒక దేశంలోని సంఘానికి నాయకుడననో లేక మిషనరీననో నీవనుకోవచ్చు. అది నీకెలా సరిపోతుందనునది చాలా ప్రాముఖ్యం. ఎందుకంటే పాశ్చాత్య ఉద్దేశ్యము, సంఘ క్రమము వందల సంవత్సరాలుగా ప్రపంచమంతా అనుసరింపబడుతుంది. నీలో నాటబడిన బీజాన్ని బట్టి నీవు ఫలమిస్తావు. ప్రపంచమంతటిలో వేలకొలదిగా సంఘాలు నాటబడవలసి ఉంటే, మనం నాటే బీజం వేలకొలది సార్లు ఫలించడానికి సామర్థ్యం కలిగినదై, వాక్యానుసారమైనదై యుండాలి. అది ఎదుగుదలకు విరుద్ధంగా పనిచేసే వానికి చిక్కకుండా ఉండగలగాలి. నా దీర్ఘకాల యాత్ర సంఘ పునాదుల నుండి కొన్ని సత్యాలకు నడిపించింది. దాని గుణాన్ని గూర్చిన నూతన సత్యాలను, మరియు పరిశుద్ధాత్ముడు పనిచేసే చోటనెల్లా దానికదే ఫలమిచ్చునట్లు ఎలా ఈ గుణాన్ని దేవుడు సృజించాడో తెలుసుకోవాలి.

నాకు ముప్పది సంవత్సరాల వయస్సు వచ్చే సమయానికి నా భార్య, నేను దాదాపు పది సంవత్సరాలు సేవలో గడిపాము. మొదట అమెరికాలో స్థానిక సంఘములో యువకుల మధ్యను, తరువాత లాటిన్ అమెరికాలో మిషనరీలుగా పని చేశాము. ఇప్పుడయితే దక్షిణ కాలిఫోర్నియాలో నా కోరికలనుగుణంగా ఎదుగుతూ వున్న సంఘములో పనిచేస్తున్నాను, వాక్యము బోధిస్తున్నాను, ప్రజలు దానికి అనుకూలంగా స్పందిస్తున్నారు. వందల కొలదిగా ప్రజలు సంఘములో చేర్చబడడము చూస్తున్నాను. ఎవరైనా సంఘాన్ని గూర్చి అర్థంచేసుకొన్నారంటే ఖచ్చితంగా అది నేనే. దీనంతటిని బట్టి నేను ఎఫెసీ పత్రికలో చాలా ప్రసిద్ధి చెందిన విషయాలను నెరవేర్చలేదంటారా?

కాని దేవుడు నేను ఆహ్వానించకుండానే ఆ ప్రజలందరూ ఎక్కడ నుండి వస్తున్నారను ప్రశ్నలు అడుగుకొనుటకు బలవంతముచేసి నా తృప్తి కలిగిన స్థితిని ఆక్రమించారు. కాని సమాధానము కనుగొనుట కష్టం కాలేదు. దేవుడు అడుగుతున్న ప్రశ్నలను నేను ఈ విధముగా స్పష్టముగా చూచుట మొదటిసారి, "డ్వైట్, నీవు నా ప్రజలను నీవు చెప్పేది, ఇతరులు పాడేవి వినుటకు సమకుర్చుతావా?" అయితే సంఘము ఎందుకు ఉన్నది?

నేను నిజముగా తెలియదని ఒప్పుకోవాలసియుంది. నాతోటి సహకాపరులు నన్ను నిందించనంటే వారైనను దాని అర్ధంతెలిసిన వారు కారు. కొన్ని సంవత్సరాల క్రితము నా వేదాంత విద్యనభ్యసించిన నా అనుభూతులను తరచి ఆలోచించగా నాకు బోధించిన అధ్యాపకులు సహితము తెలిసినవారైనట్లు అనిపించుటలేదు. మనం ఎవరము? మనమిక్కడ ఏమి చేయుటకు ఉన్నాము? మనం సంఘాన్ని నిర్వచించుటకు మనకున్న ఆధారా లేమిటి? అన్నింటి కంటే ముఖ్యముగా ఆదిమ కాలము లోని దేవుని ప్రజలు లోకములోనికి చెదరిపోయినప్పుడు వారి జీవితములో అధిక కాలము గడిపిన ప్రాంతములో వారు సువార్త పనిని చేయుటకు వారిని పురికొల్పింది ఏమిటి?|

ప్రాముఖ్య విషయాలైన చిన్న గుంపులుగా కూడుకోవటము, ఆరాధించటము, ప్రసంగించటము, సువార్తీకరణలు కూడా నాదృష్టిలో సంఘ ప్రధాన ఉద్దేశ్యముగా కనిపించుటలేదు. యేది సంఘ ఉద్దేశ్యము కాదో తెలిసి యున్నప్పటికి అసలు సంఘ ఉద్దేశ్యము ఏమైయుందో లోతుగా తెలుసు కోవడానికి మరి పది సంవత్సరాలు వేచిచూడాల్సి వచ్చింది. ఎందుకంటే వాటితో పాటు దేవుడు నాకు నాయకత్వము గురించి సరిగ్గా బోధించాల్సి వచ్చింది. కారణం వాటి గురించి నాకేమాత్రము తెలియదు. వాటిని గూర్చి సంఘము యెడల ఉన్న ఉద్దేశ్యమును అంశాన్ని గూర్చిన ఆత్మ దేవునితో నా తదుపరి పోరాటము అయిదేళ్ళ తరువాత జరిగి, పది సంవత్సరాల తరువాత ఒక స్పష్టమైన సమాధానాన్ని పొందుకొన్నాను. ఒక వేళ వందలాది ప్రజలు ఒకే ప్రసంగాన్ని వినటము విజయపు స్వల్ప పరిణామమయితే మరి వేలకొలదిగా వినడం ఏమౌతుంది? 1979 అక్టోబర్ లో మేము ఒక నూతన సంఘాన్ని కట్టటానికి పూనుకున్నాము. అప్పుడు వేలకొలది ప్రజలతో సంఘము పెరిగింది. అలా పనిచేయటం మరి పది సంవత్సరాల వరకు మా జీవితాలలో భాగంగా మారింది. తత్ఫలితంగా వేరొక సంఘము ఏర్పడింది. ప్రతివారము బాప్తీస్మాలతో, సంఘం పెరుగుతూ (అయిదు సంవత్సరాల తక్కువకాలములోనే మేము 2,200 మంది విశ్వాసులమయ్యాము, గొప్ప కానుకలతో, గొప్ప అరాధనా పరిచర్యలు మొదలగు వాటితో ప్రతి నూతన సంఘము ఏ హేతువు లేకుండా కోరుకోవల్సిన విధముగా మేము అన్ని కలిగి ఉన్నాము. నా జీవితంలో మొట్ట మొదటి సారి సంఘము కలిగియున్న నిజమైన ఉద్దేశ్యానికి దగ్గరగా వున్నామను భావన కలిగినది. అన్నిటి తరువాత సంఘము పెరుగుతూ ఉంది, ప్రజలు రక్షింపబడుతూ ఉన్నారు, మరియు అమెరికాలో నున్న సంఘాలన్నియు ఈర్ష్య పడునట్లు మేము సువార్త పరిచర్య కార్యక్రమాలను చేపట్టాము.

కానీ, ఇంతకు ముందే ఈ ప్రశ్న విషయములోనికి పరిశుద్ధాత్మ మమ్మును నడిపించినాడు. నేను ఇక్కడ అడుగుతున్న ప్రశ్నను జాగ్రత్తగా గమనించండి. నేను ఏమాత్రమును ప్రజల ఉద్దేశముల గురించి లేదా నెరవేర్చబడిన మంచి విషయములను గూర్చి ప్రశ్నించదగిన స్థితిలో లేను. "అసలు పాశ్చాత్య దేశాలలో ఏమి జరుగుతుంది? క్లుప్తంగా చెప్పాలంటే మేము కనుగొనినదిగా నేను నమ్మేది ఇదే.

1.ఈ సంఘానికి చేర్చబడుతున్న ఎక్కువ మంది ప్రజలు వాస్తవానికి ఇతర సంఘాల నుండి వలస వచ్చిన వారే
2. యేసును రక్షకునిగా ఒప్పుకోలును ప్రకటించిన ఆరు నెలల తరువాత ఈ నూతనముగా మారిన వారిలో ఎక్కువ మంది శరీరములో అనగా సంఘములో కన్పించుట లేదు.

అదే సమయములో మేము నివసిస్తున్న ప్రాంతములోని సంఘాన్ని గురించి అదే ప్రశ్న అడిగిన నాయకుల గుంపులో నేను ఒక భాగమే, తత్ఫలితముగా మేము కనుగొనినవి మా స్వంత సంఘములోని విషయాలను కనుగొనుటకు దోహదపడ్డాయి.

**ఒకటి**, మన ప్రాంతములో నున్న అనేక మంది విశ్వాసులు చుట్టూ నున్న అనేక మంది ప్రజలతో సంబంధము విషయములో దిగజారుతున్నారు.
**రెండు**, మన ప్రాంతములలో అధిక సంఖ్యలో నున్న సంఘములు వేరే సంఘముల నుండి వలస వచ్చినవారే.
**మూడవది**,ఈ ప్రాంతాలలో సంఘాలన్నిటిలోని ఎదుగుదల, మన పిల్లలందరూ క్రీస్తు అనుచరులుగా మారితే వుండే శాతం కంటే తక్కువే? మరి సంఘము ఎందుకు వున్నది.?

నేను ఈ అంశము నుండి విడుదల పొందుకోవడానికి అనుగుణముగా క్రీస్తు శరీరమును గూర్చిన కొన్ని సత్యములను కనుగొనుటకు దేవుని వాక్యాన్ని శోధించునట్లు ఇదంతయు నన్ను నడిపించెను. నేను కనుగొన్నది సంఘము విషయములో నాదృక్పధాన్ని, ఈ లోకములో దేవుని కృప విస్తరించునట్లు అది కలిగియున్న ప్రాముఖ్యమైన పాత్రను పూర్తిగా మార్చివేసినది. పౌలు ఎఫెసీయులకు వ్రాసిన తన పత్రికలో ఈ సమాధానములు స్పష్టముగా వ్రాయబడియున్నవన్న సంగతి తెలుసుకోగానే, అవి ఇంతకుముందును నాకు అందుబాటులో నున్నవని గ్రహించాను. అంతేకాదు, నేను మాత్రమే దానిని గ్రహించిన వాడను కానని, ఈసత్యములను కనుగొనిన మొదటివాడను నేనే కానని గ్రహించాను. వాస్తవానికి చరిత్ర క్రీస్తు శరీరము నిమిత్తము దేవుడు రూపించిన అద్భుతమైన ప్రభావవంతమైన లోకాన్ని కనుగొని, నివసించిన స్త్రీ, పురుషులతో నిండియున్నది.

రెండు వేల సంవత్సరముల క్రితం దేవుడు అద్భుతమైన రీతిలో మానవ చరిత్రలో జోక్యం తీసుకొన్నాడు. స్వతంత్రం కోసం మెస్సీయాను గూర్చి అత్యాసక్తితో ఎదురు చూచుచున్న యూదా ప్రపంచములోనికి మానవ శరీరాన్ని ధరించి యేసు లోకానికి వచ్చాడు. మానవ జాతి నిమిత్తమైన ఈ ఆగమనమును గూర్చిన ఆనందము ఎక్కువ కాలము నిలువలేదు, కనీసము స్వాతంత్ర్యము తీసికొనివచ్చుటకు చాలినంత కాలము కూడా లేదు. అయితే విజయానికి కావలసి దేవుని బీజము వేయబడినది. యేసు మరణము దేవుని అద్భుతమైన జోక్యానికి పునాది అయ్యింది. లోకములో నున్న రీతిగా యేసు యూదులకు రాజు కాలేదు కాని లోక రక్షకుడయ్యాడు. మూడు దినముల తరువాత ఆయన ఆశ్చర్యకరమైన పునరుత్థానము దేవుని అద్భుతమైన జోక్యాన్ని ముద్రిస్తూ లోక రక్షకునిగా క్రీస్తు స్థానాన్ని నిర్ధారించినది. కాని, విజయము అపొస్తలుల మనస్సులలో విజ్ఞానము కలిగిస్తూ ఎప్పుడు నింపబడినదో అప్పుడు యేసు పరలోకానికి కొనిపోబడ్డాడు. ఇది కూడా దేవుని అద్భుతమైన జోక్యానికి ఒక భాగమే. ఆయన మరణం పునాది వంటిది, ఆయన పునరుత్థానము ముద్ర వంటిది. అయితే ఎఫెసీ2:10-3:11లో పౌలు పరిచయం చేస్తున్న రీతిగానే సంఘము ఆయన మర్మము.

ఈ వచనాలు పరిశుద్ధ గ్రంధములో వున్నట్లే సంఘాన్ని గూర్చిన ఒక అర్ధవంతమైన వాక్యాన్ని చెప్పుచున్నవి. 11-18 వచనములలో పౌలు మనకు సంఘ పునాదిని పరిచయం చేస్తున్నాడు. ఆయన అన్యులైన పాఠకులకు వారు ఆత్మీయ అగాధములో నివసించే రోజు వుందని గుర్తు చేస్తున్నాడు. వాగ్దానము చేయబడిన రక్షకుడు, మెస్సియా వారికి లేడు. వారు దేవుని జనులుగా గుర్తింపులేదు, వారు దేవుడెన్నుకొనిన ప్రజలలో భాగం కాదు. సృష్టికి సృష్టికర్తయును, దానిని నడిపించువాడు నైన దేవుని నుండి ఏవిధమైన వ్రాత పూర్వక వాగ్దానములు లేవు. లోకములో మరి ఏ దేవుడు లేనందున వారికి నిరీక్షణ లేదు. ఈ అగాధము విషయములో దేవుడుఅద్భుతమైన జోక్యము కలుగజేసుకొని కేవలము యూదులను రక్షించడానికే కాకుండా తన నామమందు ప్రార్ధన చేయువారందరికి రక్షకునిగా యేసును పంపించాడు. యేసు ద్వారా భూమి మీద యూదుడైనను, అన్యుడైనను ఆశించని కార్యాన్ని జరిగించాడు. వ్యతిరేకులుగా నున్న వారిరువురిని సమాధాన పరచి తరువాత తనతో సమాధాన పరచుకొన్నాడు. వారు ఆయన నూతన సృష్టి, సంఘము కనుక అది ఆయనకు చెందినది. భూమి మీద ఏ మానవ సంస్థయైనను దేవునికి చెందిన దానిని నిర్వహించడానికైనను లేక ఆధీన పరచుకోవటానికైనను అనుమతి లేదు.

19-21 వచనాలలో పౌలు దేవుని నూతన సృష్టికి వున్న ప్రత్యేకమైన స్వభావాన్ని మనకు చూపించుటకు మహత్తరమైన ధృక్పధాన్ని కనబరిచాడు. ఈ మూడు వచనాలలో ఉన్న తక్కువ పరిధిలోనే దేవుని చేతి పనిని వర్ణించుటకు నాలుగు రూపాలంకారాలను చెబుతూ కొనసాగించాడు. దేవుని మహత్తరమైన జోక్యము యూదులకు, అన్యులకు ఒక నూతన జాతీయతను అనుగ్రహించినది, వారు దేవుని ప్రజలు. ఆయన వారికి ఒక నూతన రక్త సంబంధాన్ని ఏర్పర్చాడు, తన కుమారుడైన యేసుని రక్త సంబంధులయ్యారు, వారిని ఇప్పుడు ఒక నూతన కట్టడముగా చేశాడు, వాస్తవానికి అంతకంటే ఎక్కువే, దేవుడు తానే నివశించు మందిరముగా చేశాడు.

పాత నిబంధన ఆరాధనా కేంద్రము యొక్క కార్యకలాపములు క్రీస్తు శరీరమైన సంఘములోనికి దేవుని నూతన మందిరముగా మార్చబడినవి. ఈ ప్రజలలో దేవుని నివాస లక్షణము ప్రత్యేకమైనది. తన అపొస్తలుల, ప్రవక్తల పరిచర్య, పత్రికా పరిచర్యల ద్వారా ఆయన వాక్యములోని ప్రత్యక్షత మీద కట్టబడ్డారు. యేసు తానే స్వయముగా మాదిరి అయి ఉండి ఈ నూతన మందిరము ఏ విధముగా కనిపిస్తుందో నిర్ణయించాడు. కాని ప్రజలు వాస్తవముగా క్రీస్తు ప్రజలందరూ వ్యక్తిగతముగా (1 కొరింతి 6:19) మరియు సంఘముగా (ఎఫెసీ 2:20-21) దేవుని నివాస స్థలమై ఉన్నారు. ఈ నూతన మందిరములో ప్రతి వ్యక్తి ఎక్కడ వుండాలని ఆయన కోరుతున్నాడో అక్కడ పెడుతున్నాడు. అద్భుత నిర్మాణకుడైన దేవుని వలన ఈ సంపూర్ణమైన కూర్పు క్రీస్తు జనులు వాక్యము ద్వారాను, ఆత్మ దేవుని నడిపింపు వలనను ఎదుగునట్లు గొప్ప బలాన్ని ఇస్తుంది. ఆయన వారిని తోటి క్రీస్తు జనుల మధ్యను, ప్రజలలో వారికి ఎ స్థానము కల్పించాలను కుంటాడో అక్కడ ఉంచుతాడు. అదే సమయములో, లోకములో క్రీస్తు సంపూర్ణతగా అందరును కలసి (ఎఫెసీ 1:20) (వ్యక్తులు, కుటుంబాలు) లోకమంతట వారి పొరుగు ప్రాంతములలో, సంత వీధులలో సువార్త వెలుగు కిరణాలుగా విరజిమ్మాలి.

ఈ విధముగా లోకమంతట ప్రజలు, కుటుంబాలు, సంఘాలు (స్థానిక సంఘములు) ప్రకాశించుట వలన ఆత్మ క్రీస్తు శరీరమునకు నూతనవ్యక్తులను చేర్చుతాడు (అపొ.కా. 2:42). ప్రతి యొక్క క్రీస్తు జనుల ద్వారా, పరిశుద్ధాత్మ చేత ఈ సువార్త పరిచర్య లోకమందంతట ప్రకటింపబడిన తరువాత అంతము వచ్చి క్రీస్తు మరల వస్తాడు (మత్త 24:14). క్రీస్తు జనులు వారి చుట్టూ నున్న లోకములో ఒక సమిష్టిగా పనిచేస్తూ, ప్రతివ్యక్తి పరిణతి చెందిన గుణలక్షణాలు కలిగియుండుట వలన ప్రతి పురుషుడును, స్త్రీయు, పిల్లలును దేవుని వాక్యమును విని, అర్ధం చేసుకొని అంగీకరించుటకైనను తిరస్కరించుటకైనను అవకాశమును కలిగి యుండునట్లు యేసులో దేవునిసువార్తను ప్రదర్శిస్తారు. ఈ విధముగా ప్రత్యేకమైన గుణలక్షణములు కలిగి సువార్తను ప్రదర్శించడమనేది పరిణతి చెందిన గుణలక్షణములు కలిగిన సంఘము వలననే జరుగుతుంది. ఇది క్రీస్తు శరీరములో దేవుడు పెనవేసిన అద్భుత జన్యు పద్ధతి.

ఇది ఈ ప్రజలను, సంఘమును గూర్చి పౌలుకు కలిగిన చివరి, అతి ప్రాముఖ్యమైన ప్రత్యక్షతకు సర్వ సాధారణముగా నడిపిస్తుంది. సాధారణమైనదియు, అద్భుతమైన దేవుని ఈ నూతన క్రమము యొక్క ఉద్దేశము ఈ దినములలో సంఘముగా పిలువబడుతున్న వాటికార్యకలాపములలో కనుమరుగవుతుంది. ఎఫెసీ 3:10-11 నుండి మనం ఐదు వాస్తవికతలను కనుగొంటాము.

**మొదటిది**, దేవుడు ఆది నుండి ఒక ఉద్దేశాన్ని కలిగియున్నాడు. దేవుని ఈ ఏక ఉద్దేశాన్ని పౌలు వ్రాయబడిన వ్యాకరణాన్ని బట్టి నొక్కిచెప్పుట లేదు కాని గతములో మరుగుచేయబడిన దేవుని పనిని సూచించుట వలన చెప్పుచున్నాడు. అది స్పష్టముగా కనిపించకపోవచ్చు కాని ఆదాము,హవ్వలు పాపము చేసిన నాటి నుండి చరిత్ర దానికదే అలాగున పనిచేస్తుంది. దేవుని ప్రణాళిక, ప్రత్యక్షత సమయానుగుణముగా బద్రపరచబడెను. అయితే యేసు రావడానికి సరియైన సమయము మాకు మరుగు చేయబడెను. గతించిన విషయాలన్ని సిద్దపాటుకే జరిగెను, తరువాత జరిగేవన్ని ముగింపునకే జరుగుతున్నాయి.

**రెండవది**, ఈ సమయ మందు భూమిమీద దేవుడు ఒకే ఒక సాధనాన్ని కలిగియున్నాడు, అది సంఘము. దేవుడు పొరుగు ప్రాంతములలో, పట్టణాలలో, రాష్ట్రాలలో, మరియు ప్రపంచ దేశాలలో ఏమి చేయదలచాడో దానిని ఆయన క్రీస్తు జనులలో ప్రతిఒక్కరి ద్వారా జరిగించబోతున్నాడు. సువార్త కథనం చెప్పబడకుండా ఎవ్వరును విడిచి పెట్టబడరు. క్రీస్తులో దేవుడు కనబరిచే శోధింప శక్యము కాని కృప (ఎఫెసీ 3:8) క్రీస్తు జనులలో ప్రతి ఒక్కరి ద్వారా నిర్దిష్టమైన, ప్రత్యేకమైన, సంపూర్ణమైన, సార్వత్రిక విస్తరణను కనుగొంటుంది. ఇప్పుడు దేవుని కుడి పార్శ్వమందున్న యేసు తన ప్రతి అనుచరుని ద్వారా ఆయన తన కృపా కథనాన్ని తెలియపరుస్తాడు. ఎవరును ఈ పనిలో ప్రాధాన్యత లేని వారు కారు. ఎవరును అధికారాలు కాదు.

**మూడవది**, క్రీస్తు ఆగమనం నిమిత్తము సిద్ధపాటుగా చరిత్రలో జరుగుతూ వస్తున్న ఈ నిత్యత్వ ప్రణాళికా ఉద్దేశము సువార్త యొక్క కృపా కథనాన్ని సంపూర్ణముగా వెల్లడి చేయాలి. దేవుని నానావిధమైన జ్ఞానము క్రీస్తు శరీరమైయున్న సంఘమనే సాధనము ద్వారాబయలు పరచబడాలని పౌలు చెప్పుచున్నాడు. పైనున్న పేరాలో సంఘము ద్వారా కృపను ప్రకటించే పరిచర్యను నేను నిర్దిష్టమైనదిగా, ప్రత్యేకమైనదిగా, సంపూర్ణమైనదిగా, సార్వత్రికమైనదిగా సూచించాను. అది నిర్దిష్టమైనది ఎందుకంటే ప్రతి క్రీస్తు అనుచరుడు దానిని పొందుకున్నాడు. అది ప్రత్యేకమైనది ఎందుకంటే దానిని పొందుకొనిన ప్రతి ఒక్కరూ వారి కంటూ ప్రత్యేక విధానములో పొందుకొన్నారు. దానిని నానావిధమైన జ్ఞానమని చెప్పుచున్నాడు. ప్రతి క్రీస్తు అనుచరుడు ఎలా కృపను చేరుకొన్నాడను ప్రతి ఒక్క కథనము కృప అనిపిలిచే దేవుని కళాఖండములో ఒక ప్రత్యేకమైన చిత్రము వంటిది. వారిలో ఏ ఒక్క వ్యక్తి లేకపోయినా అది అసంపూర్ణము, వారందరూ ఉండినప్పుడే దేవుడు చెప్పాలను కుంటున్న సంపూర్ణ కథనము చెబుతుంది. తరువాత, అది సంపూర్ణమైంది ఎందుకంటే అన్ని నిర్దిష్టమైన, ప్రత్యేకమైన కథనాలు ఒక దినాన సంపూర్ణ కథనానికి కలుస్తాయి. ఏ పాపమును కృప కంటే గొప్పది కాదు. చివరకు అది సార్వత్రికమైనది ఎందుకంటే అది లోకమంతటికి ప్రకటింపబడుతుంది, అటు తరువాత అంతము వస్తుంది. ప్రతి జాతి ప్రజలు, ప్రతి భాషకు చెందినవారు, ప్రతి దేశానికి చెందినవారు దాని వలన మార్పు చెందుతారు.

**నాలుగవది**, నిర్దిష్టముగా, ప్రత్యేకముగా, సార్వత్రికముగా క్రీస్తు అనుచరుల ద్వారా ప్రకటించబడి, ప్రకటించబడుతూ నున్న దేవుని ఈ కృపా సువార్త ఆయా సమయాల యందు కనిపించని దురాత్మలకు అంతుపట్టనిదై ఉన్నది. సాతాను, వాని అనుచరులకు మనగురించి తెలుసు కనుక దానిని అర్థము చేసుకోలేరు. దేవుడు శిక్షించడానికి ఏ కారణాలనైనా వెదుకుతుంటే వారికా వివరమంతా తెలుస్తుంది. వారికి పాపము తెలుసు కాని కృపను అర్థం చేసుకోలేరు. గాబ్రియేలు, దూతల సమూహము, దేవుని కుమారుడును, సృష్టికర్త అయిన క్రీస్తును ఎరిగిన వారు. ఆయితే ఆయన ఎందుకు శరీరధారియైయున్నాడు? క్రీస్తు జనులైన వారు లక్షలకొలది మందితో కలసి నిత్యత్వానికున్న మంచి, చెడులను గూర్చి ప్రకటించే పరిచర్య ఈ లోకమందు కృపను కనబరిచే నిర్దిష్టమైన, ప్రత్యేకమైన, సార్వత్రికమైన పరిచర్య.

**అయిదవది**, పౌలుకును, మిగతా అపోస్తులులకు కలిగిన ప్రత్యక్షత వలన ఇక్కడ పౌలు ఇస్తున్న వివరణ పాపము వలన ఘోరముగా మరుగుచేయబడిన మంచి ప్రణాళికను కాపాడుటకు చేసిన ప్రయత్నము కాదు. అది ఆయన నిత్యత్వ ప్రణాళికల క్రమాన్ని నిర్ధారిస్తుంది. ప్రతి క్రీస్తు అనుచరుని ద్వారా అంగీకార యోగ్యముగా కృపా సువార్త ప్రకటించబడే సమయానికే దేవుడు పని చేయడము కాదు గాని నిత్యత్వానికిని అయివుంది.

**చివరకు**.. ఇక్కడ ఇది నేను గ్రహించునట్లు స్పష్టముగా ఉంది! క్రీస్తు సంఘమనేది బోధింపబడునట్లును లేక ఆరాధనాకార్యక్రమాలు జరుగు నట్లును ప్రజలను సమకూర్చే దుకాణము కాదు. పెద్దవారిని, చిన్నవారిని మంచి విలువలు కలవారిగా తీర్చిదిద్దుటకు కార్యక్రమాలను చేపట్టే క్లబ్ కాదు. మన కోసం మంచి స్నేహితులను, సహచరులను

కనుగొనునట్లు సాంఘీక కార్యాలయము కాదు. ఇవన్నియు మన స్వభావానికి మంచి విషయాలు కాగలవు కాని అవి మన ఉద్దేశ్యము కాదు, అతి ప్రాముఖ్యమైన విషయాలునుకాదు.

మనలో పూర్తిగా నాకు, జ్ఞానంతో నింపబడిన అనేకులకు క్రీస్తు శరీరము విషయములో దేవుని ప్రణాళిక కష్టతరమైనది కాదు. కాని అది దాని స్వభావమై యుంది. ప్రజలు భద్రతను కోరుకుంటున్నారు కనుక వారి ఉనికిని కాపాడుకొనుటకు సంస్థలుగా పనిచేయుటకు మొగ్గు చూపుచున్నారు. మనం గుర్తింపును కోరుకుంటున్నాము గనుకనే దానిని వ్యవస్థీకరించుట వలన మనం అన్నిటికి లోబడుతున్నాము. క్రీస్తు శరీరానికి ఏవిధమైన వ్యవస్థ అక్కరలేదు, పాపము చేయునప్పుడును ప్రజలు భద్రముగా ఉంటారు, నాయకులు సహితము రహస్యముగా పాపము చేస్తున్నను గుర్తింపు పొందుతారు. కాని, వ్యవస్థ కార్యక్రమాలను చేపట్టునట్లు నడిపించినప్పుడు, ప్రజలు లోకానికి సువార్తను అందించు విషయములో వారి స్వప్రయోజనాన్ని కోరుకుంటూ వారి కార్యకలాపాలలో నిమగ్నమైనప్పుడు, నాయకులు వారు కలిగిన బాధ్యత అనగా క్రీస్తు జనులను సువార్త విషయములో శక్తిమంతులను చేయు పనిలోవారికి గుర్తింపు తెచ్చుకొనే విధముగా పనిచేసినప్పుడు మనము పాపమునకు లోనయ్యే ప్రమాదముంది. చాలా విచారకరం, పరిశుద్ధాత్ముడు మనలను శక్తిమంతులనుగా చేయుచు తాను నెరవేర్చుకోవాలనుకొను ఆయన కృపాసువార్త ప్రజలందరికి చేరవలెనను ముఖ్యఉద్దేశాన్ని కోల్పోతున్నాము.

ఇదంతయు మనము కలిగి యుండవలసిన పునాదులలో నుండి నాలుగు ముగింపులకు నన్ను నడిపిస్తుంది. 1. క్రీస్తు అనుచరులందరిని పురికొల్పాలి, 2. నూతన సంఘములను కట్టాలి. 3. పొరుగు ప్రాంతాలలో, పట్టణాలలో, ప్రతి దేశంలోని ప్రతి పురుషుడు, సీయు, పిల్లలు యేసును గూర్చిన సువార్తలో దేవుడిచ్చే కానుకను పొందుకొనుటకైనను, తిరస్కరించుటకైనను సువార్తను విని, అర్థం చేసుకొనేటట్లు చూడాలి. ఒకటి, దేవుడు ఈ లోకములో ఏమి చేయాలనుకొనుచున్నాడో ఆయన క్రీస్తు ప్రజలందరి ద్వారానే చేస్తాడు. రెండు, క్రీస్తు ప్రజలందరి ద్వారా దేవుడు లోకములో తాను ఏమి చేయదలచుకున్నాడో, అది ఆయన వారికున్న వరములను అభ్యాసము చేయుట కంటే మొదటిదియు, అతి ప్రాముఖ్యమైనదిగా ఎంచి ఎవరైతే క్రీస్తు ప్రజలను సువార్త విషయంలో శక్తిమంతులుగా చేస్తారో ఆ నాయకత్వ బృందాల ద్వారానే చేస్తాడు. మూడవది ఈ లోకంలో ఏమి చేయదలచాడో ఆయన దానిని వికేంద్రికరణ ద్వారా జరిగిస్తాడు. నాలగవది, దేవుడు ప్రతి సంఘము కలిగియున్న బాధ్యత ప్రకారము దాని సమీపమున నున్న ప్రాంతాలకు ఏమిచేయదలచాడో, అది ఆయన స్థానిక సంఘాలు సువార్త విషయంలో, దాని విస్తరణ విషయములో లెక్కచెప్ప వలసియుందని ఎంచి వెళ్ళుటకును, పంపుటకును, పాల్గొనుటకును, సహకరించుటకును నేరుగా పాల్గొనుట ద్వారా జరిగిస్తాడు.

ఇదంతయు సంఘాన్ని గురించి దేవుడు రూపించిన ఉద్దేశములోనికి మరల్చబడడానికి మరి యొక ముగింపునకు నన్ను నడిపిస్తుంది. క్రీస్తు ప్రజలను వీటి విషయములో మనము ఎంతగా బలపరుస్తామో అంతగా వారు బలపరచబడతారు. వేదాంతముచాలా బలహీనమైనది, అసంపూర్ణమైనది. అందువలన క్రీస్తు ప్రజలును, లోకస్థులును ఒక కార్యక్రమము విషయములో ఇప్పుడు కొనసాగుతున్నదే మన ప్రభావానికి విలువైన కొలతగా నమ్మునట్లు నడిపించబడుతున్నాము. ఈ అసత్య నమ్మకము మన సంఘములో అనేక మంది ప్రజలు చేరుతున్నా, లేక ఆత్మ నింపుదల కలిగి ఉండినా మనం మన ఉద్దేశమును సంపూర్తి చేస్తున్నట్లు క్రీస్తు ప్రజలను,నాయకులను భ్రమపరుస్తుంది. వాస్తవానికి, ఈ రోజుల్లో పాశ్చాత్య సంఘములను చూస్తుంటే దేవునితో ఉన్న అన్యోన్యతను ప్రజలు కోల్పోతున్నారు. అయితే మా పట్టణములోని సంఘము సంఖ్య విషయములో తగ్గుతుంది. అయితే వాక్యానుసారముగా చూస్తే మేము మంచిస్థితిలోనే ఉన్నాము. కేవలము మంచి స్థితిలో ఉండడము మాత్రమే కాదు గాని ఇతరులు గ్రహించునట్లు మంచి మాదిరియై ఉన్నాము.

ఆయా పరిస్థితులను బట్టి, ఆయా ప్రదేశాలను బట్టి, ఆయా సంస్కృతులను బట్టి విధానాలు మారతాయి అనే మోసములో పడిపోకుండునట్లు నేను పరిశుద్ధగ్రంథము నుండి సంఘము గురించి నేర్చుకొనిన విషయాలతో ఒక చక్కటి ప్రణాళికను తయారుచేసాను. నేను ఆ ప్రణాళికా అన్వయాన్ని లెక్క ఒప్ప చెప్ప వలసిన పరిధిగా ఎంచాను. లెక్క ఒప్ప చెప్ప వలసిన పరిధి పరిశుద్ధాత్మ దేవుని మన చుట్టూ మనకు అందుబాటులో వుండే భూభాగాన్ని ఇమ్మని కోరుకుంటుంది. అందువలన అక్కడ నున్న ప్రతి పురుషుడు, స్త్రీయు, పిల్లలును సువార్తను విని, అర్థం చేసుకొని యేసును రక్షకునిగా అంగీకరించుటకైనను లేక తిరస్కరించుటకైనను ఒక అవకాశాన్ని కలిగియుండునట్లు ఒక నిర్దిష్ట సమయములో మనకు ఉన్న వనరులన్నిటిని బలపరచుకోవడానికి వీలు కలుగుతుంది. ఆయన యందు విశ్వాసముంచిన వారు ఒక స్థానిక సంఘ జీవితము లోనికి అడుగు పెడతారు. ఆ సంఘము 1.వారిని వారు కలిగియున్న యాజకత్వాన్ని అభ్యాసముచేయునట్లును, పరలోకపు తండ్రితో అన్యోన్యత లోనికి ఎదుగునట్లును బలపరుస్తుంది. 2. పరిశుద్ధాత్మ దేవుడు వారికిచ్చిన సంబంధులందరికి వారి నిర్దిష్టమైన, ప్రత్యేకమైన కృపా సాక్ష్యమును చెప్పే విషయములో లెక్క ఒప్పచెప్పు వారిగా ఉండుటకు బలపరుస్తుంది. 3.దేవుడు వారికిచ్చిన తలాంతులను గుర్తించుటకు తగిన పరిస్థితులను ఏర్పరుస్తుంది, మరియు వాటిని సంఘములో వాడునట్లు బలపరుస్తుంది, అన్నిటికంటే ముఖ్యముగా వారి జీవితకాలములో వారు ఎక్కువగా గడిపే ప్రాంతములలో వాడునట్లు బలపరుస్తుంది.

నేను ఎరిగిన సంఘ వేదాంతానికి లెక్క ఒప్ప చెప్ప వలసిన పరిధి విరుద్ధముగా ఉంది. మన ప్రభావము నేను ఆలోచనాత్మక విధానముగా పిలుచుకొనే దానిచేత ఇంతకు ముందు కొలవబడేది. ప్రత్యేక విధానములో మాట్లాడాలంటే మనలను మనము కొలుచుకోవడము తృప్తిని, భద్రతను, ఆత్మ సంతృప్తిని కూడా కలిగిస్తుంది. మనం ఏవిధమైన ఆత్మీయ పదములు వాడుతున్నామనేది కాదు గాని మనం పెద్ద సంఘమయ్యా లేదా అనుదానిపైనే మన నిజమైన పనితనం కొలువబడింది. ఈ ప్రజలు ఎక్కడి నుండి వచ్చారో, వారి కుటుంబాలలో,వారి సంబంధ బాంధవ్యాలలో వారి విశ్వాసము వలన ఎలా ఉంటున్నారో అనేది తదుపరి విషయం. అయితే మనం నివసించే సమాజములోని వాస్తవికతల నడుమ అదే సమాజములోనున్న క్రీస్తు సంఘముతో సహకరిస్తూ సంఘమునకున్న సువార్త ఉద్దేశముతో మనలను మనము సరిచేసుకోవడము ప్రాముఖ్యమైన విషయము. మనము నివసిస్తున్న సమాజములో సువార్త సరియైన రీతిలో ప్రకటింపబడుతుందా? అనునది మూల ప్రశ్న అయినది. ఆ ప్రశ్న సులువుగా కొలవదగిన ప్రశ్న!

మీకు, నాకును వేయబడుతున్న నిజమైన ప్రశ్న ఇది మాత్రమే; అధిక సంఖ్యలో ప్రజలు మన సంఘములకు హాజరవుతూ, వారి విశ్వాసానికి అనుగుణముగా జీవించకపోతే సంతృప్తి కలుగుతుందా? ఆ ప్రశ్నకు తగిన సమాధానముగా విశ్వాసులు నమ్మేదే వారి ఉద్దేశమని మరియు మనం నివసించే సమాజములో మనము నిజముగా ప్రభావము చూపగలమో లేదో నిర్ధారిస్తుంది.

## అధ్యాయము – 4

## దేవుడు సంఘమునకు నాయకత్వాన్ని ఎందుకు ఇచ్చాడు?

రాబర్ట్ గ్రీన్ లీఫ్ ఈ దినపు పాశ్చాత్య క్రైస్తవ సంస్థలు నాయకత్వము విషయములో ఎందుకు విఫలమవుతున్నాయో ఈవిధముగా వ్యాఖ్యానించారు. “సరియైన రీతిలో నాయకత్వాన్ని జరిగించుటలో మన సంస్థలు విఫలమవటానికి గల కారణం, పెద్ద, చిన్న నాయకులు అనే బేధము ఉండి వారి మధ్య నున్న సమన్వయ లోపమే”. ఏక నాయకత్వ విధానము ఉండుట వలన పతనావస్థ కలుగుతుంది అనుటకు ఆయన తన మాటలను ఈవిధముగా కొనసాగించాడు, “ఒక్క నాయకుడే అందరి కంటే పైగా నుండుట విభిన్నమైనది, నాశనకరమైనది”.

ఈ వ్యాఖ్యానము పాశ్చాత్య దేశాలలోని స్థానిక సంఘాలలోని నాయకత్వ సత్యమును ఏ మాత్రమును తక్కువ చేయుటలేదు, విసర్జించుటను లేదు. అనేక పుస్తకాలు ప్రస్తుతమున్న లోక నాయకత్వ విధానాలు సంఘాలలోను, క్రైస్తవ సంస్థలలోను ప్రాకి చెరిపివేస్తున్నాయని చెప్పుచున్నవి. ఈ ప్రభావము సరిచూడలేనంత గొప్పదై వుంది. దేవుడు మనకిచ్చిన నాయకత్వమును సరిగానెరవేర్చలేక పోతే క్రైస్తవ ప్రజలందరు పేదవారు అవుతారు. వారి జీవిత నాణ్యత మీదను, వారి జీవన ప్రమాణముల మీదను ఈదినములలోని సంస్కృతి చాలా ప్రభావం చూపుతుంది. జీవితంలో ఏదియు స్థిరమైనది కాదు. క్రైస్తవులు సాధారణమైన జీవితాన్ని, గందరగోళ జీవితాన్ని జీవించుటకు ఏమాత్రం ఇష్టపడరు కాని వారి ఆత్మలు వెలిగింపబడిన దినమునుండి దేవుడు వారి నుండి ఆశించిన విధంగా జీవించుటకు పరిశుద్ధాత్మకు సహకరించుటకు ప్రారంభిస్తున్నారు. వారు సమయానుకూలముగా పరిశుద్ధాత్ముని నడిపింపును బట్టి చురకుగా ఎప్పుడు పనిచేయరో వారు అప్పుడు దేవునికి విరోధముగా ఉంటారు.

నా జీవితములో నేను అనేక సంఘాలను దర్శించి విజయవంతమైన క్రైస్తవ ప్రజలు దేవుని వాగ్దానాలను, ఆయననుండి వారు ఆశించిన వాటిని ఎందుకు పొందుకొనలేదో చాలా కారణాలు తెలుసుకొన్నాను. వాటిలో అనేక కారణాలు మన చుట్టూనున్న లోక పరిస్థితులపై, సాతాను శక్తులపై కేంద్రీ కృతమైయున్నవి. అనేకులు లోక ప్రభావం వారిపై నుండుట వలన వారిమనస్తత్వం విషయములో విఫలమై, క్రీస్తు అనుచరులపై నిందను మోపుతున్నారు. ఈ విధమైన ప్రవర్తనను బట్టి, వారు చేయు నేరారోపణను బట్టి వారిలో మనము గొప్ప సవాలు సరిగా చొచ్చుకొని పోలేదని నేను నమ్ముతాను. బాధ్యత కల్గిన నాయకులు, ఆరోహణుడైన యేసుని పిలుపుకు నిజముగా పిలుబడిన వారు, పరిశుద్ధాత్మ చేత నింపబడినవారు వారిపై మోపబడిన నిందల విషయంలో లేఖనాలను ఆధారం చేసుకొని సింహం భాగమును భరించాలి.

గ్రీన్ లీఫ్ పాశ్చాత్య దేశాలలోని సంస్థల నాయకత్వం విషయంలో చేసిన విమర్శ సరియైనదే. ఒక మనుష్యుని ఆధిపత్యాన్నికనబరిచే విధానం అనగా సి.ఇ.ఓ, లేక ప్రెసిడెంట్, లేక సీనియర్ పాస్టర్ వంటివి అన్ని మానవ సంస్థలను తినివేసే క్యాన్సర్ వంటివి. ఆ క్యాన్సర్ యవ్వన నాయకుల ఊహాలలోను, ప్రస్తుత మందున్న శిక్షణా కేంద్రాలలోను చొచ్చుకొని పోతుంది. ఈవిధమైన నాయకత్వం వలన నమ్మకత్వము, బాధ్యతల విషయంలో నాయకుడు విఫలమవుతున్నాడని గ్రీన్ లీఫ్ అభిప్రాయం. ఉన్నతస్థానంలో నాయకత్వ ధోరణి మనకు సాధారణ విషయముగా మారి నమ్మకస్థులైన వారిని అందించడం కష్టంగా మారింది. మనుష్యులు ఉన్నత స్థానంలో వుండాలను నాయకత్వ ధోరణివలన మనం మన బలాన్ని కోల్పోయి ఆత్మీయ మరణం తథ్యమయ్యే పరిస్థితులలో విడిచి పెట్టబడ్డాము.

లోకసంబంధమైన సంస్థలలోనున్న నాయకత్వమే పేరు మోసిన క్రైస్తవ సంస్థలలోని నాయకత్వం కంటే మెరుగ్గా నున్నది. లోకసంబంధమైన నాయకత్వమే బాగుందన్న గ్రీన్ లీఫ్‌కున్న అభిప్రాయం వాటి నైతిక విలువలను బట్టి కాదుకాని వారే వారికివ్వబడిన నాయకత్వం విషయంలో దేవుని సేవకుల కంటే నమ్మకంగాను, చురుకుగాను నుంటున్నారు. దేవునిలో మనం కనుగొనిన నాయకత్వాన్ని మించిన మరొక నాయకత్వం వుండకుండా జాగ్రత్తపడాలి.

మూడు లేఖన భాగాలు నూతన నిబంధనలోని క్రీస్తు ప్రజల నాయకత్వాన్ని గురించి చక్కగా మాట్లాడుచున్నవి. మరింత ఎక్కువగా చెప్పాలంటే నాయకత్వం గురించి చెప్పబడవలసిన విషయాలన్ని వీటిని ఆధారం చేసుకొనే చెప్పబడాలి. అవి క్రొత్తనిబంధన సంఘనాయకత్వం వుండవలసిన సంస్కృతిలో నుండి వచ్చినవి. మొదటి వాక్యభాగం ఎఫెసీ 4:11-12 నాయకత్వం ఎందుకు ఉన్నదో చెప్పుతుంది. రెండవది 1కొరింథి 12వ అధ్యాయము నాయకత్వ నిర్మాణాన్ని గూర్చి మాట్లాడుతుంది. నేను నిర్మాణము అనే పదాన్ని నాయకత్వాన్ని గూర్చిన సార్వత్రిక, మూలాధార నియమాలను గూర్చి మాట్లాడుకే వాడాను కాని చారిత్రాత్మకమైన, వేదాంతపరమైన వాదనకు దారి తీయుటకు కాదు. మూడవ వాక్యభాగం మత్తయి 20లో యేసునుండి నాయకత్వాన్ని గూర్చిన సూచనాత్మకమైన విధానాలను పొందుకొన్నాము. నిజానికి, క్రొత్తనిబంధన నాయకత్వం గూర్చి ప్రాముఖ్యమైన వాక్యభాగంగా ఏదైనా చెప్పబడిందా అంటే నేను నమ్మేది దీనినే.

**క్రొత్త నిబంధనలోని నాయకత్వ లక్షణాన్ని, పాత్రను అనుసరించుట నేర్చుకోవాలి.**

ఎఫెసీ 4: 11-12లోని మొదటి భాగం నుండి నేను చాలా చెప్పాలి, లేనియెడల అనేక మంది నేను లోతుగా చెప్పలేదని విచారిస్తారు. కాని, బలమైన అనేక వాదనలు లేవనెత్తబడిన తరువాత పనికమాలిన విషయాలు ప్రబలిన తరువాత నాకు రెండు ప్రాముఖ్యమైన విషయాలు మిగిలినట్లు కన్పిస్తుంది. మనం దేవుని సంపూర్ణమైన ప్రభావాన్ని చూడాలనుకుంటే ఈ ప్రాముఖ్యమైన విషయాలు మిగిలిన వాదనలన్ని చెరిపివేయబడిన తర్వాత పరిగణనలోకి తీసుకోవాలి.

ఎఫెసీ 4:13 “పరిశుదులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మముజరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులను గాను, కొందరినికాపరులనుగాను, ఉపదేశకులనుగాను నియమించెను”.

ఒకటి, క్రీస్తు తన సంఘానికి వరములను అనుగ్రహించి యిచ్చిన ప్రజలు నేరుగా దేవుని వలన యివ్వబడిన ఆలోచనాత్మకమైన వరమైయున్నారు. ఈ విధంగా వరముగా ఇవ్వబడడం వలనను యేసు తన శరీరం పట్ల కనబర్చే ప్రేమ ఎక్కువగా కనబడుతుంది. నేను ఈ వచనాలలో మోషే చేత వ్రాయబడిన ఆదికాండము 1 మరియు 2 అధ్యాయాలలో వ్రాయబడిన దేవుని జ్ఞాన దృష్టిని, పోలికను చూస్తున్నాను. గొప్పవాడైన సర్వజ్ఞానియైన దేవుడు నెరవేరునట్లు దేవుని పరిపూర్ణమైన కార్యాన్ని ప్రసాదించుచున్నాడు. ఆయన గుణలక్షణాలన్నియు ఆయన సౌందర్యాన్ని, అధికారాన్ని, తన స్వరూపమందున్న మనిషిని ప్రతిధ్వనిస్తున్నాయి. కాని దేవుని శక్తివంతమైన హస్తము వలన సృజింపబడిన ఈ సృష్టిలో ఏదో కొదువ కన్పిస్తుంది. అది మానవ సంబంధమైన అనుభవాన్ని బట్టి చెప్పతగినది కాదు కాని దేవుడే దానిని గ్రహించాడు కాని ఆయన కూడా దానిని స్పష్టముగా బర్తీ చేయలేడు. ఆదామునకు సహకారి కావలసి వచ్చెను. ఆ సహకారము యేదో ఒక విధంగా వుండకూడదు కాని తన వలెనే వుండి, సృష్టి రీత్యా తనకు ఇవ్వబడిన దేవుని గుణగణాలను తనలో కలిగి యుండి మిగిలిన సృష్టియంతటికి వేరుగా నుండాలి. అంతేకాదు ఆమె ఆదామునకును భిన్నముగా నుండాలి. దేవుని స్వరూపమందున్న వారిరువురి వలన మానవ అనుభూతి యొక్క సంపూర్ణత కనబడాలి. దేవుడు ఈ అవసరతను ముందుగానే చూచి ఆదామునకు ఒక బహుమానమును ఇచ్చాడు... అంతేకాక ఆయా సమయాలయందు అతనికి అనుగ్రహింపబడిన వాని సంతానం అతనిని పోలియున్నారు.

ఈ వాక్యభాగము సమస్తాన్ని ముందుగా చూచి అనుగ్రహించే దేవునిని గూర్చి మాట్లాడుతున్నట్లు నాకన్పిస్తుంది. యేసు తన సంఘం కొరకు మరలా వచ్చు దినము వరకు అది ఎలా వుండాలో, ఎలా మారాలో ముందుగానే చూస్తున్నాడు. అయినను అన్ని సమకూర్చబడినప్పటికి ఇంకా ఏదో కొదువగా నున్నది. పెద్దలు, సేవకులు స్థానిక సంఘానికి ముఖ్యమైన వారైతే, పరిశుద్ధాత్ముడు దేవుడు ఈ లోకంలోను, తన ప్రజలలో జరిగించు వాటికి అదృశ్య శక్తియైతే ఇంకనూ నాకేదో సంఘంలో కొదువగానున్నట్లు కన్పిస్తుంది. అపొస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, బోధకులు వారికివ్వబడిన పాత్రను, పిలుపును సంఘంలో ఇంకను నెరవేరవలసిన విషయంగా యేసు చూస్తున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా సంఘాలలో తన ప్రజల చేత వాడబడుతున్న వరముల గురించి తరువాత మరింత ఎక్కువగా చెప్పబడుతుంది. ఇప్పుడు ఒక్కమాటలో తేల్చి చెప్పాలంటే దేవుని ప్రజలు వారికివ్వబడిన దైవీకమైన బాధ్యతను, ఉద్దేశ్యాన్ని నెరవేర్చునట్లు వారికి తెలియకుండానే ముందుగా దేవుడు అవసరంగా చూచుట వలన తనసంఘానికి ఇవ్వబడినవి.

దేవుని సంఘముతో నాకున్న 30సంవత్సరాల అనుభవం నన్ను ఒక ప్రశ్న వేసుకోవడానికి పురికొల్పుతుంది, “సంఘజీవితంలో ఈ వరములు అనుగ్రహింపబడిన వారిలో ఎవరైనను లేకపోతే సంఘము ఏమి కోల్పోతుంది?” సంఘం తనకున్న స్వభావాన్ని, ఉద్దేశాన్ని, మరియు దానితో పాటు దానిచుట్టూ నున్న లోకం పై దాని ప్రభావాన్ని కోల్పోవునట్లు చేసేదేమిటో, సంఘం ఏమి కోల్పోతుందో మున్ముందు చూడబోతున్నాము. ఈ ప్రజలు వారిని వారు ఎలా నడిపించుకుంటారు? వారు ఎలా గుర్తింపును పొంది,తర్ఫీదును పొందుకొంటారు? వారు వారి లెక్క ఒప్ప చెప్పవలసిన పరిధిని ఎక్కడ కనుగొంటారు? ఈ ప్రశ్నలన్నింటి కంటే కూడా ఈ మొదటి ప్రశ్న ప్రధమముగా ఉంటుంది. ముఖ్యాంశముగా సంఘములో నెరవేరవలసిన వరములను గూర్చి ఎఫెసీ 4:11లో మనం కనుగొనగలము. మన స్థానిక సంఘ పరిస్థితులను ఆధారం చేసుకొని సంఘాన్ని నడిపిస్తే యేసు తన సంఘానికి వరములను అనుగ్రహించుటలో ఉన్న సంపూర్ణతను కోల్పోతాము. ఒక వ్యక్తి అందరికంటే పైన వుండే నాయకత్వ విధానానికి వున్న బల, బలహీనతల ప్రభావము వలన మనము మరణిస్తాము. ఆ వ్యక్తియే గాని, స్త్రీయేగాని పునరుత్థానుడైన యేసుని వలన ఆత్మవరము అనుగ్రహింపబడి వాడబడుతున్న వారైనను సరే మనపై దుష్ప్రభావాన్నే చూపుతారు.

ఈ అయోమయ పరిస్థితిని మనం ఒక సాధారణ విషయముగా ఎంచునట్లు చాలా కాలము నుండి సంఘములలో పాతుకుపోయింది. మన ఆదిమ సంఘ పెద్దలు సహితము దీని విషయంలో పోరాడలేదు. సంఘచరిత్రపై జరిపిన ఓ చిన్న సమీక్ష ఈ బలహీనత తొందరగానే సంఘములోనికి చొచ్చుకొని సంఘ పరిస్థితిని ఆధీన పర్చుకొందని తెలుపుతుంది. కేవలము గత శతాబ్దంలోమాత్రమే పాశ్చాత్యేతర సంఘాలు పాశ్చాత్య సంఘాలను అధిగమించి సేవ జరిగించినప్పుడు మాత్రమే మనం సంఘము సంప్రదాయబద్ధంగా నుండుట గమనిస్తున్నాము. పాశ్చాత్య దేశాలకు ఆవలనున్న సంఘాలు గత శతాబ్ధంలో నాటకీయంగా అభివృద్ధిచెందినప్పుడే ఎఫెసీ 4:11లోనున్న లేఖనానుసారమైన వ్యవస్థ సంఘంలో ప్రభావం చూపింది. తత్ఫలితంగా ఆరోగ్యకరమైన నాయకత్వం చోటుచేసుకుంది.

నేను, నా భార్య మా జీవిత కాలంలో ఆయా సమయాలలో యాభై దేశాలలోని నాయకత్వ కేంద్రమైన సంఘాలను దాదాపు దర్శించాము. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలలో మేము పెద్ద సంఘాలు విస్తరించడం చూసాము. మేమును అమెరికాలో అలాగే చేశాము కాని ఎంతో తేడా వుంది. అమెరికాలో చిన్న చిన్న సంఘాలను నిర్మించిన పెద్ద సంస్థలను కొన్నింటినే కనుగొన్నాము. వాటిలో అనేకం ప్రాధమిక దర్శనాన్ని నెరవేర్చుటకు కాదు గాని సంఘంలో నున్న నాయకుల, సభ్యుల తీరని కోరికల వలననే నిర్వచించాయి.

కాని ఆ దృక్పధము అమెరికా బయట ప్రాంతాలలో చాలా విభిన్నమైంది. నేను పాశ్చాత్యేతర దేశాలలో చిన్న చిన్న సంఘాలను అక్రమమైన రీతిలో నిర్మించడం అరుదుగా చూసాను. మరియు వాటిలో అనేక సంస్థలు వారి

సంఘాలు వందలకొలదిగాచూపిస్తున్నారు. వారు సంఘ స్థాపనను జరిగిస్తున్నట్లు కన్పించే విధంగా పనిచేయట్లేదు గాని వారి అంతరంగమందున్న ఉద్దేశ్యం స్పష్టమైయుంది. వారు పెద్ద సంఘాలను కట్టాలను ఉద్దేశం కలిగి లేరు కాని వారున్న ప్రాంతపు, దేశపు, పట్టణపు ప్రజల వద్దకు సువార్తను విస్తరింప చేయాలనునదే వారి ముఖ్యమైన వుద్దేశ్యము. నూతన నాయకులను అందించి నూతన సంఘాలను స్థాపించడంఊపిరి పీల్చుకోవడం వంటిది.

మరి ఈ రెండు పరిస్థితులు ఎందుకు చాలా తేడాగా నున్నవి? సమాధానములోని ఒక భాగము ఎఫెసీ 4:11లో వుందని నేను నమ్ముతాను. పాశ్చాత్య దేశాలలో ఎక్కువ శాతం సంఘాలు నాయకున్ని, కాపరిని పరిశుద్ధాత్మ దేవుని వలన అనుగ్రహింపబడిన వారిగా ఎంచి వారి వలననే సంఘాలు నడిపింపబడుతున్నాయి. ఆ సంఘ పరిస్థితి వారిని వేడుకొనేదేమిటంటే సంఘంలో నాయకత్వ ధోరణి మారాలని. కాని ఇతర దేశాలలో నున్న సంఘ నాయకత్వంలోనైతే ఈ వాక్యభాగం పై క్షుణ్ణమైన చర్చ జరిపి అందరును సంఘాభివృద్ధికి పాటుపడుతున్నారు.

వారిలో కొందరు కాపరులును, బోధకులును కాకపోవచ్చు కాని అపొస్తులులై యున్నారు. అంత మాత్రమే కాదుగాని పాశ్చాత్యదేశాలలో లేని విధంగా వేర్వేరు వరములను అనుగ్రహింపబడిన వారికి సహకరించడం నేర్చుకొన్నారు. తత్ఫలితంగా దేవుని ప్రజలు పరిశుద్ధాత్ముడు నింపుచున్న శక్తిని లోకంలో కనబర్చగల్గుతున్నారు.

అయితే, పునరుత్థానుడైన యేసు తన సంఘంలోని జనులకు ఏమి చేయుటకు వరములను ఇచ్చాడు? ఈ లేఖన భాగంనుండి ఎత్తి చూపబడవలసిన రెండవ ప్రాముఖ్యమైన విషయమిది. పౌలు వరములను అనుగ్రహింపబడిన ప్రజలు వ్యక్తిగతంగా యేమిచేయవలసి యుందో సరిగ్గా వివరించక పోవడం గమనార్హం. తన మనస్సులో దాగివున్నదేమిటంటే అందరూ సహకరించుకొంటూ చూపాల్సిన ప్రభావమేనని. పునరుత్థానుడైన యేసుని వలన వరములివ్వబడిన వారందరూ దేవుని సేవ జరిగించుటకు తన ప్రజలను పురికొల్పవలసిందే.

ఎఫెసీ 4:13 “పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మముజరుగుటకును”

ఈ సేవా దృక్పథం ఇప్పటికే పౌలు ఎఫెసీ పత్రికలో చెప్పిన రీతిగా రెండు ముఖ్యమైన విధానాలలో జరగాలి. ఒక విధానమేమిటంటే వాడబడే వ్యక్తి యొక్క జీవితము, సాక్ష్యము. రెండవ అధ్యాయములో పౌలు తన కుమారుని స్వారూప్యములో సృజించుటలో దేవుని మహత్తర పనిని గూర్చియు, మనం చేయుటకు ఆయన ఉద్దేశించిన మంచి పనులను చేయునట్లు మనలో ప్రతి ఒక్కరికి ఇవ్వబడిన మంచి ఈవులను గూర్చియు మాట్లాడుచున్నాడు.

ఎఫెసీ 2:8-10 “మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు, దేవునివరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాటి యందు మనమునడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్ క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసు నందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము”.

అయితే ఈ సేవ విషయంలో మరో విధానముంది. స్థానికపరంగానైనా, పట్టణపరంగానైనా, రాష్ట్రవ్యాప్తంగానైనా, దేశవ్యాప్తంగానైనా లేక విశ్వవ్యాప్తంగానైనా విశ్వాసులందరూ కలసి పనిచేయుట వలన సామూహిక ప్రభావముండాలి. అదే విషయాన్ని యేసు యోహాను 17వ అధ్యాయంలో చెప్పాడు. పౌలు కూడా ఈ ప్రభావము యొక్క ప్రాముఖ్యతను ఎఫెసీ 3:10,11 లో చెప్పాడు. పెంతెకొస్తు దినము నుండి యేసుని రాక వరకు ప్రతి క్రైస్తవుని పై నిత్యత్వ అదృశ్య శక్తుల ప్రభావము వలన వ్యక్తిగత సాక్ష్యములు లోకములో ప్రభావాన్ని చూపుతాయి.

ఎఫెసీ 3:8-11"దేవుడు మన ప్రభువైన యేసునందు చేసిన నిత్య సంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును,అధికారులకును, సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి, శోధింపశక్యముకాని, క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకును, సమస్తమును సృష్టించిన దేవుని యందు పూర్వకాలము నుండిమరుగైయున్న ఆ మర్మమును గూర్చిన యేర్పాటు ఎట్టిదో అందరికిని తేటపరచుటకును, పరిశుద్ధులందరిలో అత్యల్పుడైననాకు ఈ కృప అనుగ్రహించెను".

ఈనాడు మనము నాయకులుగా పిలుచుచున్న, క్రీస్తు చే వరములు అనుగ్రహించబడిన వారి కొలమానమేమనగా, క్రీస్తు ప్రజలు వారి వ్యక్తిగత వేదికపై అనగా సందర్భము సంస్కృతి లేదా వారి పనిలో నిత్యత్వపు ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారిని శక్తిమంతులనుగా చేయడమే. ప్రతి తరమువారు నాయకత్వం విషయంలో వైఫల్యాన్ని వింటూనే ఉన్నప్పటికి ఈ సత్యము విషయంలో ఆశించిన మేరకు రాణించుటలో విఫలమౌతూనే వున్నారు.

పౌలు చెప్పిన మాటలలో మనం మన మనస్సులలో తికమక పడునట్లు వరములను అనుగ్రహింపబడిన వారి ప్రాముఖ్యతయైనను, ఒక పరిచర్య కంటే మరొక పరిచర్య ప్రాముఖ్యమైందిగా ఏదియు చెప్పబడలేదు. ఖచ్చితంగా యేసు వరములను అనుగ్రహింపబడిన ప్రజలు ఒకరినొకరు సహకరించుకుంటూ సంఘములో వారి ప్రభావము చూపుట కంటే మరొకటి ఆశించుట లేదని చెప్పుటకు సంశయించనక్కర్లేదు. పౌలు కొరింథీయులకు వ్రాసిన పత్రికలో తన మాటలను బట్టి తన ప్రజల కోసం తనకుండిన గొప్ప భారము సంఘము లోని తన బృందం సంఘములో చూపే ప్రభావాన్ని బట్టి కొలవాలని తాను ఉద్దేశించినట్లు మనకేమైనను అనుమానాన్ని కలిగిస్తున్నాయా? క్రీస్తు ప్రజలు తాను ఆశించిన మేరకు పరలోకపు తండ్రితో అన్యోన్య సంబంధంలోనికి ఎదుగక పోవుట వలన పౌలు వారి కోసం పుస్తకాలు వ్రాయుటను బట్టి, సెమినార్లలలో బోధించుటను బట్టి, వీడియోలు తీయుటను బట్టి తృప్తిచెందుతాడంటారా? లేదా తన చుట్టూ ఉన్న ప్రపంచములో దేవుని కుమారుడైన యేసుని గూర్చిన సువార్తను తనలో ధరించుట ద్వారా తృప్తి చెందాడా ?

అది మనం అపొస్తలుల కార్యముల గ్రంధంలో చూస్తున్న సంక్షిప్త దృక్పధం కాదా? ఇతరులు దానిని గూర్చి సరిగ్గా ఇది పరిశుద్ధాత్ముని కార్యముల గ్రంధం అని పిలువబడాలని అంటున్నారు. ఆయన ఈ లోకమును పాపము విషయంలో ఒప్పింపచేసి తీర్పు తీర్చడమే కాదు కాని వరములను అనుగ్రహింపబడిన క్రీస్తు ప్రజల విషయంలో దేవుడు వారిలో రూపించిన ఉద్దేశాన్ని, వారిద్వారా ఆశించిన ఫలితాన్ని నేరవేర్చుటకు వారిని శక్తిమంతులను చేయుటకు పని చేస్తాడు. ఎఫ్. ఎఫ్. బ్రూస్ తన పుస్తకంలో పౌలుకున్న బృందాన్ని గూర్చి మాట్లాడుతూ క్రొత్త నిబంధనలో సరిగ్గా గమనిస్తే పౌలు తనకున్న అపొస్తలత్వ భారాన్ని సంఘంలో నెరవేర్చుటకు, నిర్వర్తించుటకు తన తరములో 25మంది గల బృందాన్ని నడిపించాడు. మరి మనము ఆ విధమైన సహకార పరిచర్య లేదా లెక్క ఒప్ప చెప్ప వలసిన పరిధి యొక్క అవసరత కలిగియున్నామా? లేదా?

రెండవ వాక్యభాగమైన 1కొరింథి 12వ అధ్యాయము ఎఫెసీ 4:11-12లోని అవే సవాలులను కలిగియున్నది. మరల నేను రెండే ప్రాముఖ్యమైన అంశాలను చర్చించాలనుకుంటున్నాను. అవి నాయకత్వ అంశమునకు దగ్గరగా నున్నవి. సంఘాన్ని శరీరముగా పౌలు చూపించడం కేవలం ఒక ఉపమానాలంకారమై దాని సత్యాల విషయంలో పరిధిని కలిగియుంది. అయితే అది పూర్తి అధ్యాయాన్నే మించిన ఉపమాలంకారము, నమ్మదగిన సత్యాలను దాగియుంది. కొరింథీయులకు వ్రాయబడిన సందేశంలో నాయకత్వ సందేశాన్ని గూర్చి గొప్పగా చెప్పబడిన ఉపమానాలంకారమది. అది నాయకత్వాన్ని గూర్చిన మూల పాఠాలను తెలుపుతుంది.

"ఆయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతి వానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడు చున్నది. ఏలాగనగా,ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధి వాక్యమును, మరి యొకనికి ఆ ఆత్మ ననుసరించిన జ్ఞాన వాక్యమును, మరి యొకనికి ఆఆత్మ వలననే విశ్వాసమును, మరి యొకనికి ఆ ఒక్క ఆత్మ వలననే స్వస్థపరచు వరములను, మరియొకనికి

అద్భుత కార్యములను చేయు శక్తియు, మరియొకనికి ప్రవచన వరమును, మరి యొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి నానావిధభాషలను, మరి యొకనికి భాషల అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడియున్నవి. అయినను వీటనన్నిటిని ఆ ఆత్మ యొకడేతన చిత్తము చొప్పున ప్రతి వానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగచేయుచున్నాడు. ఏలాగు శరీరము ఏకమైయున్ననుఅనేకమైన అవయవములు కలిగియున్నదో, యేలాగు శరీరముయొక్క అవయవములన్నియు. అనేకములైయున్నను ఒక్కశరీరమైయున్నదో, ఆలాగే క్రీస్తు ఉన్నాడు. ఏలాగనగా, యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసులమైనను,స్వతంత్రులమైనను, మన మందరము ఒక్క శరీరములోనికి, ఒక్క ఆత్మ యందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్కఆత్మను పానము చేసిన వారమైతిమి. శరీరమొక్కటే అవయవముగా ఉండక అనేకమైన అవయవములుగా ఉన్నది. నేనుచెయ్యి కాను గనుక శరీరములోని దానను కానని పాదము చెప్పినంత మాత్రమున శరీరములోనిది కాకపోలేదు. మరియు –నేను కన్ను కాను గనుక శరీరములోని దానను కానని చెవి చెప్పినంత మాత్రమున శరీరములోనిది కాకపోలేదు. శరీరమంతయుకన్నయితే వినుట ఎక్కడ? అంతయు వినుటయైతే వాసన చూచుట ఎక్కడ? అయితే దేవుడు అవయవములలో ప్రతి దానినితన చిత్త ప్రకారము శరీరములో నుంచెను. అవన్నియు ఒక్క అవయవమైతే శరీరమెక్కడ? అవయవములు అనేకములైననుశరీర మొక్కటే. గనుక కన్ను చేతితో – నీవు నాకక్కరలేదని చెప్పజాలదు. తల, పాదములతో మీరు నాకక్కరలేదని చెప్పజాలదు.అంతేకాదు, శరీరము యొక్క అవయవములలో ఏవి మరి బలహీనములుగా కనబడునో అవి మరి అవశ్యములే. శరీరములోఏ అవయవములు ఘనతలేనివని తలంతుమో ఆ అవయములను మరి ఎక్కువగా మనపరచుచున్నాం. సుందరములు కానిమన అవయవములు ఎక్కువైన సౌందర్యము కలుగును. సుందరములైన మన అవయవములకు ఎక్కువ సౌందర్య మక్కరలేదు.అయితే శరీరములో వివాదము లేక, అవయవములు ఒక దానినొకటి యేకముగా పరామర్శించులాగున, దేవుడు తక్కువదానికే యెక్కువ వునత కలుగ చేసి, శరీరమును అమర్చియున్నాడు. కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడుఅవయవములన్నియు దానితో కూడ శ్రమపడును. ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితోకూడ సంతోషించును. అటువలె, మీరు క్రీస్తు యొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములైయున్నారు". (1కొరింథి12:7-27).

మొదటిగా, నాయకత్వం సంఘానికి ఇవ్వబడిన వరములను స్థిరపరచాలి. నాయకత్వమందున్న క్రీస్తు ప్రజలు క్రీస్తు అనుచరులలో మొదటి వారును, ముఖ్యమైన వారునై యున్నారు. వారు మొదట నాయకులు కాదు కాని మొదట క్రైస్తవులై యున్నారు. సంఘము విషయంలో నున్న ప్రతి ప్రాథమికమైన నియమము మొదట వారికే చెందుతుంది. 1కొరింథి పత్రికలో పౌలు కనుగొనిన మొదటి ప్రాథమికమైన నియమము, ఆత్మ శక్తి కలిగించు వరము సంఘంలోని ప్రతి ఒక్క విశ్వాసికి చెందుతుంది. ఆ వరములు ఇవ్వబడిన విధానము, ఆ వరములు ఇవ్వబడుటకు గల కారణము, సంఘంలో అవి కూర్చబడిన విధానములన్నియు నాయకత్వ గుంపులో వారికందరికిని చెందుతాయి. అవి స్థానిక సంఘ నాయకత్వంలోనున్న వారికైనా, యేసు ముందుగానే వరములిచ్చి సంఘానికిచ్చిన వారికైనా, అనేక పరిచర్యలున్న సంఘంలోని వారికైనా చెందుతాయి. నాయకత్వం గూర్చి, వరములను గూర్చి ఆలోచిస్తూంటే అనేక సార్వత్రిక సత్యాలు తెలుస్తాయి.

కృపావరములు ప్రతి క్రైస్తవునికి వ్యక్తిగతముగా ఇవ్వబడినవి (7వ). ఏ క్రైస్తవుడును వారిని బలపరిచే, సమర్థులను చేసే ఒక్క వరమైనను ఇవ్వబడకుండా విడిచి పెట్టబడ లేదు. క్రైస్తవులందరును వరముల గుచ్ఛమును కలిగి యున్నారు. నేను ఆత్మ బలపరచు సామర్థ్యపు వరములను గూర్చి మాట్లాడుతున్నాను ఎందుకనగా మనలో ప్రతిఒక్కరము దేవునికి కావాలి కనుక పరిశుద్ధాత్ముడు ప్రతి ఒక్కరిలో పనిచేయును. ఈ వరములు నావని చెప్పుకొనువారు సరిచేయబడవలసి యుంది. పరిశుద్ధాతుని వరములు ఈభూమి మీద నాకు ప్రయోజనము కలుగునట్లు నన్ను వాడుకొనినను అవి నా కొరకు కాకా భూమి మీద సమస్త మానవాళి నిమిత్తమై దేవుని సువార్త ఉద్దేశము నెరవేర్చబడుటకేనని గ్రహించి నేను వరములను సంపాదించలేదు కాని వరములే నన్ను స్వాధీన పర్చుకొనెనని

చెప్పాల్సియుంది. పరిశుద్ధాత్మ దేవుడు సంపూర్తిగా నన్ను వశపర్చుకొని నన్ను వాడుకొనుచున్నాడు కాని అది నా వ్యక్తిగత నెరవేర్పు కొరకు కాదు కేవలం దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికే. అవును నేను నాలోని పరిశుద్ధాత్మ నడిపింపునకు సంపూర్ణంగా సహకరిస్తున్నాను కాని ఆశించేది నా వ్యక్తిగత నెరవేర్పులను కాదు.

వరములు అందరి ప్రయోజనం కొరకు వున్నవి (7వ), ఒక వేళ మనుష్యులందరి ప్రయోజనార్ధమే దేవుని వరము ఒకనికిని, సంఘానికిని ఇవ్వబడక పోతే అసలు ఆ వరములు ఇవ్వబడక పోయింటేనే మంచిది. అవి నేను కలిగియుండునట్లు, హత్తుకొనునట్లు, ఆరాధించునట్లు లేక తిరస్కరించునట్లు నా ఇష్టాన్ని బట్టి యున్నవి కావు. అవి ఇతరుల ప్రయోజనం కొరకును, దేవుని ఉద్దేశ్యం నెరవేరుటకును వుండెను.

మనం పొందుకొనిన వరములు పరిశుద్ధాత్ముని చేత నిర్ణయించబడినవి(11వ), నాకివ్వబడిన వరాన్ని నేను నిర్ణయించుకొని తీసుకొనలేదు. కనీసము నా క్రైస్తవ తల్లిదండ్రులైనను వారి కుమారునికి ఇవ్వబడునట్లు కోరకొనలేదు. నేను వేదాంత విద్యనభ్యసించిన కళాశాల సహితము నాకు ఏ వరము అనుగ్రహింపబడితే ప్రభావవంతమైన సేవ జరిగిస్తానో నిర్ణయించ లేదు. కాని పరిశుద్ధాత్ముడే నాసామర్ధ్యాన్ని బట్టి, దేవుని ఉద్దేశాన్ని బట్టి, ఆయన సార్వభౌమాధికారాన్ని బట్టి నాకు ఇచ్చెను. అయితే నా వ్యక్తిగత సామర్ధ్యాన్ని బట్టి, విశ్వాస జీవితాన్ని బట్టి ఏవి నాకు ఇవ్వ బడుట వలన ఆయన చిత్తమును నా వ్యక్తి గత సంకల్పములను నెరవేరుతాయో వాటినే ఇచ్చెను.

ఈ వరముల నిజమైన ప్రభావము పౌలు శరీరముగా పిలుచుచున్న సంఘస్థులందరి పూర్తి సహాకరం వలననే కొలువబడాలి(12-26). శరీరములోని ఏ అవయవమును ఇతర అవయవము యొక్క విలువను తిరస్కరించ కూడదు. అలాగే శరీరములోని ఏ అవయవమును శరీర పనితనం విషయంలో ప్రాముఖ్యమైన పాత్రను కలిగియున్నానని చెప్పకూడదు. వాస్తవము చెప్పాలంటే ఆరోగ్యవంతమైన శరీరము తనలో దాగియున్న అవయవములను, సున్నితమైన అవయవములను కాపాడే పాత్రను, ఘనపరిచే పాత్రను పోషిస్తుందని పౌలు మనకు చెప్పుచున్నాడు. ఒకే వ్యక్తి సంఘంలో ఉన్నత స్థానంలో ఉండాలను భావన ఈదినాన సంఘాన్ని చెడగొడుతుంది. ఆత్మవరములను గూర్చిన ఈ సంక్షిప్త వివరణను మనం ముగించేముందు అఖరిదైన ఒక పనికిమాలిన విషయాన్ని జ్ఞాపకంచేసుకోవాలి.

ఆత్మవరములను గూర్చియైనను, శరీరమును గూర్చియైనను 4-7వచనాలలో చర్చింపబడిన రీతిగా మరియెక్కడైనను చర్చింపబడలేదు, కనీసము వారిలో వారైనను వాటిని గూర్చి మాట్లాడుకొనలేదు కనుక మనమును వాటిని గూర్చి వాదించుకొనకుండా జాగ్రత్తపడాలి. పౌలు చెప్పేదేమిటంటే దేవత్వంలోని ముగ్గురు దేవుని ఉద్దేశ్యము నెరవేరునట్లు శరీరాన్ని సిద్దపరుచు విషయంలో, శరీరంలోని ప్రతి భాగాన్ని సిద్ధపరుచు విషయంలో కలసి పనిచేయుచున్నారు. ఆత్మదేవుడు ఆ వరములనుపంచుతాడు. కుమారుడైన యేసు ఆ వరములు అనుగ్రహింపబడిన సేవకులను నడిపిస్తాడు. తండ్రియైన దేవుడు వాటి ప్రభావాన్ని ఆధీనపర్చుకొంటాడు. ఈ ప్రత్యక్షతకున్న అర్ధమేమిటి? ఉద్దేశ్యమేమిటి?

1కొరింథి 12:4-6, “కృపావరములు నానా విధములుగా ఉన్నవి గాని ఆత్మ యొక్కడే. మరియు పరిచర్యలునానావిధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు కలవు గాని అందరిలోను అన్నింటిని జరిగించుదేవుడు ఒక్కడే”.

బహుశా తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్ముడైన దేవుడు క్రీస్తు ప్రజలనుండి దేవుని రాజ్యం విషయంలో వారు ఆశించే సహకారం, ఐక్యతల విషయంలో మాదిరియై వుండవచ్చు. సంఘము విషయంలోనున్న దైవికమైన ఉద్దేశాన్ని నెరవేర్చునట్లు దానిని శక్తిమంతునిగా చేసి, నిమగ్నమగునట్లు దానిని పురికొల్పుటకు ఆ ముగ్గురి ద్వారా పరిపూర్ణమైన సహకారము అలుముకుంది. లేఖములలోనున్న సూచనల మేరకు వారి ముగ్గురిలో తండ్రియైన

దేవునికి ప్రాముఖ్యస్థానం కల్పించుటకు అందరిలో ఏకీభావం ఉందని నా ఆలోచన. అందువలన ప్రస్తుతం పాశ్చాత్య దేశాలలో నున్న రీతిగా ఒక వ్యక్తి అందరికి పైగా నుండి పెత్తనం చెలాయించునట్లు తండ్రియైన దేవునితో సమానంగా ఉండ తెగించువాడెవడు? ఖచ్చితంగా ఈ విషయంలో యేసుని మాటలు, స్వలక్షణం పరిగణలోనికి తీసుకొనబడాలి. "క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయనదేవుని స్వరూపము కలిగిన వాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమనియెంచుకొనలేదు గాని.."(ఫిలి 2;5,6). త్రిత్వం దానికి ఉన్న మర్మయుక్తమైన మార్గంలోనే సంఘం దానికుండిన ఉద్దేశాన్ని నెరవేర్చునట్లు సంపూర్ణంగా నడిపించుచున్నది.

అంతేకాదు కానీ మనలో నున్న వ్యత్యాసము ఏ మాత్రమైనను మేలుకరంగా యుందా అంటే అది కేవలం వరముల విషయంలో మాత్రమేనని లేఖనము చెప్పుచున్నది. మనము ఈ మాటలను బట్టి ఆ వరముల చిత్రాన్ని సరిగ్గా గమనిస్తే నాలుగు భాగాలుగా కన్పిస్తుంది. మొదటి భాగము ప్రతి వానికిని ఇవ్వబడిన ఆత్మవరముల సమ్మేళనం. నేను మీ కిస్తున్న సందేశము కేవలము సంఘము పట్ల దేవునికి ఉన్న ఉద్దేశాన్ని ఆలోచించినప్పుడు కలిగిన ఆత్మ నడిపింపును బట్టి కాదు కాని ఆ ఆత్మ వరములు ఒకదానినొకటి కలసి నాలోను, నా ద్వారాను పనిచేస్తున్న విధానమే. రెండవ భాగము దేవుని ఉద్దేశము నెరవేరునట్లు మనలోని సేవ చేయు ప్రతిఒక్కరిని వేరు వేరుగా వాడుకోవడం. వరములు వాడబడునట్లు కేవలం అనంతమైన మార్గములు లేవు కాని నాలో నున్న వరముల సమ్మేళనం ఎప్పుడైనా, ఎక్కడయినా వాడబడతాయి. నిజానికి సేవకు ఉపయోగపడవలసిన ఆ వరముల సమ్మేళనం ఆయా సమయాలలో పరిస్థితులను బట్టి మారుతూనే వుంటుంది.

మూడవ భాగము దేవుని ఉద్దేశము నెరవేరునట్లు సంఘంలోని సేవకులు కలిగియున్న వరముల ప్రభావము. ఇవి బహుప్రాముఖ్యమైనిగా నేను పిలుస్తాను ఎందుకంటే వాటిని చూచునప్పుడెల్లా మహోన్నతుడైన దేవుడు మనలో ప్రతిఒక్కరి ద్వారా జరిగించాలని నిర్ణయించుకొన్నావే జరుగుతున్నట్లు అన్పిస్తుంది. అహం, మొండితనం, దురాక్రమణలు కూడా కొంత మంది ప్రజల సేవకు సాక్ష్యాలు. మంచి పనితనం దేవుని ఉద్దేశాన్ని నెరవేర్చదు. నీ జీవితములో వచ్చిన ఆటుపోటులను, ఇతర వ్యక్తుల వలన నీజీవితము లో చూపే ప్రభావాలను తట్టుకొని త్రిత్వం జరిగించే పనికి నీవు సహకరించితే మనలను ఎక్కడ వాడుకోవాలో అక్కడ దేవుడు అద్భుతమైన రీతిలో వాడుకుంటాడు. మరల ఇది ఏది కూడా నా స్వంత కీర్తి కొరకు లేదా నా స్వంత శరీరములోని ఏ అవయవము దాని స్వంత కీర్తి కొరకు పనిచేయుట లేదు.

మనము త్రిత్వము లోని వారు సంపూర్తియైన సహకారముతో పనిచేయుటను చూచినప్పుడు క్రీస్తు ప్రజలు పరిపూర్ణంగా పురికొల్పబడడము, మన హృదయ కోర్కెలు తీరడము, ప్రపంచ వ్యాప్తముగా సువార్త విస్తరించడము చూస్తాము. అయితే ఆ చిత్రాన్ని సంపూర్తి చేసే మరో భాగము తప్పిపోయినట్లు మనకు కన్పిస్తుంది, అది చాలా మర్మయుక్తమైయుంది. దేవుడు తనను, తన ఉద్దేశాలనుహెచ్చించుకొనునట్లు క్రీస్తు ప్రజల ద్వారా పని చేయుటకు అద్భుతమైన విధానాన్ని కలిగియున్నాడు. ఆయన నన్ను కేవలము ఒక బోధకునిగా వాడుకోవడము మాత్రమే చేయడు గాని నా జీవితంలో ఆనందాన్ని, నెరవేర్పులను తీసుకొని వస్తాడు. పరిశుద్ధగ్రంధము వ్రాయబడునట్లు దేవుడు వాడుకొనిన ప్రజల వ్యక్తిత్వాలు, జీవితాలు పాడుచేయకుండా దేవుడు తన ప్రేరేపణ ద్వారా ఆయన నడిపింపును ఇచ్చాడు.

ఈ సత్యము విషయంలో నా స్వంత జీవితము ఒక వివరణ కాగలదు. క్రీస్తు శరీరానికి నేను సేవ జరిగించు తొలిదినాలలో నాయకత్వ పరిచర్యలో నేను ఒక సంఘ కాపరిగా ఉన్నాను. సంవత్సరములు జరుగుచుండగా నేను ఇబ్బందులనుఎదుర్కొనుట ప్రారంభించాను. మొదటిగా నేను ఎవరి క్రిందనైతే పనిచేసానో ఆ విజయవంతమైన నాయకులు (నాయకత్వం అనేపదం వారికే సరిపోతుందని నేను తగిన వాడను కానని వాదించేవారు) నాతో వాదించుట ప్రారంభించారు. ఎఫెసీ 4:11 నుండి నేను అర్థం చేసుకొనిన దాని ప్రకారం నేను నిజమైన సంఘ కాపరి

వద్దనో లేదా యువకుల నాయకుని వద్దనో పనిచేస్తూంటే వారుఎల్లప్పుడు దయాహృదయలుగా నుండాలి. నిజమైన నిర్వచనం వారి మదిలోనున్న లక్షణాల ద్వారా, చేసే పనుల ద్వారా స్పష్టంగా కనబడుతుంది. దయకలిగిన వారిగా, ఒక మంచి నాయకునిగా పాస్టరుగారైనను, నేనైనను ప్రతి దినము వైద్యశాలలను దర్శిస్తూ, గృహదర్శనాలు చేస్తూ మా సేవను జరిగించాలి.

నేను ఒక మేనేజరుగా పనిచేసినప్పుడు వారు ఆ పదవిని ఒక నాయకుని కంటే గొప్పదిగా నిర్వచించే వారు అయితే ఎంతోమంచి మంచి కార్యకలాపాలను మేనేజరు నుండి ఆశించేవారు. కనుక మేనేజరుగా నా పాత్రను సక్రమంగా నిర్వర్తించడానికి కార్యనిర్వహణను గూర్చిన పుస్తకాలు చదువాల్సి వచ్చేది, కమిటీ మీటింగులను నిర్వహించడం నేర్చుకొన్నాను, తోటి ఉద్యోగస్థులతో కలసి పనిచేయడం నేర్చుకొన్నాను.

ఇదే విధానము సంఘములో ఇతర వరములు కలిగిన వారు స్నేహితులైనను, లేక తోటి ఉద్యోగులైనను లేక అధికారులైనను వారితో కలసి పనిచేయుటకు ఉపయోగపడుతుంది. ఎఫెసీ పత్రికలో పౌలు ఇచ్చిన జాబితాకును ఇదే విధానము సరిపోతుంది, ఒకే సేవా గురి కలిగి వరములను అనుగ్రహింపబడిన సంఘములోని మిగిలిన వారికందరికి ఇది వర్తిస్తుంది. సువార్తికుడు నన్ను ఒక గొప్ప ఆత్మల సంపాదకునిగా వుండాలని ఆశిస్తాడు. సంఘ కాపరి నన్ను క్రీస్తు జనులలో వారికున్న అవసరతల విషయంలో కనికరము గలవానిగా వుండాలని ఆశిస్తాడు. బోధకుడు నన్ను ప్రతి రోజూ దేవుని వాక్యాన్ని చదువాలని, దేవుడు ఆశించే రీతిలో వాక్యము విషయంలో నిష్ణాతున్ని కావాలని ఆశిస్తున్నాడు. హెచ్చరించే వరము కలిగిన వాడు నేను ప్రజల బాధలు తీర్చబడునట్లు ఎక్కువ సమయము గడపాలని ఆశిస్తాడు. మనమందరము మనకున్న వరములతో ఇతరులను ప్రోత్సాహించుటలో గొప్ప పాత్రను కలిగియున్నాము.

మన మనందరము మనకున్న వరములతో ఆయన ఉద్దేశాన్ని నెరవేర్చుటకు ప్రయోజనకరంగా నుండునట్లు ఎవరికివారం ఒక ప్రత్యేకత కల్గిన వారమని గ్రహించుటకు చాలా సంవత్సరములు పట్టినందున నేను చాలా నిరాశ చెందాను. ఏ మాత్రము సందేహించకుండా నేను ఒక మేనేజరును కానని చెప్పుతున్నాను, కనుక ఒక మేనేజరు మంచి కార్యకలాపాలను నిర్వర్తించుటలో ఆనందించునట్లు నా నుండి వాటిని ఆశించవద్దు. నేను ఒక సువార్తికుని కాదు కనుక నా నుండి ఒకే పనిని ఆశించ వద్దు. నేను ఒకకాపరిని కాను, కనుక ప్రజల అవసరత విషయంలో నా మొదటి స్పందనగా కనికరాన్ని ఆశించవద్దు.

నేను మంచిని సంపాదించుకొనునట్లు ఈ క్రమశిక్షణలన్నింటిని చదివాను. మొదటిగా, అవి నేను ఎవరినో గుర్తించుటకు సహాయపడినవి. రెండవది, అవి నేను వరములను, వరములు కలిగిన వారిని అభినందించుటకు సహాయపడినవి. మూడవదిగా,అవి క్రీస్తు ప్రజలను శక్తిమంతులను చేయుటయను పరలోకపు పరిచర్యలో నున్న భినత్వంలోని ప్రాముఖ్యతను గుర్తుచేస్తున్నాయి. నాల్గవదిగా, వీటిని చదువుటను బట్టి, క్రీస్తు జనులందరిలో దేవుడాశించే ప్రాధమిక విలువలను ఎలా ఆచరణలో పెట్టాలో నేను నేర్చుకొనిన ప్రజలను బట్టి, కాపరిని బట్టి కనికరాన్ని వెంటాడుటను నేర్చుకొన్నాను. సువార్తికుని నుండి నా సాక్ష్యమును పంచుకోవడం నేర్చుకొన్నాను. బోధకుని నుండి సత్యము యొక్క ప్రాధాన్యతను, దానిని సంపాదించుటను నేర్చుకొన్నాను. కాని ఇవి యేవియు,వాటిలో నిమగ్నమైయున్న సేవకులును, వారు చూపించబోయే ప్రభావాలు నావి కావు.

నాలో పనిచేస్తున్న ఆత్మ దేవుని వరములు నడిపించే, ప్రసంగించే వరముల చుట్టూనే నన్ను త్రిప్పుతున్నాయి. మిగిలిన కొన్ని చిన్న వరములతో పాటు ఇవి నా ఆత్మవరముల సమ్మేళనాన్ని పరిపూర్ణం చేస్తున్నాయి. కాని ఈ వరములు అనేక విధాలుగా వాడబడాలి, సమయానుకూలంగా మార్చబడాలి. కాని ఇతర సమయాలలో నడిపించే వరం చాలా బలమైనది, అది నేను సేవాసంస్థను నడిపించేటప్పుడు కనుగొన్నాను. ప్రస్తుత సమయమందు ఇంతకు

ముందెన్నడూ లేనివిధంగా అద్భుతమైన అభివృద్ధిని చూస్తున్నాను. ఇప్పుడు నేను ఒక ప్రవక్త పనిని నిర్వర్తిస్తున్నాను, అపొస్తలత్వ పరిచర్యలోను ముందుకు కొనసాగుతున్నాను.

ఆత్మ దేవుడు నా జీవితం ద్వారా నడిపించే, ప్రసంగించే వరాలను ఉపయోగించుకొంటున్నాడు. కుమారుడైన దేవుడు సంఘం ద్వారా తాను జరిగించుకొను విశ్వవ్యాప్తమైన సువార్త పరిచర్య విషయంలో సరియైన సమయంలో సరియైన ప్రదేశంలో నుంచుతున్నాడు. తండ్రియైన దేవుడు ఆయన ఎరిగిన రీతిగా వీటన్నిటి యొక్క ప్రభావాన్ని చూపుతున్నాడు. త్రిత్వం ఇదంతయు నావ్యక్తిత్వాన్ని పాడుచేయకుండా నన్ను ఆయనకు ఒక రోబోగా మాత్రమే వాడుకోకుండా చేస్తున్నాడు. అవును, నేను పరిశుద్ధాత్మ, వాక్యపు పరిపూర్ణ కార్యానికి సమర్పించుకోవల్సియుంది. పునరుత్థానపు ప్రభావం చూపునట్లు నా జీవితంలోనికి ఎంతగా నేను ఆయనను ఆహ్వానిస్తానో అంతగా ప్రభువైన యేసుని నాణ్యమైన జీవితాన్ని చూస్తాను. ఇంకా మాట్లాడాలంటే నా వరముల ద్వారా,కార్యనిర్వహణ ద్వారా సువార్త పరిచర్య మరింత ప్రభావవంతముగా వుంటుంది.

త్రిత్వంలోని వారు కలసి సహకరించుకొంటూ పనిచేసేటప్పుడు క్రీస్తు ప్రజలలో ఒకే విధమైన కార్యాన్ని జరిగిస్తారు. వారు కార్యనిర్వహణ కొరకు వారిని సంపూర్ణంగా లోపర్చుకొంటారు. నాయకత్వానికి దేవుడిచ్చిన పని ఫలించునట్లు దేవుడాశిస్తున్నాడని గ్రహించునట్లు నేను లోపర్చుకొంటున్నాడు అను పదము వాడాను. దేవుడు నాయకత్వానికి తన సంఘంలో, సంఘం మధ్యను,సంఘం కొరకు ప్రత్యేకమైన ప్రాధాన్యతను ఇవ్వడం ఒక మర్మయుక్తమైనది. ఆయా పర్యాయములు మన వైఫల్యం ఆయన వైఫల్యంగా మారుతుంది. కాని ఆయనకున్న గొప్పతన మేమిటంటే ప్రజలు వారి హృదయాలలో నున్న కోర్కెలను, చేయాలనుకొన్న నిర్ణయాలను అనుసరించి నడుచుకొనునట్లు ఆయన అనుమతించడు. ఆయన తన ఉద్దేశాలను నెరవేర్చుకొనునట్లు ప్రజలనువాడుకొనుటలో నిష్ణాతుడై యున్నాడు.

నాయకత్వం పరిశుద్ధాత్ముడు సంఘానికిచ్చిన వరములను గుర్తించుట మాత్రమే కాదు కాని రెండవ చర్యగా సంఘం కలిగియున్న సమన్వయ స్వభావాన్ని గుర్తించాలి. పాశ్చాత్య దేశాలలో చాలా కాలం నుండి ఉండిన నాయకత్వ విధానం మారాలని బలవంతం చేయుచున్న రెండు కారణాలలో ఒకటి త్రిత్వం కనబర్చిన మాదిరి. రెండు, సంఘానికున్న సమన్వయ స్వభావము. ఈ దినాలలో నాయకత్వాన్ని గూర్చిన చర్చ సంఘంలో జరుగవలసిన చర్చల్లో తప్పక అవసరమైనది. క్రొత్త నిబంధనలో నాయకత్వాన్ని గూర్చి చెప్పబడిన దానినే మనం చేపట్టాలి. క్రొత్త నిబంధనలోనున్న ఏ నాయకత్వ విధానమైన సంఘంలోని వారందరూ కలసిఏర్పర్చిందే. అది సంఘం ద్వారా వర్ణించబడిన మాటలతోను, ఆంశాలతోను మాత్రమే నిర్వచింపబడాలి. నాయకత్వాన్ని గూర్చిదేవుడు ఏర్పర్చిన విధానానికి వేరుగానున్న, విరుద్ధంగా నున్న చర్చలను సంఘం తిరస్కరించాలి.

1కొరింథి 12వ అధ్యాయము క్రీస్తు సంఘానికున్న సమన్వయ స్వభావాన్ని గూర్చి స్పష్టంగా చెప్పుతుంది. ఒక చెవి శరీరానికి అతుకబడి అది జరిగించాల్సిన పనిని నిర్వహించినప్పుడే అది చెవిగా గుర్తింప బడుతుంది. మిగిలిన శరీర అవయములును అలాగే గుర్తింపబడతాయి. అదే విధంగా నాయకత్వ విధానమును నుండాలి. నాయకత్వం ఇలా నిర్వచింప బడింది, 1. అది క్రీస్తు సంఘంలోనే జీవించి, కదలి, పనిచేస్తుంది. 2. సంఘమంతటిలో నున్న భిన్నత్వంలో సహకారాన్ని కల్గిస్తూ పనిచేస్తుంది. 3. ఒకే ఒక్కనిర్దిష్ట ఉద్దేశము కొరకు పనిచేస్తుంది కాని తన స్వంత ఘనత కొరకు, ప్రతిఫలం కొరకు పనిచేయదు.

ఆరోగ్యవంతమైన శరీరము తనలోనున్న సున్నితమైన, తక్కువ ప్రాధాన్యత గల అవయవములను కాపాడుకొనుటకు ఎల్లప్పుడు పనిచేయునట్లు సంఘంలోని నాయకత్వం కూడా తనలోని బలహీనులైన వారిని కాపాడుకొనుటకు చూడాలి. అయితే నాయకత్వం ఒక ఆధిపత్యం, పెత్తనం కాదు. వాస్తవానికి ఆరోగ్యవంతమైన

నాయకత్వం తనలో నున్న వారెవరూ ఈ లాంటి అభిప్రాయానికి రాకుండా తగిన జాగ్రత్త వహిస్తుంది. ఆరోగ్యవంతమైన నాయకత్వం వారిలోనుండే సమస్యలు లేవనెత్తకుండాచూసుకుంటూ ప్రతి వ్యక్తి తన పరిచర్య ప్రాముఖ్యమైందిగా తలంచకుండా జాగ్రత్తపడుతుంది. ఆ విధమైన నాయకత్వ గుంపులు సంఘములో బోధకుడు, సువార్తికుడు, మొదలగు పరిచర్యలు చేయుటకు దేవుడు వాడుకొను వ్యక్తుల కంటే పరిచర్యే చాలాప్రాముఖ్యమైందని తెలుసుకొనునట్లు నేర్చుకొన్నారు. తుదకు, ఆరోగ్యవంతమైన నాయకత్వం దేవుడు ఉద్దేశించిన పనిని నెరవేర్చుటకే ప్రాధాన్యతను చూపుతుంది కాని వ్యక్తిగత పరిచర్యలను నెరవేర్చుటకు కాదు. నాయకత్వం ఎల్లప్పుడు ప్రభావవంతమైందిగా చెప్పబడాలంటే సంఘము దాని పాత్రను నెరవేర్చినప్పుడు, పౌలు ఎఫెసీలో చెప్పిన విధంగా బలపర్చబడి సువార్త పనిని జరిగించినప్పుడే.

ఇదంతయు ఎందుకు చెప్పబడుతుందంటే లోకసంబంధమైన నాయకత్వ విధానాలు సంఘంలోనికి చొరబడకుండా జాగ్రత్తపడుటకే. ఎప్పుడైతే మొదట దేవుని సత్యాలను గుర్తిస్తామో అప్పుడు వాటిని ఒక నూతన సత్యాన్ని కనుగొనినట్లు కాకుండా ఇప్పటికే దేవుని చేత ఇవ్వబడిన సత్యంగా అన్వయిస్తాము. ఈ దినపు నాయకత్వ వ్యవస్థ ఎంత ప్రయోజనకరంగా కనబడినా సంఘం వాటిని తిరస్కరించాలి.

అలాగుననే నాయకత్వముపై పాతనిబంధనా బోధనున్నది. పాతనిబంధన నుండి అన్నితరములకు సరిపడిన కొన్ని ప్రాముఖ్యమైన, సార్వత్రికమైన సత్యాలను మనం గుర్తించవచ్చు. కాని పాతనిబంధనలో ఇశ్రాయేలీయులకు ఇవ్వబడిన నాయకత్వ విధానం సంఘంలోనికి తీసుకొని రాబడడం తప్పు. సంఘానికి రాజులు తెలీదు, కేవలం రక్షించిన రాజైన క్రీస్తే తెలుసు. సంఘం అహరోను యాజకత్వాన్ని జరిగించుట లేదు కాని ప్రతి విశ్వాసికున్న యాజకత్వాన్ని జరిగించుచున్నది. మందిరము గుడారముగాను, ఒక రాతి కట్టడముగాను కనబడదు కాని క్రీస్తు జనులే మందిరమైయున్నారు. వారు ఒక్కరిగాను, సమూహముగాను దేవుడు నివశించు ఆలయమై యున్నారు.

ఇది నేరుగా మూడవ విషయానికి నడిపిస్తుంది, మత్తయి 20:20-28 నేను క్రీస్తు సంఘంలో నాయకత్వం విషయంలో అతి ప్రాముఖ్యమైందిగా నమ్మే వాక్య భాగం.

“అప్పుడు జెబదయి కుమారుల తల్లి తన కుమారులతో ఆయన యొద్దకు వచ్చి నమస్కారము చేసి ఒక మనవిచేయబోగా- నీవేమి కోరుచున్నావని ఆయన అడిగెను. అందుకు ఆమె- నీ రాజ్యమందు నా యిద్దరి కుమారులలో ఒకడు నీకుడివైపునను ఒకడు నీ ఎడమవైపునను కూర్చుండ సెలవిమ్మని ఆయనతో అనెను; అందుకు యేసు- మీరేమి అడుగుచున్నారో అది మీకు తెలియదు; నేను త్రాగబోవు గిన్నెలోనిది మీరు త్రాగగలరా? యని వారిని అడుగగా వారు- త్రాగగలమనిరి.ఆయన-మీరు నా గిన్నెలోనిది త్రాగుదురు గాని నా కుడివైపునను నా ఎడమవైపునను కూర్చుండనిచ్చుట నా వశమున లేదు; నా తండ్రి చేత ఎవనికి సిద్ధపరచబడెనో వారికే అది దొరుకునని చెప్పెను. తక్కిన పదిమంది శిష్యులు ఈ మాట విని ఆ ఇద్దరిసహోదరుల మీద కోపపడిరి. గనుక యేసు తన యొద్దకు వారిని పిలిచి- అన్యజనులలో అధికారులు వారి మీద ప్రభుత్వముచేయుదురనియు వారిలో గొప్ప వారు వారి మీద అధికారము చేయుదురనియు మీకు తెలియును. మీలో ఆలాగుండకూడదు;మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను. మీలో ఎవడు ముఖ్యడై యుండగోరునోవాడు నీ దాసుడై యుండవలెను. ఆలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు కాని పరిచారముచేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణమునిచ్చుటకును వచ్చెనని చెప్పెను”.

యేసునకు, శిష్యులకు మధ్య జరిగిన చర్చ పరిశీలనాత్మకమైంది, ఎందుకనగా అది యేసును గూర్చి ఆయన శిష్యులనుగూర్చి ఎక్కువగా చెప్తుంది. మొదటిగా, మనము యేసుని సహనాన్ని చూస్తాము. శిష్యులు ఆయనను ప్రశ్న అడిగినప్పుడు, తదుపరి వారు స్పందిచిన విధానం ఆయన మదిలోనికి మానవ బలహీనతను గుర్తుకు తెచ్చివుంటుంది.

మరో ప్రక్క చూస్తే ఆయన ఎంతో కాలం నుండి వారిని సరిచేస్తూ, బోధిస్తూ వస్తున్నాడు కాని వారిలో ఆదాము చేసిన పాపము వలన పాతుకుపోయిన బలహీనత ప్రస్ఫుటమౌతుంది. మన ఆలోచనా విధానంపై మనలో మిగిలియున్న శరీర స్వభావ ప్రభావం ఎక్కువగా నుంటుంది. అది మనం మరణించే వరకు లేదా ఆయనతో తీసికొని పోబడే వరకు మనలో నిలిచేయుంటుంది.

రెండవదిగా, మనం యేసుని అనుచరులలోనున్న ఉత్తమ మానవత్వాన్ని చూస్తున్నాము. ఈ మనుష్యులు ఈ దినములలో మనం తెలుసుకొన్న దేవునియొక్క నిత్య సత్యములనపై పునాది వేయుటకు వెళ్ళవలసిన వారై యున్నారు. అయితే వారును పూర్తిగా మానవత్వంతో నింపబడ్డారు. అపొస్తులులకార్యముల గ్రంథంలో మరియు యితర పత్రికలలో వారి జీవన విధానం మారడం, పరిణితి చెందిన వారై యుండుటను చూడడం చాలా ప్రోత్సాహకరమైంది. కాని చరిత్ర క్రీస్తు జనులు పూర్తిగా విమోచింపబడవల్సిన క్రమంలో నుండగా ఆయా సందర్భాలలో ఈలోకసంబంధమైన పద్ధతులు క్రీస్తు సంఘంలోనికి రావడం గూర్చి తెలియపరుస్తుంది.

మనం ఈ మానవ సంబంధమైన వాతావరణములో మనలను బద్రపరుస్తున్నందుకై దేవునికి వందనాలు చెల్లించాలి. అందుకోసమై యేసు నాయకత్వాన్ని గూర్చి ఇతర ఆలోచనలన్నిటిని చెరిపివేసే మూడు నియమాలను మాట్లాడుతున్నాడు. మొదటిగా,మన చుట్టూనున్న ఇతర విధానాలన్నియు వారి యిచ్ఛలను బట్టి, వారి మధ్యనున్న సంభాషణలను బట్టి కలిగినవేనని గుర్తించాలి. నిజానికి, ఆ దినములలోని యూదా పద్ధతులు, రోమా రాజకీయ విధానాలు రెండును హెచ్చుతగ్గులు గల విధానాలే. విమోచింపబడని ప్రజలకు సహజంగా వచ్చే రీతిలో ఒకే మనిషి అందరికంటే పైగానుండే వ్యవస్థ ప్రారంభమయ్యింది. వీటన్నింటిని బట్టి యేసే ఇలా మాట్లాడుతున్నట్టుంది, “ఇది నిన్ను చుట్టియున్న సంస్కృతియేనని, నిన్ను స్వాధీన పర్చుకొనిన శరీరాన్ని బట్టియేనని నాకు తెలుసు”.

ఈ రోజు మన చుట్టూనున్న వ్యవస్థలన్ని ఇదే సంస్కృతిని. ఉన్నత స్థాయి-తక్కువ స్థాయి విధానాలను కలిగియున్నవి. ఇదిమానవాళి ఊపిరి పీల్చునంత సులవైనది. ప్రపంచం చూట్టూ రకరకాలైన నాయకత్వ విధానాలు కనబడుతున్నాయి. అవును అది మనం నివశించుచున్న ప్రాంతంలో మతపరమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. యేసు చనిపోయిన తర్వాత రెండు వందల సంవత్సరాలకు క్రీస్తు సంఘాన్ని చెరుపుతూ ఒకే మనిషి పై స్థానంలో వుండే నాయకత్వ విధానం ప్రారంభమయ్యింది.

ఈ విధమయిన నాయకత్వపు మాదిరి నుండి ఎలా విడిపించబడ గలరని యేసు తన శిష్యులతో మాట్లాడి ఉండరని నేననుకుంటున్నాను. ఎందుకంటే, యేసు యొక్క సంఘము కొరకు ఆయన శిష్యులు కనుగొనబోయే ఈ మాదిరి విడిపించలేనిది. ఇదే యేసు తన శిష్యులు తెలుకోవాలనుకున్న రెండవ నియమము. ఆయన వారికి ఏదయితే చెప్పబోతున్నాడో అది వారు ఇదివరకు అనుభవించినది కాదు. అవును, వాస్తవానికి ఇతరులలోని సాంస్కృతిక నాయకత్వముతో నింపబడిన ప్రపంచములో మనము నివసిస్తున్నాము. మరియు, మనము ఆయనను కలసికోనే వరకు మిగిలియున్న శరీర స్వభావము వలెనే మనలో నిలిచి ఉంటుంది. మనము దేవుని పని ఎలా చేస్తున్నాము అన్న దానిపై ఇది ప్రభావము చూపుతుంది. కాని లేఖనమందున్న శక్తివంతమైన మాటలపై, యేసులో కనుగొనిన మాదిరిపై దృష్టి పెట్టినప్పుడు నిజమైనది ఇప్పటి వరకు మనంచూసిన విధానాలకు చాలా విరుద్ధమైందని తెలుస్తుంది.

ఇక మూడవ నియమము “మీ మధ్యనున్నది కాదని” లేఖనము చెప్పుచున్నది. యేసు ఈ స్వల్పమైన మాటలు మాట్లాడుటవలన దేవుడు తన సృష్టికిచ్చిన నాయకత్వ విధానానికి అనుకూలంగా మాట్లాడుతూ మానవ కల్పితమైన విధానాలన్నిటిని ఖండిస్తున్నాడు. అంతే కాక ఆ విధానానికి ఆయనే సరియైన మాదిరియై యున్నాడు. యేసు మాదిరిగా చెప్పుతూ వాడిన మాటలన్నియు మన చుట్టూ, మన హృదయంలో నున్నవే: దాసుడు, బానిస, పరిచారంచేయించుకొనుటకు కాదు, క్రయధనము; యేసు చూపుతున్న మాదిరికి అనుగుణంగా జీవించలేకుండునట్లు

మన చుట్టూనున్న లోకంలోనున్న శత్రువు, మన శరీరంలో నున్న శత్రువు ప్రయత్నిస్తున్నాడు,అయితే యేసు నడిపించుటకు వెనకాడుట లేదు. ఆయన నాయకత్వం మానవ కోర్కెల అభీష్టమని, ప్రజలు తిట్టుకొనుటకు ఒక కేంద్రమని చెప్పుట లేదు. ఆయన ఈ దినములలో సంఘాలలో ప్రాకిన ఒక మనిషి అందరికంటే పైన ఉండే విధానం ఆయన మాదిరికి వ్యతిరేకమైందని చెప్పుచున్నాడు. ఆయన చెప్పే విధానంలో కొద్దిగా మార్చి చెప్పినా నాయకత్వ పాత్రకు ప్రాధాన్యత తగ్గించలేదు. వారు ఆయన రాజ్యమును నడిపించాల్సింది ఆయన ఏర్పర్చిన మాదిరితోనేనని చెప్పుచున్నాడు.

నేను భూమిని వణికించు యేసుని మాటలను పరిగణనలోనికి తీసుకొనగా దీని విషయంలో రెండు ముగింపులకువచ్చాను. మొదటిది, క్రొత్తనిబంధనలో వున్న నాయకత్వం ఒక పిరమిడ్ వంటిది కాదు కాని సమిష్టిగా నున్న ఒక వలయం వంటిది. ఆ వలయాలు నాయకత్వానికున్న ప్రాధాన్యత క్రీస్తు సంఘానికి పునాది వంటిదని గుర్తిస్తారు, ఇంకను అనేక కోణాలలోచూస్తే ఆ సమాజపు జీవితం ప్రభావవంతమైన నాయకత్వంపై కట్టబడుతుంది. ఆ వలయాలు దానిలోని ప్రజల మధ్యనున్న, అలాగే వారికిని సంఘస్థులకును మధ్యనున్న అనుసంధానాన్ని కూడా గుర్తిస్తారు. ఈ అనుసంధాన వలయాలు ఒకరినొకరు వారికి పరిశుద్ధాత్ముడు అనుగ్రహించిన వరములతో, కృపాకధనాలతో సేవ జరిగించుటకు పురికొల్పుకొనుటను గూర్చి 1కొరింథి 12వఅధ్యాయములో పౌలు చేత చక్కగా వర్ణించబడెను. అది నాయకులు దేవుడు వారికి బాధ్యత అప్పగించిన వారిని శక్తిమంతులను చేయుటకు చక్కటి ప్రణాళిక యుంది. నిజమైన నాయకత్వం మంచిదియు, మొదటిదియు, ప్రభావవంతమునై యున్నది.

ఇది సంఘ నాయకులు నేర్చుకొనుటకు అనేక పర్యాయాలు కష్టమైన పాఠమైయుంది. సంఘము ఒక స్వచ్ఛంద కేంద్రము అది దాని బాధ్యత మీద నిలబడాలి. నాయకులు గనుక వారికివ్వబడిన ఆదేశమును నిర్వర్తించుటకు సంఘంలోని ప్రజలను పరిపూర్ణంగా శక్తిమంతులను చేస్తే అప్పుడు వారేర్పచుకొనే సంబంధము, వారు చూపే ప్రభావము రెండును ఆ పనిని పూర్తిచేయుటకు ప్రాముఖ్యమైన సాధనాలౌతాయి. నాయకులు దేవుడు వారికిచ్చిన ప్రజలకు ఎంత దగ్గరగా వుంటారో అంతగా వారి పరిచర్యలో వారిని శక్తిమంతులను చేస్తారు. నాయకత్వంలో శక్తిమంతులను చేయుటకు ఎన్నో యితర విషయాలు ప్రభావం చూపుతాయి కానీ అవి యేవియు సంబంధము, ప్రభావము కంటే ఎక్కువ చూపవు. మత్తయి 20వ అధ్యాయములో మనం యేసు రెండింటిని కల్గియుండుటను చూస్తాము.

దీని విషయంలో ఆ వాక్య భాగములో నుండి నేను వచ్చిన రెండవ ముగింపు మన పరిచర్యను చిత్రీకరిస్తుంది. అయితే నేను ఈ లోకంలో జీవిస్తున్నాను, ఇక్కడ నా చుట్టూనున్న సంస్కృతితోను, నాలో నున్న శరీరంతోను ఎల్లప్పుడు పోరాడాలి. నేను తీసుకోవాల్సిన నిర్ణయాలకు యేసే మాదిరియై యున్నాడు, నేనే నిర్ణయము తీసుకొనిన నేనేమై యుండాలో దానికి నడిపిస్తుంది. నాలో నేను నిర్ణయాలు తీసుకొనడం అనునది నా ఆధీనమందు లేని పరిస్థితిలో ఉన్న, నూతన ఆలోచనలతో, భావాలతో ఎక్కువగా ప్రభావితం చేయబడుతున్న అది నాకు మంచిది కాదు. నేనే మాత్రమును ఆలోచించకుండా యేసు జీవించిన మాదిరిని అనుసరించడమే నాగురి కావాలి,

ఇది నేను తప్పక జీవించాల్సిన గందరగోళ పరిస్థితి; కనుక నేను యేసుని వలె జీవించుట చాలా కష్టం. నేను ఈ విధంగా జీవించుటకు అనుగుణంగా నుండునట్లు అదియును నా జీవితాంతము వరకు అలాగున జీవించగలుగునట్లు నాలో నున్నది ఇంకను మారవల్సియున్నది. కాని నా చుట్టూనున్న సంస్కృతి అంతే సమానముగా వ్యాపించి మరియు అణిచి వేసేదిగా ఉంది. నేను నా సంస్కృతిని ఎంతగా త్యజిస్తానో అంతగా యేసు మాదిరితో సహకరించవచ్చు. వచ్చు అని నేను ఎందుకు అంటున్నానంటే మానవ హృదయం ఎల్లప్పుడు నాశనకరమైంది. అమెరికాలోనున్న సంస్కృతిని ఎవరైనను చూస్తే ఉన్నత స్థాయి-తక్కువ స్థాయి విధానం కనుగొంటారు.

ఈ విధానాలను బోధించి అనుసరించేటట్లు చేయు నిమిత్తమైన ప్రపంచమంతా నేను చేసిన నా ప్రయాణాలలో యేసు మత్తయి 20వ అధ్యాయములో తిరస్కరించిన వివిధ విధానాలను కనుగొన్నాను. పైనున్న ఆలోచనలను గుర్తించుటలో అనేక తీర్మానాలు సహాయపడగలవని కనుగొన్నాను. ఒకటి, క్రీస్తు ప్రజలను బలపర్చడం మన అతి ప్రాముఖ్యమైన పనినిగా ఎంచి చేయాలను తీర్మానం. రెండు, నేను మత్తయి, ఎఫెసీ, 1కొరింథీయులలో కనుగొనిన రీతిగా యితర నాయకులందరూ వారి సంస్కృతులు విబేధించుకొనినను ఒకే వలయంలో నున్నారని నా హృదయంలో నిశ్చయించుకొని పనిచేయ తీర్మానం. నేను, వారు ప్రవర్తించ వలసిన దానిని మార్చలేక పోవచ్చు కాని, నా హృదయంలో నున్న దానిని, నేను వారిని ఎలా చూస్తున్నాను అనునది మార్చుకొనగలను. మూడవది, మన చుట్టూ ఉన్న అనేక సంస్కృతులలో నేను చెప్పిన విస్తరించే సంస్కృతి మంచిది. పిరమిడ్ ఎంత బల్లపరుపుగా మారితే, అది అంతగా యేసు చెప్పిన మాదిరికి సమీపముగా ఉంటుంది.

మనం యేసు మాదిరిలోనికి సంపూర్ణంగా ఎదిగే విషయంలో మన సామర్థ్యాన్ని కోల్పోతే, సంఘ నాయకత్వం లోనూ పూర్తిగా ఎదిగే విషయంలో సామర్థ్యాన్ని కోల్పోతాం. మరియు విస్తరించుట వలన దేవుడు నిర్మించిన సంఘ నమూనాలో పూర్తిగా ఎదిగే సామర్థ్యమును కోల్పోతాము. వాటి విషయంలో సంపూర్ణత వలన నాయకత్వం కలిగియున్న స్వభావములోనికి చొచ్చుకొనిపోవుటకు ఆ శక్తికి అంటుకట్టబడతాం. ఒకవేళ నేను సంఘానికున్న స్వభావము మార్చబడకూడదని నేను అనడం సరియైనదయితే ఇతరులను శక్తిమంతులను చేయుటకు సంపూర్ణ సామర్థ్యం కలిగియుండునట్లు నాయకత్వ స్వభావమును మారకూడదు. దేవుడు మహోన్నతుడైయుండి ఇతర వాస్తవికతల ద్వారా తన పనిని జరిగించుకుంటాడు. కాని మనకున్న, సంఘానికున్న ఆలోచనలను పునఃనిర్మించుకొని పనిచేస్తే ఎంతో సంతోషంగాను, సంపూర్ణంగాను వుంటుంది.

మనకు కొన్ని ప్రాముఖ్యమైన ముగింపులు చెప్పబడినవి. ఒకటి, నాయకత్వం ఎల్లప్పుడు సమిష్టితో కూడినది కాని ఏకచత్రాధిపత్యం కాదు. ఒకవేళ పాస్టర్ అనే పదవి నాయకత్వంలోనున్న ఒకరికి ఇవ్వబడినది, కాకపోతే అది వివాదస్పదమైంది. అప్పుడు ఆ వ్యక్తి ఒంటరితనంలో పనిచేస్తూ క్రొత్తనిబంధనలో లేని క్రొత్త పదవిని కలిగియున్నట్లే. నేను నాయకత్వం ఒకే వ్యక్తితో నడిపింపబడునట్లు ఏ కోణంలోను లేఖనమందెక్కడను కనుగొనలేదు. అంతే కాదు సంఘ స్వాభావికస్వభావము స్వాభావికనాయకత్వాన్ని కోరుకొంటుంది. సంఘంలోనున్న వారందరూ దేవుడు వారి యెడల కలిగియున్న విధంగా బలవంతులగునట్లు వారిమధ్యనున్న భిన్నత్వము ఒక వ్యక్తి సంపాదించిన దానికంటే ఎక్కువ వరములను గ్రహింప బడుటను సాధారణంగానే కోరకుంటుంది.

రెండు, త్రిత్వం క్రీస్తు సంఘములోని భినత్వంలో నాటిన ఐక్యత చాలా ప్రత్యేకమైంది. త్రిత్వం సంఘంలోని భినత్వమునకు ఇచ్చిన వరములను ఉద్దేశాన్ని అంశాలుగా అర్థం చేసుకొనుటను బట్టి సంఘమును దాని సత్యమును కాపాడుకొనునట్లు సంఘంలోనున్న కొన్ని వాదనలు సమసిపోతాయి. ఒక సాధారణ పట్టిక గీసుకొనుట వలస ఈ సత్యం తెలుస్తుంది. ఒక కాగితముపై ఒక వైపు కృపావరమును వ్రాయుము, అక్కడ ఆ వరమునకు సంబంధించిన కొన్ని వరములను వ్రాయుము, రెండవ అంచున నీకున్న పరిచారకత్వ వరమును వ్రాయుము, అక్కడను దానికున్న కొన్ని లక్షణాలను వ్రాయుము, ఇప్పుడు నీకున్న సమస్య అర్థమౌతుంది. కృపావరము ప్రజల దృక్పధంతో ఈ లోకాన్ని చూపిస్తుంది. అయితే పరిచారకత్వ వరము విధినిర్వహణ దృక్పధంతో ఈ లోకాన్నిచూపిస్తుంది. ఈ రెండింటి మధ్యనున్న అవగాహనా లోపమే సమస్యలకు, వాదనలకు దారితీస్తుంది. పరిశుద్ధాత్ముడు భినత్వానికిచ్చిన వరములను బట్టి ఆనందించకుండా కార్యనిర్వహణ వద్ద వ్యవహార విధానంలోనే సమస్య ఉత్పన్నమౌతుంది.

అదే వివరణ ఎఫెసీ 4:11లోనున్న వరములను గ్రహింపబడిన వారికి వర్తిస్తుంది, దానిని ముమ్ముందు చూడబోతున్నాం. త్రిత్వం సంఘంలో నుంచిన భిన్నత్వం సంఘం పూర్తిగా శక్తుమంతులగునట్లైనా లేక విభేదాలకైనా

దారితీస్తుంది. మనం ఇతర వరముల ప్రాధాన్యతను ఎలా గుర్తించి వాటితో వ్యవహరిస్తామనునదే నాయకత్వములోనున్న సభ్యుల మధ్య ఆరోగ్యకరమైన బంధాలను నిర్ధారిస్తుంది. అది తుదకు ప్రభావ వంతమైన నాయకత్వానికి దారితీస్తుంది.

మూడవది, నాయకత్వము వలన కలుగు ఫలితము ఎల్లప్పుడు ఒకేలా ఉంటుంది; క్రీస్తు జనులు శక్తిమంతులవ్వడం. వారు వారికున్న వరమును అభ్యాసము చేయుటకును, పరలోకమందున్న తండ్రితో అన్యోన్యంగా జీవించుటకు శక్తిమంతులగా చేయబడుతున్నారు. వారు దేవుడు వారికిచ్చిన ప్రతి సంబంధంలోను వారికున్న ప్రత్యేకమైన వ్యక్తిగత సాక్ష్యాన్ని పంచుకోవడానికై శక్తిమంతులుగా చేయబడుతున్నారు. వారు అవే సంబంధాలలోను, అలాగుననే యేసు వారికొరకు తెరిచిన సేవా పరిచర్యలో వారికున్న వరములనుఉపయోగించుకొనుటకు శక్తిమంతులుగా చేయబడుతున్నారు.

క్రీస్తు తన జనులకిచ్చిన నాయకులను వారి పరిచర్య విషయంలో పరిశుద్ధాత్ముడు వారిని శక్తిమంతులను చేయుట ద్వారా సంఘానికున్న శక్తి కనబడుతుంది. ఈ నాయకులు అపొస్తలులుగా, ప్రవక్తలుగా, సువార్తికులుగా, బోధకులుగా, కాపరులగా వారికవ్వబడిన పరిచర్యలలో సహకారమందించుకొంటూ పనిచేస్తారు, వారు దేవుని ప్రజలను ఈ విషయాలలోనికి నడిపిస్తారు: 1) తండ్రియైన దేవునితో గొప్ప అన్యోన్యత లోనికి; 2) ప్రతి దినం వారి కృపా సాక్ష్యాలు చెప్పడానికి; 3) సంఘ పరిధిలో దేవుడు వారికిచ్చిన ప్రాంతంలో నున్న ప్రతి పురుషునికి, స్త్రీకి, పిల్లవానికి సువార్త సందేశ మందునట్లు వారికవ్వబడిన వరములను గుర్తించి, శిక్షణను తీసికొని, ఆచరించుటకు నడిపిస్తారు.

# అధ్యాయము – 5

## సంఘము దాని విజయాన్ని ఎలా నిర్వచించాలి?

దేవుడు నన్ను ఒక బలమైన ప్రశ్న అడుగుట నాకు స్పష్టంగా జ్ఞాపకముంది. నా సంఘము నీవు చెప్పేది వినుటకు ప్రజలను సమకూర్చుకొనే హాలు అనుకుంటున్నావా? ఔను ప్రభువా అది కాదా? నీ వాక్యము ప్రసంగించబడుతుండగా ప్రజలు వినటానికి చేరి వచ్చేది కాదా? అని నేను తిరిగి ప్రశ్నించాను. మొదటి సారి సంఘము విషయంలో నాకున్న ఉద్దేశ్యం తప్పుయని తెలుసుకోవడాన్ని బట్టి బాగా చింతించాను. అంటే పరిశుద్ధ గ్రంధం బోధించేది తప్పుయని, లేదా ప్రసంగాన్ని వినడానికి ప్రజలు కూడు కోవడం తప్పుయని నా అర్ధం కాదు. కాని ఆ ప్రశ్నలో కనీసం రెండు తప్పుడు వాదనలు నాకు బయలుపరచబడ్డాయి. మొదటిది, సంఘము కూడుకొనుటను గూర్చి ఆలోచించుట కొరకు తర్ఫీదు చేయబడ్డాను. రెండవది, ఒకరి ప్రసంగాన్ని వినుటకు ప్రజలను సమకూర్చుట లేదా నిజముగా ఏదయినా మరొక కారణము కొరకు వారిని సమకూర్చుట అనునది నాయకునిగా దాని ప్రభావమును తప్పుగా కొలిచినట్లవుతుంది.

దేవుడు నన్ను ఈ ప్రశ్న మొదటిగా అడిగినప్పటి నుండి అనేక సంవత్సరాలు, క్రీస్తు జనులను బలపరిచే విషయంలో ప్రాధమిక పిలుపు నాయకత్వమేనని గ్రహించాను. అయితే మన గొప్ప ఆజ్ఞను, ప్రభావాన్ని తప్పుడు కొలబద్ధతో కొలుచునట్లుగా తర్ఫీదు చేయబడినట్లుగా కనుగొన్నాను. మనం సంఘము అని పిలుచుకొనే ప్రదేశానికి వచ్చినప్పుడు వారెలాంటి అనుభూతి పొందుకొంటున్నారో అని అడగటం గొప్ప మోసమౌతుంది. అంతేకాదు కొంత నాశనకరమైన స్థితిలోనికి నెమ్మదిగా దిగజారుతాము, ఎంత మందివచ్చారు; వారు ఎంత ఇచ్చారు, వారు ఆనందంగా కనిపించారా? క్రీస్తు జనులు నమ్మునట్లు వారికి మనం ప్రకటించినది పనిచేస్తుందా?

దేవుడు తన ప్రజల కోసం ఏమి చేయాలను కుంటున్నాడో, సంఘస్థులు ఆ విషయాలలో ఎదుగునట్లు ఎలా చూడాలో, కలిగియున్న వనరులను సద్వినియోగం చేసుకొని ఉపయోగకరంగా ఎలా మరల్చుకోవాలో మనం నేర్చుకోవాలి. ఈలాంటి సమర్పణ లేకపోతే ఖచ్చితంగా రాబోయే కాలంలో తాము క్రీస్తు అనుచరుల మని చెప్పుకొను వారిని చూస్తాము గాని వారు కేవలం నామకార్ధ క్రైస్తవులే కాని నిజమైనవారు కారు.

అసలు నిజమైన సంగతులేంటి? వాటిని మనమెలా కొలవగలం, వాటి విషయంలో ప్రజలను ప్రభావితులగునట్లు ఎలాచేయగలం? నేను చక్కదిద్దాలనుకొను పాఠ్యాంశంమీద ఇవి బైబిల్ నుండి నేను అర్ధం చేసుకొనిన విలువలు. మనం సంఘమని పిలుచుకొనే ఒక చోట కూడుకొనే ప్రజల కంటే చాలా ప్రాముఖ్యమైన విషయాలు. కాని అవి అనేకం వుండగా, వారి అనుదిన జీవితంలో అభివృద్ధి చెందునట్లు వాటిలో అనేకమైన వాటిని కనీసం ఉపయోగించుకోవడం లేదు, మరి దీనిని బట్టి మనం ఒకసంఘాన్ని నిజంగా కలిగి వున్నామా? నా సమాధానం కాదు అనే! అవి మతపరమైన కూడికలే గాని మరేమియు కాదు. వారెందుకు వస్తారో సంబంధం లేదు. మంచి ప్రసంగం కొరకో, మంచి ఆరాధన కొరకో, మంచి కార్యక్రమాల కొరకో, దేవుని వాక్యంలో నున్న విలువలన్నిటిలో కొలవదగిన ఎదుగుదల లేకపోతే, నిజంగా మనకు సంఘము లేనట్లే.

దానిని మరో విధంగా చెప్పుటకు సి. ఎస్. లూయిస్ ఇలా చెప్పుచున్నాడు, ఈ విదమైన వ్యక్తిగత జీవితపు పద్ధతి, లేక మాదిరి మనలో ప్రతి ఒక్కరి లోను ప్రదర్శించబడాలి, మనలో ప్రతి ఒక్కరం ఈ పద్ధతిలోనికి ప్రవేశించాలి. మనం ఏ సంతోషం నిమిత్తం సృష్టించబడ్డామో దాన్ని పొందుకొనుటకు వేరే మార్గం లేదు. నీవు ఎరిగిన మంచి

విషయాలు, అలాగే చెడ్డ విషయాలు ఒక విధమైన ఆకర్షణతో పట్టబడినవే. నీవు వెచ్చదనాన్ని పొందుకోవాలను కుంటే నీవు అగ్ని మండుచున్న చోటుకు దగ్గరగా నిలబడాలి. నీవు తడవాలనుకుంటే నీవు నీళ్ళలోనికి దిగాలి. నీవు సంతోషాన్ని, శక్తిని, సమాధానమును, నిత్య జీవాన్ని పొందుకోవాలనుకుంటే వాటిని కలిగియున్న చోటుకు రావాలి. వాస్తవిక కేంద్రం వద్ద శక్తివంతమైన ఊరెడి బుగ్గ యుండెను. నీవు దానికి సమీపమునకు వస్తే దాని తుంపర్లు నిన్ను తడుపును. నీవు సమీపమున లేకపోతే నీవు ఎండిన స్థితిలోనే ఉండిపోతావు. ఒక వ్యక్తి ఒక్కసారి దేవునితో ఏకమైన తర్వాత అతడు నిత్యము జీవిస్తాడు గదా. ఒక వ్యక్తి ఒక్కసారి దేవుని నుండి వేరు చేయబడిన తర్వాత చావడం తప్ప ఏమిచేయగలడు? (ఏమైండ్ అవేక్ నుండి, పే. 130)|

సత్యము సరిపోదు, అనేక సంవత్సరాలుగా ఒక విశ్వాసి ఎంత సత్యాన్ని సంపాదించుకొన్నాడనునది విషయం కాదు, సత్యము ఒక్కటే సరిపోదు, ఆరాధన ఒక్కటే సరిపోదు, మనం ఆరాధనయని పిలుచుకొనే కార్యక్రమం ఎంత ప్రభావవంతముగా నడిపించబడిందో అని కాదు. ఆరాధన ఒక్కటే సరిపోదు. డ్రామాల ద్వారా లేక క్రియాత్మకమైన ఆలోచనల ద్వారా చేపట్టే కార్యక్రమాల విషయానికొస్తే కార్యక్రమాలు సరిపోవు. ఇవన్నియు ప్రజలను లేఖనములో స్పష్టంగా వ్రాయబడిన జీవన ప్రమాణాలలోనికి ప్రభావంతంగానడిపించకపోతే అవన్నీయు నిరుపయోగమైన మంచి కార్యక్రమాలే.

రోమా 6వ అధ్యాయంలో పౌలు దేవుడు తన ప్రజలు జీవించునట్లు నియమించిన నూతన జీవితాన్ని గురించి వ్రాస్తున్నాడు. 6:1-10, "అలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా? అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించెదము? క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిబెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐకముగలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగల వారమై యుందుము.ఏమనగా మనమింకను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా సిలువ వేయబడెనని యెరుగుదుము. చనిపోయినవాడు పాపవిముక్తుడని తీర్పుపొందియున్నాడు. మనముక్రీస్తుతో కూడ చనిపోయిన యెడల, మృతులలోనుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోడనియు, మరణమునకు ఇకను ఆయన మీదప్రభుత్వము లేదనియు ఎరిగి, ఆయనతో కూడ జీవించుదుమని నమ్ముచున్నాము. ఏలయనగా ఆయన చనిపోవుట చూడగా,పాపము విషయమై ఒక్క మారే చనిపోయెను గాని ఆయన జీవించుట చూడగా, దేవుని విషయమై జీవించుచున్నాడు".

దేవుని ప్రజల కోసం వాక్యమందున్న వాగ్దానాల కంటే నాయకత్వం తక్కువగా కోరుకుంటే అది ఆమోదయోగ్యం కాదు. వాక్యం నుండి తక్కువ ఆశించడం మనకు ఆమోదం కాదు. దేవుడు తన ప్రజల కోసం రూపించిన స్వతంత్రము కంటే తక్కువ జరిగించడం అంగీకారయోగ్యం కాదు. లెక్క ఒప్ప చెప్పవలసిన నాయకత్వం కలిగినవారై ఉండి వాక్యం అందించే శక్తి కంటే తక్కువ పొందుకోవటం అంగీకారమైంది కాదు.

పరిశుద్ధ గ్రంథంలో అధిక ప్రాధాన్యత కలిగి వున్న ఐదు ప్రారంభ విలువలను నేను కనుగొన్నాను. ఆ విలువలు మనము సంఘాన్ని కలిగి ఉన్నామని చెబుతున్నాయి. కానీ మనము మరియు సంఘమునకు వచ్చే వారిలో ఎక్కువమంది ఈ విలువలలో నడచుకోకుండా మనల్ని మనము మోసము చేసికొంటున్నాము. ఈ విలువలు దేవుడు సంఘాన్ని సృజించునట్లు తెలిపే పరిస్థితుల నుండి మరియు ఎఫెసీ 2:19-22లో పౌలు చెప్పిన మాటల నుండి

తీసుకొనబడినవి. అతడు అన్యజనులు ఎక్కువగా ఉన్న సంఘమును దేవునికి కొలిచే విషయంలో ఇకమీదట యూదులకు వేరైన వారము కామని గుర్తు చేస్తున్నాడు. అంతేకాక మనమందరము సమ పౌరులము. కుటుంబంలో పాలిభాగస్తులము దేవుని చేత కట్టబడుచున్న ఒక కట్టడయును మరి ముఖ్యముగా దేవుడు తానే నివసించు ఆలయమై యున్నాము."కాబట్టి మీరిక మీదట పరజనులును పరదేశులునై యుండక పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటి వారునైయున్నారు. క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును, ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి ప్రభువు నందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరు కూడ ఆత్మ మూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు"(ఎఫెసీ2:19-22).

అతడు క్రీస్తు నందు దేవుడు నివశించు ఆలయము రెండు స్వభావాలను కలిగివుందని చెప్పుచున్నాడు. ఒకటి, ఉండుటకు(దేవునితో అన్యోన్యంగా వుండుటకు), రెండు ఎదుగుటకు (కార్యాభివృద్ధి చెందుట). సంఘంలో అనేకులు ఈ ద్వంద్వ స్వభావముకల్గిన అర్ధానికి వ్యతిరేకంగా నున్నారా, తత్ఫలితంగా దేవుడు సంఘంలో ఏమి చేయబోతున్నాడో దానిని గట్టిగా అపార్ధం చేసుకొన్నాము. దేవునితో అన్యోన్యంగా ఉండటం, ఎదగడం రెండునూ ఒకదాని నొకటి విరుద్ధంగా నున్నట్లు కన్పిస్తున్నాయి. ఎడమోహం పెడ మోహంగా కన్పించే చిత్రం వలే.

చివరకు ఈ రెండు ప్రారంభ విలువలను ఎలా సమతూల్యం చేయాలో ఆశ్యర్యంగా మారింది. మనం సంఖ్య మీద కాకుండా నాణ్యత మీద దృష్టిపెడుతున్నామా? లేక మనం నాణ్యత మీద కాక సంఖ్య మీద దృష్టి పెడుతున్నామా? మరోవిధంగా చెప్పాలంటే, మనం అనేక మంది శిష్యులను చేయుటకు సమర్పించుకున్నామా? లేక అప్పటికే శిష్యులైన వారిని మెరుగు పర్చడానికి చింతిస్తున్నామా? లేక మనం అనేక మందిని శిష్యులనుగా చేయుటకు త్వరపడటానికి ముందు శిష్యులైన వారిని నిజమైన శిష్యులనుగా చేయటకు నెమ్మదిగా నుంటున్నామా? ఈ తరపు యవ్వన నాయకులు వారి ప్రాధాన్యతను విస్మరిస్తున్నారు. సంఘమును పెంచు, తర్వాత అనేక మంచి కార్యక్రమం ద్వారా దేవునిలో వారిని పెరుగనివ్వండి లేదా కొద్ది మందినే ఎన్నుకో, కాని వారి ద్వారా నాణ్యతను చూపించు.

ఇక్కడ తికమక పడనవసరం లేదు. సంఖ్య, నాణ్యత రెండూను విరుద్ధమైనవి కావు. సంఘమును సృజించు విషయంలో దేవుని వలన ఒకదాని నొకటి పెనవేయబడినవి. రెండింటిని వెంటాడాలి. నిజానికి, సువార్త విషయంలో రెండునూ ప్రణాళిక చేయబడాలి. సువార్త అంటే ఏదో నరకం నుండి తప్పించుకోవడము కాదు, లేక పరలోకంలో బహుమానం పొందుకోవడమూ కాదు గాని ఆదికాండము 1వ అధ్యాయంలో దేవుడు రూపించిన నిజ స్థితిని స్త్రీ, పురుషులు తిరిగి పొందుకొనుటై యుంది.

ఆది యందు దేవుడు ఆయన స్వంత స్వరూపమందు స్త్రీ, పురుషులను సృజించెను. వారు ఈ లోకంలో ఏ జంతువు వంటి వారు కాదు, అంతే కాక నిత్యత్వ మందున్న వారి వంటి వారును కాదు. ఈ అద్భుతమైన సృష్టి (మానవుడు) వెనుక నున్న ఉద్దేశ్యమేమిటంటే ఆయనతో సంబంధం కలిగి యుండాలి. (ఉండుట/నాణ్యత) మరియు ఆయనను కనబర్చాలి (కార్యం/సంఖ్య) బైబిల్ యొక్క అన్నివాక్య భాగాలలో తిరుగుతున్న ఏక సందేశమది. దానిని మనం ఆదికాండము 1,2 అధ్యాయాలలో ఇవ్వబడిన సృష్టి వివరణలో చూస్తాము. ద్వితియోపదేశ కాండంలోని ఆజ్ఞలలో దానిని మనం ముంగుర్తుగా చూస్తాము. మత్తయి 22:37-38 లో నీ పూర్ణ హృదయముతో నీ పూర్ణ ఆత్మతో నీ పూర్ణ మనస్సుతో నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను మరియు నిన్ను వలె నీ పొరుగువాని ప్రేమింపవలెను అని యేసు చెప్పినట్లుగా చూస్తాము.

కాబట్టి,  సంఘము దాని పనిని జరిగించునప్పుడు సాధించాల్సిన, బలపర్చబడవల్సిన ఆశించవలసిన మొదటి విలువ ఇది. మనం దేవునితో అన్యోన్య సహవాసానికి పిలువబడ్డాం. కీర్తనలు 40:1-3 లో మనం పిలుపు మరియు వాగ్దానముల సారాన్ని చదువుతాము.

"యెహోవా కొరకు నేను సహనముతో కనిపెట్టు కొంటిని ఆయన నాకు చెవియొగ్గి నా మొర్ర ఆలకించెను. నాశనకరమైన గుంటలో నుండియు జిగట గల దొంగ ఊబిలో నుండియు ఆయన నన్ను పైకెత్తెను నా పాదములు బండ మీద నిలిపి నాఅడుగులు స్థిరపరచెను తనకు స్తోత్ర రూపమగు క్రొత్త గీతము మన దేవుడు నా నోట నుంచెను. అనేకులు దాని చూచి భయభక్తులు గలిగి యెహోవా యందు నమ్మికయుంచెదరు".

కీర్తనాకారుని నుండి ఇవ్వబడుతున్న పిలుపు ప్రతి సంవత్సరమందు అధికమవ్వాల్సిన మన తండ్రియైన దేవునితో సంబంధంలోనికి ప్రవేశించుటను సవాలు చేస్తుంది. కాని, అనేక సార్లు మన చుట్టూ నున్న లోకంలో దేవునితో లోతైన సంబంధాన్ని కలిగియుండాలని కోరుకునే వారి మనస్సులు, హృదయాలు మైమరచిపోవుట యందు అభివృద్ధి చెందుతున్నారు. అది మనం నివశించే సంస్కృతి అధిక పాపమయం కావడం వల్ల కావచ్చు, లేదా మీడియా అధికంగా ప్రాబల్యం చేయుట వలనైనా కావచ్చు. ఏది ఏమైనప్పటికి, చాలా మందికి దేవునితో అన్యోన్య సంబంధాన్ని కలిగి ఉండుట కష్టతరముగా ఉన్నది.

ఆ ప్రజలలో కొంత మంది నామకార్థపు వారు. వారు యేసు మిమ్ములనెన్నడూ ఎరుగునను వారిగా కన్పిస్తున్నారు. వారు క్రైస్తవ్యంలోని అన్ని విధానాలను పాటించు వారే గాని యేసు వలన వాగ్దానం చేయబడిన శక్తిని ఏమాత్రం ప్రదర్శించరు. ఇలాప్రజల వలన సంఘం ఎదుర్కొనే గొప్ప ప్రమాదంగా నాకేమి కన్పిస్తుందంటే, వారు దానిలోనే మిగిలిపోతారు. ఒకప్పుడు వారిని మనం "స్వేచ్ఛ సంఘాలలో చూసేవారం, ఇప్పుడు వారు అనేక "సువార్తీకరణ" సంఘాలలోనూ నింపబడుతున్నారు.

దేవునితో లోతైన సంబంధాన్ని కల్గియుండాలనుకొనే వారిలో కచ్చితమైన కొంత మంది వున్నారు. కాని ఇప్పటికే వారుమోసపర్చబడ్డారు. వీరు సమాజపు సంప్రదాయాల మత్తులో అధిక బాధలనుభవించిన వారు. అనేక సంఘాలు చేపట్టే క్రైస్తవ కార్యక్రమాల కంటే ఎక్కువగా వారు అనుభవించడానికి ఇష్టపడితే వారి జీవితాలలో, సంపూర్ణ ఫలాన్ని అనుభవిస్తారు.

దేవుని వద్దకు తిరిగి వచ్చుటకు ఇవ్వబడుతున కీర్తనకారుని ఆహ్వానము మిగిలిన మనందరికి ఒక వాగ్దాన ఆహ్వానంగానిలిచిపోతుంది. మన పరలోకపు తండ్రితో అద్భుతమైన ఘడియలను మనం జ్ఞాపకము చేసుకుంటే, ఆసక్తితోను, ప్రోత్సాహంతోను, సవాలుతోను, మనలను సరి చేసుకుంటూ ముందుకు కొనసాగుతాం. ఆయన సంపూర్ణంగా నమ్మదగినవాడని, ఒకడు ఆయనవద్దకు తిరిగి రావడం కష్టం కాదని తెలుసుకొని రావాలని తెలుసుకోవాలి.

కాని మిగిలిన మనకును దేవునితో ఆ సంబంధాన్ని బలపర్చుకోవడానికి కావల్సిన సమయాన్ని క్రమ శిక్షణను బద్రపర్చుకోవాల్సిన అవసరత నిలిచియుంది. దేవునితో మన సంబంధాన్ని బలపర్చుకోవడం అంత సులువుగా జరుగదు. దాని కోసం శ్రమించాలి. నేను శ్రమించాలి అంటున్నానే గాని, అనేక సంఘాల చేత ప్రసంగించబడే విధంగా క్రైస్తవ కార్యక్రమాల వ్యవహారాలకు, నేను యేసు మీద విశ్వాస ముంచినప్పుడు తండ్రి చేత ఇవ్వబడిన సంబంధం పై కట్టబడునట్లు అవసరమైన క్రమ శిక్షణలకు మధ్య నున్న తేడాను స్పష్టం చేయుట లేదు.

**లేఖనములోని మొదటి పిలుపును వెంటాడుము.**

2కొరింథీ 5:20లో పౌలు మనకు దీనిని గుర్తు చేస్తున్నాడు. "కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారులమై - దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొనుచున్నాము".

ఆయన కుమారుని ద్వారా దేవునితో సంబంధం లేఖనము యొక్క మొదటి పిలుపని గ్రహించి దేవునితో అన్యోన్య సంబంధమును ప్రారంభించాలి. 2కొరింథి 5వ అధ్యాయంలో, ప్రత్యేకించి 20వ వచనంలోని పౌలు మాటల నుండి దీనికన్న స్పష్టమైంది లేదు.దేవునికి ఒక రాయబారిగా మాట్లాడుతూ పౌలు దేవునితో సంబంధాన్ని కలిగియుండుటకు ప్రోత్సాహపరుస్తున్నాడు.

ఈ సందేశం లేఖనమంతటికి అతీతమైనది. ఆదికాండం 1వ అధ్యాయంలోని సృష్టి కధనానికి ఇది స్వభావ సిద్ధమైంది. దేవుని సృష్టిలో మరి దేనికిని లేని విధముగా మనుష్యుడు దేవునితో సంబంధము కోసము జన్మించాడు. పాపము మనలను దేవుని నుండి విడదీసింది, కాని ఇప్పుడు కడపటి ఆదాము అయిన యేసులో దేవుడు మనలను సృజించుటలో నున్న నిజమైన ఉద్దేశం తిరిగికట్టబడుతుంది.

ఇది కూడా యేసు తానే చెప్పిన సందేశము. మత్తయి 20 మరియు యోహాను 17లో ఆయన దానిని స్పష్టం చేశాడు. పాతనిబంధనలో అతి ప్రాముఖ్యమైన ఆజ్ఞయేమిటంటే "నీ దేవుడైన యెహోవాను నీ పూర్ణ హృదయంతోను, నీ పూర్ణ మనస్సుతోను,నీ పూర్ణ ఆత్మతోను ప్రేమింపవలెను" మనం తండ్రిని తెలుసుకొనునట్లు ఆయన భూమి మీదకు వచ్చాడు. క్రైస్తవ్యం ఈ పునాదితోనే ప్రారంభించబడి, ముగుస్తుంది లేని యెడల అది క్రైస్తవ్యమే కాదు. సంఘము ఇదియే దాని మొదటి సేవగా బలపర్చుకోవాలి, లేనియెడల అది ప్రజల సమయాన్నే వ్యర్థం చేస్తుంది.

కాని, సమాధానానికి అతీతముగా, మన అనుదిన జీవితాలలో దేవునితో, ఆయన కుమారునితో, ఆయన ఆత్మతో, ఆయనవాక్యముతో సంబంధము గురించి ఏమిటి? అది ఇదే; మనం మన పాపాలను ఆయనతో సంబంధంలోనికి తెస్తున్నాము. అవును మన పాపమునకు న్యాయబద్ధమైన ఫలితం యేసు మరణమందు, సమాధియందు, మరియు పునరుత్థానముల యందు ఒక్కసారే పరిష్కరింపబడింది. కాని నేను మరణించి, పరలోకంలో ఆయనతో వుండునట్లు వెళ్లే వరకు పౌలు రోమా 6వ అధ్యాయంలో చెప్పినట్లు నా పాప స్వభావం నాలోనే ఉండి, నా శరీర అవయవాలలోని భాగములన్ని దేవుడు మనలను సృజించినప్పుడు ఆయనతో లోతైన సంబంధం విషయంలో దేవుని ప్రణాళికకు విరుద్ధంగా పోరాటం చేస్తూనే వుంటాయి. నేను ఈర్ష్యకు, వదంతులకు, చెడ్డమాటలకు మొదలగు వాటికి విరుద్ధంగా పోరాటం కొనసాగిస్తున్నప్పుడు నా కుటుంబీకులతోనున్న సంబంధాన్ని దెబ్బతీస్తున్నాయి. వాటిలో కొన్ని నా జీవితాన్ని ఆధీనపర్చుకొన్నాయి, అవి పెరిగే కొద్దీ ఎక్కువ భయాన్ని కల్గిస్తాయి. కాని దేవుడు వాటి వలన గతమందు ఏర్పడిన గాయాల నుండి, ఈ రోజు వాటిని జయించుటకు కావల్సిన పరిహారాన్ని చెల్లించాడు.

మనం రక్షణను పొందుకొనునప్పుడు ఆ మరకలన్నియు తుడిచి వేయబడాలని కోరుకుంటాం. రక్షణ పొందుకునే సమయంలో జయించే శక్తి తక్షణమే కావాలని కోరుకుంటాం. కాని అది సరియైనది కాదు, దేవుని నుండి వాగ్దానమూ కాదు. అన్ని సంబంధాల వలెనే దేవునితో మనకున్న సంబంధము కలిగియుండుటకు, దాన్ని బలపర్చుకొనుటకు కావల్సిన క్రమశిక్షణను కోరుకుంటుంది. నేను కనీసం తప్పక పాటించాల్సిన నాలుగు క్రమశిక్షణలను లేఖనంలో చెప్పబడుట గమనించాను, అవి దేవునితో సంబంధాన్ని దృఢపర్చుకోవాలను నా కోరికకు బలాన్ని యివ్వడానికి సిద్ధంగా నున్నాయి.

మొదటి క్రమ శిక్షణ మిగిలిన వాటన్నిటికి ఒక స్థితిని ఏర్పర్చి, దేవుడు నా జీవితంలో తీసుకొనిరావాలనుకుంటున్న స్వస్థతకు పునాదియై యుంది. అది **దేవుని వాక్యం కోసం సమయాన్ని గడిపే క్రమ శిక్షణ time spent in Gods word.** హెబ్రీయులకు 4:12-16 గ్రంధకర్త మరియే యితర వాక్యం కలిగిలేని సత్యాన్ని దేవుని వాక్యం కలిగి వుందని చెప్పుచున్నాడు.

"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను ఆలోచనలనుశోధించుచున్నది. మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టయు ఏదియు లేదు. మన యెవనికి లెక్క అప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగు లేక తేటగా ఉన్నది. ఆకాశమండలము గుండా వెళ్లిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు గనుక మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదము మన ప్రధాన యాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని సమస్త విషయములోను మనవలెనే శోధింపబడినను ఆయన పాపము లేనివాడుగా ఉండెను".

ఆయన వాక్యం సజీవమైంది. అది దైవావేశం వలన కల్గినది కనుక సజీవమైంది. అది సజీవమైనదై యుంది. గనుక దానిని వారి జీవితాలలోనికి అనుమతించాలి మరియు వారిలో నిరంతరము పని చేయాలి. ఇది రక్షణ విషయంలో ఎదుగునట్లు నిజమైన అంశము. దేవుని వాక్యాన్ని చదవడము వలన చదివే వాని హృదయములో, మనస్సులో ఒక కార్యరూపము దాల్చే విత్తనాన్ని నాటుతుంది. ఆ విత్తనం ఎదగాలి. అది ఒక అవిశ్వాసిని ఒప్పుకోలుకు, మారుమనస్సు, రక్షణలోనికు నడిపిస్తుంది. ఇది ఒక చిన్న అవకాశం వలన ఎవరిలోనైనా జరుగుతుంది.

ఇదే ఉత్పాదకమైన పని ఇప్పటికే సమాధానపడిన వారికిని, ఇప్పుడు దేవునితో సమాధాన పడవలసిన మనకును కొనసాగుతుంది. దేవుని వాక్యాన్ని చదివి, ధ్యానించుట వలన క్రమముగా నాటబడుతున్న వాక్యము మన జీవితాలలో కార్యాచరణను కల్గించే విత్తనాలను నాటుతుంది. హెబ్రీ గ్రంధ కర్త ఈ కార్యాచరణ యొక్క పరిపక్వ ప్రభావము మన నిజ స్థితిలో కనబడుతుందని స్పష్టము చేశాడు. అది దేవుడు మనలను కోరుకునే విధానముగానే మనలను సిద్ధపరుస్తుంది. ఎముకలకు ఉండే అతుకు మరియుఎముకలలో వుండే మధ్య భాగం, ప్రాణం మరియు ఆత్మలు కనపర్చబడతాయి. మోసానికి, అపార్ధానికి అవకాశమే వుండదు. ఆయన యెదుటను, మనము దిగంభరులముగా కనబడుతాము.

అనేకులకు ఈ వివరణ భయానక భావన కలిగించినది. దేవుని దృష్టితో చూడడం, ఒక స్పష్టమైన అవగాహనకు రావడం మనకు చాలా కష్టం. మనం ఎక్కువగా రహస్యముగా ఉంటున్నాము లేదా దాగుకొంటున్నాం. తరచుగా మనం మంచి విషయాలలోనే దాగుకొంటున్నాం. సంఘ పరిచర్యలో దాగుకొంటున్నాం. ఆరాధనకు హజరగుటలో దాగుకొంటున్నాం. మనం దేవునితో సంబంధాన్ని కల్గియుండుట కంటే కూడా దేవునితో సంబంధాన్ని కల్గియుండుటను గూర్చి యితరులెవరైనా పాడుతుంటే, లేక ప్రసంగిస్తుంటే సౌకర్యముగా భావిస్తాము.

అనేకసార్లు ఇది పూర్తిగా సోమరితనమైయుంది. కొన్ని సార్లు క్రొత్త నిబంధన ద్వారా కల్గిన నా స్వంత యాజకత్వంలో జీవించుట కంటే సంఘ కాపరి యొక్క పాత నిబంధన యాజకత్వాన్నే కలిగియుండుట పూర్తిగా అవివేకం. కాని ఇది చాలా సార్లు ఇది భయముగా ఉంటుంది. నాకున్న జ్ఞానంతో ఎవ్వరును నమ్మదగిన వారు కాదను భయము, లేక నేను అనుకొను రీతిగా నేనుండను అనే భయము. అందుకే దేవునితో కొనసాగించే సంబంధములో మనము దాగుకొంటున్నాము.

దాగుకోవడమనేది బాధను అధికం చేస్తుంది, గాయపు మచ్చలను పెంచుతుంది, మరియు అన్నిటి కంటే ఘోరముగా స్వస్థతనుండి మనలను దూరంగా నుంచుతుంది. మనకు స్వస్థత కలుగునట్లు దేవుని వాక్యం తప్ప ఈ లోకంలో మరియొకటి లేదు. ఏదీలేదు! ఇది హెబ్రీ పత్రికలో ఇవ్వబడిన వాగ్దానము ఏ మాత్రం చెక్కు చెదరని విధేయతా గుణంతో దేవుని వాక్యాన్ని అనుదినము చదువుకొనుటకు మనలను మనం సమర్పించుకోవటం పూర్తిగా వస్త్రాలంకరణ చేసుకొనిన యాజకుడైన యేసు సహవాసాన్ని అనుగ్రహిస్తుంది. ఆయన వస్త్రములతో అలంకరింపబడటం శిక్ష కాదు. ఆయన ఎప్పుడో మన శిక్షను భరించాడు. కాని స్వస్థతను మనం అనుభవించాలి. మన కోసం ఆయన చేయడు.

మన కుండిన దేవుని ప్రేమ లేఖను క్రమంగా చదువుటకు, నిజమైన ప్రత్యక్షతలోను, విధేయతతోను దానికి మనము సమర్పించుకొనుటకు సంసిద్ధత కలిగియుండుటకు, మనము నిజముగా ఏమైయున్నామో కనుగొనుటకు మనం ఏమైయున్నామో, ఆస్థితిలోనే దేవుని సన్నిధికి రావడానికి పిలువబడ్డాము. ఆ సన్నిధిలో మనకేమి అవసరమో దానిని పొందుకొంటాము; యేసులో ఇప్పటికే కల్గియున్న క్షమాపణను జ్ఞాపకం చేయుటకు దయను, మరియు మన జీవితంలో అన్వయించబడియున్న దేవుని స్వస్థతాశక్తియైన కృపను పొందుకుంటాము.

ఈ పద్ధతి ఒక్కసారే జరిగేది కాదు. మరి అదెలా సాధ్యమౌతుంది? ఒక వేళ దేవుడు మన జీవితంలోని భయాలన్నిటికి ఒక్కసారి మనలను అప్పగించాడంటే మనమెలా మనగలం? అందును బట్టి దేవునితో ఒక ధృడమైన సంబంధం, క్రమ శిక్షణగా దేవుని వాక్యానికి సమయాన్ని ఏర్పాటుచేసుకోవాలి. అనేక సార్లు ఆయన ప్రోత్సాహాన్ని, ఆనందాన్ని ఇస్తాడు. మనలను ఆయన మరింతగాఎరిగినప్పుడు ఆయన మన మేమైయున్నామో, మనకు ఎక్కడ స్వస్థతకావాలో తెలియపరుస్తాడు.

దేవునితో సంబంధాన్ని గూర్చిన మర్మము ఒక సజీవమైన విషయమైనది. ఆయా సమయాల యందు ఆ సంబంధాన్ని మరచిపోవడానికి అది జ్ఞానసంబంధమైనది కాదు. దేవునితో సంబంధాన్ని కల్గియుండే విషయంలో ఆధారభూతమైన క్రమశిక్షణను పెంపొందించుకొనుటలో విఫలమగుట వలన దానిని మర్చిపోతే అది నానాటికి దిగజారుతుంది. సత్యము, జ్ఞానము దేవునితో మనసంబంధం విషయంలో చాలా ప్రాముఖ్యమైనవి కాని, అవి సంబంధానికున్న ప్రాధాన్యతను పూడ్చలేవు. అంత మాత్రమే కాదు మనకు కావల్సిన స్వస్థత కొనసాగింపబడాలంటే మన పరలోకపు తండ్రితో కలిగియున్న అన్యోన్య సంబంధంలో అది పెంపొందించబడకపోతే సత్యము ఒక్కటే దేవుడు మన కనుగ్రహించిన ప్రాముఖ్యతను పోగొట్టుకోకుండా కాపాడదు.

అవసరమైన **రెండవ క్రమ శిక్షణ మౌనముగా ఉండుట (Silence)**. నిర్గమ 14:14లో మోషే ఇశ్రాయేలు సంతానానికి దీనిని గుర్తు చేస్తున్నాడు “యెహోవా మీ పక్షమున యుద్ధము చేయును, మీరు ఊరకయే యుండవలెనని ప్రజలతో చెప్పెను”. కీర్తనలు 37:7లో కీర్తనాకారుడు మనందరికి గుర్తు చేస్తున్నాడు. “యెహోవా యెదుట మౌనముగా వుండి ఆయన కొరకు కనిపెట్టి కొనుము. తనమార్గమున వర్ధిల్లు వాని చూచి వ్యసనపడకుము”. మరియు కీర్త 46:10లో “ఊరకుండుడి నేనే దేవుడనని తెల్సుకొనుడి”.

మనం నివశిస్తున్న ఈ గందరగోళ లోకంలో నిశబ్ధంగా నుండే ప్రదేశాలే లేనట్లు అన్పిస్తుంది. ఒకడు ఎక్కడికి వెళ్ళి నిశబ్దాన్ని కనుగొనగలడు? కాని వాస్తవానికి అన్ని వైపుల మనకు నిశబ్ధం అందుబాటులో వుంది. ఒకడు కేవలం దానిని ఎన్నుకోవాలి. రద్దీగా నున్న విమానాశ్రయంలో సహితం నేను దానిని కనుగొన్నాను. నీవు కావాలనుకొంటే దానిని నీవును కనుగొనవచ్చు. నేను మార్గంలో నడవల్సి రావచ్చు, మార్గాన్ని విడచి కూర్చొను రావల్సి రావచ్చు, కాని నిశ్శబ్ధము అనేది నేను కోరుకునేదే అయితే నేను దానిని కనుగొనగలను.

నిశబ్ధమనేది ఒక ఎంపిక, అది నా చుట్టూనున్న శబ్దాలన్నిటిని, గందరగోళంగా నుండే టి.విలను లేక రేడియోను, నాసమీపమున వ్యక్తితో మాట్లాడుటను ఆపుకొనుటకు తీసుకొనే నిర్ణయం. టి.వి.కి, రేడియోకి, పుస్తకాలకు, ప్రజలకు కేటాయించడానికి నిర్ధిష్ట సమయలు, ప్రదేశాలున్నాయి. కాని లోతుగా ఆలోచించి చూస్తే మనం నిశబ్ధంగా వుండటాన్ని ఎన్నుకొని, ఆచరించడాన్ని నేర్చుకొనేటప్పుడు మన ప్రాణానికి తగిన రీతిలో నిశబ్ధ వాతావరణాన్ని కనుగొనుట ప్రారంభించాలి.

నిశబ్ధంలో కొత్త ఆనందాలను కనుగొంటాం. ఉదాహరణకు, దేవుని వాక్యాన్ని క్రమంగా చదువుటలో మన హృదయంలో నాటుకొనిన మాటలు నూతనమైన అర్ధంతో, భావాలతో మన హృదయాలలోనికి, మనస్సులోనికి ప్రవహించుకొంటూ వచ్చే అవకాశముంది. మన చుట్టూ దేవుడు సృజించిన సృష్టి సౌందర్యం నిశబ్ధంలోనే ఆయన అధికారాన్ని, సార్వభౌమాన్ని ప్రచురపరుస్తున్నాయి. దేవుడు నా నుండి ఆశించే క్రొత్త ఒప్పుకోలులు నా దృష్టిని పట్టుకోవడానికి నా హృదయంలో ఖాళీని నింపేస్తాయి. అన్నిటికి మించి, నేను మరొక సారి ఆయన సన్నిధితో సంపూర్తిగా నింపబడ్డాను. మనం క్రమమైన నిశబ్ధ సమయాలను ఆచరించడం నేర్చుకొనేంతవరకు ఆయనతో సంబంధం కొరకు దేవుని వనరుల రూపకల్పనలు అసంపూర్ణంగా నుండుటను మన జీవితాలు కొనసాగిస్తాయి.

మూడవ సంబంధిత క్రమ శిక్షణగా **నేను ఏకాంతంముగా ఉండుట** (Solitude) అనేది తప్పనిసరి యని కనుగొన్నాను. యేసు తనను తాను ఒంటరిగా వుండటానికి ఆయన ఎన్నుకొన్న ప్రదేశాలలో ఒక దానిని మత్తయి 14:23 లో మనం కనుగొంటాం. "ఆయన ఆ జనసమూహములను పంపి వేసి, ప్రార్ధన చేయుటకు ఏకాంతముగా కొండయెక్కి పోయి, సాయంకాలమైనప్పుడు ఒంటరిగా ఉండెను". ఈ విధంగా కంటే మరి యేవిధంగాను చెప్పనక్కర్లే దనుకుంటా, యేసే ఒంటరిగా వుండటానికి ప్రయత్నిస్తే, మరి అది.మనకు చిన్న విషయమవుతుందా? మన సంస్కృతిలో మౌనంగా వుండటం కష్టమైతే ఒంటరిగా నుండుట అనేక పర్యాయాలు కష్టమౌవుతుంది. ఒకవేళ మనం దేవుని వాక్యాన్ని దీర్ఘకాలం వినుటకు మొగ్గు చూపే విషయంలో విఫలమవుటకు పురికొల్పబడ్డామంటే,దాని అర్ధం మనం ఒంటరిగా వుండుటకు అసలు ఇష్టపడుట లేదు. ఏకాంతముగా నుండుటకు మొగ్గుచూపకుండా మనలను ప్రభావితం చేసేది నూన్యతా భావమేనా?

మన చుట్టూనున్న సంస్కృతిలోని ఆహ్లాదకరమైన కార్యక్రమాలలో మనం "గొప్ప ఆనందాన్ని పొందుకొంటుంటే మనం ఒంటరిగా నుండుటను కోరుకొనక పోవచ్చు. మన సంస్కృతి మనం ఏ మాత్రం ఒంటరిగా నుండకుండునట్లు అనేక పనులలో మనలను నిమగ్నం చేయుటకు ఒక రాజులా పరిపాలిస్తుంది. కాని వాస్తవానికి మన సంస్కృతి కేవలం ఒక పొగవలెను, అద్దములవలెను వుంది.

కాని, మనం దేవుని వాక్యాన్ని చక్కగా వినగల్గునట్లు ఏకాంతములో నిశబ్ధకరమైన వాతావరణముంటుంది. ఎకాంతంలో ఈ భూమి మీద మన తక్కువ స్థితి, మితమైన పరిస్థితులు గుర్తుకొస్తాయి. అన్నిటికంటే ముఖ్యముగా మనం ఈ లోకం కొరకు సృజింపబడలేదని గుర్తుకువస్తుంది. పాపపు ప్రభావామే దీనిని అధిగమిస్తుంది. ఆదికాండము 1వ అధ్యాయములో ఎందు కోసము మనం సృజించబడ్డామో ఆయన కొరకు మాత్రమే సృజించబడ్డాము అనే దాని విషయంలోనే తిరిగి దేవునిలో కట్టబడతాము.

ఏకాంతం మన జీవిత దిశను పున:నిర్మించుకోవడానికి కావల్సిన పరిస్థితులను అందిస్తుంది. కాని, అతి ప్రాముఖ్యంగా ఏకాంతంలో మనం ఒంటరివారము కామని గ్రహించాలి. ఆయన మనతో వుంటాడు అని గ్రహించాలి.

చివరి సంబంధిత క్రమ శిక్షణగా నేను దేవునితో సంబంధంలో అవసరమైంది గాను, బలవర్ధకంగాను కనుగొన్నదేమిటంటే "**లోబడుట Submission**". హెబ్రీ పత్రిక గ్రంధ కర్త 12:9 లో మనకు ఈ విషయాన్ని గుర్తు

చేస్తున్నాడు. "మరియు శరీర సంబంధులైన తండ్రులు మనకు శిక్షకులై యుండిరి. వారి యందు భయభక్తులు కలిగి యుంటిమి. అట్లయితే ఆత్మలకు తండ్రియైన వానికి మరి యెక్కువగా లోబడి బ్రదుకవలెను గదా".

"శరీరధారియై యున్న దినములలో మహా రోదనముతోను కన్నీళ్లతోను, తన్ను మరణమునుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగి యున్నందున ఆయన అంగీకరింపవబడెను. ఆయన కుమారుడైయుండియు తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను" హెబ్రీ 5:7,9.

మత్తయి 28:19-20 లోని యేసు స్వంత మాటలకు వేరే తర్జుమా లోబడుట యొక్క ప్రాముఖ్యతను ఏర్పరుస్తుంది. నాస్వంత అవగాహనలో ఆ వచనాలు, "పరలోకమందునున్న భూమి మీదనున్న అధికారమంతయు ఇప్పుడు నాది. మీరెక్కడకివెళ్ళినా ప్రజలను నాకు శిష్యులనుగా చేయండి. దీనిని తండ్రి, కుమార, పరిశుద్ధాత్ముని నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుటనుబట్టి మరియు వారి జీవితకాలమంతయు వారికి బోధింపబడే వాటిని లోబడుటకు వారిని సిద్ధపరచుటను బట్టియు చేయుడి; భయపడకుడి, మీరు వెళ్ళు చోట్ల నేను మీతో ఉన్నాను" అన్నట్లుంది.

లోబడుట అనే పదము అపార్థాన్ని, భయాన్ని కల్గిస్తుంది. తాను యేసుని బానిసని పౌలు చెప్పిన మాటలు అపార్థానికి గురయ్యాయి. ఒకవేళ దేవుడు ఆదికాండం చెప్పుచున్నట్లయితే ఈ భూమికి సార్వభౌమాధికారి అయితే, కీర్తనాకారుడు నొక్కిచెప్పుచున్నట్లు మనం తల్లి గర్భమందుడగానే అద్భుతమైన రీతిలో మనలను సృష్టించినట్లయితే, దేవుడు తాను సృష్టించిన సృష్టి తన కృపాజ్ఞానమునకు లోబడవలెనని ఆశించే అధికారం గలవాడైతే మనం ఆయనతో సహవాసమును కలిగియుండునట్లు సహజంగానే ఆయనకు లోబడే తత్వాన్ని ఎందుకు కలిగిలేము?

తానును తండ్రికి లోబడుటకే నిర్ణయించుకొన్నట్లు తెలుపుతున్న పౌలు మాటలు యేసుని మాటలను పోలియున్నవి. వారిరువురును లోబడుట యొక్క స్వభావాన్ని అర్థం చేసుకొన్నారు. యేసు, పౌలుల విధేయత సంబంధపు వాస్తవికతలో వ్యక్తమౌతుంది. వారు అన్యోన్యంగా ఎరిగిన వాని యందు నమ్మకముంచడం కష్టమేమీకాదు.

దేవుడు మనమాయనయందు విశ్వాసముంచునట్లు పిలుస్తున్నాడు. లేఖనానుసారమైన క్రమశిక్షణలను, నిశ్శబ్దాన్ని, ఏకాంతాన్ని అభ్యాసము చేయుట వలన విశ్వాసం అధికమవుతుంది. దేవుని ప్రేమ లేఖలైన పరిశుద్ధ గ్రంథంలో మనం కనుగొనిన వానియందు నమ్మికయుంచడం సాధారణమైంది. ఆయన మనకు ఈ విధమైన ధన్యకరమైన జీవితానిచ్చినందుకై దేవునితో మనకున్న బంధం విషయంలో ఆయనకు లోబడి యుండే అంశం ఒక సర్వసాధారణ విషయంగా ఉండాలి. నా జీవితంలో ఆయా సమయాలయందు తెలుపబడే ఆయన మాటలకు లోబడి యుండుటకు సిద్ధమనస్సు కలిగియుండుటకు మాత్రమే అది కోరుకొనుట లేదు కాని నా మానసిక ఉద్రేకాలను ఆయనకు లోబర్చడం నేర్చుకోమంటుంది.

ఆ సత్యాన్ని గూర్చిన నా ఒప్పుకోలు, ఆయన బయలుపర్చిన విశ్వాసము నా మనస్సులోనే లోబడే తత్వాన్ని ఏర్పర్చుకోమని కోరుకుంటున్నాయి, పురికొల్పుతున్నాయి. ఏకాంతంలో, నిశబ్దంలో ఆయన మాటలు వినుటను నేర్చుకొనుట నా హృదయంలో, జీవిత నిర్ణయాలలో ఆయన కోరుకొనే లోబడే గుణాన్ని అభివృద్ధి పర్చబడానికే.

నా చుట్టూ ఉన్న లోకము, నాకున్న శరీరము రెండును సాతాను చేతను మరియు అతని అనుచరుల చేతను అల్లకల్లోలమవుతున్నాయి. అవన్నియు పరలోకపు తండ్రితో సంబంధపు మర్మంలో నుండి నన్ను లాగటానికి కుట్ర

పన్నుతున్నాయి. కాని, వేల సంవత్సరాలుగా కష్టాన్ని భరించడానికే ఇష్టపడిన వారి జీవితానుభవంలో చూచిన దాన్ని బట్టి ఆహ్వానము ఏమనగా దేవునికి నీవు నిరాకరించు.

క్రొత్త నిబంధనలో మన దృష్టిని సాధించే **రెండవ ప్రారంభ విలువ** ఎఫెసీ 3:1-11 లో వుంది. ఇక్కడ సమయం విషయంలోను, నిత్యత్వం విషయంలోను స్పష్టమైన, సులువైన సంఘ ఉద్దేశ్యాన్ని కనుగొంటాం. "ఈ హేతువు చేత అన్యజనులైన మీ నిమిత్తము క్రీస్తు యేసు యొక్క ఖైదినైన పౌలను నేను ప్రార్ధించుచున్నాను. మీ కొరకు నా కనుగ్రహంబడిన దేవుని కృపవిషయమైన యేర్పాటును గూర్చి మీరు వినియున్నారు. ఎట్లనగా క్రీస్తు మర్మము దేవ దర్శనము వలన నాకు తెలియపరచబడినదను సంగతిని గూర్చి మునుపు సంక్షేపముగా వ్రాసితిని. మీరు దానిని చదివిన యెడల దానిని బట్టి ఆ క్రీస్తు మర్మమును గూర్చి నాకు కలిగిన జ్ఞానము గ్రహించుకొనగలరు. ఈ మర్మమిప్పుడు ఆత్మమూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడి యున్నట్టుగా పూర్వకాలముల యందు మనుష్యులకు తెలియపరచబడలేదు. ఈ మర్మమేదనగా అన్యజనులు, సువార్త వలన క్రీస్తు యేసు నందు, యూదులతో పాటు సమాన వారసులును, ఒక్క శరీర మందలి సాటి అవయువములను, వాగ్దానములో పాలివారలునై యున్నారనునదియే. దేవుడు కార్యకారియగు తన శక్తిని బట్టి నాకు అనుగ్రహించిన కృపావరము చొప్పున నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని. దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసు నందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును అధికారులకును సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి శోధింప శక్యము గాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకును సమస్తమును సృష్టించిన దేవుని యందు పూర్వకాలమునుండి మరుగైయున్న ఆ మర్మమును గూర్చిన ఏర్పాటు ఎట్టిదో అందరికిని తేటపరచుటకును, పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను".

"**సంఘము ఎందుకు ఉన్నది**? అనే అధ్యాయంలో ఈ పాఠ్యభాగము యొక్క ప్రాధాన్యతను ఇప్పటికే మనం మాట్లాడుకున్నాం. ఒకవేళ పౌలు చేత స్పష్టంగా వర్ణింపబడిన రీతిగా సంఘము యొక్క ఉద్దేశ్యం పరలోకములో ఉన్న ప్రేక్షకుల కోసము, అయితే ప్రతి వ్యక్తి యొక్క పాత్ర తగ్గించడము అవుతుంది. రెండవదిగా స్థానిక సంఘాలు కొలుచుకునే ప్రభావిత కొలబద్ధ ఏమనగా, ఆత్మ దేవుడు క్రీస్తు జనులను నడిపించే సంబంధంలోనికి ఎదిగిన కృపాకధనాలను బట్టి యుండాలి. అనేక మంది ప్రజలు కూడుకునేది సంఘంగా భావిస్తే, వారు తగినరీతిలో ఎదుగకపోతే అంగీకారయోగ్యమైంది కాదు.

"సంఘము ఎందుకు ఉన్నది" అను అధ్యాయంలోనే **మూడవ ప్రారంభ విలువ** ఇప్పటికే వివరంగా చెప్పబడెను. ఒకవేళ ఆత్మ దేవుడు ప్రజలు దేవునికి చేయు సేవలో వాడుకొనునట్లు వరములిచ్చుటలో అధికారం గలవాడైతే వారు వాటిని అర్ధం చేసుకొని, వినియోగించు విషయంలో వారు ఎదుగని వారైతే అంగీకారయోగ్యం కాదు. వరములనేవి యేసు తన ప్రజల ద్వారా పని చేయాలనుకొను అనేక సేవా పరిచర్యలను ప్రణాళికబద్దంగా నడిపించుటకు పరిశుద్ధాత్ముడు ఉపయోగించుకొను బలవర్ధకాలు. సంఘములో కాని, లోకంలో గాని వారి పోరాటం విషయంలో కనీసం ఒక వ్యక్తి పరిణితినైనా పోగొట్టుకొంటే దేవుడు తన ప్రజల కొరకు రూపించిన సృజనాత్మకతను తగ్గిస్తున్నట్లే.

**నాల్గవ ప్రారంభ విలువ** దేవుని ప్రజలు ఇతరులతోను, లోకముతోను వారికున్న సంబంధాల విషయంలో ఆత్మ ఫలము ద్వారా ఆత్మ దేవుడు జరిగించు పనిలో కనబర్చబడుతుంది. గలతీ 5:22-23లో పౌలు మహాద్భుతమైన అంతరంగిక లక్షణాల జాబితను ఇస్తున్నాడు. "అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళత్వము, మంచితనము,విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము". ఇవి క్రీస్తు జనులలో నివశించు ఆత్మ యొక్క సహజ ఫలితము. అయితే మనం పరిణితిలోను, పరిచర్యలోను ఎదుగవలసియున్నది.

ఫలము విషయంలో వ్యక్తులు, వివాహితులు, కుటుంబికులు, సంఘం ఎదుగుట యేసు సమాధి ఖాళీగా ఉండి ఆయన ప్రజలలో నివశిస్తున్నాడనుటకు భూమి మీద అత్యంత ప్రభావవంతమైన నిరూపణమైయుంది. మితిలేని ఈ అంతర్గత సంబంధాలలో వారి ఎదుగుదల ప్రతి ఒక్కరిలో నివశించే శక్తి యొక్క ప్రత్యేకతను ప్రదర్శిస్తుంది. క్రీస్తు జనులలో అవతరించిన ఈ ఫలవంతమైన జీవితము వారి చుట్టూ నున్న లోకంలో పని చేయునట్లు దేవుని ప్రేమ చేత బలవంతం చేయు శక్తిని కల్గియుంది. ఇదే యాకోబు మాటలలోని అంశము. "తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా – దిక్కులేని పిల్లలను,విధవరాండ్రను వారి ఇబ్బందులలో పరామర్శించుటయు, ఇహలోకమాలిన్యము తనకంటకుండ తన్ను తాను కాపాడుకొనుటయునే (యాకోబు 1:27).

సంఘము దాని ప్రభువు నింపుదలతో నున్నప్పుడు ఈలోకంలో ఎల్లప్పుడును ఒక సంచలనంగా వుంటుంది. ఈ లోకము దానిలో నున్న దిక్కులేని వారి పట్ల సరియైన శ్రద్ధ చూపించదు. అయితే సంఘము ఈలాంటి ప్రజలను వారి సంఘములో చేర్చుకోవడానికి మార్గాలు వెదుకుతుంది. అంత మాత్రమే కాదు గాని వారి వాస్తవికతలో స్వస్థత కల్గునట్లు నిజాయితీగా పనిచేస్తుంది. ఇది లోకంలో సంఘము నిరంతరము జరిగించాల్సిన సువార్తీకరణ పరిచర్యకు అతి బలవర్ధపు పునాదులుగా నాకు కనబడుతుంది.

ఒక మనుష్యుని పాపములను బట్టి, పారంపర్యాలను బట్టి లేవనెత్తబడిన సంప్రదాయ సమస్యలు తప్పని సరిగా శుద్ధిచేయబడాలని లేఖనములలో నేనెక్కడా చూడలేదు. అయితే ఎవరైతే ఈ మానవ పద్ధతుల క్రూరత్వపు ఫలితంగా బంధించబడిన ప్రజలు వ్యక్తిగతంగా తోక్కబడిన వారైనను, స్వస్థపరచబడి, కాపాడబడినట్లు స్పష్టంగా వుంది. లోకమందంతట సంఘమునకున్న శక్తిని పరిశీలించునట్లు నేను ధన్యుడనయ్యాను. అందువలన స్థానిక సంఘాలు వారి ప్రాంతాలలోనికి గొప్ప ఆజ్ఞను తీసుకొనివెళ్ళుటకు అనాధ ఆశ్రమాలను, మత్తు నుండి విడిపించే కార్యక్రమాలు , బోజన సదుపాయాలు కల్పించుట అనే వాటిని ఆధారం చేసుకోవడం నాకు ఆశ్చర్యం కల్గించుట లేదు.

స్థానిక సంఘాలు వారి ప్రజలు అంతరంగిక వ్యక్తిగత సంబంధాలలో విజేతలగునట్లు మనస్సు కలిగి యుండాలి, అందువలన అనేక మంది ప్రజలను చూసి పరలోక మార్గమందున్నట్లు మోసపోక వారి పిలుపుకనుగుణంగా జీవిస్తారు. సిద్ధమనస్సు కలిగిన స్థానిక సంఘానికి ఇది చేయడం కష్టమేమి కాదు, ప్రత్యేకించి వారందరు చిన్నచిన్న బృందాలుగా విడిపోయి ఈ పరిచర్యలో అందరూ పాల్గొనప్పుడు కష్టం కాదు. ఈ సంఘటనల క్రమాన్ని బట్టి సంఘంలోని ప్రజల మధ్య గల సంబంధ బాంధవ్యాలలో ఇతరులను క్షమించడం, జరిగిన తప్పును మర్చి పోవుట, సహించుట, ప్రేమించుట మొదలగు ఆత్మ ఫలాన్ని ఫలించుటను మనంకోరుకోవాలి. మన సంఘమున్న ప్రాంతంలో, పొరుగు ప్రాంతాలలో సువార్త విషయంలో విజయవంతులమవ్వాలి. అంతే కాక మనవారు మన ప్రాంతంలోని ప్రతి జాతి ప్రజలకు సేవ చేయునట్లు చూడాలి. ఎప్పుడైతే ఇలా జరుగదో, అప్పుడు ఎదో ఘోరమైన తప్పుజరుగుతున్నట్లే.

**ఐదవ ప్రారంభ విలువ** ఏమిటంటే భూమి మీద దేవుని రాజ్య విస్తరణ కొరకు మన ఆస్థులను వినియోగించుటను నేర్చుకోవడమే. మొదటి విలువ వలెనే ఈ విలువయు ఎక్కువగా వివరించబడాలి. కనుక, మనం దీనిని తదుపరి ఆధ్యాయంలోమరింత ఎక్కువ వివరముగా చూద్దాం.

# అధ్యాయము – 6

## నీ ప్రాంతంలోని ప్రతి పురుషునికి, స్త్రీకి, పిల్లవానికి సువార్తను అందించాలి

ఈ అధ్యాయంలో మేము లోకంలో సువార్తను అందిచాల్సిన సంఘనాయకుల గురుత్వ బాధ్యతపై దృష్టి సారించబోతున్నాం. ఆత్మల పట్ల బాధ్యత ప్రతి క్రైస్తవునికి, అలాగే స్థానిక సంఘానికి ఉండవలసిన భారాన్ని ఇలా నిర్వచించింది.

“ఆత్మలపట్ల బాధ్యత పరిశుద్ధాత్మ దేవుని ఇలా ప్రార్థిస్తుంది-మీరు మాకిచ్చిన వనరులను పురికొల్పుకొని సద్వినియోగం చేసుకోగల్గిన సమయాన్ని, ప్రదేశాన్ని మాకు అనుగ్రహించండి. అందువలన అక్కడ ఉన్న ప్రతి పురుషుడు, స్త్రీ, పిల్లవాడు సువార్తను అవగాహన చేసుకొనే అవకాశం కల్పించి వారిని దేవునితో సమాధాన పరచి సంఘంలో చేర్చుతాము” అని ప్రార్థిస్తుంది.

ఈ విధమైన దర్శనం ఎలా నెరవేరుతుందో మరింత వివరంగా మాట్లాడుకోబోయే ముందు ఆత్మల భారాన్ని బట్టి మనమధ్యలో చోటుచేసుకొని ప్రకటింప బడవలసిన సువార్తను గూర్చి కొన్ని లేఖనానుసారమైన సత్యాలను గ్రహించాలి.

గాస్పెల్ అను పాత ఇంగ్లీషు పదమునకు సువార్త అని అర్థం. అనేక శతాబ్దాలుగా ఈ పదం క్రైస్తవ సందేశాలలో గొప్పరూపాన్ని పొందుకొంటుంది. క్రీస్తు అను వ్యక్తితో దేవుని రాజ్యాన్ని గూర్చిన సువార్త స్థాపించబడింది. ఇది యేసు క్రీస్తు సువార్తను విని, అర్థం చేసుకొని, నమ్మి, స్వీకరించి, లోబడుట వలన రక్షణ వస్తుంది (రోమా 1:16-18, 1కొరిం 15:1-2). క్రింద వివరింపబడిన మూడు క్రొత్త నిబంధన వాక్యాలు సంఘములోను, లోకములోను సువార్త కలిగివున్న రకరకాల ప్రభావాలను గూర్చి చెబుతున్నాయి.

1. తీతు 2:11-14

అనర్హులైన వారికి దేవుడను గ్రహించు కృప వలన రక్షణ కలుగుతుంది. కృప యేసును మహావేదనకరమైన మరణానికి అప్పగించింది. రక్షణ అందరి కొరకు అందుబాటులోనికి వచ్చి, క్రీస్తులో విశ్వాసం ద్వారా దేవుని వరమైంది.

పౌలు తీతుకు వ్రాసిన పత్రికలో సువార్త అను పదం వాడకపోయినప్పటికి, రక్షణ కార్యంలో దేవుని కృపా అంశం వివరించబడింది. కృప అనేది దేవుని వలన మానవాళికి అందించబడిన ఒక వరం. అది సంపాదించుకొన్నది కాదు, ఏవిధమైన అర్హతయు కాదు. కృప అనునది మానవాతీతమైన దేవుని ప్రేమకు గొప్ప ప్రతిఫలం.

కృప యొక్క అత్యున్నత రూపం దేవుని కుమారుడైన యేసు క్రీస్తు అనుగ్రహింపబడుటలోనే వుంది, ఆయన “కృపాసత్యములకు” పరిపూర్ణత (యోహాను 1:14). కృప పాపరహితుడైన రక్షకుని మన కోసం సిలువలో మరణించేలా చేసింది (తీతు2:14). ఆవిధంగా కృప రక్షణను అందరికి అందుబాటులోనికి తెచ్చింది. (తీతు 2:11) కృప వృద్ధులైన

పురుషులకు (తీతు 2:2), వృద్ధులైన స్త్రీలకు (తీతు 2:3), యవ్వన స్త్రీలకు (తీతు 2:4), యవ్వన పురుషులకు (తీతు 2:6), క్రైస్తవ నాయకులకు (తీతు 2:78) మరియు దాసులకు (తీతు 2:9-10) అందరికి సమానముగా పంచబడింది.

అందువలన, రక్షింపబడిన ప్రతి ఒక్కరూ దేవుని కృపా ప్రత్యక్షతలో నున్న విశ్వాసం పట్ల వారి స్పందన ద్వారానే వారు రక్షింపబడ్డారని గ్రహించాలి (ఎఫెసీ 2:8-9). విశ్వాసం పట్ల సానుకూలంగా స్పందించుట కూడా దేవుని కృపకు నిదర్శనమే. మనం దేవుని రాజ్య వారసుల మగుటకు గాని, రక్షణను సంపాదించుకొనుటకు గాని మనలో ఏవిధమైన అర్హత లేదు రక్షణ కేవలం క్రీస్తు వరము వలన వచ్చును.

కృపను గూర్చిన పాట క్రీస్తు సంఘంలో నున్న ప్రతి వ్యక్తికి ప్రత్యేకమైనదని ఇప్పటికే ఎక్కువగా చెప్పబడింది. రక్షణ అనర్హులైన పాపులకు ఉచితంగా అనుగ్రహింపబడుతుంది, కాని కృప ప్రతి వారిని వారి స్థితిలోనే వదలదు. “యేసు సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి, సత్క్రియలందాసక్తిగల ప్రజలను తన కోసము పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్ను తానే మన కొరకు అర్పించుకొనెను” తీతు 2:14.

కృప పరిశుద్ధ ప్రవర్తనకు, పరిశుద్ధ జీవితానికి నడిపిస్తుంది. అది కొనసాగింపబడుతున్న, అన్యోన్యమైన దైవ సంబంధాన్ని కలిగియుండుటకు మార్గాలను తెరుస్తుంది. సువార్త యొక్క ప్రాథమిక పిలుపు ఏమిటంటే క్రీస్తు ద్వారా దేవునితో అన్యోన్య సంబంధం లోనికి ప్రవేశించుటయైయుంది.

దేవుని ప్రజలు “భక్తి హీనతకు, ఇహలోక సంబంధమైన దురాశలకు దూరంగా ఉంటూ, పరిశుద్ధతకు, యదార్ధతకు, దైవికమైన విషయాల పట్ల ఆసక్తి చూపాలని కృప బోధిస్తుంది(తీతు 2:12). వారి ఆత్మీయ స్థితి ఎలా ఉన్నప్పటికి దేవుడు అందరిని ప్రేమిస్తున్నాడనునది సత్యం, కాని ఆయన ప్రేమకు అర్థం తారాస్థితిలోనే వుండాలని కాదు. వారు పవిత్ర పరచబడి, దేవునితో అన్యోన్య సంబంధాన్ని కలిగియుండుటకు, ఆయన పరిచర్యకు ఉపయోగకరంగా వుండుట ఆయన కోరికయైయున్నది. యేసు ఆయన మహిమతో ఈ భూమి మీదకు వచ్చే సమయానికి అందరు ఆయనతో అంతంలేని ముగింపును కల్గియుండాలనునది ఆయన చివరి గురియైయున్నది (తీతు 2:13).

తండ్రియైన దేవునితో సహవాసము కలిగియుండటానికే రక్షణ నిమిత్తం దేవుని కృప అనుగ్రహింపబడుటకు కారణం. ఇంతకుముందు పాపము వలన విడిపోయిన దేవునితో సంబంధము తిరిగి కట్టబడుటయే సువార్తయై యున్నది. ఈ సంబంధము దేవునికి ఆయన ప్రజలకు మధ్య ఒక నూతనమైన సహవాసానికి నడిపిస్తుంది. అది నిత్యత్వములో యేసు క్రీస్తుతో వధువు సంఘములో జరిగే గొర్రెపిల్ల వివాహ మహోత్సవములో పరిపూర్ణమవుతుంది. (ప్రకటన 19:7-9) సువార్త ప్రాథమిక గురి నరకం నుండి తప్పించబడి క్రీస్తు ద్వారా నిత్య సహవాసములోనికి ప్రవేశించుట అయి వున్నది. కాని సమస్యలు పరిష్కరింపబడటం కాదు.

2. మత్తయి 28:18-20

క్రీస్తులో దేవునితో అన్యోన్య సంబంధాన్ని ఎవరైతే కలిగియున్నారో వారు ఈ లోకంలో దేవుని హృదయాన్ని పంచుకోవాలి. దేవునితో సంబంధం కలిగి వున్న తరువాత ఆయనను కనపరిచే బాధ్యతను చేపట్టాలి. నీ దేవుడైన యెహోవాను నీ పూర్ణహృదయముతోను, పూర్ణ మనస్సుతోను, పూర్ణాత్మతోను ప్రేమింపవలెనని యేసు చెప్పిన విధంగానే ఇది దాని కంటే చాలా ప్రాముఖ్యమైనది. ధర్మశాస్త్రమంతయు ప్రవక్తలును దీనినే చెప్పుచున్నారు. మరొక మాటలో చెప్పాలంటే సేవా దృక్పథం కలిగిన దేవునితో సంబంధంకలిగి ఉండడమంటే ఆయన సేవలోను పాలిభాగస్థులమైనట్టే, యేసు క్రీస్తు పునరుత్థానమై ఆరోహణమగుటకు మధ్యకాలంలో ఆయన గట్టిగా చెప్పిన విధంగానే కృపా సువార్తను గూర్చిన జ్ఞానముతో ఈ లోకాన్ని నింపుటయే ఈ సేవా ఉద్దేశ్యమై యున్నది.

యేసు మరణం ద్వారా, మనకనుగ్రహింపబడిన సువార్తకు స్పందించి దేవునితో సంబంధం లోనికి వచ్చుటచేత దేవుని ప్రజలు ఆయనను తెలుసుకుని ఈ దర్శనాన్ని అనేకులకు పంచవలెనన్న ఆయన హృదయ స్పందనను కలిగి వుంటారు. అప్పుడు మాత్రమే దేవుడు ఈ లోకమంతయు ఆయన ప్రేమను తెలుసుకుని ఆయనవైపు త్రిప్పబడునట్లు ఆయన మనలను కోరుకొనుచున్నాడని దేవుని కనికరాన్ని అర్థం చేసుకోగలుగుతారు. దేవుని ప్రజలు వారిపైన ఉచితంగా కుమ్మరించబడిన కృపను గురించి ఎక్కువగా అవగాహన చేసుకొన్నప్పుడు ఇతరులును ఆ కృపను పొందుకోవాలను కోరికను కలిగిఉంటారు.

ఈ లోకమంతయు దేవుని కృపను గురించిన జ్ఞానంతో నింపబడాలను పరిచర్య నేరవేర్చబడడం కేవలం వ్యక్తిగత సంబంధంతో, ఆత్మీయ స్థితిగతులతో జరిగించేది కాదు. యేసు క్రీస్తు పరలోకమునకు ఆరోహణమయ్యే ముందు ఆయన శిష్యులకు గొప్ప ఆజ్ఞగా దీనిని ఇచ్చాడు.

మరణం నుండి తిరిగిన లేచిన తర్వాత 40 దినములు ఆయన 11 మంది శిష్యులకు ఇంకను అనేకులకు కనిపిస్తూ ఆయన పునరుత్థానం నిమిత్తమైన గొప్ప నిరూపణను ఇచ్చాడు (మత్తయి 28: 9-10) లూకా 24:13-49, యోహాను 20:1021, అపొ.కా.1:3). ఆయన శిష్యుల ముందు పరలోకమునకు ఆరోహణమగుటకు ఆ కాలానికి ముగింపు (అపొ.కా. 1:9). ఆయన ఆరోహణానికి ముందు సర్వ లోకమునకును ఆయన కృపా సువార్త తీసుకుని వెళ్ళబడాలను తన సేవను గురించి తన శిష్యులతో స్పష్టంగా మాట్లాడాడు.

ప్రతి సువార్త ముగింపులోనూ దేవుని సేవా పరిచర్య స్పష్టంగా చూపించబడింది. ప్రతి సందర్భంలోనూ ప్రత్యేకమైన రీతిలో నొక్కిచెప్పబడింది.

ప్రతి సువార్తలోను ఈ గొప్ప ఆజ్ఞను గురించి చెప్పబడిన విధానం రకరకాలుగా ఉన్నప్పటికిని దాని నుండి రావలసిన ప్రతిఫలం బలమైనదై ఉన్నది. మార్కు సువార్త ఈ పని విషయంలో సువార్తికరణ దృక్పధాన్ని కలిగిఉంది. ఈ సేవను ఒక ఆజ్ఞగా మార్చింది.

"మరియు - మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:15-16).

లూకా తన రచనల మొదటి భాగమైన లూకా సువార్త ముగింపులోను, రెండవ భాగమైన అపొస్తలుల కార్యముల గ్రంథం ప్రారంభంలోను సువార్త పనిని గురించిన యేసు క్రీస్తు మాటలనే వ్రాశాడు. మార్కు వలే దానిని ఒక ఆజ్ఞగా చూపించలేదు. కాని సువార్త యెరూషలేమునుండి భూదిగంతముల వరకు అందవలసిన ఒక కార్యక్రమంగా వివరించాడు. ఈ సేవ నేరవేర్చబడునట్లు దేవుని శక్తి చేత ఆయన ప్రజలు నింపబడాలని సూచించాడు.

"క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడును అని వ్రాయబడియున్నది". (లూకా 24:46-47).

"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను". (అపొ.కా. 1:8)

ఇతర సువార్తికులతో పోల్చుకుంటే యోహాను యేసు పునరుత్థానుడైన తరువాత జరిగిన సంఘటనలను మత్తయి, మార్కు లూకాల కంటే మరింత విపులముగా వ్రాసాడు. యోహాను ప్రపంచంలో సువార్త ఎక్కడెక్కడకు తీసుకొని వెళ్ళాలో భౌగోళిక పరమైన ప్రదేశాల గురించి ప్రత్యేకించి వ్రాయలేదు కాని ఒక ప్రత్యేకమైన సందర్భంలో యేసు తన శిష్యులతో తాను జరిగించుటకు పంపబడిన పనిని పూర్తి చేయునట్లు శిష్యులకు ఆదేశించమని స్పష్టంగా ప్రస్తావించాడు.

“అప్పుడు యేసు - మరల మీకు సమాధానము కలుగును గాక, తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను. ఆయన ఈ మాట చెప్పి వారి మీద ఊది - పరిశుద్ధాత్మను పొందుడి. మీరు ఎవరిపాపములు క్షమింతురో అవి వారికి క్షమింపబడును, ఎవరి పాపములు మీరు నిలచియుండనిత్తురో అవి నిలిచియుండుననివారితో చెప్పెను” (యోహాను 20:21-23).

పాపములను క్షమించుటకు ఇవ్వబడిన అధికార విషయంలో ఆ వాక్య భాగం పై వాదము లేవనెత్తవలెననునది మాఉద్దేశ్యము కాదు. ఆ వాక్య భాగమునకు ఉన్న ముఖ్య సారాంశం ఏమిటంటే యేసు పంపించబడని సేవకు శిష్యులును పంపబడుటలేదు. వాస్తవానికి వారు యేసుతో, యేసు కోసం ఆయన సేవా పరిచర్యను ముగించు వారే. యేసు తన సేవా పరిచర్యను ముగించునట్లు ఎలాగైతే ఆత్మీయ అధికారంతో పంపించబడ్డాడో ఆలాగునే తన శిష్యులను ఆయన నామంలో వెళ్ళి జరిగించునట్లు అధికారంతోను, శక్తితోను నింపుకున్నాడు.

సువార్త పరిచర్యను గురించిన ఈ గొప్ప ఆజ్ఞ మత్తయి 28లో అర్ధవంతంగా తెలియపర్చబడింది. సంఘము భూమి మీద ఆయన శరీరముగా ఉండునట్లు యేసు ఇప్పుడు హెచ్చరించక పోయినప్పటికి ఆయన ఉద్దేశ్యము ఏ మార్పులేనిదై ఉన్నది. ఈలోకము కృపా సువార్తతో నింపబడుట చూడవలెననునది ఇంకను ఆయన ఉద్దేశ్యమైయున్నది.

మరలా మనము మత్తయి సువార్త ముగింపులో ఈ సువార్త పరిచర్య గొప్ప ఆజ్ఞగా ఆదేశింపబడడం చూస్తున్నాము. మూడు వచనాలు దానిని గొప్ప ఆజ్ఞగా సూచిస్తున్నాయి. మత్తయి లోని ఈ మాటలు ఇంతకు ముందు మనం మాట్లాడుకున్న వాక్యభాగం కంటే తక్కువ ప్రాధాన్యత కలవి కావు. ఎక్కువ వివరణతో కూడిన వాక్యభాగాలు ఈ గొప్ప ఆజ్ఞ గురించే చెప్పుచున్నది.

“అయితే యేసు వారి యొద్దకు వచ్చి - పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కూమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను”. (మత్తయి 28:18-20).

ఈ సృష్టి క్రమం మీద సంపూర్ణంగా యేసు కలిగివున్న అధికారాన్ని సూచిస్తూ ఈ ఆదేశము ఇవ్వబడింది. 'ఎక్షోషియా' అనే గ్రీకు పదము ఒక ఖచ్చితమైన అధికారాన్ని, శక్తిని సూచిస్తుంది. భూమి మీద జీవితంలో ఎవరైతే తాను మరణమగునంతగా తననుతాను తగ్గించుకున్నారో (మత్తయి 1:27, ఫిలి 2:6 -8) ఆయన ఇప్పుడు మహిమ జీవితాన్ని కలిగివున్నట్లు పునరుత్థాన శక్తినిపొందుకున్నాడు (మత్తయి 28:18, ఫిలి 2:9-11) ప్రభువు భూసంబంధమైన రాజుగా ఉండనప్పటికిని తనను హింసించిన వారిమీద ప్రతీకారం తీర్చుకొనునట్లు పరలోక మందుండి తనకు బహుకరించబడిన స్థానాన్ని మరియు సర్వాధికారాన్నిఉపయోగించుకుంటున్నాడు. ఇప్పుడు యేసు హెచ్చించబడిన స్థానంలో ఉన్నప్పటికి ఆయన కృప, ఉద్దేశములు మారనే లేదు. యేసు తన ఉద్దేశము విషయంలో నిన్న నేడు ఒకే రీతిగా ఉన్నాడు (హెబ్రీ 13:8) తాను మానవునిగా జన్మించుటకు ఏకృపాసువార్తయితే దారి తీసిందో దాని విషయంలో

లోకమంత నింపబడునట్లు కట్టుబడియున్నాడు. ఇప్పుడు దేవుని ఉద్దేశము నేరవేర్చబడునట్లు ఆయన కలిగి వున్న వాహకం సంఘమే. సమస్త జనులను శిష్యులుగా చేయునట్లు శిష్యులు క్రీస్తు అధికారం కలిగినవారై సమస్త దేశమునకు వెళ్ళాలి (మత్తయి 23:19). గొప్ప ఆజ్ఞను గురించి ఒక్క మాటలో చెప్పాలంటే కృపా సువార్తను ముందుకు నడిపించుకుంటూపోవటమే.

సమస్త జనులు అను మాట సమస్త జాతులను సూచిస్తుంది గాని రాజకీయ గుంపులను కాదు. యుదా జాతి శిష్యులు మరియు ఆదిమ యూదా సంఘము ఆత్మీయతలో గొప్ప మార్పును కలిగి వచ్చి కృపా సువార్తను అన్యజనుల వద్దకు తీసుకొనివెళ్ళవలసి ఉన్నది. కాని సమస్త జనుల నిమిత్తమైన దేవుని విశ్వవ్యాప్త ఉద్దేశము నెమ్మదిగా ప్రారంభించారు. పాత నిబంధన సహితము ప్రపంచం మొత్తాన్ని దీవించవలెనన్న దేవుని ఉద్దేశ్యాన్ని సూచిస్తుంది.

అదే శిష్యులు ఇంతకముందు ఈ సువార్తను కేవలం యూదుల కొరకే ప్రకటించునట్లు పంపబడ్డారు(మత్తయి 10:5). కాని ఇప్పుడు సమస్త జనుల వద్దకు పంపబడ్డారు. యెత్నే అనే గ్రీకు పదం కుటుంబాలను, జాతులను సూచిస్తుంది. ఒక వేళ ఆ శిష్యులు యూదులే అయితే ఈ గొప్ప ఆజ్ఞను అన్యజనులలోనికి తీసుకుని వెళ్ళవలసివస్తే ఆత్మీయ ఆలోచనలలో మార్పు రావాలి. కాని అది వారికి క్లిష్టమైనదేనని గుర్తించుకోవాలి. ఆదిమ కాలంలో యూదా సంఘస్థులు సువార్తను యూదులు లేని వారి వద్దకు తీసుకొని వెళ్ళుట కష్ట తరమవటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

అపొస్తలుల కార్యముల గ్రంధంలో లూకా ఈ క్రమంలో చోటు చేసుకున్న కొన్ని ముఖ్యమైన స్థాయిలను వ్రాశాడు. పెంతుకోస్తు దినము తరువాత యెరూషలేములో సంఘము స్థాపించబడి అక్కడనే త్వరిత అభివృద్ధిని అనుభవించింది. హింసకాలము తరువాతనే సువార్త యూదా సమరయలకు శిష్యుల ద్వారా తీసుకొనిపోబడింది. ఆ భాగంలోనే ఫిలిప్పు సమరయ పట్టణంలో సువార్త ప్రకటించి (అపొ.కా 8:1-25). అప్పటికే యూదా మతంలోనికి మారిన ఇతియోపియుడైన నంపుసకుని చేరి బాప్తిస్మమిచ్చుటకు ఆత్మ చేత నడిపింపబడ్డాడు(అపొ.కా. 8:25, 38).

అపొస్తలుడైన పేతురు ప్రార్ధనలోనున్నప్పుడు కలిగిన దర్శనాన్ని బట్టి మొట్ట మొదటిగా అన్యజనులకు సాక్ష్యమిచ్చాడు(అపొ.కా. 10: 9-48) అయినప్పటికిని యేవిధమైన ప్రాధమిక ఆటంకములు లేకుండా అన్యజనుల పైన సహితము తన ఆత్మను కుమ్మరింపవలెనన్న దేవుని ఉద్దేశ్యాన్ని తాను సులభంగా గ్రహించలేకపోయాడు(అపొ.కా. 10:14, 11:18). కొర్నేలి ఇంటివారిపై ఆత్మ కుమ్మరింపబడిన మీదట అపొస్తలుడైన పేతురు, యూదయలోనున్న సంఘము "అన్యజనులుకును జీవార్థమైన మారు మనస్సు పొందునట్లు దేవుడు అనుగ్రహించాడని గ్రహించుట ప్రారంభించారు (అపొ.కా. 11:18).

ఈవిధమైనది జరిగిన తరువాతయు అంతియొకయలో నివసిస్తున్న యూదులను, గ్రీకు వారును అదే సమయంలో, అదే ప్రజల చేత సువార్తను పొందుకోలేకపోయారు (అపొ.కా 11:19-28). యూదులును, అన్యులను అందరును క్రీస్తులో ఒక్క శరీరమవ్వాలనే దేవుని ఉద్దేశ్యాన్ని సంఘము నెమ్మదిగా జరిగించింది. అందువలన అన్యజనులకు అపొస్తలునిగా పంపబడిన పౌలు తాను వ్రాసిన పత్రికలలో ఈ గొప్ప మర్మాన్ని గురించి మాట్లాడుట ఆశ్చర్యం కలిగించుట లేదు (రోమా 9:10, 11, ఎఫె 2:11,3:11).

మత్తయి 28వ అధ్యాయంలో దేవుని ఉద్దేశ్యము స్పష్టంగా తెలియపర్చినప్పటికిని ఇతర సువార్తలలో ఇదే ప్రధమముగా ప్రస్తావించబడినట్లు ఉంది. కాని పాత నిబంధన యావత్తు ప్రపంచం మొత్తానికి తన కృపామహదైశ్వర్యాన్ని చూపించవలెనన్న ఉద్దేశ్యము మొదటి నుండే ప్రత్యక్షపరుస్తుంది. దేవుడు అబ్రహాముతో "భూమి యొక్క సమస్త వంశములు నీ యందు ఆశీర్వదింపబడునని వాగ్దానం చేసెను"(ఆది 12:3),సొలోమోను కీర్తనలో రాజ కుమారుని బట్టి మనుషులందరూ దీవించబడుదురని చెప్పుచున్నాడు(కీర్త 72:17).

ప్రవక్తయిన యెషయా దేవుని సేవకుని గురించి అనేక పాటలను వ్రాశాడు. యెషయా ఈ పదములను ఉపయోగించేటప్పుడు ఇశ్రాయేలీయులను సూచిస్తున్నట్లు వ్రాశాడు కాని ప్రవచనాత్మకంగా యేసును సూచిస్తూ వ్రాసిన సంగతి ఆమోదమైనది. ప్రభువు సేవకుడు అన్యజనులకు వెలుగుగా ఉండునని ప్రవచించాడు (యెషయా 42:6). అదే మాట సేవకుని గురించిన మరొక పాటలో "భూదిగంతముల వరకు నీవు నేను కలుగ జేయు రక్షణకు సాధనమగుటకు, నిన్ను నియమించియున్నానని చెప్పుచున్నాడు"(యెషయా 49:6) అదే గ్రంధమందు దేవుని ఉద్దేశము ప్రపంచ వ్యాప్తమైనదిగా సూచిస్తు మరికొన్ని వచనాలున్నవి(యెషయా 59:19, 60:3).

యేసు శిష్యులకిచ్చిన ఆజ్ఞ కేవలం సువార్త ప్రకటించడమే కాదు కాని శిష్యులనుగా చేయుటయునై యున్నది. శిష్యుడు అంటే తన గురువు యొద్ద తలాంతులు నేర్చుకొనువాడు. శిష్యులనుగా చేసే పద్ధతిలో బాప్తిస్మమిచ్చుట మరియు లోబడుటను బోధించుటయు నిమగ్నమైయున్నవి.

యేసు తన శిష్యులకిచ్చిన గొప్ప ఆజ్ఞలో వారు వెళ్ళి సమస్త జనులను శిష్యులుగా చేయాలని చెప్పాడు (మత్తయి 28:19). మార్కు సువార్తలో సర్వ సృష్టికి సువార్త ప్రకటించమని చెప్పబడిన దాని కంటే ఇది మరింత సవాలుతో కూడినది. (మార్కు 16:16) సువార్త ప్రకటించడం ఈ క్రమంలో ప్రాముఖ్యమైన మొదటి భాగము. ప్రజలు సువార్త ప్రకటింపబడుట వినినా, చూచినా లేక చదివినా కృపా సువార్తకున్న శక్తిలో విశ్వాసముంచునట్లు యేసు వారి పాపముల నుండి విడిపింపగలడని గ్రహించునట్లు పరిశుద్ధాత్ముడు వారిలో ఒప్పుకోలును తీసుకుని వస్తాడు.

దేవుని కృప విషయంలో మానవుని స్పందన సువార్తలో చెప్పబడిన రీతిగానే అనేకుల యెదుట క్రీస్తులో విశ్వాసమును ఒప్పుకొనుట వలన ప్రత్యక్షమవుతుంది. లేఖనాలను బట్టి చూస్తే ఇది నీటిలో బాప్తిస్మము తీసుకొనేటప్పుడు జరుగుతుంది. బాప్తిస్మము పాతదైన పాత జీవితానికి ముగింపుగాను క్రీస్తులో నూతన జీవితపు ప్రారంభంగాను నుండి శిష్యత్వపు జీవితానికి సూచనగా ఉంది(అపో.కా 2 :38, 41:9: 18 10 : 48, రోమా 6:2-4, తీతు 3:4-7). సంఘములో బాప్తీస్మపు ఆచారము కొన్ని వందల సంవత్సరాలుగా ఒక వాదముగా మారింది. బాప్తిస్మము విలువ కలిగిందగునట్లు బాప్తిస్మ సమయంలో తండ్రి యొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామంలో పొందాలని యేసు ఉద్దేశించాడని కొంత మంది వాదిస్తారు. ఇతరులైతే బాప్తిస్మముతీసుకొను వాడు త్రిత్వములోనికి అనగా దేవుని జీవితపు శక్తి లోనికి బాప్తిస్మము పొందుతున్నాడే గాని ఆ సమయంలో చెప్పబడేమాటలు శక్తి వంతమైనవి కావని విభేదిస్తున్నారు.

బాప్తిస్మము విషయంలో మరొక వివాదం ఏమిటంటే దానిని తీసుకునే పద్ధతి. కొంత మంది నీటిలో ముంచబడితేనే దానికి విలువని అంటారు. ఇతరులైతే విశ్వాసుల పిల్లలు సహితము దేవుని కృపానిబంధనలో నున్నారని తెలియునట్లు వారును బాప్తిస్మముపొందాలని అంటారు. సర్వ సాధారణంగా పిల్లల బాప్తిస్మము వారి నుదిటి పైన నీళ్ళు చల్లబడుట చేత పొందుకోబడుతుంది. బాప్తిస్మము ఎలా తీసుకోవాలను అంశం మీద మాట్లాడుట ఈ పుస్తకము యొక్క ఉద్దేశము కాదు.

మతేటెస్ అనే గ్రీకు పదాన్ని ఆధారం చేసుకుని నిత్యము నేర్చుకొనేవాడిని శిష్యుడని అంటారు. ఆమె లేక అతడు జ్ఞాన సంబంధమైన సమాచారంతో గాక జీవితంలో మాదిరి ద్వారా బోధించే గురువుతో బంధాన్ని కల్గి ఉంటాడు. బోధించిన దాని ప్రకారము నడచిన బోధకునితో ఆ శిష్యుడు సంబంధం పెంపొందించుకుంటాడు. ఈ కారణాన్ని బట్టి శిష్యుడు అనే పదమునకు ఇంగ్లీషులో నుండే స్టూడెంట్ అనే పదానికి అప్రెంటీస్ అనే పదం సరియైనది.

క్రైస్తవ శిష్యులుగా తర్ఫీదు పొందడం సిద్ధాంత పరంగా కంటే జీవితపరమైనది. శిక్షణ ముగింపులో పరీక్ష గదిలో కూర్చుని పరీక్ష రాయడం దీని గురి కాదు అసలు నిజమైన గురి ఏమిటంటే బోధింపబడిన దాని ప్రకారము ఆ

శిష్యుడు జీవిస్తూ క్రీస్తు ద్వారా దేవునితో కలిగి వున్న బంధాన్ని ఆస్వాదిస్తూ క్రీస్తు ఆజ్ఞాపించిన వాటన్నింటిని చేయుటయైనున్నది. శిష్యరికమనే పద్ధతి శిష్యుడగుటలోనుశిష్యులునుగా చేయుటలోను ఒక దీర్ఘకాలిక అన్యోన్య బంధాన్ని కల్గి ఉంది. ఒక శిష్యుడు తన గురువు యేసు క్రీస్తును ననుసరించుటకు తీర్మానించుకొనునట్లు తనను ననుసరించుటకు తీర్మానించుకోవాలి (1 కోరింధి 11:1). శిష్యులుగా ఇతరులకు బోధిస్తున్నప్పుడు ఇతరులను యేసు వైపు త్రిప్పుట చేత అనేక సాక్షులు ఉద్భవిస్తారు (2 తిమోతి 2:2).

దేవుని రాజ్యము ఈ భూమి మీద విస్తరించి సమస్త దేశములకు సువార్త ప్రకటింపబడి , నివసించునట్లుగా ఆయన శిష్యులుగా నుండుటకు, శిష్యులుగా చేయుటకును చేసుకొనే తీర్మానం చాలా గొప్పది. ఈ క్రమంలో ఏవిధమైన సులభ మార్గాలు లేవు. సువార్తను విను వారి జీవితంలో మరెన్నడు లేనటువంటి ప్రభావము కలిపించాలను ధృడ సంకల్పంతో పని చేయుటయే. నిజముగా ఈ సేవా పని పూర్తియగునట్లు ప్రతివారు సువార్తను వినాలి, అర్ధం చేసుకోవాలి, గ్రహించాలి, జీర్ణించుకోవాలి, ఇతరులను నడిపించాలి. ఈవిధమైన దర్శనం విత్తువాని ఉపమానంలో యేసు బోధించాడు. ఇప్పుడు మనం దానిని చూడబోతున్నాం.

(3) మార్కు 4:1-20 :

యేసు సరస్సు తీరమున నున్న దోనెలలో నుండి ఉపమానములను చెప్పాడు. సాధారణమైన ఉపమానాలు లోతైన భావాలతోను, పరలోక సత్యాలతోను చెప్పబడినవి. విను వారిలో అనేక మంది వాటి అర్థాలను గ్రహించలేక పోయారు. విత్తువాని ఉపమానం అనేక మందికి సుపరిచితమైన ఉపమానం.

మార్కు 4వ అధ్యాయం మనం మాట్లాడుకుంటున్న సువార్తయను అంశముకు సరిపోతున్న అద్భుతమైన ఉపమానాన్ని అందిస్తుంది. ఆ ఉపమానం పొందుపరచబడిన విధానం నిజంగా ఆసాధారణమైనది. గలతీయ సముద్ర తీరమును కూడుకొనిన జనము బహు విస్తారమైన వారు. అందువలన యేసు సరస్సులోనున్న దోనె ఎక్కి వారికి వాక్యము బోధించవలసి వచ్చింది (మార్కు4:1-2). సాధారణంగా యూదా పద్ధతుల ప్రకారం ప్రసంగీకుడు కూర్చుంటే వినువారు నుంచుంటారు (మార్కు 4:1).

యేసు తరచుగా ఉపమాన రీతిగానే ప్రజలకు బోధించాడు (మార్కు 4:2, మత్తయి 13:1-53, 25: 1-46; లూకా9:15-16 ) ఉపమానాలు పరలోకార్థంతో కూడిన భూసంబంధమైన కథలుగా వర్ణింపబడినవి. నిశ్చయముగా యేసు వాక్యము వింటున్న ప్రజల దైనందిన జీవితంలో కనిపిస్తున్న విషయాల పైనే ఈ కథలు ఆధారపడివున్నవి. అయినప్పటికి ఈ కథలలో లోతైన భావాలు గుప్తమైన అర్థాలు దాగి వున్నవి. అవి దేవుని రాజ్యాన్ని గురించిన ఉపమానాలు. అనేక ఉపమానాలు పరలోక రాజ్యమునుపోలివున్నవి అను మాటలో ప్రారంభమయ్యాయి (మత్తయి 22:1).

వినువారు భూ సంబంధమైన కధకు పరలోక సంబంధమైన సత్యానికి నున్న సంబంధాన్ని ఎక్కువగా అర్థంచేసుకోలేకపోయారు. అసలు యేసే ఆ ఉద్దేశముతో చెప్పినట్లు కనిపిస్తుంది (మార్కు 4:11-12) .అందువలన యేసు క్రీస్తుపరిచర్యలో ఉపయోగమైన భాగాలుగా చెప్పబడ్డవి. ఉపమానాల ద్వారా జ్ఞానులకు మరుగైన విషయాలను పసి బాలురకు దేవుడు బయలుపరుస్తున్నాడు (మత్తయి 1:25-26). అందు చేతనే అనేక ఉపమానాలు వినుటకు చెవులు గలవాడు వినును గాక అనుమాటతో ముగించబడినవి (మార్కు 4:9).

మార్కు సువార్త నాల్గవ అధ్యాయంలో చెప్పబడి వివరించబడిన ఉపమానము మత్తయి, లూకా సువార్తలలో కూడా కనిపించే ఆరు ఉపమానాల్లో ఒకటి (మత్తయి 13:1-23, లూకా 8:1-15లలో కూడా ఇది కనిపిస్తుంది). యోహాను

సువార్తలో ఏఉపమానము చెప్పబడలేదు. ఇది చాలా సుపరిచితమైన ఉపమానం. ఆ దినమందు జన సమూహమునకు ప్రభువు చెప్పిన ఈ చిన్నకథను శిష్యులును విని జ్ఞాపకముంచుకున్నారు(మార్కు 4:1-2). తరువాత వారు యేసుతో ఒంటరిగా నున్నప్పుడు ఆ ఉపమానముగూర్చి ఆయనను అడిగిరి (మార్కు 4:10) అప్పుడు యేసు ఆ కథ యొక్క పరలోకపు అర్థాన్ని వారికి వివరించాడు (మార్కు 4:1320).

ఈ లోకమనే పొలంలో సువార్తయను విత్తనమును నాటే సంఘము ఆ వ్యవసాయ దారుని సూచిస్తుంది. దేవుని ప్రజలు సువార్తను ప్రకటించుటకు సిద్దపాటు విషయంలో బలవర్ధకమైన పంటను కోయుటకు నేల యొక్క పరిస్థితి చాలా ప్రాముఖ్యం. మనం దేవునిపై ఆధారపడి ఉండాలి.

ఈ కథ పొలంలోకి వెళ్ళి విత్తనం విత్తుతున్న విత్తువాన్ని గూర్చినది. వాడు విత్తుచుండగా కొన్ని విత్తనములు త్రోవ పక్కనపడెను. అక్కడ ఆ విత్తనము ఫలించలేదు. అందువలన పక్షులు వచ్చి వాటిని మింగివేసెను (మార్కు 4:4). కొన్ని చాలా మన్ను లేని రాతి నేల పడెను అక్కడ కొన్ని మెలకెత్తెను అక్కడ మన్ను లోతుగా నుండనందున అవి వెంటనే మెలచెను గాని సూర్యుడు ఉదయింపగానే అవి మాడి, వేరులేనందున యెండిపోయెను (మార్కు 4:5-6). కొన్ని విత్తనములు మొలవగలిగిన రీతిగానే మంచి నేలను పడెను కాని వాటి చుట్టూ నున్న ముళ్ళ పొదలు యెదిగి వాటిని అణచివేసెను గనుక అవి ఫలింపలేదు (మార్కు 4:7). కొన్నిమంచి నేలను పడెను అవి మొలచి పెరిగి ఫలమిచ్చెను (మార్కు 4:8).

విత్తువాడు దేవుని వాక్యము, సువార్త అను విత్తనములు విత్తువాడిని సూచిస్తున్నాడు. తగిన కాలంలో పంట వచ్చునట్లు తన పొలమంతా విత్తనములతో నింపవలెననునది ఆ విత్తువాని ఉద్దేశము. సాధ్యమైనంత గొప్ప పంటను తాను కోయాలనుకుంటున్నాడు. గనుక పొలంలో ఏ ప్రదేశాన్ని వదలకుండా విత్తనాలు చల్లుతాడు. కోయువాడు విత్తువాడు విత్తిన చోటనే కోయును. అంతే కాదు కాని ఏడ్చుచు పోవు విత్తువాడు సంతోషగానంతో పనలు మోసుకొనివచ్చునని వాగ్దానముండెను (కీర్తనలు : 126:6).

విత్తువాడు విత్తునది మంచి విత్తనమే అపొస్తలుడైన పేతురు దేవుని వాక్యమును అక్షయ బీజముగా వర్ణించుచున్నాడు (1పేతురు 1:23). యెషయా కూడా ఎదుగుదల విషయంలోను పంట విషయంలోనూ దేవుని వాక్యముకున్న ప్రాముఖ్యమైన పాత్ర గురించి వ్రాసాడు. ఆ ఉపమానంలో దేవుని వాక్యము భూమిని తడిపి విత్తువానికి విత్తనమును అందించే వరమునకును హిమముతోను సంబంధమున్నట్లు సూచించబడుతుంది. ఆలాగునే దేవుని వాక్యము పంపినవాని కార్యము సఫలము చేయును (యెషయా 55:10-13). దేవుని ప్రజలు దేవుని వాక్యమను విత్తనము ఫలించునట్లు దేవుని శక్తిని ఆశ్రయించాలి. ఫలించి అభివృద్ధి చెందుటయే విత్తనమునకున్న స్వభావము.

యేసు ఉద్దేశాన్ని బట్టి పంట వచ్చునట్లు ప్రభావం చూపే మరొక సత్యమున్నది. విత్తనము విత్తబడే నేలయు పంట విషయంలో ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. ఆ నేల ప్రజలను సూచిస్తుంది. దేవుని వాక్యము పొలములో చల్లబడుతున్నప్పుడే వివిధ రకాలైన పరిస్థితుల మీద పడుతుంది. అందువలన విత్తువాడు విత్తడానికి ముందే నేలను సిద్ధపరుస్తాడు. చదును చేయడం నాగలితో దున్నడం తరువాత రాళ్ళు రప్పలు తీసి ఏరి వేయడం వ్యవసాయంలో ప్రాముఖ్యమైన విషయాలు. ఆత్మల పంటనుకోయాలను కొనువాడు కూడా సువార్త కార్యము ప్రారంభించుటకు ముందే అన్ని కార్యములను జరిగించుకోవాలి.

పొలము విత్తనములతో నింపబడే ముందు ప్రతి చోట సిద్దపాటు ఉండాలి. మానవునిగా తాను చేయగలిగినదంతయూ మంచి పంట నిమిత్తమై దేవుని మీద ఆధారపడవలసియున్నది. పరిశుద్ధాత్ముని సహాయం

లేకుండా దేవుని వాక్యము దేవుని ప్రజలుఎంత బాగా వర్ణించినా, స్పష్టంగా చెప్పినా అది ఏ మాత్రము అర్ధం కాదు. సంఘము దేవుని మీదనే ఆధారపడాలి.

వాక్యాన్ని నమ్ముటకు ఆటంకములున్నవి. అవి సువార్త యొక్క ప్రభావాన్ని తగ్గించగలవు. సాతాను పన్నాగం, వాక్యమువలన కలిగే శ్రమయు, శోధనయు, జీవితపు అవరోధాలు దేవుని వాక్యమను విత్తనపు ఎదుగుదలకు అడ్డుగా ఉంటాయి. సువార్తకుఆటంకంగా నిలిచేవి సువార్తకు అవకాశాలుగా కూడా మారతాయి.

వాక్యాన్ని నమ్ముటకు ఆటంకములున్నవి. అవి సువార్త యొక్క ప్రభావాన్ని తగ్గించగలవు. యేసు ఈ ఉపమానంలో మూడు ఆటంకాలను చెప్పుచున్నాడు. ఆయన ప్రస్తావించిన ఆఖరి గుంపువారు మాత్రమే మంచి పంటనిచ్చారు. మిగిలిన మూడు గుంపులవారు వివిధ కారణాలను బట్టి ఫలించలేదు. త్రోవ ప్రక్కనుండు వారు వాక్యము విందురు కాని వెంటనే సాతాను వచ్చి వారిలో విత్తబడిన వాక్యము ఎత్తుకొనిపోవును (మార్కు 4:15). సువార్తను ప్రదర్శించు విషయంలో ఆత్మీయ దృక్పధం ఏ మాత్రమును నిష్ఫలం కాకూడదు. అనేక మంది ప్రజలు క్రీస్తులో రక్షణను కనుగొని సాతాను రాజ్యము నుండి రక్షించుకొనునట్లు వాడు ఎల్లప్పుడు ప్రజలకు సువార్త సత్యమునకు దూరంగా నుంచుతాడు (2కొరింథి 4:4).

శ్రమ, హింసలు కొంతమంది జీవితాలలో సువార్తయను వాక్యమునుకున్న శక్తిని తగ్గించే ఇతర సాధనాలు (మార్కు4:10). ఆ ప్రజలు సువార్తను గొప్ప ఆశక్తితో అంగీకరిస్తారు. విశ్వాస జీవితంలో చక్కగా కనిపిస్తూ వేర్లు కలిగి ఉన్నట్లుగా కనిపిస్తారు. అయితే వారిలో వేరులేనందున కొంత కాలము వారు నిలుతురు గాని వాక్యము నిమిత్తము శ్రమయినను, హింసయినను కలుగగానే వారు అభ్యంతర పడుదురు (మార్కు 4:17).

ఇక మూడవ గుంపు విషయానికొస్తే జీవితంలో నుండే ఒడిదుడుకులు మొక్కను అణచివేసే పెద్ద ముండ్ల పొదలుగా పనిచేస్తాయి. అలా అణచివేసే ముండ్ల పొదలుగా మూడు విషయాలు చెప్పబడినవి. అవి ఐహిక విచారములు, ధన మోసము, అపేక్షలు (మార్కు 4:19). ఇక్కడ వాక్యమునకు విరోధులు సాతాను తంత్రాలు కాదు ప్రకృతి సంబంధమైన అనేక శ్రమలును కాదు. కాని నెమ్మదిగా వాటి ప్రభావం చూపి ప్రతి వ్యక్తి జీవితంలో దేవుని శక్తిని తగ్గించే మానవ దురాశలు , ధనాపేక్ష.

సువార్తకు ఆటంకములైనవి సువార్తకు అవకాశాలుగా మారడమనేది పరిశీలించుటకు యోగ్యమైనది. ప్రజలు క్రీస్తు నొద్దకురాకుండా అడ్డుకొనుటకు దేవుని వాక్యమనే విత్తనమును దొంగిలించుటకు సాతాను కనిపెట్టుకుంటాడు. కొన్నిసార్లు సాతాను చేత అడ్డు చెప్పబడే వాడు విడుదల పొందునట్లు క్రీస్తు నొద్దకు రాడు (మత్తయి 4:24, 8:16, 9:32, 12:22, మార్కు 1:32). విత్తువాని ఉపమానం చెప్పబడిన రీతిగానే వాక్యము నిమిత్తమైన హింసలు కొంత మంది దేవునికి దూరమగుటకు కారణమవుతాయి (యోహాను11:20, 32).

సువార్త ఎవరిలోనైతే లోతుగా పాతుకొని పోయి ఎదుగుతూ ఉంటుందో దాని విషయంలో సువార్త విజయవంతమవుతుంది. వారు ఆత్మీయంగా ఎదిగి గొప్ప ఫలం ఫలిస్తారు. ఏ విధమైన అభ్యంతరం లేకుండా వారిలో పరిశుద్ధాత్మ శక్తి చేత దేవుని కృపాసువార్త ఫలించి అభివృద్ధి చెందుతుంది. దేవుని కృపను ఎవరైతే పొందుకుంటారో సాధ్యమైనంతగా ఆరోగ్య వంతంగా ఎదిగి కోతకు యోగ్యంగా నిరభ్యంతర ఎదుగుదల ఉంటుంది (1కొరింథి 3:10-16, ఫిలి 2:12-13).

ఇవన్నియు మొదట్లో మనం మాట్లాడుకొనిన ముగింపునే సూచిస్తున్నాయి. దేవుడు క్రీస్తు జనులను ఆత్మ చేతిలో ప్రాధమిక పాత్రలుగా వాడుకోవాలనుకుంటున్నాడు. ప్రతి పురుషుడును, స్త్రీయు, పిల్లవాడును సువార్తను విని,

అర్థం చేసుకొని, స్పందించునట్లు అవకాశం కలిగియుండునట్లు మనం సువార్తను చెప్పు వారుగా వాడుకోవాలనుకుంటున్నాడు. ప్రజలతో కూడిన సంఘం వివిధ ప్రదేశాలకు సువార్తను తీసుకొని వెళ్ళే బాధ్యత కల్గియుంది. ప్రతి సంఘం అది కలిగియున్న వనరులతో కనీసం ఐదు ప్రదేశాలలోనైన దేవుని ఉద్దేశాన్ని నెరవేర్చాలి.

మొదటిగా, వారిచుట్టు నున్న ప్రదేశాలను వెంటనే ఎంచుకోవాలి. అక్కడ 10,000, 50,000 లేక 100,000 వున్నా పర్వాలేదు. కాని ఆ ప్రజలలో గొప్ప మార్పు తీసికొని వచ్చే ప్రదేశమిది. అది వారు నివశించి, పని చేసుకొని ఆడుకొనే ప్రదేశం.

రెండవదిగా, పట్టణంలో నివశించు వారిని ఎంచుకోవాలి, ఇక్కడ ఇతర సంఘాలతో పంచుకొని నూతన సంఘాలు స్థాపించుట ప్రాముఖ్యం. ఈ రెండు ఆలోచనలను గురించి మనం తర్వాత మాట్లాడుకొంటాం. మూడవదిగా విశ్వాసులు నివశిస్తున్న ప్రాంతాన్నే ఎన్నుకోవాలి. నాల్గవదిగా మనం నివశిస్తున్న దేశాన్నే ఎన్నుకోవాలి. ఆఖరిగా కేవలం సువార్త ప్రకటించు ఉద్దేశ్యంతోనే దూర ప్రాంతంలో సంఘాలను ఏర్పర్చాలి.

## అధ్యాయము – 7

## నూతన విశ్వాసులను విశ్వాస జీవితంలోనికి మరియు సంఘము కలిగియున్న పరిచర్య యొక్క ఉద్దేశ్యములోనికి నడిపించుట

దేవుడు తన ప్రజలైన వారు చేయునట్లు స్థానిక సంఘంలో నాయకత్వం కంటే కోరుకోదగిన మరి ఏ ఇతర ప్రాముఖ్యమైన ఉద్యోగం లేదు. వారు ఈ విషయములలో ఎదుగునట్లును, వారు ఈ సేవ నిమిత్తమై బలవంతము చేయుబడునట్లు మనము పరిస్థితులను కల్పించాలి. ఇప్పటికే సంఘము సరియైన విశ్వాసం లేని విశ్వాసుల చేత, యేసు ద్వారా వారికి నూతన జీవితం ఎందుకనుగ్రహింపబడిందో ఆ ఉద్దేశ్యాన్ని గ్రహింపలేని వారి చేత నింపబడి ఉండడం చాలా విచారకరమైనది.

మత్తయి 7:15-23లో యేసు హెచ్చరికలు మరలా జ్ఞాపకం చేసుకోవడానికి యోగ్యమైనది. "అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి. వారు గొఱ్ఱల చర్మములు వేసికొని మీ యొద్దకు వత్తురుగాని లోపల వారు క్రూరమైన తోడేళ్లు వారి ఫలములవలన మీరు వారిని తెలిసికొందురు. ముండ్లపొదలలో ద్రాక్ష పండ్లనైనను, పల్లేరుచెట్లను అంజూరపు పండ్లనైనను కోయుదురా? అలాగుననే ప్రతి మంచి చెట్టు మంచి ఫలములు ఫలించును, పనికి మాలిన చెట్టు కాని ఫలములు ఫలించును. మంచి చెట్టుకాని ఫలములు ఫలింపనేరవు, పనికిమాలిన చెట్లు మంచి ఫలములు ఫలింపనేరవు. మంచి ఫలములు ఫలింపని ప్రతి చెట్టునరకబడి అగ్నిలో వేయబడును. కాబట్టి మీరు వారి ఫలముల వలన వారిని తెలిసికొందురు. ప్రభువా, ప్రభువా, అని నన్నుపిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి - ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములనువెళ్ళ గొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతాలు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడునుఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును".

ప్రజలలో ప్రభావభరితంగా శక్తిని కలిగించునట్లు మనము కొలిచే విషయాలేమిటి? నేను ఈ అంశమునే వర్ణించాలనుకుంటున్నాను. బైబిల్లో నాకున్న అవగాహనను బట్టి నేను ఇప్పటికే సూచించిన ఐదు విలువలివి. మనము సంఘముగా పిలుచుకొనే ఒక గుంపు ప్రజలు కూడుకొనేటప్పుడు ఇవి చాలా ప్రాముఖ్యమైన విషయాలు. కాని అనేకులను గమనించినప్పుడు వారి అనుదిన జీవితంలో బలము పొందుకొనునట్లు ఈ విషయములను స్వల్పమైనవిగా కూడా తీసుకోవడం లేదు. మరి నిజంగా మనము సంఘాన్ని కలిగివున్నామా? కాదేమోనని నా అనుమానం. అవి కేవలము మతపరమైన కూడికలవలనే ఉంటున్నాయి. వారు మంచి ప్రసంగం కోసం, మంచి ఆరాధన కోసం, మంచి కార్యక్రమాల కోసం రావచ్చు కాని అవి నిజమైన సంఘాలు కావు. దేవుని వాక్యము బోధిస్తున్న గొప్ప విలువలోనికి, విలువలకే సరియైన సహకారం ఎదుగుదల లేకపోతే మనకు సరియైన సంఘములేనట్టే. దేవుని ప్రజల కోసం లేఖనానుసారమైన వాగ్దానం కంటే మరొకటి నాయకత్వమునకు అంగీకారయోగ్యమైనది కాదు. మనము నాయకుల నుండి తక్కువ ఆశిస్తే అది మనకు అంగీకారయోగ్యమైనది కాదు. దేవుడు తన ప్రజల కొరకు రూపించిన స్వాతంత్ర్యం కంటే తక్కువైనది ఏది చేసినా అంగీకార యోగ్యమైనది కాదు. నాయకులుగా లెక్క అప్ప చెప్పవలసినవారముగా నుండి అతి తక్కువ శక్తిని పొందుకొనుట అంగీకారయోగ్యం కాదు.

## మనము స్వతంత్రించుకొనిన సమస్య

పలుమార్లు నేను లోతుగా ఆలోచించినప్పుడు నా కళ్ళకు గంతలు కట్టినా అమెరికాలోని ఏ సంఘములోని ప్రజలను గూర్చియైనను అనేక విషయములు బహిర్గతము చేయగలనని భావించాను. అనేక సంవత్సరాలు సంఘములలో బోధించి మరియు ఊహించగలిగిన ప్రతి దానిని అనుభవించిన తరువాత సంఘము యొక్క స్వభావమును స్పృశించవచ్చు. ఇంతటి పట్టు ఆధిక్యతతోకూడిన అనుభవముతో నాయకత్వములో వ్యాపించి ఉండు ఆత్మ వరములను మీకు చెప్పగలనని భావించుచున్నాను. నేను వ్యాపించియుండు అను మాటలను వాడుచున్నాను. ఎందుకనగా నా అనుభవములోని కొన్ని సంఘాల నాయకత్వములో నిజముగా ఆత్మవరముల సమతుల్యత ఉన్నది. రెండు, ప్రజల అతి ప్రాముఖ్యమైన నిబద్ధతలను గూర్చి తెలియపరచాలనుకొనుచున్నాను. కొన్నిసంఘాలు క్రీస్తు సంఘమనే శరీరము యొక్క ప్రాధమిక, సరియైన విలువ తామేనని తమకు మించిన అంచనా వేసుకుంటున్నారు. కావున, వారుపయోగించే మాటలు, పాడే పాటలు, మరియు ప్రత్యేకంగా బోధించే శక్తివంతమైన మాటలు నిజముగా ప్రతి సంఘము విలువ, అభ్యాసముల విషయంలో ఏమైయున్నవో బయలుపరచును. చివరిగా, సంఘము యొక్క ఒప్పుకోలు వర్గాన్ని మీకుచెప్పగలనని భావిస్తున్నాను. లేదా కనీసము, వారు ఏ సిద్ధాంతాల సమాజమునకు చెందినవారో చెప్పగలనని భావిస్తున్నాను.

నేను వేదాంత విద్యనభ్యసించినది మొదలుకొని చాలా సంవత్సరములు, నాకివ్వబడిన నమ్మకాలు, సంప్రదాయములనే ప్రతిబింబించేవాడిని. అవి తప్పు అని కాదు, కేవలము అసంపూర్ణమైనవి. లేదా మెరుగ్గా చెప్పాలంటే ప్రస్తుతము దృష్టి సారించనవి. నేను దగ్గర దృష్టి, దాని చరిత్ర వేరులును, మరియు 21వ శతాబ్దములో మన మీద దాని ప్రభావమును గూర్చి ఇతర వ్యాసాలలో పరిశీలించాను. సారాంశములో, 21వ శాతాబ్దము ఎందుకు అద్వితీయమైనది కాదంటే, మనుష్యుని యొక్క రకరకాల తత్వజ్ఞానమువలన కాదు గాని, పునశ్చరణను వెల్లడిచేసినది. సంఘము యొక్క జీవానికి ఈ “వచ్చి చూడుడి” అన్న విధానము శిష్యత్వము యొక్క సమీకరణ నిర్వచనాల మీద చాలా ఎక్కువ భారము మోపినది. ఫలితము, బహుశ అనేకులు ఉద్దేశించి ఉండకపోవచ్చు, క్రీస్తు యొక్క శిష్యునిగా ఉండాలను సారాంశము తప్పిపోయినది. అంతకు మించి కోల్పోవలసినదేమి ఉండదు. ఎందుకనగా ఇదంతా దేవుని చేత కనుగొనబడుటకు ఆయనతో సహవాసము కలిగి జీవించుట కొరకే.

మనలను సృష్టించిన ఉద్దేశముల కొరకు దేవునితో సమాధానపడవలెను, ఇది బైబిలు పిలుపు. ఆదికాండము 1వ అధ్యాయము ఈ అంశమునకు ప్రారంభము, ప్రకటన 21వ అధ్యాయము కథాంశము యొక్క ముగింపు. దేవుడు మానవ చరిత్రలో తన ఉద్దేశమును తానే ఏ విధముగా నెరవేర్చును అనునది మధ్యలో కధాంశము. విశ్వములో మరి ఏదియు మనుష్యుని సృష్టి యొక్క విశిష్టతను ధరించుకొనలేదు. జంతువులకు లేదు, ప్రకృతికి లేదు, దూతలకు కూడా లేదు. విశ్వములో ఉన్న ప్రతి దానికి వేరుగా రెండు ప్రాముఖ్యమైన ఉద్దేశాల కొరకు దేవుడు ఆదాము మరియు హవ్వలను సృష్టించి వారి సంతానమును వ్యాపింపచేశాడు. ఒకటి, ఆయనను తెలుసుకొనుటకు, లేదా ఇంకొంచెము మెరుగ్గా చెప్పాలంటే, ఆయనతో సహవాసము కలిగియుండుటకు మరియు, రెండవది, ఆయనకు ప్రాతినిధ్యము వహించుట.

డాన్ ఆఫ్ వరల్డ్ రిడెంప్షన్ అనే పుస్తకంలో ఎరిక్ సార్ ఇలా చెప్పారు. ఇలాంటి ఆత్మీయ జీవితం యొక్క సారము, నిజమైన సంపూర్ణ నైతికత యొక్క సారము నిజముగా బాహ్యసంబంధమైన, ధర్మశాస్త్రమును నెరవేర్చు ఉద్దేశము, కేవలము పాపము మరియు దోషముల నుండి చట్టబద్ధమైన స్వాతంత్ర్యత మాత్రమే కాదు గాని దేవుని యొక్క నీతి జీవములో వ్యక్తిగతముగా అవయవముగా పాల్గొనుటయైయున్నది”. దేవుడు చట్టమును ఇచ్చే మహోన్నత అధికారిగా, తన స్వభావమును అనుసరించి ప్రపంచమునకు నైతిక క్రమమును నియమించెను, మరియు ఆయన ప్రేమయై ఉన్నాడు. అతి పరిపూర్ణమైన ప్రేమ (1యోహాను 4:16). అందుచేత స్వతంత్ర జీవుల యొక్క నైతిక నియమము

ప్రేమ నియమము కూడా అయి వుండాలి. ప్రపంచ సృష్టి యొక్క చిట్ట చివరి మహోన్నత ఉద్దేశము, సృష్టికర్త మరియు సృష్టము మధ్య జీవము మరియు ప్రేమ సహవాసము స్థిరపరచే క్రమములో తనను తాను పరిపూర్ణుడు, పరిశుద్ధుడు మరియు ప్రేమించువానిగా వెల్లడి చేసి కనుపరిచే దేవుని క్రియలో ఇమర్చబడి ఉండాలి. దేవుడు ప్రపంచమును ప్రేమించుటకును, బదులుగా ఆయన ప్రేమించబడుటకును దానిని ఉనికి లోనికి పిలిచాడని దీని భావము. ఆయన నిత్యత్వ లక్ష్యము తన పరిశుద్ధత, ప్రేమ యొక్క సంతోషములో సదా పాలి భాగము కలిగియుండుట, అనగా ధన్యకరమైన స్థితి మరియు మహిమలోనికి నడిపించుటయై యున్నది. "(డాన్ ఆఫ్ ది వరల్డ్ రిడెంప్షన్, రెండవ అధ్యాయము ఆన్ లైన్ ప్రతినుండి).

రెండవదానిలో, దేవునికి ప్రాతినిధ్యము వహించుట ద్వారా భూమి మీద మనుష్యుడు నిర్వహించవలసిన పాత్రను గూర్చి సాయిర్ ఏమన్నారంటే, భూమి మీద మానవ పరిపాలన విస్తరించుట, అతడు దేవుని ఆధీనములో వుంటూ, భూసంబంధమైన విషయాలన్నిటిని ప్రపంచ నైతిక ఉద్దేశాలలోనికి లాగుట భూమిని దేవుని కొరకు హెచ్చించుచున్న పునరారంభమును అక్కడ నుండి విమోచన, పరిపూర్ణతలలోనికి ముందుకు అభివృద్ధిలోనికి నడిపించుటను సూచించెను. ప్రకృతిని ఆత్మ వలయములోకి ఉద్ధరించుటను ప్రారంభించుటలో పరదైసు స్థిర కేంద్రము. అది దేవుని చేత ఏ ఉద్దేశముతో నియమించబడినదంటే, "ఇక్కడి నుండి యావత్తు భూమి పరదైసుగా అభివృద్ధి చెందాలని. తోట అతి పరిశుద్ధమైనది, ఏదెను పరిశుద్ధ స్థలము, చుట్టూవున్న భూమి ప్రవేశమందిరము, ప్రాంగణము. ముగింపు ఏమనగా, ఆ ప్రదేశమంతా అతి పరిశుద్ధ స్థలము యొక్క మహిమపరచబడిన ప్రతిమా స్వరూపములోనికి రూపాంతరము చెందుట.

ఈ విషయములో ఆదాము కూడా తనను కేవలము ఒక వ్యక్తిగానే కాదు గాని తన సంతతియైన యావత్తు మానవజాతికి మూలపురుషుని గాను, మరియు ప్రతినిధిగాను లెక్కించుకొనెను, అప్పుడే అది అతని యందు సూత్రపాయముగా కనబడెను (1కొరింథి 15:22, రోమా 5:12-21) అందుకనే మొదట "మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించుడి" అనిచెప్పిన తరువాత మాత్రమే "దానిని లోబరచుకొని ఏలుడి" అని చెప్పబడినది (ఆది 1:28). గనుక ఇప్పుడు పరదైసు తోట భూమిమీద మానవుని యొక్క ప్రారంభము మరియు అంతముల, మొదలుల మరియు లక్ష్యముల, ఆధారముల, కార్యక్రమము ,సంపూర్ణకర్తవ్యము యొక్క చిహ్నమైయున్నది.

ఇదే సందేశము బైబిలు పేజీల వెంబడి కనబడుచున్నది. ధర్మశాస్త్రమును ఇచ్చుటలో, మోషే ద్వితీయోపదేశకాండము 6:4-5లో ఇలా వ్రాసెను, "ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా! నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను". మరియు, లేవీయకాండము 19:18లో "కీడుకు ప్రతి కీడు చేయకూడదు, నీ ప్రజల మీద కోపముంచుకొనక నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమింపవలెను. నేను యెహోవాను".

ఒక ధర్మశాస్త్ర ఉపదేశకుడు వచ్చి యేసును గొప్ప ఆజ్ఞ యేదని, నిత్య జీవము పొందుకొనుటకు నేనేమి చేయవలెనని అడిగినప్పుడు ఆయన ఇదే విషయాన్ని గట్టిగా చెప్పాడు. (మత్తయి 22:36-40) "బోధకుడా ధర్మ శాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ ఏదని అడిగెను. అందుకు ఆయన నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెనను నదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ. నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దాని వంటిదే. ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్ర మంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నవని అతనితో చెప్పెను".

"ఇదిగో ఒకప్పుడు ధర్మశాస్త్రోపదేశకుడు లేచి-బోధకుడా, నిత్యజీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయవలెనని ఆయనను శోధించుచు అడిగెను. అందుకాయన- ధర్మ శాస్త్రమందేమి వ్రాయబడియున్నదని? నీ వేమి

చదువుచున్నావని అతని అడుగగా అతడు–నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణమనస్సుతోను, నీ పూర్ణశక్తితోను, నీ పూర్ణవివేకముతోను ప్రేమింపవలెననియు వ్రాయబడియున్నది చెప్పెను అందుకాయన– నీవు సరిగా ఉత్తరమిచ్చితివి; ఆలాగుచేయుము అప్పుడు జీవించెదవని అతనితో చెప్పెను".

అపొస్తలుడైన పౌలును అదే చెప్పుచున్నాడు. "కావున ఇక మీదట మేము శరీరరీతిగా ఎవనినైనను ఎరుగము మేము క్రీస్తును శరీరరీతిగా ఎరిగియుండినను ఇక మీదట ఆయనను ఆలాగు ఎరుగము. కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను. సమస్తమును దేవుని వలననైనవి. ఆయన మనలను క్రీస్తుద్వారా తనతో సమాధానపరచుకొని ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను. అదేమనగా దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక క్రీస్తు నందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను. కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారులమై – దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొనుచున్నాము. ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను". ( 2 కొరింథీ 5:16-21)

అందువలన సంఘమునకుండిన పరిచర్య, సంఘ నాయకత్వమున కుండిన పరిచర్య దేవుని యొక్క ఈ ప్రాథమికపిలుపుకు సహకరించడమే. ఆయన ప్రజలను బలపర్చుటకు వారిని ఉద్దేశాల విషయంలో పెంచాలి. మొదటిగా తండ్రియైన దేవునితో ఎదుగుతున్న, నిత్య సహవాసం కలిగి ఉండుటకు, మరియు రెండవదిగా తండ్రిని ఈలోకంలో నమ్మకంగా కనబర్చుటకు వెంటనే ముఖ్యమైన ప్రశ్నలు ఉత్పన్నమౌతాయి. ఈ వాస్తవికతలో నమ్మకంగాను, నిరంతరము, ప్రభావవంతంగాను విజయవంతులమగునట్లు శరీరంతో కూడిన జీవితం కోసం ఒక సాధనాన్ని సృజించుకొన్నామా? దేవునితో సంబంధంలో ఎదుగుటకు అనుమతించునట్లు మన వనరులను వారి చేతిలో పెట్టామా? తెలిసో, తెలియకనో మన సంఘ కార్యక్రమాలు దేవునితో వారికున్న సంబంధాన్ని వెంటాడుటకు ప్రత్యామ్నయం అవుతున్నాయా? మనతో పని లేకుండా ఆయనతో కల్గి వున్న వారి బంధాన్ని కొనసాగించుకోగలరా?

సంఘంలో నున్న ప్రతి ఒక్కరూ తండ్రియైన దేవునితో వారికున్న సంబంధంలో ఎదుగుతుండుట చూచుట కంటే ప్రాముఖ్యమైన పరిచర్య లేదు. ఏ విధమైన వ్యసనపాటు లేకుండా అసౌకర్యమైనా, కష్టమైనా ఈ విషయంలో సఫలమౌతున్నామా? అని ప్రశ్నించుకొనుటలో విఫలమైతే మన నాయకత్వంలో ముఖ్యమైన పరిచర్య విషయంలో విఫలమైనట్టే. ఈవిధమైన స్వభావాన్ని వారు వెంటాడుటను క్రమంగా కొలుచుటలో విఫలమైనా, మనం దానితో సరిగా సహకరించినా, కలసి పని చేసినా సరే మన ప్రాథమికపిలుపు విషయంలో విఫలమైనట్లే.

పౌలు ఇక్కడ దీనిని స్పష్టం చేస్తున్నాడు. "మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞానవిషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులమగు వరకు అనగా క్రీస్తునకు కలిగి సంపూర్ణత కలవారమగువరకు ఆయన ఈలాగు నియమించెను, పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులను గాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని, కాపరులనుగాను, ఉపదేశకులనుగాను నియమించెను".(ఎఫెసీ 4:11-13)

దేవుడు రూపించిన రెండవ లక్షణమేమిటంటే ఆయనను లోకానికి కనబర్చడమే. ఈవిధంగా చూపించడం నా జీవితంలో సంపూర్ణతను కల్గిస్తుంది. అందు చేత ఇది నాలో నివాసముంటున్న పరిశుద్ధాత్మ ద్వారా దేవునితో నున్న నా సంబంధాన్ని బట్టి ఉద్భవించి నేను చేసే నిర్ణయాలు ఒప్పందాన్ని కలిపి ఈ లోకంలో నేను కల్గియున్న సంబంధంలో బయలు పడుతుంది.

ఆయన వాక్యము ద్వారా క్రమమైన సంబంధాన్ని కలిగి ఉండి అనుదినము ఆయనతో అన్యోన్యంగా నడవడం దీని ప్రారంభ అంశము. కాని నాలో నివశిస్తున్న దేవుని యొక్క ఆత్మ, క్రీస్తు యొక్క జీవితాన్ని నాలో జీవించే విధముగా చేస్తూ , లోకమందు బయలుపర్చుటకు ఆయన వాడుకునే సాధనంగా నన్ను చేస్తుంది. నా కృపా సాక్ష్యము (ఎఫెసీ 3:10-11), నా కృపా వరాలు (1కొరిం 12) కృపాఫలం విషయంలో నా పరిపక్వత (గలతీ 5:22-23), అలాగే నా ధనాన్ని దేవుని పరిచర్యకు వుపయోగించడం వంటివి నా జీవితంలో సంపూర్ణమైన రీతిలో నుండి ఆయనను ఈ లోక మందు కనబర్చుటకు దేవునితో సంబంధాన్ని కలిగి వుండుటకు తోడ్పతాయి.

మనము నిజముగా సంఘాన్ని కల్గియున్నామో లేక కేవలం ఒక మతపరమైన కూటమిని కలిగియున్నామో నిర్ధారించుటకు నేను వీటిని చర్చించదగిన ప్రాముఖ్యమైన కొలతలుగా పిలుస్తాను. తత్ఫలితంగా, మనము క్రీస్తు విశ్వాసులు ఈ విషయాలలో జీవించునట్లు వారిని బలపరుస్తున్నామా? లేక పాత నిబంధనలో ఇశ్రాయేలీయుల వలె కేవలం జీవించునట్లు వారిని బలపరుస్తున్నామో లేక పాత నిబంధనలో ఇశ్రాయేలీయుల వలె కేవలం వచ్చి, చూసి వెళ్ళే జీవితానికి వారిని నడిపిస్తున్నామో ప్రశ్నించుకొనుటకు ప్రారంభం అంశాల వలెనే పనిచేస్తాయి (ఎఫెసీ 4:12).

నేను ఇప్పటికే మొదటి నాలుగు విషయాలు అనగా దేవునితో సంబంధం, మన కృపాకధను చెప్పుట, మన ఆత్మీయ వరములను వుపయోగించుట, ఆత్మఫలము విషయములో పరిపక్వము చెందుటను గూర్చి వ్రాశాను, కనుక నా తదుపరి ఆలోచనలలో దేవుని రాజ్య వ్యాప్తి కోసం సంపూర్ణంగా సహకరించునట్లు మన జీవితంలో పరిచారకత్వాన్ని అలంకరించాలను కొంటున్నాను. మన నూతన జీవితాన్ని మన స్వనిర్ణయాలను బట్టి అనగా పెళ్ళి, కుటుంబం, స్నేహితులు, సంఘము మరియు వ్యాపార ప్రదేశాలను బట్టి కొలవాలనుకొంటున్నాను. అవి మన ధనముతోను, సమయముతోను మరియు ఊహలతోను తప్ప జరగాల్సినవి గనుక దీనిని మనం జీవిత పరిచారకత్వం అని పిలువవచ్చు.

మన జీవితాలకు ఇది సత్యమని చెప్పే ఇద్దరి మాటలను నేను ఎక్కువగా చెప్పుతాను, కొండ మీద యేసు ప్రసంగం నుండి మరియు ఎఫెసీ 4-6 అధ్యాయాలలో అపొస్తలుడైన పౌలు మాటల నుండి మత్తయి 6:24లో యేసు “మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు” అని చెప్పుచున్నాడు.

ఒక్కసారి మన జీవితం యేసు మరణపునరుత్థానముల ద్వారా మరణం నుండి జీవానికి ప్రవేశించిన తర్వాత పరిశుద్ధాత్ముడు నివశించుట ద్వారా దేవుని చేత పెట్టబడిన హృదయం దేవుని కేంద్రంగా పెట్టుటకు రూపించబడుతుంది. దేవుడు మన నూతనహృదయాన్ని మరి యేయితరమైన వాటితో నింపబడునట్లు చూపించలేదు. ఈ విధంగా నింపబడే మొదటి విషయంగా ధనాన్ని ఎందుకు చెబుతున్నానంటే ధనం మనం నివశిస్తున్న ప్రపంచ వ్యవస్థకు సంబంధించినదై తప్పని సరియైనది. అది అధికమైనప్పుడు మనిషిని లోబరచుకుంటుంది.

అది ఆధిపత్యంకలిగిన చోట దేవుడు ఉండడు అప్పుడు మానవ లోభత్వం అధికమౌతుంది. మత్తయి 6:22-23 లో యేసుచెప్పినట్లే అంధకారం గొప్పదవుతుంది. ధన ప్రాధాన్యత కలిగిన చోట దైవికమైన మనస్సాక్షి మత సంబంధమైన, మానవీయ కార్యకలాపాలు మరుగున పడుతుంది కాని ఆత్మీయత వుండదు. మార్పు చెందిన హృదయంలో తాను మాత్రమే వుండునట్లు దేవుడు రూపించాడు.

ఈ ధృక్పదము వలన మత్తయి 6:19-34 లో ఆ సంపూర్ణ వాక్య భాగం అర్ధమవుతుంది. ప్రత్యేకించి నూతన జన్మతో ప్రారంభమయ్యే నా జీవితపు సేవా అంశమునకు అర్ధవంతమైంది.

**మనం భూమి మీద మన కొరకు ధనమును కూర్చుకోకూడదు; ఎందుకు?**

మన ఉద్దేశాన్ని మరుగు చేయకుండునట్లు ధనం విషయంలో ఈ లోక సంబంధమైన విధానాన్ని ఎందుకు కలిగి యుండకూడదో యేసు ఐదు కారణాలు చెప్పుచున్నాడు.

**మొదటిగా** అవి క్షయమైపోతాయి గనుక. ఈ లోకంలో కార్లు, దుస్తులు, ధనముఎల్లప్పుడును క్రొత్తధనాన్ని కలిగి యుండవు కాని పాతగిలి పోవుట గమనిస్తున్నాము. నేను కొన్న వస్తువులు పాతవగుట, చినిగిపోవుటను బట్టి నేను విసిగిపోయిన పరిస్థితులను జ్ఞాపకముంచుకున్నాను. నేను బహుమతిగా పొందుకొన్నవి దొంగిలించబడినవి. పోగొట్టుకొనిన అనుభూతులు బలమైనవి. యేసు చెప్పునది వాస్తవమేనని మనం కొన్నవి నిత్యము నిలిచేవి కావని తెలిసినప్పటికి మన పరిసరాలను బట్టి, ఆయా సమయాలను బట్టి ప్రభావితం చేయబడ్డాము.

**రెండవదిగా** నిజముగా మనకున్న ధనమును దాచుకొనుటకు నమ్మదగిన ప్రదేశము పరలోకమేనని యేసు బోధిస్తున్నాడు. ఆయన భూ సంబంధమైన వస్తువులకు అతీతంగా చెప్పుచున్నాడని గ్రహిస్తున్నాను. భూ సంబంధమైన వస్తువులు మరణం తరువాత అనుభవించలేనటువంటివైనా అవి చాలా విలువ కల్గినవి. ఆ విలువ భూమి వరకే పరిమితం. కాని వాస్తవానికి మనం ఆనందించాల్సింది భూ సంబంధమైన వాటి గురించి కాదు కాని అంతర్గతమైన ధనం గురించి గుర్తింపు మరియు నెరవేర్పు వంటివి. ఇవి సహితం పరలోకమనే భద్రతా స్థలంలో దాచబడాలి. దేవుడు వాటికి విలువను, కాపుదలనిస్తున్నాడు.

**మూడవదిగా**, యేసు ధనము మన హృదయాన్ని స్వాధీన పర్చుకొంటుందని హెచ్చరిస్తున్నాడు. కనుక మనకు సంబంధించిన అనేకమైనవి చెడ్డవి కావు గాని అవి మన హృదయాలలో చూపు ప్రభావమే తప్పు. దేవుడు ఇచ్చే విలువకు వ్యతిరేఖముగా మన సంస్కృతినిచ్చే విలువ ధనానికిస్తే అది మన హృదయాన్ని లోపర్చుకుంటుంది. అందువలన నిజమైన విలువ, అలాగే నిజమైన జీవితం కూడా అవాస్తవంతో, సాధారణంగాను, ప్రమాదాలు కలిగిన లక్షణాలతో, క్రియలతో సాగుతుంది.

**నాల్గవదిగా**, మానవ జీవితం కేవలం దేవునికి సేవ చేస్తూ వుండాలని వ్రాయబడగా హృదయము దేనితోనైనా నింపబడితే ఏమౌతుందో యేసు సూచన ప్రాయంగా చెప్పుచున్నాడు. నీ హృదయమందు దృష్టించలేనప్పుడు నీకు దృష్టి లోపం వస్తుంది. ఈలోక సంబంధమైన వాటితో నింపబడిన హృదయం నిజమైన విశ్రాంతిని, ఆశీర్వాదాన్ని తీసుకొని వచ్చే వాటిని దేవుడు ఉద్దేశించిన రీతిలో చూడలేదు. అలాంటి హృదయం అంధకారం కల్గిస్తుంది. ఆలోచన నుండి మన మెంత సారాన్ని గ్రహిస్తున్నాం? కాని ఇప్పటినుండైనా సత్యాన్ని గ్రహించి చూడగల్గితే ఏ మాత్రం బాధ కలుగదు.

**ఐదవదిగా**, యేసు ఈ భూసంబంధమైన విషయాలను నిత్యత్వపు విషయాలతో పోలుస్తూ ఒక ముగింపునిస్తున్నాడు. మనమందరమును హెచ్చరించబడునట్లు ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా ఉండలేడని చెప్పుచున్నాడు. దేవుని నోటి సృష్టి ఒకే ఒక యజమానుని కల్గి ఉన్నది. అది దేవుడే. విమోచింపబడని వ్యక్తి దీనిని ఒక విరుద్ధకోణంగా చూస్తాడు. కాని దేవుడు దీనిని ఒక హెచ్చరికగా ఇవ్వడం లేదు గాని వాగ్దానంగా ఇస్తున్నాడు. నూతన జీవితంలో ఎవరైతే మరలా తిరిగి జన్మిస్తారో ఈసృష్టినంతా సృజించిన వాని నుండి వారికి ఒక గొప్ప ఆజ్ఞ ఇవ్వబడుతుంది. అదేమిటంటే మన చుట్టూ ఉన్న విషయాలకు విలువ కాకుండా వాటినన్నింటిని సృజించిన దేవునిపైనే ఆధారపడుట.

**చివరగా**, మనము అతి జాగ్రత్తతో, మన చుట్టూ నున్న సమాజము లోకానికిస్తున్న విలువను తిరస్కరిస్తూ నిజమైన, వాక్యానుసారమైన విలువతో జీవిస్తూంటే మనము కొంత చింతగలిగి ఉంటాము. దేవుడు మన చింత

విషయంలో శ్రద్ధ వహిస్తాడని యేసు వాగ్దానం చేస్తున్నాడు. ఆయన ఆకాశ పక్షులను పోషిస్తుంటే అడవి గడ్డిని సహితము చక్కగా అలంకరిస్తుంటే ఆయన మన అవసరతలను కూడా తీరుస్తాడు. చింత అనునది మనము చూడలేని వాటిని చూస్తున్నట్లు దానికి విలువనిచ్చుటను సూచిస్తుంది. కాని విశ్వాసులమైన మనకు మనము తండ్రిగా పిలుచుకొను వానితో సరిగా గడపడం లేదని సూచన.

**మనము ఆయన రాజ్యమును ఆయన నీతిని వెదకాలి.**

మనము చనిపోయిన తరువాత జీవితాన్ని సిద్ధపరచుకోవడం మాత్రమే కాదు గాని దేవునితో సంబంధం లోనికి వచ్చుచున్నాము. దేవునితో నూతన సంబంధం కొరకు మనము తిరిగి జన్మిస్తున్నాము. పరిశుద్ధాత్ముడు మనలో నివసించుట ద్వారా మనకనుగ్రహింపబడుతున్న నూతన జీవితమది. పౌలు రోమా పత్రిక 6 నుండి 8 అధ్యాయాలలో ఈ నూతన వాస్తవికతను గురించి స్పష్టంగా చెప్పుచున్నాడు. దేవుడు ఈ లోకంలో మనకు అనుగ్రహించు వాటన్నింటిని అనుభవించునట్లు ఆయన నూతన జీవితాన్ని మనకీయలేదు గాని ఆయన రాజ్యమును, నీతిని అనుగ్రహించెను. ఆ రెండు అంశములు క్రొత్త నిబంధనలో సంపూర్ణంగా ,విపులముగా వివరించబడింది. మొదటిది నీతిగల ప్రజలు చూచునది. వారు జీవన విషయాలలో నిర్ణయాలు తీసుకొనుటలో గల తేడాలో దానిని కనుగొంటారు. ఈ విధంగా నీతిని చూచినవారు మన కొరకై విమోచనను తీసుకొను వచ్చునట్లు దేవుడు స్థాపించిన రాజ్య వ్యాప్తికి పాత్రలుగా వాడబడాలి. మన అనుదిన జీవితంలో మనం తీసుకునే నిర్ణయాలు, చేసే పనులు వెదుకుటకు అనేక నిర్వచనాలను ఇస్తాయి.

మత్తయి 6:1-7:6 లో యేసు నీతిగా జీవించుటలో ప్రత్యేకతను వర్ణించాడు."మనుష్యులకు కనబడవలెనని వారి యెదుట మీ నీతి కార్యము చేయకుండా జాగ్రత్త పడుడి; లేని యెడల పరలోకమందున్న మీ తండ్రి యొద్ద మీరు ఫలము పొందరు. కావున నీవు ధర్మము చేయునప్పుడు, మనుష్యుల వలన ఘనత నొందవలెనని వేషధారులు సమాజమందిరములలోను వీధులలోను చేయులాగున నీ ముందర బూర ఊదింపవద్దు. వారు తమ ఫలముపొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. నీవైతే ధర్మము చేయునప్పుడు, నీ ధర్మము రహస్యముగా నుండునిమిత్తము నీ కుడి చెయ్యి చేయునది నీ యెడమ చేతికి తెలియకుండవలెను. అట్లయితే రహస్య మందు చూచు నీ తండ్రి నీకు ప్రతి ఫలమిచ్చును. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు వేషదారుల వలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజమందిరములోను వీధుల మూలలోను ప్రార్థన చేయుట వారి కిష్టము! వారు తమ ఫలము పొంది యున్నారని నిశ్చయముగామీతో చెప్పుచున్నాను. నీవు ప్రార్థన చేయునప్పుడు, నీ గదిలోనికి వెళ్ళి తలుపు వేసి, రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థనచేయుము; అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు. విస్తరించి మాటలాడుట వలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు. మీరువారివలె ఉండకుడి. మీరు మీ తండ్రిని అడుగక మునుపే నీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును. కాబట్టి మీరిలాగు ప్రార్థన చేయుడి, పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడును గాక, నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరును గాక, మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము. మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములను క్షమించుము. మమ్మును శోధనలోనికి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము, మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన యెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమింపడు. మీరు ఉపవాసము చేయునప్పుడు వేషధారుల వలే దు:ఖముఖులై యుండకుడి; తాము ఉపవాసము చేయుచున్నట్టు మనుష్యులకు కనబడవలెనని వారు తమ ముఖములను వికారము చేసికొందురు; వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను; ఉపవాసము చేయుచున్నట్టు మనుష్యులకు కనబడవలెనని కాక, రహస్యమందున్న నీ తండ్రికే కనబడవలెనని, నీవు ఉపవాసము చేయునప్పుడు నీ తల అంటుకుని, నీ ముఖము

కడుగుకొనుము. అప్పుడురహస్యమందున్న చూచుచున్న నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును భూమి మీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు. ఇక్కడచిమ్మెటయు, తుప్పును తినవేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు, పరలోకమందు మీ కొరకు ధనము కూర్చుకొనుడి అక్కడ చిమ్మెటయైనను, తుప్పైనను దానిని తినివేయదు; దొంగలు కన్నము వేసి దొంగిలరు నీ ధనమెక్కడ నుండునో అక్కడనేనీ హృదయము ఉండును! దేహమునకు దీపము కన్నే కనుక నీ కన్ను తేటగా ఉండినయెడల నీ దేహమంతయు వెలుగుమయమై యుండును. నీ కన్ను చెడినదైతే నీ దేహమంతయు చీకటి మయమై యుండును. నీలో నున్న వెలుగు చీకటియైయుండినయెడల ఆ చీకటి ఎంతో గొప్పది! ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు, అతడు ఒకనిద్వేషించి యొకని ప్రేమించును; లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగానుండనేరరు. అందువలన నేను మీతో చెప్పునదేమనగా – ఏమి తిందుమో యేమి త్రాగుదమో అని మీ ప్రాణమును గూర్చియైననుయేమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి; ఆహారము కంటే ప్రాణమును, వస్త్రము కంటేదేహమును గొప్పవైనవి కావా?! ఆకాశ పక్షులను చూడుడి; అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు; అయినను మీపరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు; మీరు వాటి కంటే బహు శ్రేష్టులు కారా? ! మీలో నెవడు చింతించుట వలన తనయెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు! వస్త్రములను గూర్చి మీరు చింతపనేల? అడవి పువ్వులు ఏలాగు నెదుగుచున్నవోఆలోచించుడి. అవి కష్టపడవు, ఒడకవు, అయినను తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము వీటిలో నొకదానివలెనైనను అలంకరింపబడలేదు! నేడుండి రేపు పొయ్యిలో వేయబడు అడవి గడ్డిని దేవుడీలాగు అలంకరించిన యెడల, అల్పవిశ్వాసులారా, మీకు మరినిశ్చయముగా వస్త్రములు ధరింప చేయును గదా! కాబట్టి – ఏమి తిందుమో యేమి త్రాగుదుమోయేమి ధరించుకొందుమో అని చింతింపకుడి; అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు. ఇవన్నియు మీకు కావలెననిమీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును, నీతిని మొదట వెదకుడి అప్పుడవన్నియుమీకనుగ్రహింపబడును! రేపటిని గూర్చి చింతింపకుడి; రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును; ఏనాటి కీడుఅనాటికి చాలును.

మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు మీరు తీర్పు తీర్చు చొప్పుననే మిమ్మునుగూర్చియు తీర్పు తీర్చబడును, మీరు కొలుచు కొలత చొప్పుననే మీకును కొలువబడును. నీకంటిలో నున్న నలుసును చూచుట యేల? నీ కంటిలో దూలముండగా నీవు నీ సహోదరుని చూచి – నీ కంటిలో నున్న నలుసును తీసివేయనిమ్మని చెప్పనేలా! వేషధారీ మొదట నీ కంటిలో నున్న దూలమును తీసివేసికొనుము, అప్పుడు నీ సహోదరుని కంటిలో నున్ననలుసును తీసివేయుటకు నీకు తేటగా కనబడును.పరిశుద్ధమైనవి కుక్కలకు పెట్టకుడి, మీ ముత్యములను పందుల యెదుట వేయకుడి, వేసిన యెడల అవి యొకవేళ వాటిని కాళ్ళతో తొక్కి మీ మీద పడి మిమ్మును చీల్చి వేయును".

పై వచనములో నిజమైన నీతి విషయంలో మనకు ఇవ్వబడిన నియమము ఏమిటంటే మనము ఏమిచేసిన దేవుని కొరకే, దేవుని యందేనని ప్రేరేపణ లేని హృదయం నుండి వచ్చే ప్రతిది ఇతరులు మాత్రమే గమనిస్తారు. అదే దానికి తగిన ప్రతిఫలం. నీతినిబట్టి దానికి తగిన కార్యములు చేస్తాము. దేవుని పట్ల విధేయత దానిని అనుసరిస్తుంది.

**మొదటిది**, నీవు ఎవరికిస్తున్నావో వానికి సాధ్యమైనంత ఎక్కువివ్వమని దేవుడు చెప్పుచున్నాడు. దేవునికి ఇతరుల అవసరతలు తెలుసు నాకు ఈ రోజు, రేపు తరువాతను ఏమి అవసరమో ఆయనకు తెలుసు నేను ఆయనతో ఎక్కువ సంబంధాన్ని కలిగి ఆయన నాకిచ్చిన మంచివాటన్నిటి విషయంలో ఆయనకు లోబడుటకు ఇష్టపడితే వాటిని ఆయన రాజ్యము నిమిత్తము వినియోగించుట విషయంలో ఇతరులకు పంచు విషయంలో నన్ను నడిపించుటలో నమ్మదగినవాడవుతాడు. పరిశుద్దాత్ముడు నాలో నివసించుట చేత దేవుని నడిపింపు ద్వారా ఇవ్వడం ఒక సాధారణ

క్రమంగా మారుతుంది. కనీసం నా కుడి చేతితో ఇచ్చునది ఎడమ చేతికైనను తెలీదు. మరో మాటలో చెప్పాలంటే ఇచ్చుట నా జీవితంలో ఒక వాడకవుతుంది.

**రెండవది**, మనము ప్రార్థించునప్పుడు మనము నిజముగానే దేవునితో మాట్లాడుతున్నట్లు ప్రార్థించాలి. కొన్ని సార్లు మన ప్రార్థన వేషదారణయ్యే ప్రమాదముంది. నిజముగా దేవునితో మాట్లాడుట వంటిది కానిదయితే అది వేషధారణ కేవలం చుట్టు వున్న ప్రజలు చూడడానికైతే అది వేషధారణ, నిజమైన ప్రార్థన రహస్యముగా జరుగునదై అన్యోన్యమైనదిగా మారుతుంది. అప్పుడు దేవుడు వింటున్నాడన్న భావన వస్తుంది. నిజమైన ప్రార్థన అప్పటికే దేవుడు యెరిగిన విషయాలతో ప్రారంభమవుతుంది.

**యేసు ప్రార్థించిన విధానము మనకు ఈవిధంగా బోధిస్తుంది**.

ఎ. దేవుని సార్వభౌమాన్ని గుర్తించుట.

బి. ఆయన నామమును ఎత్తి పట్టుటను బట్టి ఆయన సార్వభౌమానికి లొంగుట.

సి. ఆయన రాజ్యమును సూచించుట

డి. ఆయన చిత్తాన్ని సూచించుట.

ఇ. ఆయన అనుదిన అనుగ్రహం కొరకు మన అవసరతలను గుర్తించుట.

ఎఫ్. మన అనుదిన చర్యగా క్షమాపణను వెదుకుట.

జి. మన అనుదిన చర్యగా క్షమించుట.

హెచ్. శోధన నుండి కాపుదలను వెదుకుట.

ఐ. దుష్టుని నుండి కాపుదలను వెదుకుట.

క్షమాపణ అనునది జీవితంలో రెండు విధాలుగా నున్నదని యేసు చెప్పుట చేత క్షమాపణ యొక్క ప్రాముఖ్యత హెచ్చించబడింది. అది పరలోకపు తండ్రిని సూచిస్తుంది గనుక అది ముఖ్యమైనది.

**మూడవది**, మనము ఉపవాసముండినప్పుడు ఉపవాసము లేనట్టే ఉపవాసముండాలి. వేషదారుల ఉపవాసన కనపడుతుంది. నిజమైన ఉపవాసం ముఖాన్ని ఆరోగ్యవంతంగా నుంచుతుంది. అది పరలోకపు తండ్రి యొద్దకు చేరి ఆయన ద్వారా ప్రతిఫలాన్ని పొందుకుంటుంది.

**చివరిది**, దేవున్ని ఇతరులకు తీర్పరిగా ఉండనీయుడి ఇతరుల మీద నీవు తీర్పరిగా మారితే అదే కొలతతో దేవుడు నిన్ను తీర్పు తీరుస్తాడు. మనము ఇతరులకు సహాయపడే ముందు మనము దానిని స్పష్టంగా చూడగలగాలి. కాని ఇప్పటికే నీవు కలిగివున్న దాని విలువ తగ్గకుండా జాగ్రత్తపడాలి.

**నేను కలిగియున్న మంచి వాటిని దేవుని రాజ్య వ్యాప్తి నిమిత్తమై వాడుతాను**.

1తిమోతి 6:17-19

నా చుట్టూ నున్న సమాజంలో హృదయ పూర్తిగా లోక విరుద్ధంగా జీవించడం కష్టమే. హృదయ పూర్తిగా అని ఎందుకంటునాన్నంటే మనం సమాజంలోనే నివశించాలి, సమాజంలో ఒక మంచి పాత్రగా వాడబడాలి. విరుద్ధంగా అని ఎందుకంటున్నానంటే నాలో యేసు ఆశించే జీవితాన్ని మెరుగు పర్చే అంశాలు కొన్ని మాత్రమే. హెబ్రీ 10:24-25లో ఇలావుంది"... సమాజముగా కూడుట మానక, ... సత్కార్యములు చేయుటకును ఒకని నొకడు పురికొల్పవలెనని ఆలోచింతము". ఆస్వాల్డ్ చాంబర్ ఇలా చెప్పుచున్నాడు. మనము ఆత్మీయంగా బద్ధకస్థులమైన పరిశుద్ధులుగా వుండగల సమర్ధులం. జీవితంలో గరుకుగా వుండే మార్గమందు నిలుచుటకు ఇష్టపడం గాని ఈ లోకంలో భద్రత గల ప్రశాంతమైన జీవితాన్నే కోరుకుంటాం. హెబ్రీ10 వ అధ్యాయంలోని ఈ వచనాలు మనం ఒకని నొకడు పురికొల్పు కోవాలని చెప్పుచున్నది. ఇవి రెండును ప్రారంభాన్ని కోరుకుంటున్నాయి - క్రీస్తు కోరుకున్న గ్రహింపు వైపు అడుగులు వేయుట ప్రారంభించుటకు మనస్సు కలిగియుండాలి కాని మన స్వంత గ్రహింపునకు కాదు.

అపొస్తలుడైన పౌలు ఈ సందిగ్ధాన్ని అర్ధం చేసుకొని 1 తిమోతి 6:17-19 లో తిమోతికి సూచనలిస్తున్నాడు. “ఇహమందు ధనవంతులైన వారు గర్విష్ఠులు కాక అస్థిరమైన ధనము నందు నమ్మిక యుంచక సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారళముగ దయచేయు దేవుని యందే నమ్మికయుంచుడని ఆజ్ఞాపించుము. వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము. రాబోవు కాలమునకు మంచి పునాది తమకొరకు వేసికొనుచు, మేలుచేయువారును, సత్ క్రియలు అనుధనముగలవారును, ఔదార్యముగలవారును, తమ ధనములో ఇతరులకు పాలిచ్చువారనై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము”.

ధనములో దాగియున్న ప్రమాదాలను గూర్చి జాగ్రత్త యని పౌలు ప్రమాదాన్ని ప్రకటిస్తున్నాడు! మనకు అది తగినదికాదు! అందు వలన ఇలా చెప్పుచున్నాడు. “ఇహమందు ధనవంతులైన వారు గర్విష్ఠులు కారాదని ఆజ్ఞాపించెను. ప్రతి ప్రజాకర్షణ ప్రకటనలు, టీ.వీ ద్వారా వ్యాపార లావాదేవిలు ప్రపంచ వ్యాప్తమైనవి గనుక మనమందరము పూర్తిగా జ్ఞాన వంతులమైన ప్రజలము.

రెండవది, ఆయన ధనము నందు నమ్మిక వుంచవద్దని హెచ్చరించు చున్నాడు. ఎందుకంటె ధనం అది కనిపిస్తున్నంత నాణ్యమైనది కాదు. ముప్పది సంవత్సరాల లోన్లు, జీవిత కాల హామీలు, నిలిచిపోయే కట్టడాలు ఇవ్వనియు సత్యాన్ని కనుమరుగుచేసే ప్రకటనలే; ఏవియు నిలిచిపోయేటట్లు కట్టబడవు.

చివరకు, ఆయన మన నిత్యత్వ నిరీక్షణకు ఈ లోక సంబంధమైన ధనము ఆధారము కాదు కనుక మన నిరీక్షణ దేవునియందే వుంచవలెనని ప్రోత్సహిస్తున్నాడు.

పౌలు దేవునికి ప్రత్యామ్నయంగా దేనికిని ప్రాధాన్యం ఇవ్వకూడదని హెచ్చరిస్తున్నాడు. రోమా 1 అధ్యాయంలో అతడు ఇలా చెప్పుచున్నాడు. 18. “దుర్నీతి చేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనత మీదను, దుర్నీతి మీదను దేవుని కోపము పరలోకము నుండి బయలు పరచబడుచున్నవి? ఎందుకనగా దేవుని గూర్చి తెలియ శక్యమైనదేదో అది వారిమధ్య విశదమైయున్నది. దేవుడు అది వారికి విశదపరచెను. ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేట పడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు”.

మరణానికి దారి తీసే ఈ “ప్రత్యామ్నాయం' సంగతేమిటి? పౌలు రోమా 1:21-25లో మరిన్ని విషయాలు చెప్పుచున్నాడు.“మరియు వారు దేవుని నెరిగియు ఆయన దేవునిగా మహిమ పరచలేదు, కృతజ్ఞతాస్తుతులు చెల్లింపను లేదు గాని తమవాదములయందు వ్యర్ధులైరి. వారి అవివేక హృదయము అంధకారమయమాయెను. తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి. వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యుల యొక్కయు

పక్షుల యొక్కయు, చతుష్పాదజంతువుల యొక్కయు, పురుగుల యొక్కయు, ప్రతిమా స్వరూపముగా మార్చిరి. ఈ హేతువు చేత వారు తమ హృదయముల దురాశలను అనుసరించి, తమ శరీరములను పరస్పరము అవమాన పరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను. అట్టివారు దేవుని సత్యమును ఆసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా స్పష్టమును పూజించి సేవించిరి. యుగముల వరకు ఆయన స్తోత్రార్హుడై యున్నాడు. ఆమెన్".

ఈ లోక సంబంధమైన కోణానికి ఆకర్షణను మనం జయించేదెలా? 1తిమోతి 6:17లో పౌలు తిమోతితో "మొదటి, దేవుని వరములన్నిటిని హత్తుకొని వాటిని ఆస్వాధించుమని పిలుపునిస్తున్నాడు, ఎందుకంటే సుఖముగా అనుభవించునట్లు మనకు ధారాళముగ దయచేయువాడు దేవుడు" యని చెప్పుచున్నాడు కాని, మనం నివశిస్తున్న ఈ పతనమైన లోకాలోచనలనుబట్టి వాగ్దానమును చెరిపి వేసుకొనకూడదని చెప్పుతూ మంచి చేయుటకు వాటిని వినియోగించుకొనుట ద్వారా ఆస్వాదించుమని చెప్పుచున్నాడు. 18వ వచనంలో ఆతడీలాగు చెప్పుచున్నాడు "మేలు చేయవలెనని వారికి ఆజ్ఞాపించుము". పౌలు 1తిమోతి5:10 లో మంచి నిర్వచనాన్ని ఇస్తున్నాడు "... పిల్లలను పెంచి, పరదేశులకు ఆతిధ్యమిచ్చి, పరిశుద్ధుల పాదములు కడిగి, శ్రమపడువారికి సహాయము చేసి..."

ఈ పనులు ఎందుకు చాలా ప్రాముఖ్యము? ఎందుకనగా యేసు తానే మత్తయి 5:16 లో ఇప్పటికే చెప్పినట్లు వారు అనుగ్రహించబడిన మంచి తనానికి ప్రతీకలై యున్నారు. "మనుష్యులు మీ సత్ క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి".

పౌలు ఇంకను కొనసాగుతూ మేలు చేయుటకు మూడు మార్గాలున్నాయని చెప్పుచున్నాడు. మొదటిది, నీకున్న మంచి వనరులను ఇతరులకు మేలు కలుగునట్లు మరల్చుట, మంచి పనుల విషయంలో ధనవంతుల మగునట్లు మనకున్నవన్ని ఇతరుల మేలునకు వాడాలి.

రెండవదిగా, మన మంచి వనరులను కొన్నింటిని వదులుకొనుట వలన వాటిని మనం మేలుకే మార్చుచున్నామని చెప్పుచున్నాడు. ఔదార్యము గలవారై యుండాలని పౌలు యేసు జీవిత, ప్రసంగాల వలన చెప్పాడు. అపొ.కా 20:35 "మీరునుఈలాగు ప్రయాసపడి బలహీనులను సంరక్షింపవలెననియు – పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యత అని ప్రభువైన యేసు మాటలు జ్ఞాపకము చేసికొనవలెననియు అన్ని విషయములలో మీకు మాదిరి చూపితినని చెప్పెను".

చివరిదిగా, నాకున్న మంచి వనరులతో మంచిని చేయుమని చెప్పిన మూడు నిర్వచనాలలో నా దృష్టిలో అతి కష్టమైనది ఏమిటంటే అది వాటిని యితరులకు పంచడం. అది నాకు అతి క్లిష్టమైందిగా కన్పిస్తుంది. ఎందుకంటే నేను ఆ వస్తువును సంపాదించడానికి చాల కష్టపడ్డాను. ఇతరులు దాని యందు ఆనందిచునట్లు ఆనందముగానే పంచుతాను. కాని వారు దానినెలా ఉపయోగిస్తారో తెలియదు కదా! వారు దానిని మురికి చేయవచ్చు, గోళ్ళతో గీర వచ్చు, లేక దానిని విరుగగొట్ట వచ్చు.

పౌలు, తన సవాళ్ళులను రెండు ముగింపులతో తిమోతికి వివరించుచున్నాడు. మొదటిగా, నీధనమును నీ నిజమైన ఇంటిలో పెట్టుబడి పెట్టుము; అందు వలన "రాబోవు కాలమునకు స్థిరమైన పునాది వేయబడునట్లు వారి ధనమును కూర్చుకొంటారు. రెండవది, నిజమైన జీవితంలో ఉంచుము, అందువలన నిజమైన జీవితాన్నే వారు కల్గియుంటారు.

క్రీస్తు జనులలో ఈవిధమైన లక్షణాన్ని చూచినప్పుడు లోకం లోను, లోకము మీదను క్రీస్తు ప్రజలు శక్తి ప్రభావం చూపుతుంది. మన జీవితంలో నున్న నిత్య విలువను మనం కోల్పోయే గొప్ప బలహీనతను కల్గియున్నాము. ఆత్మ దేవుని చేతిలో ఒక శక్తివంతమైన విమోచనాయుధముగా యుండునట్లు మనం ఎలా జీవిస్తున్నాం?

**ఆయన నీతిని నేను జీవన ప్రమాణంగా స్వతంత్రించుకోవాలి.**

మనం ఒక సమస్యను కల్గియున్నామని గ్రహించునట్లు కొండ మీద ప్రసంగంలో యేసు చెప్పిన మాటలను ఎక్కువగా చదువనక్కర్లేదు. కొంత మంది ఆయన మాటలను నీతియుక్తమైన జీవిత సూచనలుగా చెబుతారు. ఆయన అతిశయోక్తిగా మాట్లాడుటలేదు కాని ఆయన చెప్పింది చెప్పినట్లే చేయాలి. అందువలన మనం జీవించడం కష్టమౌతుంది. ఆ జీవించుట యొక్క క్లిష్టత మత్తయి 5:17 లో కనబడుతుంది. "ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలంచవద్దు! నెరవేర్చుటకేగాని కొట్టి వేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పు చున్నాను. కాబట్టి యీ యాజ్ఞలలో మిగుల అల్పమైన యొకదానికైనను మీరి, మనుష్యులకు ఆలాగున చేయ బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములోగొప్ప వాడనబడును. శాస్త్రుల నీతి కంటెను పరిసయ్యుల నీతి కంటెను మీ నీతి అధికము కాని యెడల మీరు పరలోకరాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను".

కాని అదియే యేసు మన నుండి కోరుకొనుచున్నాడు. దేవుడు ఆదాము, హవ్వ, మరియు వారి జనాంగమంతటి కొరకు రూపించిన జీవితాన్నే జీవించుటకు మానవ మతపరమైన ప్రయత్నాలు సరిపోవని ఆయన స్పష్టం చేయాలనుకొన్నాడు. కొండ మీద ప్రసంగం ఈ విధంగా చదువబడాలి. పాపము వలన చెరపబడి ఇప్పుడు వున్న జీవితపు వివరణగా చదువకూడదు కాని, ఆదియందు దేవుడు రూపించిన విధంగా, ఒక దినాన అది తిరిగి పొందుకొను విధంగా చదవాలి. ఐదవ అధ్యాయపు ముగింపు 17-20 వచనాలకు విరుద్ధమైంది.

ఆ ముగింపులో యేసు కొండ మీద ప్రసంగంలో చెప్పబడియున్న ప్రమాణాలకు అనుగుణంగా జీవించడానికి మూలమును అనుగ్రహిస్తున్నాడు. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణంగా ఉండెదరు. అనేక మంది ఈ మాటలను సవాలుగానో లేక భయంకరమైనవిగానో తీసుకుంటారని నేననుకుంటున్నాను. దేవుడు రూపించిన విధంగా జీవితాన్ని జీవించుటకు అవి ముఖ్యమైనవని నా భావన. మీ తండ్రిని పోలి యుండుడి అంటే నేను నా తండ్రి నుండి పొందుకొన్నవి నాలో ఉన్నాయని అర్థం. యేసు వలన రక్షింపబడక ముందు నా భూసంబంధమైన తండ్రియైన ఆదాము స్వభావాన్నే కల్గియున్నాను. నేను మొదటిగా కలిగివున్న స్వరూపము ఆదామును బట్టి కలిగిన పాప స్వభావము వలన చెరుపబడి పాప అధికారమందు జీవించింది కాని, ఇప్పుడు యేసు జనన, మరణ, సమాధి, పునరుత్థానముల వలన తిరిగి జన్మించాను, కనుక నా యొక్క ప్రాముఖ్యమైన అన్నివిషయాలలో పరలోకపు తండ్రి బీజాన్ని కల్గియున్నాను. 1యోహాను 3:9లో యోహాను ఇలా చెప్పాడు, "దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపము చేయడు, వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు".

ఆరవ అధ్యాయంలో, ఏడవ అధ్యాయపు ప్రారంభంలో దేవునితో మన నూతన జీవితాన్ని గూర్చి యేసు వర్ణించాడు. ఇచ్చుట, దేవునితో మాట్లాడుట, ఉపమానము వుండుట మరియు తీర్పు. 5:1-48 లో యేసు దేవుడు చూపించిన విధంగా ఆధారభూతమైన ఉదాహరణలు చెప్పాడు, మనం వాటి ప్రకారం జీవించగలం. వ్యక్తిగత మరణం వల్లనైనను, లేక ఈ భూమికి కలిగే అంతమువలన మానవ చరిత్ర అంతమగునప్పుడు ముగిసే జీవితాన్నే వర్ణించెను.

దేవుడు మనం జీవించునట్లు రూపింపబడిన జీవితం, పరిశుద్ధాత్మడు మనలో నివశించుట వలన ఇప్పుడు జీవిస్తున్న జీవితం ముగియును.

మొదటిగా, 3-12 వచనాలలో మన చుట్టూ నున్న ప్రమాణాలకంటే ఈ జీవితం ప్రత్యేకమైందని ఆయన గుర్తించాడు.

"ఆత్మ విషయమై దీనులైన వారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది.

దు:ఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు

సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించుకొందురు

నీతి కొరకు ఆకలిదప్పులుగల వారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు

కనికరము గలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు

హృదయశుద్ధి గలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు.

సమాధాన పరుచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు

నీతి నిమిత్తం హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది.

నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డ మాటలెల్ల పలుకునప్పుడు మీరుధన్యులు. సంతోషించి ఆనందించుడి పరలోకమునందు మీ ఫలము అధికమగును. వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి",

దేవునికి చెందిన ప్రజలు రకరకాలైన ఆలోచనా పద్ధతులు కలిగి యుండాలని చూపించ బడుతుంది. ఎవరైతే ఈవిధంగా ఆలోచిస్తారో, జీవిస్తారో వారు రకరకాలైన బహుమతులు (లేదా) ప్రతిఫలాలు అనుభవిస్తారు.

**వారి ఆలోచనా పద్ధతులు :**

ఎ. వారు వారి అవసరతను గుర్తిస్తారు (ఆత్మ విషయమై దీనత్వం)

బి. వారు పోగొట్టుకొనిన పరిస్థితిని బట్టి దుఖ:స్తారు.

సి. వారు దేవుని యెదుట మౌనంగా వుంటారు (సాత్వికం)

డి. వారు పరిపూర్ణులగునట్లు ఆకలి గొంటారు (నీతి కొరకు),

ఇ. వారు కనికరపడతారు

ఎఫ్. వారు పవిత్రమైన ఉద్దేశ్యాలు కలిగి యుంటారు (హృదయశుద్ధి),

జి. వారు సమాధానపరుస్తారు (సమాధానకర్తలు).

ఎచ్. వారు పరిపూర్ణులగునట్లు హింసించబడతారు (నీతి కొరకు హింసింపబడుట)

ఐ. వారు యేసుతో కల్గియున్న సంబంధాన్ని బట్టి తిరస్కరింపబడతారు (దూషింపబడి, చెడ్డ మాటలెల్ల పలుకబడతారు).

### వారి ప్రతిఫలాలు

ఎ. వారు దేవుని రాజ్యాన్ని పొందుకుంటారు.

బి. వారు దుఃఖములో ఆదరించబడతారు.

సి. భూమి వారి కనుగ్రహింపబడును.

డి. వారు తృప్తి చెందుతారు.

ఇ. వారు కనికరాన్ని పొందుతారు.

ఎఫ్. వారు దేవుని చూస్తారు.

జి. వారు దేవుని పిల్లలనబడతారు

ఎచ్. వారు ప్రవక్తలను చూచి వారి వలె నుండినప్పుడు విశ్వాసానికి తగిన ఫలాన్ని పొందుకొంటారు.

మత్తయి 5:13-20 “మీరు లోకమునకు ఉప్పయియున్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారముపొందును? అది బయట పారవేయబడి మనుష్యులచేత తొక్కబడుటకేగాని మరి దేనికిని పనికిరాదు. మీరు లోకమునకు వెలుగైయున్నారు. కొండ మీద నుండు పట్టణము మరుగై నుండనేరదు. మనుష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు కాని అది యింటనుండు వారికందరికి వెలుగిచ్చుటకై దీపస్తంభము మీదనే పెట్టుదురు. మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి. ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు.నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. కాబట్టి యీ ఆజ్ఞలలో మిగుల అల్పమైన యొకదానినైనను మీరి మనుష్యులకు ఆలాగున చేయ బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును. అయితే వాటిని గైకొని బోధించువాడెవడోవాడు పరలోకరాజ్యములో గొప్పవాడనబడును. శాస్త్రుల నీతికంటెను పరిసయ్యుల నీతికంటెను మీ నీతి అధికముకానియెడల మీరు పరలోకరాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను”.

వారు చాలా ప్రాముఖ్యమైనవారు: ఎందుకనగా వారు సత్యరాజ్యములో జీవిస్తున్నందున, వారు ఈ లోకమునకు ఉప్పును, వెలుగునైయున్నారు. వారు ఉప్పయినందున, భూమ్మీద జనులుగా జీవిస్తూనే దేవునిలో కట్టుబడి దేవుని స్వారూప్యంలోనికి ఎదగాలి. వారు దీని ప్రాముఖ్యతను గ్రహించి వారి రుచిని భద్రపర్చుకొనునట్లు హుందాగా ప్రవర్తించాలి. లేని యెడల అది తొక్కబడటానికే ఉపయోగపడుతుంది. తత్ఫలితంగా ప్రభావితం చేయబడవలసిన లోకం ఆ స్థితిలోనే వుండిపోతుంది.

వారు వెలుగైయున్నారు, కొండ మీదనున్న పట్టణము వలె వెలుగైయున్నారు. ఆ వెలుగు దూరంగా ప్రయాణిస్తున్న వారందరికి స్పష్టంగా కనబడుతుంది. వారి దీపము కుంచము క్రింద పెట్టబడరాదు. కాని అందరికి వెలుగిచ్చునట్లు దీపస్థంభము మీద పెట్టబడాలి. అందుకే మీ వెలుగు ప్రకాశింపనియ్యుడని యేసు హెచ్చరిస్తున్నాడు. అప్పుడే ఇతరులు తండ్రిని చూస్తారు. మనం ఈ లోకంలో ప్రత్యక్షతను, ఒప్పుకోలును, నిరీక్షణను ప్రకాశించాలి. లోకం మన జీవితాన్నిపరిశీలిస్తుంది కనుక అప్రమత్తంగా వుండాలి.

వారు సత్యరాజ్యంలో జీవిస్తారు. యేసు దేవుని నీతి ప్రణాళికను తీసివేయుటకు రాలేదు కాని నెరవేర్చుటకే వచ్చెను. నిజానికి, దేవుడు చెప్పినవన్నియు నెరవేరును; ఈ విషయాలను ఎవరైతే చెరిపివేయుటకు ప్రయత్నిస్తారో వారు తిరస్కరింపబడతారు. వాటిని నెరవేర్చువారు గొప్పవారు మతపరంగా, నామకార్థంగా వుండే వారి విషయంలో వారి ముగింపు గొప్పది. శాస్త్రుల నీతి కంటెను పరిసయ్యుల నీతి కంటెను మన నీతి అధికం కాని యెడల మనం పరలోక రాజ్యములోనికి ప్రవేశింపలేము. దేవుని రాజ్య జీవిత విధానం మతము బోధించినదాని కంటే గొప్పది.

21-47 వచనాలలో యేసు ఆయన స్త్రీ, పురుషులను సృజించడంలో దేవుని ఏర్పాటును వర్ణించాడు. మొదటిగా 21-26వచనాలలో వారి వ్యక్తిత్వ జీవితం గూర్చి చెప్పబడెను. “నరహత్య చేయవద్దు; నరహత్య చేయువాడు విమర్శకు లోనగునని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా.నేను మీతో చెప్పునదేమనగా-తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడువిమర్శకు లోనగును, తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును; ద్రోహి అని చెప్పువాడునరకాగ్నికి లోనగును. కావున బలిపీఠమునొద్ద అర్పణము నర్పించుచుండగా నీ మీద నీ సహోదరునికి విరోధమేమైనను కలదని అక్కడ నీకు జ్ఞాపకము వచ్చిన యెడల అక్కడ బలిపీఠము నెదుటనే నీ యర్పణము విడిచి పెట్టి, మొదట వెళ్లి నీసహోదరునితో సమాధానపడుము; అటు తరువాత వచ్చి నీ యర్పణము నర్పింపుము. నీ ప్రతివాదితో నీవును త్రోవలో ఉండగానే త్వరగా వానితో సమాధానపడుము; లేని యెడల ఒకవేళ నీ ప్రతివాది నిన్ను న్యాయాధిపతికి అప్పగించును, న్యాయాధిపతి నిన్ను బంట్రోతుకు అప్పగించును, అంతట నీవు చెరసాలలో వేయబడుదువు. కడపటి కాసు చెల్లించు వరకు నీవు వెలుపలికి రానేరవని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను”.

లోకము నరహత్యను మానవ తప్పిదాలన్నిటిలో ఘోరమైందిగా ఎంచుతుంది. కాని మానవ వ్యక్తిగత సంబంధాల విషయంలో దేవుని పిలుపు మరింత లోతైంది. కోపము తీర్పు తీర్చబడుతుంది. కోపం ద్వేషానికి, లెక్కలేనితనానికి దారి తీస్తుంది. మనం ఏవిధమైన భక్తి కార్యం చేయడానికైనా ముందు సమాధానపడుటకు జాగ్రత్త పడడం చాలా ప్రాముఖ్యం. అది త్వరగా సమస్య తీర్చేలోకంలోని న్యాయ స్థానం కంటే చాలా త్వరితమైంది.

27-30 వచనాలలో యేసు దేవుడు ఉద్దేశించిన లైంగిక సంబంధాలను గురించి వర్ణిస్తున్నాడు. “వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారుగదా; నేను మీతో చెప్పునదేమనగా-ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును; నీ కుడి కన్ను నిన్ను అభ్యంతరపరచిన యెడల దాని పెరికి నీయొద్దనుండి పారవేయుము; నీ దేహమంతయు నరకములో పడవేయబడకుండ నీ అవయవములలో నొకటి నశించుట నీకు ప్రయోజనకరముగదా. నీ కుడి చెయ్యి నిన్నభ్యంతర పరచిన యెడల దాని నరికి నీ యొద్ద నుండి పారవేయుము; నీ దేహమంతయునరకములో పడకుండ నీ అవయవములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనము గదా.

లోకము వ్యభిచారము అన్ని విషయాలలో బహు చెడ్డదని తలంచుతుంది. కాని లైంగిక సంబంధాల విషయంలో యేసుని దృక్పధం బహులోతైనది. వేరే స్త్రీ పట్ల కామదృష్టి దేవుని ప్రణాళికను చెరుపుతుంది. అందువలన కన్ను జాగ్రత్త, లేదా దానిని పెరికివేయండి. చేతి పనులు జాగ్రత్త లేదా దానిని నరికివేయండి. వాస్తవానికి కంటిని లేక

చేతిని తీసివేసుకోవడం పరిష్కారమైతే, యేసు రెండు కళ్లను, చేతులను తీసివేసుకోమని చెప్పేవాడు. కాని, ఆ నిదర్శనాలు దేవుడు పురుషులకు, స్త్రీలకు మధ్య నుంచిన ప్రాముఖ్యతను బలంగా చెప్తుతుంది. స్త్రీ, పురుషుల వైవాహిక బంధం ఏర్పడే వరకు మనస్సులోను, కార్యాలలోను పవిత్రంగా ఉండునట్లు రూపించబడ్డారు.

31-32 వచనాలలో యేసు స్త్రీ పురుషులకు మధ్యనున్న వైవాహిక బంధాన్ని గూర్చి మరింత ప్రత్యేకంగా చెప్పుచున్నాడు. "తన భార్యను విడనాడు వాడు ఆమెకు పరిత్యాగ పత్రిక యియ్యవలెనని చెప్పబడియున్నది గదా, నేను మీతో చెప్పునదేమనగావ్యభిచారకరణమును బట్టి గాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు, విడనాడబడిన దానిని పెండ్లాడు వాడు వ్యభిచరించుచున్నాడు".

ఆది.కా. 2:18-24 మరియు దేవుడైన యెహోవా - నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు. వానికి సాటియైన సహాయమును వాని కొరకు చేయుదు ననుకొనెను. దేవుడైన యెహోవా ప్రతి భూజంతువును ప్రతి ఆకాశపక్షిని నేల నుండినిర్మించి, ఆదాము వాటికి ఏ పేరు పెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవము గల ప్రతి దానికి ఆదాము ఏ పేరు పెట్టెనో ఆ పేరు దానికి కలిగెను. అప్పుడు ఆదాము సమస్త పశువులకును ఆకాశపక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను. అయినను ఆదామునకు సాటియైన సహాయము అతనికి లేక పోయెను. అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢ నిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాసంముతో పూడ్చి వేసెను. తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదామునొద్దకు తీసికొనివచ్చెను. అప్పుడు ఆదాము ఇట్లనెను. నా యెముకలలో ఒక యెముక - నా మాంసములో మాంసము ఇది నరుని నుండి తీయబడెను గనుక నారి అనబడును. కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును. వారు ఏక శరీరమైయుందురు".

దేవుడు చూపించిన వివాహ బంధము చాలా గట్టిది, అయితే దానిని వ్యభిచారము(లేక మరణము) మాత్రమే ఆ ఏకత్వాన్ని పగుల గొడుతుంది. అప్పుడది బలవర్ధకమై విడాకులకు దారితీస్తుందని యేసు చెప్పుచున్నాడు.

మత్తయి 5: 33–37 " మరియు నీవు అప్రమాణము చేయక నీ ప్రమాణములను ప్రభువునకు చెల్లింపవలెనని పూర్వీకులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా. నేను మీతో చెప్పునదేమనగా - ఎంత మాత్రము ఒట్టు పెట్టు కొనవద్దు. ఆకాశము తోడన వద్దు. అది దేవుని సింహాసనము, భూమి తోడనవద్దు అది ఆయన పాదపీఠము, యెరూషలేము తోడన వద్దు, అది మహారాజు పట్టణము నీ తలతోడని ఒట్టు పెట్టుకొనవద్దు. నీవు ఒక వెండ్రుకనైనను తెలుపుగా గాని నలుపుగాని చేయలేవు. మీ మాట అవునంటే అవును, కాదంటే కాదు అని యుండవలెను; వీటికి మించునది దుష్టుని నుండి పుట్టునది".

సంబంధాలలో నమ్మకత్వముండునట్లు యేసు చెప్పు మాటలు తగినవి, నీవెవరివని నీవనుకొనుచున్నావు? నీవు దేనినైనను సీరియస్ గా తీసుకొననప్పుడు ఒకరితో మరియొకరి సంబంధాలు బహుగా పాడవుతాయి. ఏవిషయములను నీవు ఆధీనపరచు కోలేకపోతున్నావో ఆ విషయాలపై, ఆ సమయాలపై నా సార్వభౌమాధికారాన్ని కలిగియుండునట్లు నాతో నిబంధన చేయుమని ప్రభువు పిలుపునిస్తున్నాడు.

ఈ లోకము ఒకరి ఒట్టును నిజమైనదిగాను, ఒక గట్టి ఒప్పందంగాను పరిగణిస్తుంది. కాని దేవుడు మానవునికి ఆ విధమైన అధికారాన్ని ఇవ్వలేదు. మానవుడు తాను ఒట్టు పెట్టుకొనిన రీతిగా చేయునట్లు పరిస్థితులను స్వాధీనపరచుకోగలడో లేదో, అతడు ఆ సమయానికి బ్రదికి యుంటాడో లేదో తెలియదు. అందు వలన ఏ మాత్రం

ఒట్టు పెట్టుకొనవద్దు, పరలోకం మీదనో, భూమి మీదనో, యెరూషలేము మీదనో, లేక నీ స్వంత తల తోడనో ఒట్టు పెట్టుకొనవద్దు. అందును బట్టి మీ మాట అవునంటే అవును, కాదంటే కాదు అన్నట్లు ఉండవలెను.

38-42 వచనాలలో యేసు తగాదాలను పట్ల ఎలా వ్యవహరించాలో వర్ణిస్తున్నాడు. మనకు తెలిసిన వారి నుండో, తెలియని వారి నుండో గొడవలు వస్తాయి, కాని అవి జీవితంలో ఒక భాగమే. "కంటికి కన్ను, పంటికి పల్లు అని చెప్పబడిన మాట మీరు విన్నారుగదా. నేను మీతో చెప్పునదేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడి చెంప మీద కొట్టువాని వైపునకు ఎడమచెంప కూడ త్రిప్పుము. ఎవడైన మీ మీద వ్యాజ్యెము వేసి నీ అంగీ తీసుకొనగోరిన యెడల వానికి నీపై వస్త్రము కూడ ఇచ్చివేయుము. ఒకడు ఒక మైలు దూరము రమ్మని నిన్ను బలవంతము చేసిన యెడల, వానితో కూడ రెండు మైళ్లు వెళ్ళుము నిన్ను అడుగువానికిమ్ము నిన్ను అప్పు అడుగ గోరు వాని నుండి నీ ముఖము త్రిప్పుకొనవద్దు".

ఈ లోకము ప్రతీకారము అంగీకారయోగ్యమైనదని, తప్పక ఉండాలని భావిస్తుంది. కాని దేవుడు నీ జీవితంలో దుష్టులైనవారి విషయంలో జోక్యం కలుగజేసుకొంటాడు. కనుక దాడికి దిగవద్దు. వాస్తవానికి మనం కొన్నింటిని ఇవ్వాలి. నీ చెంప, నీ అంగీ, నీ సమయం, నీ ప్రయత్నం ఇవ్వాలి, ఇవ్వాలి, ఇవ్వాలి! ప్రతి సమయముందును అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనుటకు భయపడవద్దు.

మత్తయి 5: 43-47 "నీ పొరుగువాని ప్రేమించి, నీ శత్రువును ద్వేషించుమని చెప్పబడిన మాట మీరు విన్నారుగదా; నేను మీతో చెప్పున దేమనగా మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును హింసించు వాని కొరకు ప్రార్ధన చేయుడి. ఆయన చెడ్డవారి మీదను మంచి వారి మీదను తన సూర్యుని ఉదయింపచేసి నీతి మంతుల మీదను అనీతిమంతుల మీదను వర్షము కురిపించుచున్నాడు. మీరు మిమ్మును ప్రేమించువారినే ప్రేమించినయెడల మీకేమి ఫలము కలుగును? సుంకరులను ఆలాగు చేయుచున్నారు గదా. మీ సహోదరులకు మాత్రము వందనము చేసిన యెడల మీరు ఎక్కువ చేయుచున్నదేమి అన్యజనులును ఆలాగు చేయుచున్నారు గదా." ఈ వచనాలలో యేసు మనకు గొడవలను కలుగజేసే మనుష్యుల విషయంలో ఎలాప్రవర్తించాలో వర్ణిస్తున్నాడు.

ఈ లోకము మనం ఎరిగియున్న వారినే పట్టించుకోవాలని భావిస్తుంది. కాని దేవుని వ్యక్తిగత మాదిరి దానికి విరుద్ధమైంది. శత్రువును ప్రేమించాలి, శత్రువు గురించి ప్రార్ధించాలి. పరలోకపు తండ్రి కుమారులుగా వుండాలి. ఆయన మంచితనం భూమి యందంతటా వ్యాపించాలి. మంచి, చెడు రెండును ఇదే లోకంలో నున్నాయి, కనుక ఆయన ప్రేమను పొందుకోవాలి. అందరిని ప్రేమించి పలకరించు, ప్రత్యేకించి ఏవిధమైన స్వలాభం లేనప్పుడు కూడా అలానే ప్రవర్తించు.

48వ వచనంలో యేసు ఈ జీవితము మన కెందుకు అనుగ్రహింపబడిందో ఆ ప్రాముఖ్యమైన విషయాన్ని తెలియచేస్తున్నాడు. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండాలి. ఈ విధంగా జీవించుట సాధ్యమగునట్లు దేవుడు ఆయన పిల్లలకు నూతన జన్మనిచ్చాడు వారి తండ్రి పూర్ణుడైనట్లు, వారు ఆయనకు వలె పరిపూర్ణులగునట్లు రూపించబడ్డారు.

### పౌలు మాటలలో

ఎఫెసీ 4:17-6:9 లో పౌలు పరిశుద్ధాత్మ చేత ప్రేరేపించబడి ఇదే జీవితాన్ని గురించి వర్ణించెను. మొదటిగా 4:17-5:7లో యేసు చెప్పిన విధంగానే మనమున్న పరిస్థితులు ప్రతికూలమైనవి.

“కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరిక మీదట నడుచుకొనవలదని ప్రభువు నందు సాక్ష్యమిచ్చుచున్నాను. వారైతే అంధకారమైన మనస్సు గలవారై తమ హృదయ కాఠిన్యము వలన తమలో నున్న అజ్ఞానము చేత దేవుని వలన కలుగు జీవములో నుండి వేరు పరచబడినవారై తమ మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు. వారు సిగ్గులేనివారై యుండి నానావిధమైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మును తామే కాముకత్వమునకు అప్పగించుకొనిరి. అయితే మీరు యేసును గూర్చి విని, ఆయన యందలి సత్యము ఉన్నది ఉన్నట్టుగానే ఆయన యందు ఉపదేశింపబడిన వారైనయెడల, మీరాలాగు క్రీస్తును నేర్చుకొన్నవారు కారు. కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదులుకొని మీ చిత్త వృత్తి యందు నూతన పరచబడినవారై నీతియు యదార్థమైన భక్తియుగలవారై దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను. మనము ఒకరినొకరము అవయవములైయున్నాము గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడును తన పొరుగువానితో సత్యమే మాటలాడవలెను. కోపపడుడి గాని పాపము చేయకుడి. సూర్యుడు అస్తమించు వరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి, దొంగిలువాడు ఇక మీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలుకలుగు నిమిత్తము తన చేతులతో మంచి పని చేయుచు కష్టపడవలెను! వినువారికి మేలు కలుగునట్లు అవసరమును బట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీనోట రానియ్యకుడి. దేవుని పరిశుద్ధాత్మను దు:ఖపరచకుడి, విమోచన దినము వరకు ఆయన యందు మీరు ముద్రింపబడియున్నారు. సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకనియెడల ఒకడు దయ కలిగి కరుణాహృదయులై క్రీస్తు నందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.

కావున మీరు ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకొనుడి. క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళ వాసనగా ఉండుటకు మన కొరకు తన్ను తాను దేవునికి అర్పణముగాను బలిగాను అప్పగించుకొనెను, అలాగుననే మీరును ప్రేమ కలిగినడుచుకొనుడి. మీలో జారత్వమే గాని, యేవిధమైన అపవిత్రతయే గాని, లోభత్వమే గాని, వీటి పేరైనను ఎత్తకూడదు. ఇదే పరిశుద్ధులకు తగినది. కృతజ్ఞతావచనమే మీరుచ్చరించవలెను గాని మీరు బూతులైనను, పోకిరి మాటలైనను సరసోక్తులైనను ఉచ్చరింపకూడదు. వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైయున్న లోభియైనను, క్రీస్తు యొక్కయు దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును. వ్యర్థమైన మాటల వలన ఎవ్వడును మిమ్మును మోసపరచనియ్యకుడి. ఇట్టి క్రియల వలన దేవుని ఉగ్రత అవిధేయులైన వారి మీదికి వచ్చును గనుక మీరు అట్టివారిలో పాలివారై యుండకుడి”.

మనము మన చుట్టూ నున్న లోకమువలె జీవించలేదు. మన తండ్రియైన ఆదాము నుండి ఆలోచనా పద్ధతిని స్వతంత్రించుకొన్నాము. ఆ ఆలోచనేమిటంటే, అంధకారము, దేవుని ఆలోచనా విధానమునుండి తప్పిపోవుట, వివేచన లేక పోవుట, విచ్చల విడిగా సుఖాన్ని అనుభవించుటకు ప్రాధాన్యత చూపుట. మనం క్రీస్తును చేరటము దీనికి అనుమతించదు. నిజమైన నీతిని, పరిశుద్ధతను కలిగి దేవుని వలె ఉండుటకు నూతన సృష్టియై యుండాలి.

మనం ఆయన కుమారుడైన యేసు వలె నుండుటకే సృష్టించబడ్డాము. క్రీస్తు మిమ్మును ప్రేమించి అర్పణముగాను, బలిగాను అప్పగించుకొనినట్లే మీరును ప్రేమ కలిగి నడుచుకోవాలి.

పౌలు ఐదవ అధ్యాయపు మిగిలిన భాగంలో మరియు ఆరవ అధ్యాయపు మొదటి భాగంలో కొండ మీద ప్రసంగంలో యేసు మాటలను పోలిన వాటిని మాట్లాడాడు. ఈ నూతన జీవితము దాని చుట్టూనున్న లోకంపై ప్రభావం చూపుతుంది. 5:8-17 దేవుడు పురుషుని, స్త్రీని సృజించుటలో 5:18-6:9, వ్యక్తిగత సంబంధాలలో, వైవాహిక

సంబంధాలలో, 5:22-33, కుటుంబసంబంధాలలో 6:1-4, వ్యాపారస్థలాలలో 6:5-9 దేవుని ప్రణాళికను కనబరుస్తుంది.

ఈ వచనాలలో నుండి ఎంతో తెలుసుకోవచ్చు గాని, స్పష్టమైన వాటిని, అస్పష్టమైన వాటిని రెండిటిని కొన్నింటి ప్రాముఖ్యమైన ముగింపులను గట్టిగా చెప్పనివ్వండి. ఒకటి, ఈ జీవితం యేసు వలన అనుగ్రహింపబడింది. మరణించుట, సమాధి చేయుట, పునరుత్థానము ఆయనతో కలసి మన జీవితాలలో లేకుండా మనము నూతన జీవితాన్ని జీవింపలేము. ఆ మర్మాన్ని నికోదేము కు వివరించారు - యోహాను 3:4-9 "అందుకు నికోదేము - ముసలివాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు. రెండవమారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింపగలడా అని ఆయనను అడుగగా యేసు ఇట్లనెను. ఒకడు నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది. మీరు క్రొత్తగా జన్మింపవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు. గాలి తన కిష్టమైన చోటను విసరును, నీవు దాని శబ్దము విందువేగాని అది యెక్కడ నుండి వచ్చునో యెక్కడికి పోవునో నీకు తెలియదు. ఆత్మ మూలముగా జన్మించిన ప్రతివాడును ఆలాగే యున్నాడనెను. అందుకు నికోదేము, ఈ సంగతులు యేలాగు సాధ్యమని ఆయనను అడుగగా

రెండవదిగా, ఇది మన చుట్టూనున్న లోకంలో ఒక దానితోనైనను పొందికలేని జీవితము. మానవ సంబంధాలన్నియు మారినాయి. దీనత్వము వాటన్నిటికి కేంద్ర విలువ. అందుకే పౌలు ఇలా చెప్పుచున్నాడు. క్రీస్తు నందలి భయముతో ఒకని నొకడు లోబడి యుండుడి. అలాగే అంతరంగిక సంబంధాల మర్మము కన్పిస్తుంది. భర్తలు వారి భార్యలను వారి సొంత శరీరాలవలె ప్రేమించాలి. భార్యలు వారి భర్తలకు ఆనంద పూర్వకమైన గౌరవాన్ని చూపాలి. పిల్లలు వారి తల్లిదండ్రులకు గౌరవాన్ని, విధేయుతను కనబర్చాలి. సంత వీధులలోని సంబంధ బాంధవ్యాల పరిస్థితి తారుమారయ్యింది. యజమానులు వారి దాసులను గౌరవంగా చూడాలి, అలాగే దాసులును ప్రభువే వారికి యజమానుడైనట్టు వారి యజమానులను అంతే గౌరవంగా చూడాలి.

మూడవదిగా, ఇదంతయు మనమే ఎన్నుకోవాలి. ఈ విధమైన జీవిత సామర్థ్యము దేవుడు తన కుమారుని ద్వారాను, కుమారునిలో కనుగొనబడిన రక్షణ యందు విధేయత చూపిన వారిలో ఆయన ఆత్మనుంచుట ద్వారాను కలుగుతుంది. కాని దానికోసం కొంత పని జరగాలి. పౌలు ఇలా చెప్పాడు, రోమా 6:11-14 "ఆటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తు యేసు నందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి. కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి మరియు మీ అవయమవములను దుర్నీతి సాధనములగా పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతులలో నుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి, మీ అవయములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి. మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు గనుక పాపము మీ మీద ప్రభుత్వము చేయదు". మనకివ్వబడిన నీతిని గూర్చి, యేసు స్వంత మాటలను వివరంగా చెప్పుట వలన ఈ అధ్యాయమును ముగించాలను కుంటున్నాను. ఆ నీతిని మనం వెంటాడాలి.

## అది వెంటాడవలసిన నీతి

యేసు మత్తయి 7:7-8 లో మనం వెంటాడాల్సిన నీతిని గూర్చి మాట్లాడుతూ కొండ మీద ప్రసంగాన్ని ముగించాడు."అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరుకును, తట్టుడి మీకు తియ్యబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదుకువానికి దొరుకును, తట్టువానికి తీయబడును. మీలో ఏ మనుష్యుడైనను తన

కుమారుడు తన్ను రొట్టెను అడిగినయెడల వానికి రాతి నిచ్చునా? చేపను అడిగినయెడల పామునిచ్చునా? మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచియీవులనియ్యనెరిగి యుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటే ఎంతో నిశ్చయముగా మంచి యీవులనిచ్చును. కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో అలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునై యున్నది".

ఈ నీతిని వెంటాడుతూ దాని కనుగుణంగా జీవన విధానాన్ని కట్టుకొను వారికి దేవుడు తన సన్నిధిని నడిపింపును అనుగ్రహిస్తాడు. తలుపు తెరవబడుతుంది, అడిగినవాడు పొందుకొంటాడు, వెదకిన వాడు కనుగొంటాడు. మనం ప్రేమించినవారికి మనమే మంచి ఈవులనిస్తుండగా మరి దేవుడెంతగా ఇస్తాడో ఊహించండి, ఇదంతయు ఈ సారాంశాన్ని ఇస్తున్నాయి. ఇతరులు మీకు చేయవలెనని కోరుకొనినవి మొదట మీరు వారికి చేయుడి.

13-14 వచనాలలో యేసు హెచ్చరిస్తున్నాడు. "ఇరుకు ద్వారమున ప్రవేశించుడి, నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమైయున్నది, దాని ద్వారా ప్రవేశించు వారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే". తక్కువ మంది నడిచే మార్గమందే నిలియుండుడి ఎందుకంటే నాశనమునకు ద్వారము విశాలమైంది, అనేకులు ప్రవేశించేది. జీవమునకు పోయేది ఇరుకును, ఒంటరిది.

15-23 వచనాలలో ఆయన మరి రెండు హెచ్చరికలిస్తున్నాడు. "అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్త పడుడి వారు గొఱ్ఱెల చర్మములు వేసికొని మీ యొద్దకు వత్తురు కాని లోపల వారు క్రూరమైన తోడేళ్లు వారి ఫలముల వలన మీరు వారిని తెలిసికొందురు. ముండ్లపొదలలో ద్రాక్షపండ్లనైనను పల్లేరు చెట్లను అంజూరపు పండ్లనైనను కోయుదురా? ఆలాగుననే ప్రతి మంచి చెట్టు మంచి ఫలములు ఫలించును పనికిమాలిన చెట్టు కాని ఫలములు ఫలించును మంచి చెట్టు కానివలములు ఫలింప నేరదు. మంచి ఫలములు ఫలింపని ప్రతి చెట్టు నరకబడి అగ్నిలో వేయబడును! కాబట్టి మీరు వారి ఫలముల వలన వారిని తెలిసికొందురు. ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి ప్రభువా ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్ట లేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా అని చెప్పుదురు! అప్పుడు - నేను మిమ్మును ఎన్నడును ఎరుగను అక్రమము చేయువారలారా నాయొద్ద నుండి పొండని వారితో చెప్పుదును".

ముందు జాగ్రత్తతో కూడిన ఆయన హెచ్చరిక స్పష్టమైనది, మోసగాళ్ళ గురించి జాగ్రత్తగా నుండుడి, మోసము రెండు రకాల గుంపుల నుండి వస్తుంది. ఒకటి, మతనాయకులుగా చెలామణి అయ్యే ప్రజల నుండి వస్తుంది. కాని అనేకులు గ్రహించలేని రీతిగా నాశనం చేయుట వారి గురి. ప్రమాదకరమైన ప్రజలు తొందరగానైనా లేక ఆలస్యముగానైనా వారి జీవిత ఫలాన్ని బట్టి తెలియపరచబడతారు. కాని ప్రమాదము నిజమైన అనుచరులుగా కనబడే ప్రజల నుండి కూడా వస్తుంది. నిన్ను నీవు కాపాడుకోవటానికి, దేవుడు తన పిల్లల కోసం రూపించిన జీవితంలో పరిణితిని కలిగియుండుటకు ఆయన చిత్తం జరిగించు వారికొరకు చూడుము. ఆయన చిత్రాన్ని జరిగించుటకు చూచువారు ఆయన్ని ఎరిగిన వారు.

24-27 వచనాలలో యేసు తన పిలుపును ముగించుచున్నాడు. "కాబట్టి యీ నా మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధి మంతుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటి మీద కొట్టెను గాని దాని పునాది బండ మీద వేయబడెను. గనుక అది పడలేదు. మరియు యీ నా మాటలు విని వాటిచొప్పున చేయని ప్రతివాడును ఇసుక మీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని

పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటి మీద కొట్టెను, అప్పుడది కూలబడెను. దాని పాటు గొప్పదని చెప్పెను".

అభ్యాసమనే బండ మీద కట్టుకొనుట చేత జ్ఞానముగా కట్టుకొనుము. దేవుని వాక్యము విని దానిని అభ్యాసములో పెట్టుము. నీవు దానిని చేస్తే నీవు తుఫానులో కాపాడబడతావు. అభ్యాసమను పునాది లేని వాని జీవితము కూలిపోతుంది.

# అధ్యాయము – 8

## నూతన సంఘములను స్థాపించుట

నాకు వయస్సు వచ్చినప్పటి నుండి సంఘములను స్థాపించుటయందు గడిపితిని. అమెరికా దేశస్థులు సుళువుగా చేయుపనికి చిక్కులు పెట్టుకొనుట విపరీత చర్యగా ఒప్పుకొనుచున్నాను. యునైటెడ్ స్టేట్స్ సంఘములో పుట్టి పెరిగిన వారిలో అనేకులు నూతన సంఘ స్థాపనను చూడకపోవడమే యిందుకు కారణమని నేను నమ్ముచున్నానని నన్నెరిగిన మీరు గ్రహించాలని కోరుచున్నాను. కొంచెం గొప్పగా చెప్పుకోవాలంటే మంచి ప్రణాళికతో నిర్వహించబడే ఆరాధనా కార్యక్రమానికి ప్రజలను ఒక స్థలము నుండి మరియొక స్థలమునకు తరలించడాన్ని చూస్తాము. యితర దేశాలలో సంఘనాయకులు సంఘములను స్థాపించుటను గూర్చి మాట్లాడుతున్నప్పుడు ఈవిధమైన చర్యలు కనబడుట బహు అరుదు.

అయితే ఈ మధ్య కాలంలో ఒక ప్రాశ్చాత్యేతర సహచరుడు వారి ప్రాంతంలోని సంఘ స్థాపన విధానమును గూర్చి మాట్లాడినప్పుడు, అందుగల సరళత నా హృదయాన్ని తాకినది. ఒక్క మాటలో చెప్పాలంటే సంఘ స్థాపన అనునది ఒక తీర్మానము! ప్రపంచవ్యాప్తంగా సంఘములను స్థాపించినవారిని కలుసుకొనే అవకాశము నాకు లభించినది. కొందరైతే వేల సంఘములను స్థాపించే మహోద్యమములో కేంద్ర స్థానములో ఉన్నారు. ఈ నాయకులలో అన్ని రకాల మనుష్యులు ఉన్నారు. కొందరు అత్యున్నతమైన విద్యనభ్యసించినవారు, మరికొందరు చదవడం రానివారు. కొందరు ధనవంతులైతే మరికొందరు పెద్ద ఆస్థులేవీ లేకుండ తమకు, తమ కుటుంబానికి మాత్రమే సరిపడ వనరులు కలవారు. వారికున్న సహజ తలాంతులు క్రోడీకరించుటకు అసాధ్యమైనంత వైవిధ్యముగా ఉన్నవి. అయితే వారందరిలో కనబడే ఒక సహజ లక్షణమేమిటంటే, యేసు క్రీస్తు సంఘము ఎదిగి, విస్తరించడానికి సృష్టించబడినదని వారు నమ్ముచున్నారు. ఒకే వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు కనబడుతున్నా వారి పద్ధతులు వారివలే వైవిధ్యభరితమైనవి. ఇతరులను ప్రభావితం చేయు వారిగా వుండుటకు గల రహస్యం వారి నమ్మకాలే. ఒకటి, దేవుడు ఈ లోకములో ఏకార్యముచేసినా, ఆయన క్రీస్తు యొక్క ప్రజలందరి ద్వారా చేయును. క్రీస్తు శరీరమునకున్న గల వైవిధ్యం భూమి మీద మరి దేనికిని లేదు. మరియు సంపూర్ణతలోనుండి, పరిపూర్ణ కృప ప్రతి మనుష్యులలోనికి విడుదల చేయబడుచున్నది.

రెండవదిగా, ఈ ప్రపంచములో దేవుడు క్రీస్తు జనుల ద్వారా చేయబోవు ప్రతి కార్యమును ప్రప్రధమముగా వికేంద్రీకరించబడిన నిర్మాణము ద్వారా చేయును. ఈ నాయకులలో అనేకులు ఈ విషయాన్ని అంగీకరించలేని స్థితిలో ఉన్నప్పటికి, వారి పరిచర్యాజీవితము ఈవిధముగానే యున్నది. మనము దృష్టించగల క్రైస్తవుల ప్రతి సంబంధము విడుదల చేయబడియున్న దేవుని ప్రజల శక్తిని బట్టి ప్రోత్సాహించబడిన నాయకులు ఈ పని జరిగించెదరు. వారి సంఘము ఎంత పెద్దదైనప్పటికిని మందిర నిర్మాణము లేదా సభ్యుల సంఖ్యతో నిమిత్తము లేకుండా, వారెల్లప్పుడూ సువార్త అందనివారిని గూర్చిన చింతన కలిగియుండెదరు.

నా సహచరుడు అనుసరించు విధానము ఎంత సులువైనదో అతని మాటలలో వినినప్పుడు మరియొకసారి ఆశ్చర్యానికి లోనయ్యాను. ముందుగా చెప్పబడిన నమ్మకముల అన్వేషణలో నా సహచరుడు కొన్ని వందలమంది ఇతరులను నూతన సంఘాలను స్థాపించుటలో ఏడు సూత్రాలను గ్రహింపచేసి ఆచరించుటకు నడిపించుచున్నాడు.

ప్రధమముగా, ప్రతి సంఘ స్థాపన ప్రార్థనతో ప్రారంభమగుచున్నది. సంఘ స్థాపన పద్ధతి వెనుక ప్రార్థన పునాదిగాను,శక్తిగాను ఉండుటలో మూడు విషయాలు యిమిడియున్నవి. ఈ పరిచర్యలో ఈ మూడు విషయాలు వాస్తవముగా ప్రార్థనను శక్తివంతముగా మార్చుచున్నవని నేను నమ్ముచున్నాను.

ఒకటి, వారి ప్రార్థన దర్శనముతో కూడినది. నా యొక్క ఉద్దేశమేమనగా వారు నూతన సంఘమును ఎక్కడ స్థాపించాలని దేవునిని అడిగి ఆయన యొద్ద నుండి జవాబు కొరకు వేచియుండెదరు. వారు ప్రార్థనలో దేవుని జవాబు కొరకు వేచియుండుట మాత్రమే కాక, ప్రజలు విధేయులు కాక మునుపు ఆయన చేయబోవు కార్యము కొరకు ఎదురు చూచెదరు.

రెండు, వారి ప్రార్థన గురి కలిగినది. వారి మనసులలో సువార్త సాక్ష్యము అవసరమున్న స్థలములను కలిగియుండెదరు. సంఘము మరియు వారు దేవుని పనిముట్టులని వారిని ఒకరు ఒప్పించనవసరం లేదు. కనుక సంఘ స్థాపనకొరకు దేవుని ఉద్దేశము ఏ స్థలము మీద ఉన్నదని వారు విశ్వసిస్తారో ప్రార్థన చేయునప్పుడు ఆ స్థలము మరియు పరిసర ప్రాంతముల మీద ప్రత్యేక దృష్టి నిలిపెదరు. కార్యాచరణలో కూడా వారు యెరిగియున్న ప్రతి పద్ధతిని అనుసరించెదరు. ప్రార్థన కూడికలు, ప్రతి గృహమును దర్శించి వారి ప్రత్యేక ప్రార్థన అవసరతలు అడిగి తెలుసుకొనుట, మొదలగునవి. అయినను తమ లక్ష్య సాధనకు ఎల్లప్పుడు ప్రార్థనయందు దేవుని మీద ఆధారపడెదరు.

మూడు, వారి ప్రార్థన నిరీక్షణ కలిగినది. వారి విధేయత ద్వారా దేవుడు తన కొరకు ప్రజలను సమకూర్చును. ఏస్థలములోనైతే సువార్తను గూర్చిన సాక్ష్యము లేదో ఆ స్థలములో దేవుడు క్రీస్తు సంఘమును స్థాపించును. ధనము, నాయకత్వము, అవకాశము మొదలగువాటిని ఆయన ఇస్తాడు.

ఈ విధమైన ప్రార్థన కొన్ని ప్రాముఖ్యమైన పనులు చేయునట్లు మీరు గ్రహించాలని కోరుచున్నాను. అది వారి దృష్టిని వారిమీద నుండి తీసివేస్తుంది. విశ్వములో మానవుడు తానే కేంద్రమన్న అనుభూతి సహజముగా జరుగుటలేదు. సామూహిక జీవితమైన సంఘములలో కూడా ఇటువంటి ఉద్దేశము వ్యక్తమగుచున్నది. అందుచేత, లోకములో సంఘముగా జీవించుచున్న మనము లోకమువైపు చూచినప్పుడు తేలికగా 'అభివృద్ధి' అనే వలలో చిక్కుకొనెదము. క్రొత్త భవనాలు, క్రొత్త గృహోపకరణాలు, మంచి లైటింగ్, మంచికార్యక్రమాలు, చక్కగా రూపుదిద్దబడిన సామాగ్రి మొదలగునవన్నీ అనేక సంఘముల యొక్క సమయము మరియు శక్తి వినియోగములో ప్రాముఖ్యతను సంతరించుకొనును. ఫలితంగా మనకు తెలియకుండానే మనము ఉద్దేశించకూడనిదే ఉద్దేశించెదము, లక్ష్యాలు మారిపోవును, మన యొక్క శక్తి వనరులను అధికముగా మన కొరకు వినియోగించుకొనెదము.

ఇంకా, ఇటువంటి ప్రార్థన వారు తమ సాక్ష్యము మరియు జీవితాల ద్వారా దేవునికి విధేయులగుటకు దృష్టిని మరల్చును. అందువలన నూతన జన్మ అనుభవము ద్వారా చీకటి రాజ్యము నుండి వెలుగు రాజ్య సంబంధులగుట అను ప్రాథమిక సత్యమును ప్రజలు గ్రహించుటకు మనము తోడ్పడెదము. ఆయన కృపను గూర్చిన కధనాన్ని లోకముకు తెలియజేయుటలో దేవుడు మొదట మన జీవితాలను వాడుకొనును. మన వ్యక్తిగత విద్యార్హతలు మన ఉద్యోగాలు ఇందుకు పెద్దగా ఉపకరించవు. దేవుడు తనకు విధేయులైన పిల్లలందరి ద్వారా వారి పరిసరాలలో తన కార్యము జరిగించును. వారి వ్యక్తిగత ఎదుగుదల, వైవాహిక అభివృద్ధి, కుటుంబములు మరియు క్రైస్తవ సంబంధాల వంటి వాటి ద్వారా దేవుడు లోకానికి ఆయనను ప్రత్యక్షపరచుకొనును. వారి జీవితానికి కారణము పేరు ప్రఖ్యాతలను, ఆస్థిని సంపాదించుకొనుట కాదు గాని దేవుని మహిమ కొరకై యున్నది.

చివరిగా, అది వారి దృష్టిని నిత్యత్వము వైపుకు సారించును. పౌలు తిమోతికి వ్రాసిన తన మొదటి లేఖలో ఇహమందు ధనవంతులైనవారు గర్విష్ఠులు కాక, అస్థిరమైన ధనమునందు నమ్మిక యుంచకూడదని బోధించమనెను.

దానికి బదులుగా వారు పరలోకపు ధననిధిలో పెట్టుబడులు పెట్టుటకు తెరచిన హస్తములు గలవారైయుండవలెను. వ్యక్తిగత ప్రయోజనాలను తృప్తిపరచుకొనే ఈ దినాలలో నిత్యత్వాన్ని గూర్చిన ఆలోచన కలిగి ఉండవలసినవారమై యున్నాము. దేవుడు క్రియ చేయుటకు లేదా లోకముకు కృపను బోధించుటకు ఈవిధమైన ఆలోచనావిధానము అన్ని వనరులను అందుబాటులో ఉంచును. వారు నివసించే ప్రదేశాలలో దేవుని శక్తిని చూపించుటకు ఈవిధమైన ప్రార్థన ఉపయోగపడును.

ఈవిధమైన నిశ్చయత మరియు విధేయత కలిగివున్నప్పుడు, ఫలితమును గూర్చి మనము ఏమి ఆశించవచ్చును? ఖచ్చితముగా ఏమి జరుగును? క్రీస్తు కొరకు ప్రజలు సంపాదించబడి సంఘములు స్థాపించబడును.

రెండవదిగా, ప్రతి సంఘ స్థాపనకు ముందు మంచి పరిశోధన జరుపవలెను. పరిశోధన ప్రార్థనను ప్రభావితము చేయును.అది ప్రార్థించునప్పుడు నిజమైన ప్రజల నిజమైన అవసరతలను వారి ముందు వుంచును. పరిశోధించి లక్ష్యమువైపు దృష్టి సారించినప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు అక్కడ ఉన్న ప్రజల అవసరతలను మన మదిలోనికి క్రమముగా తెచ్చును. మేమెరిగిన వారి కంటే ఎరుగనివారు ఎక్కుడ ఉన్నారని పరిశోధించాము. అనుకున్న దాని కన్నా ఎక్కువగా ఒంటరి తల్లులు, శరణాలయ విద్యార్థులు లేదా అంగవైకల్యత కలవారు ఉండడం మాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. అక్కడి ప్రజల నిజమైన అవసరతలు మా కన్నుల యెదుటకు బలముగా వచ్చినప్పుడు మేము ఏమి చేయవలెనని దేవునిని అడుగుటకు మా హృదయము బలవంతము చేసెను.

మనము ప్రార్థించునప్పుడు దేవుడు కార్యము చేయడము మాత్రమే కాక, మనము కూడా పని చేసెదము. వాస్తవముగా ప్రజలను ముఖాముఖిగా దర్శించుటకు దేవుడు మనకిచ్చిన దర్శనాలు లక్ష్యాలు అన్వేషించుటకు బలమైన సంబంధమున్నది. ప్రజలు పలు సంఖ్యలో, తమ చుట్టూ ఉన్న అవసరతలు గుర్తించినప్పుడు, తమ నాయకత్వము ద్వారా తామే దేవుని యొక్క సంపూర్ణమైన ఏర్పాటును మంచి వార్తను క్రమముగా వినునప్పుడు, పరిశుద్ధాత్ముని స్వరమును వ్యక్తిగతముగా వినుట ప్రారంభమగును. వారిచుట్టూ వున్న జనాభా, ప్రజాగుంపులను బట్టి పరిశుద్ధాత్మ ద్వారా దృశ్యరూపకమైన చిన్న దర్శనము పొందుకున్న ప్రజలు ఇటువంటి సంఘములలో బహు సహజముగా కనబడెదరు. ఈ సంఘాలలోని నాయకులు పరిశోధన ద్వారా కనుగొనబడిన “అవసరతను” వ్యక్తపరచి, ఆయన ప్రజలలో క్రియ చేయుటకు దేవుని యందు విశ్వాసముంచి, వారి పిలుపులను స్థిరపరచి, పని చేయుటకు బలపరచెదరు.

సువార్తీకరణ పరిచర్యమీద పరిశోధన యొక్క ప్రభావము ప్రత్యేకముగా ఉన్నది. ఆధునిక సువార్తీకరణలో ఒక బలహీనత యేమనగా విత్తువారి గూర్చిన ఉపమానమును లోతుగా గ్రహించకపోవుట. ప్రతీ మంచి రైతు విత్తనము విత్తకుండ పంట కోయ వీలుపడదని ఎరుగును. విత్తిన వెంటనే రెండవ రోజున పంటకోయలేమని కూడా రైతుకు తెలుసు. విత్తనము మొలకెత్తి ఎదగడానికి సమయము పడుతుంది. నీరు, సూర్య రశ్మి మరియు కలుపు తీయుట అన్ని కలసి పంటను సిద్ధపరచి ఎదురు చూచుటకు ఉపకరించును. సువార్తీకరణ కూడా అంతే. విత్తనము నాటబడాలి, అదియు అధికముగా, పంట వెంటనే దొరుకునని ఎదురుచూడకూడదు. అయితే మార్గములో సంఘము నీరు పోసి కలుపుతీయుచుండగా మరొకవైపు పరిశుద్ధాత్మ అదృశ్య శక్తిని దయచేయును.

మంచి పరిశోధన సంఘమును స్థాపించే సంఘానికి ఈవిధంగా పనిచేయుటకు గొప్ప అవకాశమును కల్పిస్తుంది. ఇంటింటిని దర్శించుట, ప్రత్యేక దృష్టి సారించిన ప్రార్థన, సువార్తకు సంబంధించిన సినిమాలు, ఇంకా అనేకము, అన్ని కలసి నూతన సంఘస్థాపన లక్ష్యం కొరకు కొంత ప్రాముఖ్యమైన విషయాన్ని తెలుపుచు, పొలమును దేవుని పని కొరకు సిద్ధపరచుచున్నవి.

చివరిగా, నిజముగా పరిశుద్ధాత్మ చేత ప్రభావితము చేయబడి సువార్తీకరణ వ్యూహము ఫలితముగా సంఘమును స్థాపించాలంటే పరిశోధన తప్పనిసరి. ప్రతి మంచి జాలరి ఈ సూత్రమును గ్రహించును. చేప రకమును బట్టి ఎర మారును. సువార్తీకరణలో కూడా అంతే. దేవుని ఆత్మ ఈ లోకములోని ప్రతి మనుష్యుని స్థితిగతులు ముందుగానే ఎరుగును. నూతనముగా జన్మింపచేయుట అను పరిచర్యలో ఆయనతో సహపనివారుగా వుండుటకు దేవుడు మనకు భాగ్యము కలుగచేసెను. అయితే ఆయన ఎరిగియున్నట్లుగా మనము సమస్తము ఎరుగము. మనము ప్రజలు అడిగే ప్రశ్నలు, ఆలోచనా తీరులను నిర్ధారించుకొని, సువార్త ప్రకటన ప్రారంభించుటకు దేవుని అనుగ్రహాన్ని పొందుటకు యితర మార్గాలు అన్వేషించాలి.

దేవుడు మనకిచ్చిన లక్ష్యములో ఆత్మ స్వరూపుడైన దేవుడు ప్రజల హృదయాలను సిద్ధపరచుచున్నప్పుడు క్షుణ్ణమైన మంచిపరిశోధన జరిపితే తప్ప పూర్తి పంటను కోయలేము. ఒక నేపధ్యములో, అదే ప్రజల మధ్య రెండు వేరు వేరు క్రైస్తవ గుంపులు పనిచేసినప్పుడు, ఎంతో వ్యత్యాసముతో కూడిన ఫలితములు పొందటానికి ఇదే కారణమని నేను భావిస్తున్నాను. ఒక గుంపు స్వభావసిద్ధముగా గాని లేదా మంచి పరిశోధన ద్వార తాము చేరబోవు ప్రజలను అర్ధం చేసుకొనెదరు. రెండవ గుంపు తాము చేసేది తమకు తెలుసని భావించెదరు. సరియైన ఆలోచన లేకుండా ప్రజలను చేరుటకు తీర్మానించుకొనెదరు. మొదటి గుంపు ప్రజలుఎక్కడ ఏ స్థితిలో ఉన్నారో అక్కడకు వెళ్ళి మొదటిగా వారే దర్శించెదరు. మరొక గుంపు ప్రజలే స్పందించాలని భావిస్తారు. మంచివ్యూహానికి ముందు మంచి పరిశోధన జరుపబడాలి,

మూడవదిగా, సంఘ స్థాపన జరుగాలంటే త్వరగా స్పందించిన, ఉత్సాహవంతమైన , విస్తారముగా విస్తరించిన సువార్తీకరణ పరిచర్య అవసరము. సువార్తీకరణ పద్ధతులు అనేకములు ఉన్నవి కాని మనము ప్రయోగిస్తే తప్ప ఏ విధానము పని చేస్తుందో తెలియదు. పైగా, ప్రజల అవసరతలు వైవిధ్యమైనవి గనుక వారిని సువార్త ద్వారా చేరు మార్గములు కూడా వైవిధ్యములే. ప్రభావవంతమైన సువార్తీకరణ విధివిధానాలలో వైవిధ్యముగా వుండును, అన్వయింపులో అందరికీ అందుబాటులో ఉండును. అయినను ప్రజలు క్రీస్తు సువార్తకు అనుకూలముగా లేదా ప్రతికూలముగా నిర్ణయము తీసికొనుటలో, వ్యక్తిగత అవకాశము మరల మరల కల్పించుటలో ముందుకు సాగుచునే యుండును.

నా సహచరుని సంఘ స్థాపన శిక్షణ మరియు క్రియలలో ఇది ఎంతో శక్తివంతంగా ప్రదర్శింపబడుట చూచాను. ఒకటి, వారి సువార్త పరిచర్య పరిశోధనాధారమైనది. ఒక్కసారి ప్రజలను, వారి ఆలోచనా విధానమును గుర్తించిన తరువాత, వారు అనేక మార్గాల ద్వారా సువార్తతో ప్రజలను చేరుటకు కదిలెదరు. ప్రారంభంలో అనేక మాసములు సంఘ స్థాపన బృందం కనీసము 350 మందికి సువార్తను అందించాలని ఎదురు చూచారు. వారెంత ధృడముగా తీర్మానించుకున్నారంటే, వారి అంచనా చేరే వరకు ఏ ఇతర పనిని చేపట్టలేదు.

రెండు, సువార్తీకరణ ఎల్లప్పుడు ఐక్యపరచుకొనే దృక్పధముతో కూడినది. వారు కేవలము క్రీస్తు కొరకు ప్రజలను సంపాదించుటకు సువార్తీకరణ చేయుటలేదు. వారు సువార్త విత్తనము విత్తుచున్నారు, ఆత్మ పిలుచుచున్న పంటను కోయుచున్నారు, క్రీస్తు శరీరములో వారిని కలుపుచున్నారు. ఏ సంఘములోనైతే సువార్త పరిచర్య మరియు కృపా జీవములోనికి చేర్చుట అనునది కొద్ది నుండి పూర్తిగా లేని స్థితి యున్నదో, వారిని బట్టి బైబిలు సువార్తీకరణ విధానము జరిగినదా లేదా అని భావించవలసివస్తున్నది.

మనము ప్రజలకు చెబుతున్న సువార్త సారాంశాన్ని నూతనంగా పరీక్షించుకోవాలి. కేవలము నరకము నుండి తప్పించబడుట, పాపము నుండి విడుదల, లేదా పరలోకములో నిత్యత్వమును గూర్చి తెలియచేయడం అసంపూర్ణమైనది మరియు సరిపోయినది కాదు. ఎందుకు అసంపూర్ణమైనదంటే దేవుడు మానవుని ఎదుట వుంచిన

రక్షణ వాస్తవ గాధను అక్కడ ప్రారంభించలేదు. సృష్ట్యాదినుండి దేవుడు మానవునిని సృష్టించిన ఉద్దేశాలను పునరావృతము చేయుటకు పని చేయుచున్నాడు. అవేవనగా ఆయనతో సహవాసము, భూమి మీద ఆయన ఉనికి, వ్యక్తిత్వము మరియు ప్రణాళికలకు ప్రాతినిధ్యము వహించుట.

ఈ విధమైన బైబిలు సారముతో ప్రారంభము కాని సువార్త కథనం సరయినది కాదు. ఎందుకనగా దాని ద్వారా యేసు వర్ణించిన శిష్యత్వాన్ని ఉత్పత్తి చేయుట కష్టము. నూతన నిబంధన శిష్యత్వాన్ని ఆదేశించుట మాత్రమే కాక, బైబిలు ఆయత్తపరచు క్రీస్తు జనము వారి మీద ఆధారపడియున్నది.

ఇందులో ఏది లోపించినా దేవుడు క్రీస్తు ద్వారా ఆయన జనులలో వారి ద్వారా లోకములో వుంచిన కృపను పొందలేము. విమోచించబడిన ప్రతి దేవుని బిడ్డలో జీవించుచున్న కృప మరియు దాని కథనం విశ్వాస జీవితానికి, సంఘమునకు మూలమైయున్నది. ఈ విధమైన సంఘములు చాలా మంది అసాధారణమైనదని భావించేదాన్ని చాలా తేలికైనదిగా చేయుచున్నారు. దేవుడు జగత్తుకు పునాది వేసినది మొదలుకొని తన అసాధారణమైన సందేశానికి, పరిచర్యకు సామాన్యమైన వాటిని సాధనములుగా చేయుచునేయున్నాడు.

మూడు, పైన చెప్పబడిన విధముగా, సువార్త కథనం మరల మరల అందించబడాలి. వారు ప్రజల మీద ప్రేలుడు పదార్థాలను వేయుటలేదు. లేదా ప్రజలు వారి సంబంధాల వలయానికి వెలుపల నిర్ణయాన్ని తీసుకోవాలని ఎదురుచూడరు. గనుక, గురిపెట్టబడిన స్థలములోని ప్రజలు సువార్తను విని, చూచి, స్పృశించి మరియు ఐక్యపరచబడడానికి సమయము అవసరము. వారు లేఖనాలలోని నిజమైన పిలుపును వినాలి. దేవుడు వారిని ఆయనతో సమాధానపరచ బడడానికి పిలచుచున్నాడు.

ప్రస్తుతము అనేక సువార్తీకరణ పద్ధతులు ఆధునిక మనుష్యుని చేరుటలో విఫలమగుచున్నవి. ఆచరణలో మనము వ్రాసుకున్న అంశాలకు, విధానపరమైన రక్షణ స్వభావము ఒకదాని నొకటి విభేదించుట కనబడుచున్నది. ఒక వైపు సమస్తమును ఎరిగిన అనంత జ్ఞానియైన పరలోక దేవుడు విషయమును పూర్తిగా ఎరిగియుండగా, నేను కొద్దిపాటి జ్ఞానముతో పరిమితి గలవాడనై యున్నాను. రక్షణార్థమైన విశ్వాసములోనికి రావడానికి ప్రజలు అనుసరిస్తున్న విధానమును హత్తుకొని, దానికి సహకరించుట నాకు ఎంతో క్షేమకరము.

ఎక్కడైతే ప్రజలకు క్రమముగా, తరచుగా కృపను గూర్చిన కథనం అందించబడుతున్నదో అక్కడ నేను అనుకూల వాతావరణము సృష్టించడానికి ప్రాకులాడ నవసరము లేదు. మొదటి కారణము, ప్రజలను రక్షించమని మనకు ఆజ్ఞ జారీ చేయబడలేదు, ఆ పని దేవుడు జరిగిస్తాడు. సంఘము కృపా వర్తమానమును జీవించుచూ ప్రకటించుచున్నప్పుడు, దేవుడు వారిని విశ్వాసమునకు నడిపించును. తదుపరి రక్షింపబడుచున్న వారిని సంఘమునకు జతపరచును. మన లక్ష్యము సంఘమును పెంచుట కాదు గాని సువార్తలోని కృపానుసారంగా జీవించి, దానిని అందించుట ద్వారా దేవుడు క్రియ చేయుటకు అనుకూల వాతావరణము కల్పించుటయై యుంది.

రెండవ కారణము, వారు సువార్తను సంపూర్తిగా విని గ్రహించునట్లు చేయుట మన బాధ్యతై యున్నది. అప్పుడు, వారు నివసించుచున్న సామాజిక జీవన పరిస్థితులలో అందరి ఎదుట విశ్వాసాన్ని చూచి, యేసు కొరకు అనుకూలముగా నైనను లేదా వ్యతిరేకముగానైనను నిర్ణయము తీసుకోవలసిన అవసరము ఉన్నది. ఈ విధంగా విని గ్రహించి అనేకులు విశ్వాసముకు చేర్చబడుటకు సమాజముతో పరిచయము, చర్య మరియు సంభాషణ అవసరము. ఇటువంటి విధానము కోసం కేవలము సువార్త ప్రకటన కార్యక్రమము మీద ఆధారపడలేము. కాని సంఘ ప్రజల యొక్క సంబంధాలు మరియు జీవితముతో ముడి పెట్టవలసియున్నది.

మూడవ కారణము, వారి సువార్తీకరణ పద్ధతి విశేషముగా ఆచరణాత్మకమైనది. అది పనిచేస్తూ, దానిని ప్రయోగిస్తూవుంటాము. అది ఉపయోగపడక పోతే, మనము మాని వేయుట లేదా అనుసరించుట జరుగును. వారు మొదట్లోనే సందేశము మాత్రమే దైవావేశము వలన కలిగినది కాని దాని ప్రకటించే విధానము కాదని నేర్చుకున్నారు. మరియు వారు దేవుని ప్రేమపూర్వకమైన ఆజ్ఞను నెరవేర్చుటకు దేవుని చేత బలవంత పెట్టబడినందున, అదే స్థాయిలో వారు ఏవిధముగా పనిచేయుచున్నారో పరీక్షించుకొనుటకు ఎల్లప్పుడు బలవంత పెట్టబడెదరు.

నాల్గవదిగా, మంచి సంఘము ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా చిన్న గుంపులను ఏర్పాటు చేయును. గమనించండి నేను చిన్న గుంపులు అనే మాటను ఉపయోగించాను. ఎందుకనగా అది విశ్వవ్యాప్తముగా అవసరమైన అత్యంత ప్రభావపూరితమైన చర్యకు సహజమైన వివరము. దీనిని మన మేమని పిలుచుకున్నా, సువార్త కొరకు శక్తివంతముగా జీవించి దానిని ప్రకటించుటకు ప్రజలు 10-12 గుంపులుగా ఏర్పాటు చేయబడవలసియున్నది. అది వారికే క్షేమము. చిన్న గుంపులను గూర్చి చెప్పుకోదగిన అనేకమంచి విషయాలలో, నేను నాలుగు ఆచరణయోగ్యమైన విషయాలను కనుగొన్నాను.

ఒకటి, ఈ గుంపులు పంటకోయు ప్రారంభ స్థానాలు. ఈ సమావేశాలు నూతన విశ్వాసులు మరియు ప్రజలకు సువార్తను తరచుగా వినిపించుటకు మంచి స్థలాలు. అవి ప్రజలు తమను గూర్చి శ్రద్ధ వహించి, ప్రార్థించి, మంచి చర్య తీసుకోగలిగిన ప్రజలతో మనసు విప్పి అవసరతలు చెప్పుకొనే మంచి స్థలాలు. అవి సువార్తను గూర్చి ప్రశ్నలు అడుగుచూ వుండుటకు అతి క్షేమమైన మరియు ఆరోగ్యకరమైన స్థలాలు. అవి దేవుడు అనుగ్రహించిన వివిధ సంబంధాలలో జీవిస్తున్న వాస్తవిక ప్రజల జీవితాలలో ధరించబడిన సువార్తను చూడగలుగుటకు అతి స్పష్టమైన స్థలాలు.

రెండు, ఈ గుంపులు శిష్యత్వముకై అతి శ్రేష్టమైన చర్చాకూటమి. ఇది ప్రజలు తమ లోతైన అవసరతలు బయట పెట్టగలిగిన స్థలము. అది వాక్యము మరియు ఆత్మ పరిచర్యల ద్వారా ఆ అవసరతలు తీర్చబడే స్థలము. అది ప్రజలు బైబిలు యొక్క అతి ప్రాముఖ్యమైన సందేశం యొద్ద ఏ విధముగా వున్నదో కనిపెట్టుటకు అత్యనుకూలమైన స్థలము. మనము దేవునితో సన్నిహిత సంబంధములో ఎదుగుచున్నామా? మనము వ్యక్తిగత కృపా సాక్ష్యము, అనుభవములో ప్రత్యేకముగా జీవించుచున్నామా? మనము మనలోని తలాంతులను కనుగొని ఉపయోగించుచున్నామా?

మూడు, క్రీస్తు ప్రజలు తమ యొక్క అన్ని సంబంధాల శుభవార్తను పంచుకొనుటలో దృష్టి సారింప చేయుటకు అతిశ్రేష్టమైన స్థలము. అది ఎంత అసౌకర్యముగా ఉన్నప్పటికి, అన్యోన్య కూటములు దేవుడు మన హృదయములో ఉంచిన పేర్లను గూర్చి అడిగి తెలుసుకొనుటకు శ్రేష్టమైన స్థలము. ఆ తరువాత గుంపుగా ప్రతి వారము ప్రజల కొరకు ప్రార్థించి, సాక్ష్యమునుఎత్తిచూపుటకు ఆత్మయైన దేవుడు ఏవిధంగా అద్భుత అవకాశము కల్పించాడో నివేదిక సమర్పించాలి. విశ్వాసులు జరిగించే అన్నికార్యాలలో ఇది ఎంతో శక్తివంతమైనది. రూపాంతర పరిచే శక్తి గలిగిన యేసు యొక్క సువార్తకు మాటయందు మరియు క్రియయందు సాక్షిగా నుండాలి.

నాలుగు, ఈ గుంపుల నాయకత్వాభివృద్ధికి శ్రేష్టమైన స్థలము. అదే పునాది స్థితి. క్రొత్త నాయకులను గుర్తించి వారి బాధ్యతను ప్రారంభించుచున్న తరుణములో, వారిలో సంఘమనే శరీరము యొక్క ఉద్దేశము, దర్శనము మరియు విలువలలో అభివృద్ధిపరచుటకు శ్రేష్టమైన ప్రదేశము. ప్రజలలో కదలిక కలిగే విధంగా చూచుటకు యిది శ్రేష్టమైన స్థలము. ఇది ప్రతి ఎదుగుచున్న నాయకునిలో తలాంతులను, నిర్వహించే పాత్రను కొలుచుటకు మంచి స్థలము. ఇది ప్రతి నాయకుడు తన నాయకత్వపు బాధ్యతలలో ఎదగడము ప్రారంభించడానికి మొదటి స్థలము. ఇది నాయకత్వము అధిక సమయమును, శక్తిని సాధనలో గడపవలసిన స్థలము.

ఐదు, సంఘస్థాపన బృందం నూతన నాయకులను తయారు చేయుట ద్వారా బాధ్యతను వ్యాపింప చేయుట వెంటనే ప్రారంభించాలి. ఇది అతిక్రమించరాని నియమము. మీరు బాధ్యతను పంచుకొనుటకు ఇతరులను ఎంతగా సిద్ధపరుస్తారో అంతవరకే సువార్తను వ్యాప్తి చేసి పెంచగలుగుతారు. స్థానిక సంఘమే అవసరతల గొప్ప కేంద్ర స్థలమైయున్నది. సందేహము లేకుండా క్రీస్తు తన సంఘానికి తలాంతులు గలిగిన ప్రజలను ఇచ్చాడు. యితరులను పరిచర్య కొరకు బలపరచడానికి ఆయన వారికి అపొస్తలులను, ప్రవక్తలను, సువార్తికులను, కాపరులను మరియు బోధకులను ఇచ్చాడు. వారి ప్రభావము వారు వ్యక్తిగతముగా చేసే క్రియల కంటే ఇతరులు విధేయతతో చేయుదానిని బట్టి కొలవబడును. వారి ప్రభావము స్థానిక సంఘము మరియు సువార్త పరిచర్య కొరకు ఎంత సమయములో ఎంత మందిని సిద్ధపరిచారు అను విషయము చరిత్రలో కనబడును.

ఇతరులు భారమును పంచుకొనుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి శిక్షణను ఇచ్చుచున్న రోజున మూడు విషయాలు నేను చూచాను. ఒకటి, సంఘాన్ని పూర్తి కదలిక వైపుకు నడిపించుటలో మొదటి మెట్టు నాయకులకు శిక్షణ నివ్వడము. గతంలో బోధన అనునది ప్రజలను ఉత్తేజితులను చేయుటలో ప్రధానమైన విధానమని నమ్ముటకు నా జీవితములో ఎంత గానో ప్రభావితము చేయబడ్డాను. ఇప్పుడే మాత్రము ఆ రీతిగా నమ్ముటలేదు. అయితే ఇప్పటికీ బోధించుట మరియు ప్రసంగించుట యొక్క ప్రాముఖ్యతను విశ్వసించుచున్నాను గాని, చేయవలసిన ఇతర కార్యాలకు సంబంధము లేకుండా కాదు. మరలా నేను సేవను ప్రారంభించవలసివస్తే ప్రసంగానికి మరియు బోధించుటకు సిద్ధపడుట కంటే నాయకులకు శిక్షణనివ్వడానికి ఎక్కువ సమయాన్ని వెచ్చించెదను.

సమావేశాలలో బైబిలు సత్యాలను తెలియచేయుడములో లేని ప్రయోజనము వ్యక్తిగతముగా లేదా చిన్న గుంపులలో సన్నిహిత సహవాసము ద్వారా అందించబడే ఉద్దేశములో, దర్శనములో, విలువలలో, జీవితములో ఉన్నది. మొదటిది ప్రజలను తమ స్వంత యాజకత్వాని జరిగించుకొనుటకు ప్రేరేపించడానికి ఉపయోగపడుతుంది. అయితే రెండవది బాధ్యత భారాన్ని వ్యాపింపచేయడానికి, నాయకత్వ ధర్మాన్ని జరిగించుటకు, వరములను ఐక్యపరచడానికి, ఎక్కువ విశ్వాసులను వ్యక్తిగతముగా సంధించుటకు, వారు కార్యముల కొరకు మాత్రమే ఉత్తేజింపబడిన వారిగా కాక నిజముగా శక్తి మంతులనుగా చేయుటకు తప్పనిసరిగా పనిచేయవలసినదే.

రెండు, సంఘాన్ని చిన్న గుంపులుగా, సమూహములుగా, సంఘములుగా విస్తరింప చేయడములో నాయకులను తయారుచేయుట మొదటి మెట్టు. దేనినైనా విస్తరింప చేయాలంటే ఎక్కువ నాయకులు అవసరమని చెప్పనక్కర లేకుండానే తెలిసిన విషయం. ప్రపంచవ్యాప్తంగా నేను కలుసుకొనిన ప్రభావవంతమైన వారు చేసినది అదే. వారు సంఘాన్ని మరియు సువార్తను వారి తరమువారి కంటే ఎన్నో రెట్లు ఎక్కువ విస్తరింప చేయుటకు కారణము వారు చురుకైన వారని కాదు. తమతో పాలిభాగస్థులగుటకు అనేకులను లేవనెత్తుటయే కారణము.

దీనిని వారు సామర్యము కలిగిన నూతన నాయకులు సంఘ జీవములో బాధ్యతలు తీసుకొనుటకు వెంటనే అవకాశము సృష్టించుట ద్వారా చేయుచున్నారు. సంఘము యొక్క జీవము అని చెప్పినప్పుడు స్పష్టముగా చారిత్రాత్మకంగా భావించిన దానికి వేరుగా చెప్పుచున్నాను. అనగా నూతన నాయకత్వము కేవలము సంఘ కార్యక్రమము కొనసాగుతూ వుండడానికి ఉపయోగపడుతుందని నా భావన కాదు. తప్పకుండా సంఘము యొక్క అవసరమైన కార్యక్రమములు కొనసాగుతూ వుండడానికి కొందరు నాయకులు, ప్రజలు అవసరము. అయితే నేను ముందు పేజీలలో నిర్వచించుటకు ప్రయత్నించినట్లుగా సంఘము యొక్క సాఫల్యత ప్రస్తుతము కొనసాగుతున్న సంఘ జీవితము యొక్క నిర్వహణకు వెలుపటి అవకాశములలో ఎంత మంది ప్రజలను, నాయకత్వాన్ని విడుదల చేయగలిగినదో లేదో దానిని బట్టి అంచనా వేయబడుతుంది.

ఏ సంఘాలైతే రకరకాల సువార్తీకరణ పద్ధతులను అనుసరిస్తూ, ప్రజలను చిన్న గుంపులనుగా చేసి నూతన సంఘాలను స్థాపించడాన్ని జరిగిస్తూ వుంటుందో ఆ సంఘాలకు సామర్ధ్యము గల నూతన నాయకులను ఏర్పర్చడానికి నూతన అవకాశాలు ఎల్లప్పుడూ వుంటాయి. అప్పుడు ఈ అవకాశాల వలన సంఘాలు పరిచర్య స్థలాలుగా మాత్రమే కాక శిక్షణా కేంద్రాలుగా కూడా ఉపయోగపడతాయి. స్థానిక సంఘాలలో చర్యలతో కూడిన ప్రణాళికాబద్ధమైన తర్ఫీదులు ఉండడం మంచిది. సంఘము దానిఉద్దేశము, దర్శనము నెరవేరునట్లు వ్యక్తిగత ఆత్మీయ క్రమశిక్షణ కలిగి యుండునట్లు అటువంటి తర్ఫీదులు తప్పనిసరి. అయితే నిజమైన తర్ఫీదుకు మాటల్లో కాక క్రియలలో జరిగించడమే శ్రేష్టము.

మూడు, సంఘపు ముఖ్య నాయకత్వము యొక్క ప్రధమ కర్తవ్యము నాయకులను తయారు చేయడమని నేనంటాను. వాస్తవాన్ని మాటలతో దాడి చేయకుండా, నాయకత్వము అను మాట కర్తవ్యాన్ని గూర్చి వివరిస్తున్నదని నేను నమ్ముతున్నాను. మరియు రకరకాల ప్రజలు దేవుడు వారికిచ్చిన దర్శనము చుట్టూ ఒకే గుంపుగా ఐక్యత కలిగి, లోకములో సంఘము యొక్క ముఖ్యకర్తవ్యాన్ని గూర్చిన స్థిరమైన నమ్మకాల మీద కట్టబడినప్పుడు ఆ కర్తవ్యము ఉత్తమమైన రీతిలో జరిగింపబడును. ఈవిధమైన నాయకత్వము మాత్రమే తమ వంటి ఇతరులను తయారు చేయగలుగుతారు. స్థానిక సంఘాలకు వెలుపల సంస్థల ద్వారా జరుగుచున్నశిక్షణలను బట్టి దేవునికి వందనాలు చెల్లించగలము. అయితే, తర్ఫీదు స్థానిక సంఘాల యొక్క జీవన మార్గము యొక్క భాగమునకు అనుబంధముగా మాత్రమే పని చేయును. ఎదుగుచున్న ఉద్యమాలు దీనిని గ్రహించి అనుసరించును.

ఆరు, ప్రభావవంతమైన సంఘ స్థాపన బృందం సాధ్యమైనంత త్వరగా సంఘమును ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటుంది. ఈ విషయాన్ని ఇతరులతో పోల్చినప్పుడు కొన్ని స్థలాలలో తక్కువ ప్రాముఖ్యత కనిపిస్తుంది. నిరంకుశ పరిపాలన ఉన్న దేశాలలో, చట్టబద్ధమైన స్థితి పొందడము అంటే కొన్ని సార్లు బ్రతకడానికి స్వేచ్ఛ పొందడమే ప్రాముఖ్యమైన గొప్ప విషయము.

ఉద్దేశమును, దర్శనమును, విలువలను పెద్దవిగా చేయుటకు సంఘమును స్థాపన చేయాలను ఉద్దేశము ఆజ్ఞాపూర్వకమైనది. కాని సంఘాన్ని స్థాపించుటలో అక్కడ ఉన్న సంస్కృతిని బట్టి ఏ విధానము సుస్థిరముగా వున్నదో దాని కొరకు సంవత్సరానికి ఒక్కసారి పరిస్థితును సమీక్షించే పద్ధతిని అవలంబించవలసిన అవసరత ఉన్నది. నా సహచరుని ఉపన్యాసాన్ని వినుచున్నప్పుడు, ఈ అవసరతలో గొప్ప వైవిధ్యత ఉన్నప్పటికీ, కొన్ని మంచి సారూప్యతలును వున్నట్లు నాకు జ్ఞాపకము చేయబడినది.

సంఘములు తమ్మును నిర్మించుకొనే, నిర్వహించుకొనే విషయములో వైవిధ్యత అనేక కారణాల మీద అధారపడి ఉన్నది. అది స్థాపించబడిన సంఘము ఏ సంస్థతో అనుబంధము కలిగి ఉన్నదన్న విషయము మీద ఆధారపడి వున్నది. అది సంఘమును స్థాపించే బృందం యొక్క సిద్దాంతపరమైన నిశ్చయతల మీద ఆధారపడి వున్నది. అది ఆ దేశము యొక్క సంస్కృతి, చరిత్ర మీద ఆధారపడి వున్నది.

అయితే, సంస్థాగతమైన నిర్మాణములు పంచుకొనే అవసరతలలో కొన్ని సారూప్యతలు ఉన్నాయి. ఒకటి, అనేక సమూహములకొరకు నిరీక్షించేటప్పుడు నూతన శరీరము యొక్క జీవనములో సంస్థ యొక్క అంశము ఒక ప్రాముఖ్య విషయము. నాకు బృందాల ఆధారిత, సంఘములను స్థాపించే ఒక ఎదుగుచున్న పెద్ద సంఘమునకు కాపరిగా ఉన్న నా మరొక సహచరుడు జ్ఞాపకము వచ్చుచున్నాడు. వారు కేవలము తొమ్మిది సంవత్సరాలలో ఒక సంఘాన్ని 2000 మందికి సభ్యులకు పెంచారు, 100 ఇతరమైనవి స్థాపించారు, మరియు ఒకరు ఆలోచించగలిగినన్ని సువార్తీక వ్యూహాలను అభివృద్ధి పరచారు. ఈ సంఘము యొక్క ఎదుగుదలకు అనేక కారణాలు వున్నాయి, అయితే అన్నిటిలో ప్రాముఖ్యమైన దేమనగా వారు తమ్మును తాము ఎదుగుదలకు మరియు ఎదుగుదలను తెచ్చే అవకాశాలకు అందుబాటులో ఉండునట్లు ప్రణాళిక చేసికొనిరి.

వారు పట్టణ కేంద్రములో ఆదివారములు మూడు ఆరాధనలకు సమావేశమైనప్పటికి, వారమంతా అనేక సమూహములుగా, మరియు వందల గ్రూపులుగా పట్టణమంతా కూడుకుంటారు. వారు రూపొందించిన నిర్మాణము ఇటు వంటి జీవితానికి సౌకర్యాన్ని కల్పిస్తుంది.

రెండు, సంఘాన్ని నిర్మించి, నిర్వహించే విధానాన్ని బట్టి తన ప్రజలు జీవములో ఎదగడానికి అవకాశమును పుట్టిస్తుంది, ఫలితంగా పరిచర్య విస్తరిస్తుంది. సగటు పాశ్చాత్య సంఘములు ఉనికి కాపాడుకోవడానికి స్థాపించబడినవి. కొంత మట్టుకు పెద్దగా ఎదగడానికి స్థాపించబడినవి. అయితే అమెరికాలో నాకు తెలిసిన కొన్ని సంఘాలు సంఖ్యలో విస్తరించడానికి జీవముతో పోషించుకొను రీతిగా నిర్మాణము చేయబడినవి. ఇది చిన్న గుంపు నిర్మాణములో ఉన్న సౌందర్యము. అది ఆత్మ ఫలము, క్రీస్తు జీవము వారిలోఎదుగుచుండుటకు ప్రజలలోను మరియు వారితోను సమీపముగా ఉండి పనిచేయుచుండును. అది ప్రజలు కృపలో జీవించుచు కృపను గూర్చి సాక్ష్యమిచ్చుటకు వారికి సమీపముగా ఉండి సహాయపడును. అది నూతన నాయకత్వాన్ని గుర్తించి విడుదలచేయుటకు ఎంతో సమీపముగా ఉండి పనిచేయును. అది ఎక్కువ ప్రజలలో దర్శనాన్ని విడుదల చేయుటకు ఎక్కువ ప్రభావవంతముగా పనిచేయును.

ఇటువంటి నిర్మాణము అధిక కార్యక్రమాల భారముతో కూడిన సంఘానికి అదనపు భారము కాదు. అదే దాని ఉనికి యొక్క అసలు జీవము. దానికి ప్రమాదము వాటివల్ల చేసేదేది దాని మధ్యలో జీవించడానికి అనుమతించబడదు. ఏది జరిగించినా కదలిక తీసుకురావడానికి, విస్తరింపచేయడానికి ప్రాధాన్యత నివ్వాలి.

ఏడు, ప్రతి నూతన సంఘము తనను తాను విస్తరింప చేసుకొనే దర్శనముతో నింపబడాలి. స్వయంగా ఆక్రమించుకొని, స్వయంగా భద్రపరచుకొనే మానవ ధోరణిని బట్టి, ఇది నిలుకడగా జరిగించవలసిన విషయమైయున్నది. అది ప్రారంభములోనే సంఘ స్థాపన యొక్క అనువణువునా లోతుగా నాటబడకపోతే, దానిని కాపాడుట కష్టమగును, ప్రభావితము చేయుట మరి కష్టమగును.

ఈ విషయము అన్ని ఉద్యమాల మాటలు మరియు జీవములో స్పష్టముగా ప్రదర్శించబడినట్లు గమనించగలరు. ఈ ఉద్యమాలలో, సంఘము తమకు తామే ముగింపుగా చూడరు. వారు విస్తరించాలను అన్వేషణలో అలుపులేని పోరాటమును అభ్యాసము చేసెదరు. ప్రపంచములో ఉన్న ప్రతి సంఘము దాని జీవిత కాలములో కనీసము మరో మూడు సంఘములను స్థాపించుట అసాధ్యము కాదని భావించుచున్నాను. అలా చేయుటకు తగిన కాలము అనగా పది నుండి పదిహేను సంవత్సరాలని నా భావన. అది కనీసము ప్రారంభించుటకు మూల స్థానము.

దీనిని ప్రారంభించాలంటే, తమ వరకే పరిమితమైయున్న సంఘముల వలయమును విరిచి వేయవలెను. నూతన సంఘములనుస్థాపించుట కంటే ఎంత కష్టమైనప్పటికీ వేరే మార్గము లేకుండా ఉనికిలో వున్న ఈ వలయాన్ని విరుగగొట్టుట అవసరము. నీవేదివిత్తుతావో అదే పొందుతావనునది దాదాపుగా అన్ని సమయములలోను సత్యము.

నా సహచరుని ప్రసంగము వినుచున్నప్పుడు, మరియొక సారి ప్రోత్సహించబడ్డాను. నా జీవిత కాలములో ప్రపంచవార్తీకరణ కొరకు దేవున్ని విశ్వసించుటకు ప్రోత్సహించబడ్డాను. ఆయనను దేశములను ఇమ్మని అడుగుటకు మరియొకసారి ప్రోత్సహించబడ్డాను. దీని కొరకు వాడబడుట కొరకు సమర్పించుకొనిన పురుషులను, స్త్రీలను పరిశుద్ధాత్ముడు వాడుకొనుచుండగా, వారికి సహకరించి వారి ప్రయత్నాలకు వేడిమి పుట్టించుటకు వారిని కనుగొనవలెనను నా ప్రయత్నాలు మరలా రెట్టింపు చేయుటకు మరి యొక సారి ప్రోత్సహించబడితిని.

ఈ ఒక్క విషయాన్ని చూచిన నేను నూతన సంఘస్థాపన అనునది ఒక కళారూపము కన్నా ఉద్యమమని జ్ఞాపకము చేయబడితిని. మనము క్రీస్తు శరీరములో తీర్మానించుకొను వారిని మరి అనేక మందిని చూచెదము గాక.

# అధ్యాయము – 9

## ఇతర సంఘములను దీవించుట

"తుదకు మీరందరు ఏక మనస్కులై యొకరి సుఖదు:ఖముల యందు ఒకరు పాలుపడి, సహోదర ప్రేమ గలవారును, కరుణా చిత్తులును, వినయ మనస్కులునై యుండుడి. ఆశీర్వాదమునకు వారసులవుటకు మీరు పిలవబడితిరి గనుక కీడుకు ప్రతికీడైనను దూషణకు ప్రతి దూషణయైనను చేయక దీవించుడి " (1పేతురు 3:8-9).

ఈ మధ్య కాలంలోనే మా నగరములోని వందల సంఘ కాపరులు, నాయకులు, వారి భార్యలు కూడుకున్న విందు భోజనములో నన్ను మాట్లాడమన్నారు. అంశమేమనగా మా నగరములో వందల స్థానిక సమూహములతో ఏర్పడిన ఒకే సంఘమున్నదనే మా ఆనందంలో ఒక ఉత్సవము జరుపుకొనుటకు కూడుకొన్నాము. అనేక సంఘ నాయకులు, లేదా వివిధ సువార్తీకరణ సమూహాలను ఏది ఏకము చేయగలిగినది? సిద్ధాంతము గాని, స్నేహము గాని, లేదా సారూప్యము గల సంస్థాగత అనుబంధముగాని కాదని నేను మీతో నిశ్చయముగా చెప్పగలను.

కొలంబియాలో కొలంబియా ఉద్యమానికి మూలము దేవుని హృదయములో నుండి వచ్చును. కొలంబియాలోని 600,000 మంది ప్రజలు యేసు ద్వారా దేవునితో సమాధానమును తెలుసుకొని అంగీకరించుటకు మరలా మరలా అవకాశమును ఊహించండి. ఆ రోజు రాత్రి గదిలో వున్న ప్రతి ఒక్కరిలో పరిచర్యకు ప్రేరణ శక్తి అదేనని నేను అంచనావేశాను. అయితే, సమయము లేదా సంప్రదాయము, లేదా "వైఫల్యము", లేదా అహంకారము కూడా మమ్మును ఈ సమావేశము నుండి దూరముగా నడిపించియుండవచ్చు. అది జరుగుట దేవుని చిత్తమని, ముందుగా ఎవరు ఊహించగలరు?

మన జీవితకాలములో ఇది జరుగుటకు ఏమి అవసరము? ఇతర విషయాల నడుమ, అది కనీసము మూడు విషయాలను పరిగణలోనికి తీసుకొనును.

మొదటిగా, నిలువుగా ఎదుగుటకంటే ప్రక్కకు విస్తరించుట ముఖ్యమని తీర్మానించుకొనిన నాయకత్వము. సంఘమునకు సమీపమున ఉన్న ప్రతి పురుషుడు, స్త్రీ మరియు చిన్న బిడ్డకు సువార్త పదే పదే అందించబడుట అనేది ముఖ్యము. దీని ద్వారా కేవలము ఒకే సమూహమును ఎదిగించుట ద్వారా క్రొత్త నిబంధన ఆజ్ఞను ప్రతి బింబింప చేయుట బహు కష్టతరమని వారు గ్రహించినట్లుగా చూపించుచున్నారు. మన పరిధుల మధ్య ఎక్కువ సమూహములను అభివృద్ధి చేయడానికి ఇంకా ఎక్కువ విశాలమైన సమర్పణ కావాలి. అందు వలన ఒక చిన్న గుంపు కట్టడాల కొరకు ఎక్కువగా ఖర్చు పెట్టుట దేవుని రాజ్యపు వనరులను వ్యర్థపరచే పాపమే. వైవిధ్యమైన సామాజిక, రకరకాల మనుష్య జాతుల అవసరతను బట్టి వేరు వేరు ఆరాధన పద్ధతుల విషయములో ఎంతో ఆలోచించి అర్థవంతముగా వ్యవహరించాలి. సమానముగా, మనము గురిపెట్టిన ఆరాధన విధానముతో సంబంధములేని లేదా ఆకర్షింపబడని ఎన్నో నూతన సంఘాలను అభివృద్ధిపరచుటలో నిమగ్నమౌదాము. దేవుడు సృష్టించినప్పుడు వాటి స్థానములోనే పూర్తి ప్రభావంతముగా ఉండుటకు మనము ఆశీర్వాదకరముగా, వృద్ధికలుగ చేయువారముగా ఉండెదము.

రెండు, నాయకత్వము పరిచర్య చేయుటకు తీర్మానించుకునే ప్రజలను ప్రోత్సహించే వారిగా ఉండాలి కాని నేర్పరులైన వారిని దగ్గర ఉంచుకొనుట కాదు. కాని ఏ "పరిచర్య" చేయుటకు? తమంతట తామే దేవునితో సాన్నిహిత్యము ఏర్పరచుకొనుటకు. గత ఏడు వందల సంవత్సరాలు వాక్యానుసారము కాని ప్రసంగాలు మన

నమ్మకమును మోసపుచ్చియున్నవి, దేవుని స్వరమును వ్యక్తిగతముగా వినుటకు నేర్చుకొనకుండా ఆయన ప్రజలను వేరుచేసినవి. చాలా మంది క్రైస్తవులు దేవునిని తమకొరకు వ్యాఖ్యానించుటకు"యాజకునిగా" మంచి తలాంతుగల వ్యక్తుల మీద ఆనుకొనెదరు. సరియైన ప్రసంగాల వలన దేవునితో అతిసన్నిహితమైన సంబంధాన్ని ఏర్పర్చుకోవడమే కాకుండా వారు వ్యక్తి గతంగా దేవునితో గడుపుటను బట్టి వారి ఆత్మీయ జీవితాన్ని సుందరముగా తీర్చి దిద్దుకున్నారు.

కొంత మంది దీనిని వ్యక్తి యొక్క స్వంత సమస్య అని చెప్పవచ్చును. నేను అలా భావించను. మేము సంఘమును ప్రజలు వచ్చి మేము ప్రకటిస్తున్న వానితో సన్నిహితమైన సంబంధాన్ని ఏర్పరచుకొనుటకు ఒక వాహకముగా అనుమతించాము. వారు తమ జీవితాలలో తమ మనసులలో ఏదొక సందర్భములో తాము స్పష్టముగా హత్తుకొనిన విశ్వాసపు తాత్పర్యాలు, ఉద్దేశము వారియొక్క హృదయాల మీద, తీర్మానాల మీద ఏటువంటి విధేయతా ప్రభావము లేదు. ఈ సమస్యను పరిష్కరించుటకు మేము శిష్యరికమును మరియు బోధలను అనుసరించుటనట్లు చేయగలిగాము. ఈ విధంగా చేయుట వలన ఒక ప్రాశ్చాత్య దేశస్థునికి మా ప్రతి ప్రసంగము ఒక అనుభవముగా మారినది. మరియు చిట్ట చివరకు దేవుడు నివసించే స్థలములో మనకు స్థలము సిద్ధపరచుచున్నాడని ఎవరి యందు మనము నిరీక్షించుచున్నామో ఆయన ఎదుట మన నీతికి ఎంతో కొంత సహాయపడును.

ప్రజలు కేవలము ఉల్లాసపరచబడటము మాత్రమే కాకుండా, నిజముగా బలపరచబడినప్పుడు, వారు తమ దైనందిన జీవితాలలో దేవునితో సహవాసము చేయుట ద్వారా కలిగిన ఫలమును అధిక సంఖ్యలో తెలిపెదరు. వారు తమ కృపా సాక్ష్యమును తెలిపెదరు. వారు తమ ఆత్మవరములను తమ జీవితాలలో, సంబంధాలలో సంపూర్ణముగా వినియోగపరచెదరు. వారు సమాజములో అన్యోన్యత కలిగి జీవించుటను నేర్చుకొనెదరు. మరియు, క్రీస్తు శరీరముగా వారు వారి స్థలములో, మనమందరము నివసించే లోకములోనికి చొచ్చుకొనిపోయెదరు.

మూడవది, అది నాయకత్వము సంఘ పరిపూర్ణతకు కట్టుబడియుండునట్లు చేస్తుంది. ప్రతి సంఘమును దాని నిమిత్తమై దేవుడు సంఘమంతయు జరిగించునట్లు రూపించినదంతయు ఆయన జరిగించాలని నమ్మడం పూర్తిగా నిర్ణేతుకమైంది. మనదేశాలలో సువార్త విషయంలో ఇలాంటి దృక్పధం కలిగి ఉండడం నా దృష్టికి ఒక గొప్ప పాపము. అనుమానం లేకుండా దానికి ఎన్నోకారణాలు చెప్ప వచ్చును కాని ఇప్పటి నుండైనా, మన మధ్యలో నైనా జరుగవల్సినవి జరుగుట ప్రారంభించాలి.

**ప్రారంభించుటకు నేను ఇచ్చే సలహాలు**:

1. పట్టణంలోని లేక ప్రాంతంలోని నాయకులందరూ దేవుడు వారికిచ్చిన బాధ్యతను వారి ప్రప్రధమైన పనిగా ఎంచి అందరూఏకమవ్వాలి.

2. నాయకులు దేవుడు వారికిచ్చిన వనరులను వినియోగించుకొనుటకు తగిన ఉత్తమ, కార్యరూపమైన, అర్థవంతమైన మార్గములను కనుగొని వాటిని అందరూ కలసి పట్టణము కొరకు వాడాలి.

3. ప్రతి సంఘము లోని నాయకులు చిన్న చిన్న గుంపులుగా విడిపోయి నిర్ధిష్టమైన ప్రాంతాలను నియమించుకొని పనిచేయుట ద్వారా ఉద్యమము సజావుగా సాగి వారు ప్రతి పురుషునికి, స్త్రీకి, పిల్లవానికి సువార్తను అందిస్తారు.

4. మనమందరం కలిసి పని చేయుట వలన ఇతరులు పట్టణంలో ఒకే సంఘము ఉన్నదనుకొనునట్లు పనిచేయాలి.

## అధ్యాయము – 10

## లోకములోనికి మిషనరీలను పంపుట

“ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి శుభప్రదమైన నిరీక్షణ అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసు క్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు. ఈ లోకములో స్వస్థబుద్ధితోను నీతితోను భక్తితోను బ్రతుకు చుండవలెనని మనకు బోధించుచున్నది. ఆయన సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి, సత్క్రియలయందాసక్తి గల ప్రజలను తనకోసరము పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసి కొనుటకు తన్ను తానే మన కొరకు అర్పించుకొనెను”(తీతు 2:11-14).

ఆ దినములలో ఒక సామెత ఉండెను. మన చుట్టూనున్న లోకంలోని మర్మములన్నిటి కంటే “దేవుని కృప ప్రత్యక్షమాయెను” అను మర్మం గొప్పది. 1800 సంవత్సరాల తర్వాత దేవుని కుమారుని నామం మానవ జాతిలో సగం మందికి తెలియదనునది అర్ధవంతమైనది కాదు. మరి ఆ తరములో నున్న విధేయులగు క్రైస్తవులు ఈ మాటకు ఎంత విసుగుచెంది యుంటుందో ఊహించండి” (ఆన్లైన్లో 1901లో ఆండ్రూ ముర్రే వ్రాసిన మార్కింగ్ ఫర్ గాడ్ అను పుస్తకం నుండి తీసుకొనబడింది.)

ఈ దినములలో మనమును ఇంకను అనేకుల నుండి ఇదే సందేశాన్ని వింటున్నాం. కాని సత్యమేమిటంటే ఈ రోజు పరిస్థితి 1901 లో నున్న పరిస్థితి కంటే విరుద్ధమైంది. నమ్మకమైన క్రైస్తవులు చేసిన ప్రార్ధనలు సంపూర్ణంగా సమాధానమివ్వబడకపోయినప్పటికి అద్భుతమైన రీతిలో సమాధానం పొందుకొన్నాయి, పొందుకొంటూనే వున్నాయి.

అందుకు చైనా ఒక మాదిరి! నేను పుట్టిన సంవత్సరమందు చైనా గోడకున్న ప్రసిద్ధి పెరుగుతూ వుంది. ఆ సమయమందు, మరియు 200 సంవత్సరాల ప్రాశ్చాత్య దేశాల మిషనరీ కార్యకలాపాల తరువాత 4 లక్షల క్రైస్తవులు వున్నారు. ఒక లక్ష మంది ప్రొటెస్టంట్ క్రైస్తవులు 3 లక్షల మంది కథోలిక్కు వున్నారు.

1970 మధ్య కాలంలో రిచర్డ్ నిక్సన్ మొదటి సారి చైనాలో అడుగు పెట్టినప్పుడు 4 లక్షల మంది క్రైస్తవులు 50 లక్షల మందిగా మారారని నివేదించాడు. పల్లె ప్రాంతాలలో త్వరగా అభివృద్ధి చెందిన సంఘ ఉద్యమాన్ని బట్టి అనేక మంది చైనాలో యేసు అనుచరులు 100 లక్షల మందిని మించి వుంటారని చెప్పుచున్నారు.

గత ముప్పది సంవత్సరాలుగా దేవుడు లోకంలో ఏమి చేస్తూ వున్నాడో ప్రపంచంలో మరి యే ఇతర దేశం ఈవిధంగా సూచించకపోవచ్చు. 2,000 సంవత్సరాల సంఘ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆయన అసంఖ్యాకంగా క్రైస్తవులను, సంఘాలనులేవనెత్తాడు.

ఇదంతయు సంఘానికి నూతన వాస్తవికతలను తీసుకొని వచ్చింది, ప్రత్యేకించి పాశ్చాత్య సంఘానికి.

కృప మనకు ప్రత్యక్షమాయెనని పౌలు తీతుకు చెప్పుచున్నాడు. కాని, ఈ కృప మనకేమి బోధిస్తుంది? ప్రత్యేకించి, మనదినాలలో ప్రపంచ వ్యాప్తంగా ఆత్మ దేవుని పరిచర్యలోని నూతన వాస్తవికతల వెలుగులో ఏమి బోధిస్తుంది?

మొదటిగా, అది రక్షణను తీసుకొస్తుంది! పాశ్చాత్య ప్రపంచం ప్రస్తుతం అంత్య కాలపు ప్రమాదం వైపు పరుగులు తీస్తుంది.

"ఈ దినాలలో సువార్తీకరణ ఎక్కువ శాతం రక్షణను గూర్చిన అపార్థమునకు దారి తీస్తుంది. అనేకులు ప్రజలకు క్రీస్తు వారి పాపముల నిమిత్తం చనిపోయినాడని ఒప్పుకొనుట చేత వారు క్రైస్తవులయ్యారని చెబుతున్నారు, కాని సంపూర్ణ వాస్తవిక పరిస్థితి మరుగు చేయబడింది. బైబిల్ పరంగా రక్షణ అంటే విడుదల అని అర్ధం. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే "దేని నుండి విడుదల? సాధారణ సందేశమేమిటంటే "అపరాధము నుండి విడుదల" కాని క్రొత్త నిబంధనలో రక్షణ యొక్క సంపూర్ణ అంశముమన ప్రస్తుత పాపముల నుండి విడుదలని అర్ధం. మన విశ్వాసము యేసు నందు ఉంచినప్పుడు పాపముల నుండి విడుదల దేవునిరాజ్యపు నూతన జీవితం నుండి వస్తుంది. కాని సమస్యేమిటంటే పరలోకమునకు వెళ్ళుటకు అర్హతయను వాస్తవం మరుగుచేయబడుతుంది. మనం మారుమనస్సు వలన శిష్యత్వాన్ని సంపాదించుకొన్నాం. (రీ థింకింగ్ ఇవాంజలిజమ్, డల్లాస్విల్లార్డ్).

ఎవరును లోతైన, పరిపూర్ణ, క్రమమైన మార్పు లేకుండా రావడం లేదని బైబిల్ గుర్తిస్తుంది. జీవము కల్గిన దేవునితో సంబంధలోనికి రావడమంటే, పరిశుద్ధాత్ముడు నివశించదగిన ఆలయంగా ఉండడ మంటే ఒకడు తనను తాను పూర్తిగా మారుమనస్సు పొందడమే. నూతన జన్మ కేవలం ఒక నూతన భవిష్యత్తును మాత్రమే కాదు గాని, నూతన కోర్కెలను, నూతన నిర్ణయాలను, నూతన సంబంధాలను కలిగిస్తుంది.

ఈ విధమైన నిరీక్షణను కాక మరియే యితరమైన విధానంలో సువార్తను ప్రకటించినా అది కేవలం మాటలతో చెప్పినట్లే, అంత మాత్రమే కాదు అటువంటి ప్రకటన కొన్ని అనర్ధపు నిరీక్షణలకు దారి తీస్తుంది.

రెండవదిగా, అది మానవులందరి కొరకు ఉండెను. పేతురు ఇలా చెప్పుచున్నాడు. "ప్రియులారా, ఒక సంగతి మరచిపోకుడి, ఏమనగా ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యి సంవత్సరముల వలెను, వెయ్యి సంవత్సరములు ఒక దినము వలెను ఉన్నవి,కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని, యెవడును నశింపవలెనని యిచ్చయింపక, అందరు మారు మనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు" (2 పేతురు 3:8-9)

పౌలు మాటలలో రెండు విషయాలు సూచించబడుతున్నాయి. మొదటిది, దేవుడందిస్తున్న రక్షణ ప్రతి పురుషునికి, స్త్రీకి, పిల్లవానికి అందించబడింది. రెండవది, దేవుడందిస్తున్న రక్షణ ప్రతి విధమైన వ్యక్తికి అందించబడింది. క్రీస్తు చెల్లించిన క్రయధనంలో తొలగిపోని యే పాపమును లేదు. ప్రజల జీవితాలను లోపర్చుకొన్న ప్రతి పాపము నుండి వారిని కాపాడగల్గిన వాడు దేవుడు.

మూడవదిగా, మనం అన్ని రకాల చెడుతనానికి వద్దు అని చెప్పాల్సి యుంది. ప్రత్యేకించి ఈ లోక ఆశలకు విముకత చూపాలి. ఈ ఆశలు దేవుని చేత నిషేదించబడినవి. కాని మనం మంచి మనస్సు గలవారమై మనలను మనం లోపర్చుకుంటూ జీవించాలి. సరియైనదిగా అంగీకరించబడే యదార్థమైన జీవితాన్ని జీవించాలి. దైవికమైన జీవితాన్ని లేక దేవుడు మనలను కోరుకొనే జీవితాన్నే జీవించాలి.

నాలుగవదిగా, మనం ఆశీర్వాదకరమైన నిరీక్షణ కొరకు కనిపెట్టుకోవాలి, “ప్రస్తుత యుగము, దానిలోని జీవితము రెండు అంశములలో తెలియపర్చబడుతుంది; ఒకటి గత సంబంధమైన సూచనాంశము అది నిశ్చయమైంది, చారిత్రాత్మకమైంది, అదిసువార్త సందేశము యొక్క తాత్పర్యం. రెండవది భవిష్యత్ సూచనాంశం. అది గతమందు జరిగిన సంఘటన మీదే ఆధారపడియుంది, కాని దాని సమయం అనిశ్చయమైనదై నిరీక్షణ అవసరమై ముందుకు కొనసాగుతుంది” (ఫిలిప్. ఎచ్.టౌనర్ గారిచే సూచించబడింది.ద ఎన్ఐవి న్యూ టెస్టిమెంట్ కామెంటరీ లోనిది).

మనం ఎందుకు ఈ విధంగా జీవించాలి, మొదటిగా, ఆయన మనలను సమస్త దుష్టత్వం నుండి విమోచించాడు గనుక,ఎఫెసీ 4:17-24 ఇలా చెప్పుతుంది. “కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరిక మీదట నడుచుకొనవలదని ప్రభువునందు సాక్ష్యమిచ్చుచున్నాను. వారైతే అంధకారమైన మనస్సు గలవారై, తన హృదయ కాఠిన్యము వలన తమలో అజ్ఞానము చేత దేవుని వలన కలుగు జీవములో నుండి వేరుపరచబడిన వారై, తన మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు. వారు సిగ్గులేని వారైయుండి నానావిధమైన అపవిత్రతను అత్యాసతో జరిగించుటకు తమ్మును తామే కాముకత్వమునకు అప్పగించుకొనిరి. అయితే మీరు యేసును గూర్చి విని అయన యందలి సత్యము ఉన్నది ఉన్నట్టుగానే ఆయన యందు ఉపదేశించబడిన వారైన యెడల మీరాలాగు క్రీస్తును నేర్చుకొన్నవారు కారు. కావున మునుపటి ప్రవర్తన విషములోనైతే మోసకరమైన దురాశల వలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావము వదలుకొని మీ చిత్తవృత్తియందు నూతన పరచబడినవారై, నీతియు యదార్ధమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను”

రెండవదిగ, ఆయన మనలను ఆయనకు చెందినవారిగా ప్రత్యేకించుకున్నాడు గనుక. ఈ సత్యం ప్రస్తుతం మనం నివసిస్తున్న సంస్కృతికి విరోధమైనదని బైబిల్లో స్పష్టంగా వుంది. ఔను, నిజమే ఇది మానవ చరిత్ర మరియు అనుభవమంతటికి విరోధమైనది. కాని ఇది ప్రత్యేకించి మనకు విరోధమైనది. కాని అది మన స్పష్ట కధనమై యుంది. అది పాత నిబంధన కధ. “ఈ ఉద్దేశాన్నిగూర్చిన వివరణ శుద్దత అను నిదర్శనంతో కొనసాగుతుంది. ఆయన తనకేర్పర్చుకొను ప్రజలు శుద్దులై యుండునట్లు నిర్ణయించెను. ఇక్కడ చెప్పబడేది బాప్తీస్మాన్ని గూర్చి కాదు (ఎఫెసీ 5 :25-28). పాత నిబంధనలో చెప్పబడిన ఉదాహరణ (యెహెజ్కేలు 37:23), ఇలా సూచిస్తుంది, “కడుగుట” అంటే దేవుడు తనవైపు తిరిగిన ప్రజలను విగ్రహముల వలన కలిగిన అపవిత్రత నుండి కడిగి లేక శుద్ధి చేసి లోకం నుండి వేరుపరచు దైవ కార్యాన్ని సూచిస్తుంది. ఆదిమ సంఘం దీనిని క్రీస్తు రక్తం చిందింపబడినప్పుడు జరిగిందని అర్ధం చేసుకున్నారు". మూడవదిగా, ఆయన మనము మంచి చేయుటకు ఆసక్తి చూపు వారై యుండాలని సృష్టించాడు గనుక. దేనికోసం సృజింపబడ్డామో దానిని చేయుటకు దృష్టిసారించాలి. ఎఫెసీ 2:10లో పౌలు ఇలా చెప్పుచున్నాడు”. “మరియు వాటి యందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తు యేసు నందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియై యున్నాము”.

యాకోబు 1:27లో వ్రాయబడిన మాటలకు మొదటి శతాబ్దంలోని ప్రజలు ఎందుకు ఆశ్చర్యపడలేదో ఇదే కారణం. “తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా - దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోక మాలిన్యము తనకంట కుండ తన్ను తాను కాపాడుకొనుటయునే”.

పరిచర్య అనేది దేవుని యొక్క పని అనేది యేసు క్రీస్తు ప్రభువు యొక్క చివరి మాటలలో చూసాము. అపొస్తలుల కార్యములు 1: 1-8. కాని, ఈ మాటలు వినుట ఇదే మొదటి సారి కాదు. సువార్త లేఖనాలను చూసినట్లయితే ఈ విదమైన సంభాషణ యేసు క్రీస్తు ప్రభువు మరియు శిష్యుల మధ్యలో జరిగినది. మత్తయి 28 : 19-20 లో పరిచర్యను గూర్చి కనీసము మూడు విషయాలు దేవుని మనస్సులో, యేసు క్రీస్తు ప్రభువు యొక్క జీవితములో చూస్తాము. మొదటిది

వెళ్ళుట. రెండవది పనిని నిర్ణయించుట: శిష్యులను తయారు చేయుట, యేసు క్రీస్తు ప్రభువు దగ్గరకు చాలా మంది వివిధ కారణాల చేత వస్తారు కాని ప్రాముఖ్యమైనది శిష్యులుగా మార్చబడుట. మూడవది ఏవిధముగా అటువంటి శిష్యులను తయారుచేయాలని నేర్పించుట. యేసు క్రీస్తు ప్రభువు నందు గుర్తించుట – నీటి బాప్తిస్మము అనునది రోమా 6 అధ్యాయము లో పూర్తిగా వివరించబడినది. ఎవరయితే యేసు క్రీస్తు ప్రభువును వెంబడించాలనుకుంటే నూతన సంబంధాన్ని ఏర్పరచుకొని ఆయన యొక్క మరణ, సమాధి, పునరుత్థానము యొక్క అనుభవాన్ని అనుభవించాలి.

మార్కు 16: 14-16 లో యేసు క్రీస్తు ప్రభువు దేవుని పరిచర్య యొక్క పరిధిని తెలియజేస్తున్నాడు – "సర్వలోకమునకు". ప్రాముఖ్యమైన ఫలితాన్ని తెలియజేస్తున్నాడు రక్షింపబడుట లేదా శిక్ష విధింపబడుట. మరియు ఎవరును ఏ కారణముచేత వదిలిపెట్టబడరు. లూకా 24: 44-48 లో దేవుని పరిచర్య యొక్క నాలుగు భావనలను తెలియజేస్తున్నాడు. 1. శిష్యులు లేఖనాలను అర్ధము చేసుకొనుట 2. ఇశ్రాయేలియులు మాత్రమే పునరుద్ధరించ బడుట కాదు కాని లోకమంతటికి రక్షణ అనుగ్రహింపబడుట 3. ఆ పరిచర్య యేరుసలేముతో ఆరంభమై మనవరకు వచ్చుట చివరిగా ప్రజలు ఆయనకు సాక్ష్యులు.

యోహాను 20: 19-21 లో దేవుని పరిచర్య యొక్క రెండు భావనలను చూడవచ్చును. మొదటిగా యేసు క్రీస్తు ప్రభువు వలె మనమును పంపబడ్డాము, అది కొద్దిగా వేరుగా ఉన్నను చివరి ఫలితము మాత్రము ఒక్కటే. దేవుడు యేసు క్రీస్తు ప్రభువును మార్గము చూపించుటకు పంపించాడు, యేసు క్రీస్తు ప్రభువు శిష్యులను ఇతరులకు మార్గమును చూపించుటకు పంపించారు. రెండవదిగా దేవుడు చేయదలచుకున్న పనిని యేసు క్రీస్తు ప్రభువు, శిష్యులు, వెంబడించే వారి ద్వారా చేస్తున్నాడు.

అపొస్తలుల కార్యములు 1: 6-8 లో దేవుని పరిచర్యను గూర్చిన రెండు అంశాలు చూడవచ్చును. మొదటిగా సాక్ష్యమిచ్చుటకు గల శక్తి, రెండవది జీవితము లేదా సాక్ష్యముగా ఉండుటయే జీవితము. 1 కొరింథీయులకు 6: 19-20 మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి.

రెండవదిగా, సంస్కృతి పరమైన వాటి నుండి మరియు గౌరవము గల ప్రజలు మరియు దగ్గరగా ఉన్న ప్రాంతాల కంటేను పరిధి దాటి వెళ్ళినది

ఈ రోజును బట్టి ఎటువంటి ముగింపు ఏమిటి ? మొదటిగా, సువార్త అనునది సర్వ సృష్టికి, ప్రత్యేకమైన కొంతమందికి మాత్రమే కాదు. యేసు క్రీస్తు ప్రభువు చెప్పినది యెరుషలేము మరియు ............................... పౌలు తెలియజేసినది .....

తీతు 2:11 ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై

రెండవదిగా, మన జీవితాలు ప్రపంచ సువార్తీకరణకు పనిముట్లుగా ఉన్నాయి. కావున మనకు ఉన్న ప్రతి దానిని సువార్తీకరణకు వెచ్చించాలి.

మూడవదిగా, ఎక్కువగా పని జరిగిన దినములలో ఉన్నాము. ప్రపంచమంతట సువార్త ప్రకటించబడుచున్నది మరియు కోట్ల కొలది ప్రజలు యేసు క్రీస్తు ప్రభువును వెంబడిస్తున్నారు మరియు దేవునితో సంబందము కలిగి ఉంటున్నారు. ఇంకా కొన్ని సంవత్సరములలో అంతటా సువర్తీకరణ జరుగుతుంది, ప్రతి ప్రాంతానికి వెళ్ళుతుంది. అనగా అందరూ రక్షించబడే విశ్వాసములోనికి వస్తారు అని కాదు గాని, యేసు క్రీస్తు ప్రభువు చెప్పినట్లుగా కొందరు రక్షించబడుతారు కొందరు శిక్షించబడుతారు. కాని ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ, ప్రతి చిన్న బిడ్డ దేవునితో సమాధానపడుటకు తప్పక అవకాశము కలిగి ఉంటారు.

నాలుగవదిగా, ఈ దినములలో నివసిస్తున్న మనము ఇది పూర్తిగా నెరవేర్చబడుటకు ఏమి చేయాలి అని గమనించాలి. మనము లేఖనాలను గమనించాలి : యేసు క్రీస్తు ప్రభువును వెంబడించే ప్రతి ఒక్కరు దేవునితో అన్యోన్య సంబంధము

కలిగి ఉండాలి. మనము పూర్వ చరిత్రను గమనించి ప్రపంచ సువర్తీకరణను గురించి అర్థము చేసుకున్నట్లయితే లేఖనముల ప్రకారము చరిత్ర కొనసాగించబడుతుంది. 2Pet 3:8,9 ప్రియులారా, ఒక సంగతి మరచిపోకుడి. ఏమనగా ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యిసంవత్సరములవలెను, వెయ్యిసంవత్సరములు ఒక దినమువలెను ఉన్నవి. 9 కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు.

ఇంకా గమనించినట్లయితే, సువార్త ప్రపంచమంతటా ఎలా ప్రకటించబడుతుంది మరియు చివరిగా, దానికనుగునముగా మనము స్పందించాలి. పాశ్చాత్య దేశాలు జాగ్రత్తగా ఉంటున్న కొంతమంది మిషనరీలను పంపించాలి. మిగిలిన దేశాల వారు ఎక్కువ మంది పంపించాలి మరియు చుట్టుపక్కల ఉన్న దేశాల వారు మరి ఎక్కువ మంది మిషనరీలను పంపించాలి. సువార్త ఎక్కువగా ప్రకటించబడుటకు మరియు సంఘాలు ఎక్కువగా స్థాపించబడుటకు ప్రయాసపడాలి. చాలా మంచి పనులు చేయవచ్చును కాని ప్రత్యేకముగా పై రెండు పనులు తప్పక జరుగవలయును. చివరిగా తప్పక మన ప్రమేయము ప్రపంచ సువర్తీకరణలో ఉండాలి. ప్రపంచ సువర్తీకరణ అనగా మిషనరీలను పంపడము మాత్రమే కాదు గాని నశిస్తున్న వారికి సువార్త ప్రకటింపబడుట మరియు సంఘములు స్థాపించబడుట.

సంఘ స్థాపన పరిచర్యలలో ముఖ్యముగా మన చుట్టూ ఉన్న ప్రాంతాలలో సువార్త ప్రకాశాన్ని ప్రకాశించే విధముగా మనము చొచ్చుకు పోవాలి, సమాజము యొక్క పాపపు స్థితిని వారు అర్థము చేసుకోవాలి. దేవుడు వారికి నూతన జన్మనిచ్చి వారిని ఎదిగిస్తూ వివిద ప్రాంతాలలో వాడుకుంటాడు.

దేవుడు ఈ ప్రపంచములో మనకు దగ్గరగా ఉన్న ప్రాంతాలలో లేదా దూరముగా ఉన్న ప్రాంతాలలో లేదా పరిచర్య లేదా మిషనరీల ద్వారా తను చేయదలచుకున్న పనిని, క్రీస్తు ప్రజలందరి ద్వారా చేస్తాడు.

# అధ్యాయము – 11

## ఈ రోజే అవకాశమున్న రోజు

సంఘ చరిత్రలో ఎవడైనను ఒక ఉద్యమం ఆవిర్భవించుట చూచే ధన్యతని ఎక్కువగా పొందుకున్నాడా? ఎక్కువగా గమనిస్తే సత్యము ప్రబలిన తర్వాత ఒకడు గుర్తించడం ఉద్యమం విషయంలో జరుగుతుంది. కొరియాలో మిషనరీ ఉద్యమం ఆవిర్భావాన్ని యాభై సంవత్సరాల క్రితం ప్రజలు ఎలా తెలుసుకొనే వారో తలంచుకుంటే నాకు ఆశ్చర్యమేసింది. కొరియాలో నున్న సంఘం కార్య సిద్ధి కలిగించు ప్రభువు నుండి గొప్ప ఆశీర్వాదాన్ని అనుభవించి నూతన విశ్వాసులను, సంఘాలు అద్భుతమైనరీతిలో పెరుగుట చూచారు. కాని ఇలా జరుగుటను చూచిన వారు అసాధారణమైన సేవా దృక్పధంతోనే ఇది సాధ్యమైందని తెలుసుకున్నారు.

ప్రపంచంలో అనేక దేశాలు ప్రభువు వలన అనేక ఆత్మల పంటను కోయగలిగాయి. కాని ఎన్ని దేశాలు ప్రజల విషయంలో, దాని సరిహద్దులను దాటి వెలుపల నున్న దేశాల పట్ల భారాన్ని కలిగియున్నవి? చాలా కొద్దిగానే, ప్రత్యేకించి, ఎవరైతే వారి స్వంతదేశంలోని సంఘం ద్వారా ప్రభావితం చేయబడతారో వారే భారాన్ని కలిగి ఉన్నారు. సంఘములో గొప్ప ఎదుగుదలను మరియు మిషనరీ కోరిక విషయంలో ఆసక్తి చూపుటకు రెండింటిని చూచిన వారు ఎంత మంది దానిని ప్రపంచ వ్యాప్తంగా తీసుకొని పోగలిగారు?

ప్రస్తుతమున్న మన రోజుల్లో ఉదాహరణగా మాట్లాడుకుంటే ఉక్రెయిన్ లో ఆ ఉద్యమం ఆవిర్భవించుటను చూస్తున్నాము. సంవత్సరానికి ఒక సంఘంలో 15% మంది పెరుగుతుంటే ఈ ఉద్యమానికి ప్రారంభ సూచికలు. వాస్తవానికి అది కార్యసిద్ధి కలుగచేయు ప్రభువు యొక్క అసాధారణమైన ఆశీర్వాదమై యున్నది. గొప్ప విషయమేమిటంటే, దేశంలో నున్న వివిధ రకాలైన డినామినేషన్లు 2015 సంవత్సరానికల్లా 28,000 సంఘాలు స్థాపించబడుట చూడవలెనని కలిసి 15 సంవత్సరాల ఉద్యమాన్నే చేపట్టాయి. దేవుడు ఉక్రెయిన్ లో నున్న 50 లక్షల ప్రజలు సువార్తను విని, అర్థం చేసుకొని యేసు క్రీస్తును వారి స్వంత రక్షకునిగా ఆహ్వానించే అవకాశం కలిగియుండాలని కోరుచున్నాడని విశ్వసించినప్పుడే ఇది జరుగుతుంది. తరువాత, నూతనంగా విశ్వసించిన ప్రజలు నూతనమైన సంఘంలోనికో లేదా అప్పటికే నున్న సంఘంలోనికో చేర్చబడి విశ్వాస జీవితంలోనికి, లోకంలో సంఘం కలిగియున్న దేవుని ఉద్దేశ్యంలోనికి త్వరితంగా ఎదగాలి.

దేశము నిమిత్తము ఇది తండ్రి చిత్తమై యుందని తెలుపు అనేక సూచనలున్నవి. గత పది సంవత్సరాలుగా వారు 9,000 నూతన సంఘాలు స్థాపించబడడం, స్థానిక సంఘాలలో వేల కొలదిగా, వందల కొలదిగా నూతన విశ్వాసులు బాప్తీస్మం తీసుకోవడం వారు చూశారు. విశేష మేమిటంటే, కొంత మంది వారి గుణాంకాలలో వారు 1,000 మంది మిషనరీలను పంపిచామని, అందులోఎక్కువ మంది రష్యా భాష మాట్లాడు దేశాలలో పరిచర్య చేస్తున్నారని తెలిపారు. కొన్ని యదార్ధమైన అంచనాలు రష్యాలో 50% సంఘాలు ఉక్రెయిన్ల ద్వారానే నడిపించబడుతున్నాయని సూచిస్తున్నాయి.

ఉక్రెయిన్ క్రైస్తవుల అద్భుతమైన సమర్పణకు, పరిచర్యకు నా వ్యక్తిగత అనుభవం రూపాన్నిస్తుంది. ఈ విషయాన్ని ఏమాత్రం తేడా లేకుండా నాతో చెప్పిన కొన్ని ప్రాముఖ్యమైన డినామినేషన్ నాయకులను నేనే కలిశాను. ఒక

నాయకుడు గోడ మీదనున్న ప్రపంచం పటమును చూపిస్తూ వారెక్కడ నివసిస్తున్నారో, అక్కడ మొదటి సంఘాన్ని ఎలా స్థాపించాడో గుర్తు చేసుకున్నాడు. వెంటనే వారు ఈ సంఘానికి వెలుపల అనేక సంఘాలను ఎలా స్థాపించారో గుర్తు చేశారు కొన్ని సార్లు మొదటి సంఘం వంద మందితో కూడినదై యుండవచ్చు, కొన్ని సందర్భాలలో వెయ్యి మందితో కూడినదై యుండవచ్చు. ఆ చిత్ర పటము ఒక సంఘాన్ని వారు ఎలా స్థాపించారో చెప్పుట లేదు కాని అది వారి పట్టణములో నున్న గొప్ప ప్రజా సంఖ్యను యేసు వైపు ఆకర్షించునట్లు ఎలా ఒక కేంద్రమైందో తెలుపుతుంది. నేడు సువార్తీకరణ విషయంలో యేసు వైపు ఆకర్షించునట్లు ఎలా ఒక కేంద్రమైందో తెలుపుతుంది. నేను సువార్తీకరణ విషయంలో అనేక రకాలైన విధానాలు ఆవిర్భవించడం, అభివృద్ధి చెందడం చూచుటను బట్టి అధికంగా సంతోషిస్తాను. తెల్సుకోగలిగిన గొప్ప విషయమేమిటంటే పరిస్థితిని అధ్యయనం చేసి, వారి అనైక్యతను అవగాహన చేసికొని వారి పట్టణంలోనికి సువార్తను తీసికొని వెళ్లుటకు నూతన సువార్తీకరణ పద్ధతులను కనిపెట్టి వాటిని అభివృద్ధి చేసేవారు.

ఆ గోడ మీద మరిన్ని చిత్ర పటాలున్నాయి! ఆ పటాలు ఎక్కువగా వారి పట్టణానికి చుట్టూ నున్న ప్రాంతాలకు సంబంధించినవి. ఆ ప్రాంతం పూర్తి దేశమైనా అయివుండవచ్చు లేదు వారికి అవగాహన కలిగిన భూభాగ ప్రాంతమైనా అయిండవచ్చు. ఆ పటాలపై ఎక్కువగా గుర్తులున్నాయి. వారు మరిన్ని సంఘాలను స్థాపించిన ఇతర ప్రదేశాలను సూచించే గుర్తులవి. ఎందుకు ప్రత్యేకించి ఆ ప్రదేశాలు గుర్తించబడినవని మీరు అడిగినప్పుడు సంపూర్ణంగా ఒక ప్రాంతాన్ని ఎలా రాబట్టవచ్చునో చక్కటి ప్రణాళికను అవి నీకు తెలియజేస్తున్నాయి. ఎల్లప్పుడు గురి యొక్కటే. నిజానికి, ఒక నాయకుడు ప్రభావంతమైన కథను వివరిస్తూ మధ్యలో నా మోకాళ్లమీద తన చేతిని వుంచి ఈవిధంగా చెప్పుట నాకు గుర్తుంది. సువార్త కథనాన్ని మన ప్రజలందరికి తీసికొని వెళ్ళటం చాలా మంచిపని.

ఆశీర్వాదం వెంబడి ఆశీర్వాదం తీసికొని వచ్చే ఈ సేవ నిమిత్తమై అనేక గంటలు గడిపి మనం దానిని జరిగించాలని అనుకొనినప్పుడు "మిగిలిన కార్యము ప్రతిఫలంగా కన్పిస్తుంది. రష్యా మాట్లాడే దేశాల చిత్ర పటం గోడ మీద లేకపోతే ఆయన సంఘము ద్వారా దేవుని మహిమ బయలుపర్చబడే మరో దేశముండేది. ఏదైనా ఒక ప్రదేశము దానిలో నున్న నాయకులను తర్ఫీదుచేస్తే అద్భుతాలు జరుగుతాయనే సామెత నేను ఎక్కువ సార్లు విన్నాను. కాని వాస్తవం అది కాదు. అది కేవలం క్రీస్తు జనులలో పరిశుద్ధాత్ముడు ఇచ్చే తర్ఫీదు వలననే జరుగుతుంది! ఒకరు నాతో ఇలా చెప్పారు "స్మిత్, మొదటి శతాబ్దంలో దేవుడు రోమాసామ్రాజ్యం ప్రపంచంలో కొన్ని వందల మైళ్ళు దూరంలో రోడ్డు నిర్మించడానికి, వారి భాషను ప్రబలింప చేయడానికి వాడుకొన్నాడని తెలుసా? ఆయన ఇది ఎందుకు చేశాడో తెలుసా? ఇదిగో సంఘం పాశ్చాత్య దేశాలన్నిటికి సువార్తను తీసుకొని వెళ్ళాలనే".

రష్యా వారు అదే పని చేశారు. వారు మన ప్రపంచ భాగంలో వందల మైళ్లు రోడ్డు వేసి వారి రష్యా భాషను మన మీద రుద్దారు. ఎందుకో తెలుసా? ఉక్రెయిన్ ప్రజలు రష్యా మాట్లాడే దేశాలన్నిటికి సువార్తను తీసికొని వెళ్లాలని. ఏవిధమైన ఆర్భాటము లేకుండానే ఉక్రెయిన్ సంఘము 21వ శతాబ్దంలో రగులుచున్న పరిచర్యలో భారంతో లోకములోనికి చొచ్చుకు పోయింది. ప్రపంచంలో మరియే యితర మిషనరీలు కలిగి లేనంతగా వారి పట్టణంలోని, ప్రాంతాలలోని, సంఘాలలోని అనుభవాలు వారికి గొప్ప ప్రోద్భలాన్నిచ్చాయి. ఎలా సాధ్యమైంది?

ఒకటి, సంఘం కలిగియున్న ఉద్దేశ్యం విషయంలో వారు పరిశుద్ధాత్ముని లోతైన ఒప్పుకోలును కల్గియున్నారు. దేవుడు వారికిచ్చిన సేవా పని యందే లక్ష్యముంచారు గాని మరి యే యితర విషయాలపై వాదము పెట్టుకొనలేదు. దేవుడు ఈ లోకంలో చేయదలచిన దంతయు క్రీస్తు విశ్వాసులందరి ద్వారా జరిగించుకుంటాడను సత్యాన్ని వారు గ్రహించారు.

రెండు, క్రీస్తు జనులలో నాయకుల పాత్రను వారు అర్థం చేసుకున్నారు. వారిలో అధిక సంఖ్యాకులు గ్రహించిందేమిటంటే దేవుడు క్రీస్తు సంఘము ద్వారా జరిగించుకోవాలనుకుంటున్నది క్రీస్తు జనులను ఈ పనిని

జరిగించుటకు శక్తి కలిగించే నాయకులద్వారాను, వారికున్న వరములను అభ్యాసము చేయు వారి ద్వారా జరిగించుకొంటాడని. తత్ఫలితంగా ఈ దినములలో ఇతరులను ప్రోత్సహించువారికంటే సమర్ధవంతులైనందున క్రీస్తు తన సంఘానికి అనేక మందిని సేవకు సిద్ధపరచి ఇచ్చాడు.

మూడు, క్రీస్తు సంఘానికున్న శక్తిని వారు గ్రహించారు. ఒక పెద్ద సంఘములో కాపరిగా పనిచేస్తున్న ఒక వ్యక్తి నాతో ఇలాచెప్పాడు. ఇదంతయు కేవలం సువార్తను మన దేశమంతటికి వ్యాపింప జేయడానికి, అందు చేత ఉక్రెయిన్ లో నున్న సంఘములో అభివృద్ధిని, విస్తరించబడిన పద్ధతులను చూశాను. వారు వివిధ ప్రదేశాల్లో చిన్న చిన్న గుంపులుగా ఏర్పడ్డారు. ఈ విధమైన చిన్నపద్ధతులు ప్రజలకు రక్షణ మార్గమును పరిచయం చేయుటకును, నూతన విశ్వాసులను శిష్యులనుగా చేయుటకును వుండెను. అంతమాత్రమే కాదు గాని నాయకత్వాన్ని గ్రహించి, శిక్షణ నిచ్చి ప్రోత్సహించుటకు ఉత్ప్రేరకాలుగా వారు పని చేశారు.

ఈ చిన్న గుంపులు పలు చోట్ల విస్తరించి నూతన సంఘాలు ప్రారంభించబడుటకు పునాదులుగా పనిచేశారు. కాబట్టి ఈ సువార్త పరిచర్య వారి పొరుగు ప్రాంతాలలో, వ్యాపార ప్రదేశాలలో, ప్రజలు నివశిస్తూ చలించే ప్రదేశాలకు సువార్తను ప్రభావవంతముగా తీసికొని రావడము మాత్రమే కాదు కాని నూతన ప్రదేశాలలోనికి సువార్తను ప్రభావవంతముగా తీసికొని రావడము మాత్రమే కాదు కాని నూతన ప్రదేశాలలోనికి సువార్తను తీసికొని వెళ్లి నూతన సంఘాలు ఏర్పడునంతగా ప్రభావము చూపాయి. అనేక సంఘాలు నూతన సంఘాలను స్థాపించడము నిజముగా అద్భుతమైన విషయము. అంతే కాదు గాని వారు ఒక సాధారణమైన జీవితాన్ని జీవించారు. అది కేవలము ఊపిరి పీల్చడము కొరకే.

నాలుగు, సంఘము వారిని ఉక్రెయిన్ కు ఆవలనున్న ప్రదేశాల మీద దృష్టి సారించమని అడుగుతున్నట్లు గ్రహించారు. మొదటి మూడు విషయాలు యేసు సంఘము పెరిగే ప్రతి ప్రదేశంలో చూడవచ్చు. కాని ఈ ప్రభావవంతమైన నాలుగవ విషయం నన్నెంతగానో ప్రభావితం చేసింది. ఒక వ్యక్తి తన ప్రదేశాన్ని మనుష్యులను ప్రేమించడం సర్వసాధారణం. కాని ప్రభువునుబట్టి తన స్వంత దేశానికి శత్రువులైన వారిని అదే స్థాయిలో ప్రేమించడము ప్రభువు ఇచ్చే సేవకు ప్రత్యేకమైన పిలుపు.

నేను బాగా ఒప్పింప చేయబడిన అంశమిదే. పరిశుద్ధాత్మ దేవుడు సువార్తను విస్తరింప చేయుటలో తనతో కూడా కలసి పని చేయునట్లు సువార్తకు సాక్షులను ఎల్లప్పుడు సిద్ధపర్చుకుంటాడు. గత 2,000 సంవత్సరాల చరిత్రను మనం చూసినప్పుడు, ప్రత్యేకించి గత 250 సంవత్సరాలలో ఇది మరల మరల జరుగుట చూస్తున్నాము. ఈ యుగారంభము నందు ఆత్మ యూరప్ లోని పురుషులను, స్త్రీలను వారి దేశంలో సువార్త ప్రబలునట్లు వాడుకొన్నాడు. 19వ శతాబ్దపు అంతమందు ఆ ఆత్మ అమెరికాలోని సంఘంలో పని చేయుట ప్రారంభించింది. తరువాత వంద సంవత్సరాలలో అమెరికాకు చెందిన లక్షల కొలది యవ్వన స్త్రీ, పురుషులు ప్రపంచం మొత్తాన్నీ చుట్టారు. మనం దీనిని ఆధునిక మిషనరీ ఉద్యమమని పిలుస్తాము. ఈ ఉద్యమము ఆత్మ దేవుని స్వాధీనపు హస్తాలలో కొనసాగి ఈ దినాన ఇంత గొప్ప పంటను కోయగలిగినది.

20వ శతాబ్దం మధ్య కాలంలో 1900 సంవత్సరాలలో సాక్ష్యమివ్వబడని రెండు విషయాలను 19వ శతాబ్దంతో చూడవచ్చని కెన్నెతే లాటుకొట్ నివేదించారు. క్రైస్తవ విశ్వాస చరిత్రలో మొదటి సారిగా సంఘము విశ్వవ్యాప్తమైనది. 2008 సంవత్సరాల మహోన్నతమైన సేవా ఉద్యమము సంఘము ప్రపంచమంతయు ప్రబలునట్లును, ప్రతి జాతి నుండి, ప్రతి భాష నుండి, దేవునికి విశ్వాసులను ఏర్పరచినది. అసాధారణమైన ఎదుగుదల 20వ శతాబ్దమంతయు కొనసాగి ప్రస్తుత మందున్న పరిస్థితిని నెలకొల్పింది.

“ఏ మనుష్యుడు లెక్కించ లేని విధముగా ప్రతి దేశములోనూ, జాతిలోనూ, భాషలోను ఉన్నంత విశ్వాసులను సంఘము ఇంతకు ముందెన్నడూ చూడలేదు”. ("ద మిషనరీ మూమెంట్ ఇన్ క్రిష్టియన్ హిస్టరి”లో ఎ.ఎఫ్. వాల్స్ చెప్పింది).

యేసు సంఘము సమీపములో లేని జాతి తప్ప సమీపమున నున్న ప్రతి జాతి వారు ఇంకను క్రీస్తును గూర్చి విననక్కర్లేదు అనుకుంటున్నాను. ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆసియాలలో సంఘ ఎదుగుదల పెరిగిందనే చెప్పాలి. ఈ ప్రాంతాలలో అనేక మంది క్రైస్తవులు పాశ్చాత్య ప్రపంచంలోని సంఘాలను చిన్నవిగా చేస్తున్నాయి. ఉదాహరణకు, అమెరికాలో ఉన్న సంఘాల కంటే ఇండియాలోనే ప్రస్తుతము ఎక్కువని కొని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అంతేకాక గత రెండు సంవత్సరాల కాలంలోనే అమెరికాలోని ఒక సంఘము కనుమరుగైనది. అమెరికాలో సంప్రదాయ బద్ధమైన సంఘాలు క్షీణిస్తుండగా సత్య పరమైన సంఘ స్థాపనలు అధికమయ్యాయి.

ఇంకా అద్భుతమైన విషయము ఏమిటంటే ఆఫ్రికా, ఆసియా మరియు లాటిన్ అమెరికాలలో గతములో సువార్తను విన్నవారు పాశ్చాత్య దేశాలకు మిషనరీలను పంపుతున్నారు. ఇందులో భాగముగా ఒక నూతన విధానంగా అమెరికాలో ఎ.యం.ఐ.ఎ సంస్థ ప్రారంభించబడినది. అమెరికాలోని పెద్దవైన ఎపిసోపలియన్ సంఘాలు వాక్యపు సత్యము విషయంలో క్షీణించుటను చూచి మరో నూతనమైన పరిస్థితిని నెలకొల్పటానికి ఇదే సరియైన సమయమని నడుం కట్టాయి. కాని మరల నూతనముగా ప్రారంభించడము కాకుండా గతమందు చేపట్టిన మిషనరీ కార్యక్రమాన్ని జరిగించారు. వారు ఆంగ్లికన్ మిషన్ ఇన్ అమెరికా (ఎ.యం.ఐ.ఎ) చెందినవారైనట్టు రువాండా మరియు ఈశాన్య ఆఫ్రికా ప్రాంతములలోని బిషప్ల ద్వారా గుర్తించబడిన వారై ఆ పనిని చేపట్టారు.

“క్రైస్తవ్యముపై పాశ్చాత్య ఆలోచనా శక్తిని ఎదిగిన కాలములో అది పాశ్చాత్యేతర మతపరమైన సంఘముగా పిలువబడాలి.”

ఉక్రెయిన్ సంఘము కలిగి ఉన్న మాదిరిని బట్టి పాశ్చాత్య ప్రాంతములో మిగిలి ఉన్న మనము ఏమి నేర్చుకోవాలని దేవుడు కోరుకుంటున్నాడంటే పంట కోయుటకు సిద్ధముగా ఉండి మిగిలిన ప్రపంచము కొరకు గొప్ప కోరిక కలిగివుండాలని. రాబోవు దినాల్లో మనము అనుసరించి జరిగించుటకు ఈ క్రింది విషయాలను పరిగణలోనికి తెచ్చుకోవాలని నేను హెచ్చరిస్తున్నాను.

ఒకటి, ఆయన వందల సంవత్సరాలుగా నమ్మకముగా జరుగుతున్న ప్రార్ధనలన్నింటికి సమాధానము ఇస్తున్నాడు. క్షీణిస్తున్న మన పరిస్థితిని మనము పట్టించుకోక పోయినప్పటికిని రెండు వందల యాభై సంవత్సరాలుగా ఆత్మల పట్ల భారము కలిగిన విధేయతగల ప్రజలు ప్రార్థిస్తూ వుండుటను బట్టియే ప్రస్తుతము సువార్త విస్తరించుటకు గల కారణమని మనము తప్పక గ్రహించాలి. లోకములో సంఘము యొక్క అద్భుతమైన అభివృద్ధి దానిని గుర్తించి చెల్లించిన కృతజ్ఞతల ఫలితమే. నేను గుర్తించుటను మొదటి స్థానములోపెట్టాను. ఎందుకంటే మన కాలంలో మన చుట్టూ ఏమి జరుగుతుందో మనం సరైన దృష్టి సారించుట లేదని నేను నమ్ముతాను. అనేకసార్లు మనం విలియం కేరి జీవించిన దినములలో మనం జీవించినట్లే ప్రార్థించుటను కొనసాగిస్తాము. ఈ పనిని కార్యక్రమాలుగా తీర్చిదిద్ది జరిగించుటకు లేక చందాలు వసూలు చేసి జరిగించుటకే మన ప్రయత్నాలు వుంటాయి. అందువలన ఈ దినమందు అద్భుతము చోటు చేసుకోవచ్చు. కాని అద్భుతము ఎక్కువ కాలము నిలువదు. మనము దానిని చూడాలి, దానిని గుర్తించాలి, దానియందు ఆనందించాలి.

రెండు, ఆయన ప్రపంచ సువార్తీకరణను మరలా రూపిస్తున్నాడు. ప్రపంచంలో నున్న మిగిలిన సంఘాలన్నింటిలో నుండి ఒక్కొక్క తార ప్రకాశిస్తూ వుంది. ఒక ప్రదేశం నుండి వేరొక ప్రదేశం వెళ్ళాలనే చారిత్రాత్మక

ఆలోచన చెరిపివేయబడుతుంది. సేవాభారాలు మృతమవుచున్నవి. ఎక్కడ చూసినా ఎప్పుడు చూసినా ప్రపంచ సువార్తీకరణ బాగా ముందుకు వస్తుంది. ఈ ఆశీర్వాదములు తగ్గించుటకు నాకు కారణము కనబడుట లేదు. మిషనరీ పరిచర్య అనేది ఏవిధముగాను లేఖనాను సారమైన పదము కాదు. సంఘము ద్వారా ప్రతిక్షేపించుకొను క్రీస్తు ప్రాధమికంగా వాక్యాను సారమైయున్నాడు. ఇప్పుడు సంఘం యొక్క కొలత, వెడల్పు, పరిణితి, విస్తరణ మనం ఆనందించదగిన స్థితిలో వుంది. ఇది మన సందిగ్ధతయు, సవాలునుయై వుందని నేననుకుంటాను. ఆత్మ దేవుడు ఏమి చేయుచున్నాడో దాన్ని కలిగియుండుటకు దానితో సర్వత్రా సహకరించుటకు మనస్సు కలిగివుండాలి. మిషనరీలను పంపించుట, నూతన ప్రణాళికలను పెంపొందించుట, చరిత్రను కొనసాగించుట ఏమాత్రం గొప్ప ఆజ్ఞ యొక్క పిలుపు కాదు, సంఘం యొక్క ఉద్దేశము కాదు. మనం క్రీస్తులో జీవిస్తూ దేవుని సువార్తను ప్రకటించాలి. ఒకవేళ నూతన మిషనరీ కార్య కలాపాలను ప్రారంభించాల్సిన నూతన వాస్తవికతతో నింపుతున్నాడు. మనం దానికి స్పందించాలి. ఈ దినమందు ఆత్మ దేవునితో సహకరించక పోవడము పాపమవుతుంది. ఇంకా చెప్పాలంటే దేవుడు మనకు అనుగ్రహించిన సదావకాశము, సమకూర్చిన వనరులు వ్యర్ధమవుతాయి.

మూడు, ఆయన పాశ్చాత్య దేశాల వారు మరో విధంగా వ్యవహరించమని అడుగుచున్నాడు. ప్రపంచంలో వున్న మన సహోదరుల అనుభవాలు మనకేమి బోధిస్తున్నాయంటే

1. ద్వారము ఇంకను తెరిచే వున్నది. దేవుడు ఇంకను అనేక మంది పిల్లలను మార్గంలోనికి తెచ్చుచున్నాడు.
2. వారు ఈ పని విషయంలో నాయకత్వం జరిగించుటకు సిద్దమవుతున్నారు.
3. మన పాత్ర ఆయాపరిస్థితులను బట్టి మారుతూ వుండాలి.

నాల్గువది, ఆయన తన కుమారుని రాక కొరకు భూమిని సిద్ధపరచెను. ఇప్పుడు మనం అనుభవిస్తున్న ఆశీర్వాదములను గొప్ప నిరీక్షణతో పరిశీలించుచున్నాం. మన దినములలో వున్న ప్రతి పురుషుడు, స్త్రీ, పిల్లవాడు సువార్తను విని అర్ధం చేసుకొనిదానికి స్పందించడం మాత్రమే కాకుండా, శిష్యులుగా చేయబడటమే కాకుండా యేసు క్రీస్తు మహిమతో, అధికారంతో వచ్చు దినముకు సిద్ధముగా వుండాలి. మన సహోదరులు ఈ వుద్దేశం కలిగిన వారై నివసించారు. ఒకవేళ మనం దాని ప్రాముఖ్యతను తిరిగి గ్రహించగలిగితే అది మనకు మంచిదవుతుంది. కాని దీని యంతటి నుండి మనం వేసుకోవాల్సిన ప్రాముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే దాని నిమిత్తం మనం ఏమి చెయ్యాలి? నేను ఈ క్రింది వాటిని సూచిస్తాను.

మొదటిది, మనము వివిధ దేశములకును, మరియు దేశంలోని వివిధ రకాల సంఘాలకు ను మధ్య అనుసంధానమైన ఒకే దర్శనాన్ని కట్టాలి. నేను దర్శనపు పునాది అని ఎందుకు అన్నాను అంటే. ఇది కేవలము గట్టి భాగస్వామ్యాన్ని ఏర్పరచుటకు మాత్రమే కాదు గాని అది ప్రాముఖ్యమైన అంశమునకు నడిపిస్తుంది. మందిరాల నిర్మాణం కోసం, కాపరుల సహాయార్ధం ప్రాశ్చాత్యదేశాల నుండి వనరులు పంపించబడుతున్నప్పుడు నేను దేవుని రాజ్య విస్తరణను అర్ధంచేసుకుంటాను. ఆ చరిత్ర మనకు ప్రమాదాలను గూర్చిన హెచ్చరికలనిస్తుంది. నిజమైన భాగస్వామ్యం వారి ప్రాంతంలో మరి యేతర భాగస్వాములు జరిగించని దాని కంటే పెద్దదానిని ప్రారంభించి, ముగించాలి. దీని విషయంలో మరిన్ని ఆలోచనల కొరకు అనుసంధాన వారధులను కట్టబడుటను గూర్చి ఒక వ్యాసము వ్రాయుమని నన్నడిగారు.

21వ శతాబ్దపు భాగస్వామ్యం ఒక ప్రదేశం కొరకు, లేక ఒక గుంపు ప్రజల కొరకు ఈ సంయుక్త దర్శనంతో ప్రారంభించబడింది. అనేక మంది మిషనరీలను పంపుటకు చురుకుగా సహకరించుకుంటూ పని చేశారు. ఉక్రెయిన్ లో నున్న సంఘంలోనికి ఈ భావన రావాలని, రష్యా మాట్లాడు దేశాలలోనికి సువార్తను తీసికొని వెళ్ళుటకు ఆత్మ చేత వాడబడుటకు వారికి మనస్సుండాలను సూచనైయుంది. ఇతర సంఘాలు మిషనరీలను పంపించకూడదని దానర్ధం

కాదు గాని, దేవుని సేవా మొదటి క్రమము కొనసాగుతూ కృపా సువార్తను చెబుతూ వుంటే, దీనిని ప్రభావంతంగా జరిగించుటకు బలమైన భాగస్వామి యుండుంటే ఈ సువార్త కార్యము మొదటి విధానంలోనే కొనసాగాలి.

ఇతర దేశాల నుండి వచ్చిన ఇలాంటి మిషనరీలు గతంలో మిషనరీల కంటే చాలా తేడాగా వున్నవారు. ముందు కార్యాచరణ జరిగించిన వారిని కలిగియుండి ఇతరులను ఈ ఉద్దేశ్యంలోనికి నడిపించు అనుభవజ్ఞులైన నాయకులను కలిగి యుండాలి.

ఇతరులతో కలసి పని చేయుట ద్వారా రెండవ ఉపయోగమేమిటంటే వారిలోని కొన్ని విధానాలను తెలసికొని మనకనుగుణంగా మరల్చుకొని మన సంఘం మరింత లేఖనానుసారముగా నుండునట్లు చేయగలం. ఇది దుష్ప్రభావము చూపుటం అరుదుగా మాత్రమే జరుగుతుంది. చైనాలోనున్న సంఘం గాని, లాటిన్ అమెరికాలోని సంఘంగాని, ఆఫ్రికాలోని సంఘంగాని దేవుడు తన సంఘం చేయునట్లు రూపించిన దానిని ప్రభావవంతముగా చేస్తూవుంటే మనం చురుకుగా వాటిలోని రహస్యాలను వెదకాలి. లోతైన వేదాంతమంటూ లేక లేఖనానుసారమైన అధికారమంటూ చెప్పుకునే వాదనలు కాల్చబడవలసిన గడ్డి వంటివి. ఈ దేశాల నుండి వందలకొలది వేలకొలది సంఘనాయకులు వేదాంత విద్యను నభ్యసించినవారు కాని సంఘనాయకులగా వారి విజయం అంతంతమాత్రమే. వారు దేవునికి విరోధమైన సాంస్కృతిక వ్యతిరేకతను ఎదురొన్నారు. సువార్త విషయంలో ఆసక్తి క్షీణిస్తున్న ఈ రోజుల్లో, మన తోటి ఉద్యోగస్తుల మధ్య సువార్త ప్రభావమును చూపలేక పోతున్న ఈ రోజుల్లో, సంఘ నాయకత్వంలో నున్న నైతికత విలువలు విఫలమైపోతున్న ఈ రోజుల్లో మనం నేర్చుకుంటున్న సువార్తికుని పాత్రను చేపట్టాలి.

అప్పుడప్పుడు నేను ఒకవేళ ఉక్రెయిన్ లో నున్న బాప్టిస్టు సంఘం, పెంతెకొస్తు సంఘం, ఆస్ట్రేలియాలో. యునైటెడ్ కింగ్డమ్లో, అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో బాప్టిస్టు సంఘ భాగస్తులు, పెంతెకొస్తు సంఘ భాగస్తులు వుండాలని కోరుకొంటే ఎలా వుంటుందాయని కలలు కంటూ వుంటాను. అలాగున జరుగునట్లు పనిచేయు ప్రజల కోసం, ఆర్థిక పరిస్థితుల కోసం, శిక్షణా తరగతుల కోసం ప్రణాళిక చేసుకోవాలి. అలాంటి భాగస్వామ్య సువార్తీకరణ రాబోయే రెండు దశాబ్దాలలో రష్యా మాట్లాడే దేశాన్ని మారుస్తుందనుటలో మనకు ఏమైనా సందేహం వుందా?

మీరు నేను స్థానిక సంఘానికి మరొక స్థానిక సంఘానికి మధ్య భాగస్వామ్యాన్ని గూర్చి మాట్లాడుటలేదని గమనించాలి.నేను అలా చెప్పుటకు అనేక కారణాలున్నాయి. మొదట నేను ఒకానొకరోజు సంఘ సంపూర్ణత యొక్క గొప్పతనం చాటింపబడే దినమొకటి వుందని నమ్ముతాను, అయితే స్థానిక సంఘాల మధ్య భాగస్వామ్యం అలా చాటదు. దాని నుండి సంఘం మనం ఊహించు దాని కంటే పెద్దదేనని నేర్చుకోవల్సియుంది. ఈ అంశం విషయంలో అమెరికా స్వాతంత్ర్యాన్ని విమర్శించాల్సి యుంది. లేఖనపు సత్యాన్ని మాత్రమే గ్రహించ లేక పోవడం కాదు కాని కొనసాగుతున్న పరిశుద్ధాత్ముని పరిచర్యకు సహకరించు విషయంలో దేవుడు మనకిచ్చిన వనరులను వుపయోగించుకోలేక పోవడం చాలా విచారకరమైన విషయం. దేవుడు మనము ఎక్కువ ప్రాధాన్యత చూపు డినామినేషనల్ విభేదాల వలయాన్ని నుండి ప్రజలను కాపాడును గాక.

నేను అలా చెప్పుటకు రెండవ కారణమేమిటంటే అసలు సువార్తీకరణ ముఖ్య గురి సర్వ దేశాన్ని, సర్వ ప్రజలను సాధించుటైయుంది యిది జరిగించడం స్థానిక సంఘాల ద్వారా జరుగదు. ఇలా మాట్లాడుతున్నాను గనుక స్థానిక సంఘాలు సువార్తీకరణలో పాల్గొనకూడదని చెప్పుటలేదు. అయితే మనమనుకొను గురి సాధించాలంటే డినామినేషన్ డినామినేషన్ మధ్య భాగస్వామ్యం వలననే జరుగుతుంది. అది ఎంతో బలవర్ధక మవుంతుంది.

నా రెండవ సలహా ఏమిటంటే మనం ఎఫెసీ 4వ అధ్యాయంలో ఉత్తమమైనదిగా కనుగొనిన నాయకత్వం ఇతర దేశాల నాయకత్వంలోనూ వుండాలి. ఇది పైన చెప్పబడిన పేరాగ్రాఫ్లలో సూచింపబడినది. ఎఫెసీ 4వ

అధ్యాయంలోని నాయకత్వాన్ని కలిగియుండుట వలన ఆశ్చర్యకరమైన విషయాలు చూస్తామని నాకు తెలుసు. నేను సూచించేదేమిటంటే వుండవులసిన కార్యనిర్వహణవిషయంలో యేసు తన సంఘానికి ఇచ్చిన వరములు కల్గిన వారిని ఎఫెసీ 4:11లో జాబిత యివ్వబడింది. నా అవగాహనను బట్టివారు: 1.అపొస్తలులు - విస్తరణకు 2. ప్రవక్తలు- సరిచేయుటకు 3. సువార్తికులు-విశాలపరుచుటకు 4. కాపరులు- కనికరించుటకు 5. బోధకుడు - సత్యం కొరకు.

అపొస్తలుల కార్యముల గ్రంధములో మనం చదివిన రీతిగానే వరములను గ్రహింపబడిన వ్యక్తుల మధ్య సంఘీభావము సహకారము గత 2000 సంవత్సరములలో సందర్భానుసారంగా చూస్తూనే వున్నాం. ఈ దినములలో ప్రాశ్చాత్యదేశాలలో దీనిని చూడలేం అను వాస్తవం కేవలం వారి తప్పిదమే. ఆత్మదేవుడు అంతియొకయలో నుండి నాయకత్వమును వేరుపరచాలనుకున్నప్పుడు క్రీస్తు సంఘానికి ఇచ్చిన వరముతోనే తన కార్యాన్ని జరిగించాడు. నాకు ఆశ్చర్యం కలిగించిన విషయమేమిటంటే ఆయన ఎవరిని వేరుపరచలేదు కాని దాదాపు నాయకత్వంలో పేరుపొందిన వారిలో 40 శాతం మందికి స్వేచ్ఛనిచ్చాడు. అపొస్తలుల కార్యములు 13వ అధ్యాయము చూడండి. ప్రాశ్చాత్య దేశాలలోని సంఘనాయకత్వం ఎంతో సరిచేయబడి వారిని ప్రపంచంలోని ఇతరదేశాలకు సువార్త కొరకు పంపించాల్సివుంది. కాని దీని కంటే మరేది ప్రాముఖ్యమైన విషయం లేదు, మేము క్రొత్తగా నేర్చుకొనుచున్నవారిని పంపుట లేదు కాని ఎఫెసీ 4:11లో వ్రాయబడినట్లు అనుభవజ్ఞులైన వారిని పంపుతున్నాము.

మూడవది, ఆ ప్రాశ్చాత్య ప్రాంతంలో నివాసముంటున్న వారి మధ్య సంఘములను స్థాపించుటకు వారి నాయకత్వంలోనున్న మంచి పరిస్థితులను కలగలుపుకొని పనిచేయుటకు ప్రయత్నించాలి. అమెరికాలో నున్న ఎన్నో సంఘాలు, డినామినేషన్లు ఇప్పటికే దీనిని చేసి విజయాన్ని సాధిస్తున్నారు. అయితే ఇంకను అధిక శాతం ఉద్దేశపూర్వకంగా జరగాలి. అయితే దీని వలన ప్రమాదమేమిటంటే అనేక సంఘాలను నిర్మించుట వలన అనేక డినామినేషన్లు ఎదుర్కొంటున్నట్లు ఆర్ధిక ఇబ్బందులను తప్పించుకోవడం కష్టం. కనుక ఇది చేయుటకు సరియైనదిగా కన్పించకపోవచ్చు. కాని జీవన్మరణాలు ఆత్మ దేవునివి. మనమందరము బ్రదికి దేవుని కృపాకధనాలనుతెలుపుటకు జీవిస్తున్నాము. మన వనరులతో దేవుడు కలిగియున్న పనినిమిత్తమై మనం ఆయనకు లోబడుతూ వాటిని దేవునికివ్వాలి

నాలుగు, మనం ఎలా చేస్తున్నామో, ఏం చేస్తున్నామో విమర్శింపబడునట్లును, అందువలన దేవుడు మనకిచ్చిన పనిని మరింత ప్రభావవంతముగా నిర్వర్తించునట్లు సమిష్టిగా నుండుటకు ప్రయత్నించాలి. నా ఆలోచన ప్రకారం ప్రాశ్చాత్య దేశాలలోని సంఘాలు వారు మరింత సరిచేయబడునట్లు ప్రపంచ నలుమూలల నుండి సలహాలను వెదుకుతుంటారు. వారు మనం గ్రహించినదాని కంటే ఎక్కువ గ్రహిస్తున్నారు.

పరిశుద్ధాత్మ దేవుడు ఈ దినాలలో గత 2000ల సంవత్సరాల సంఘ చరిత్రలో లేని విధంగా ప్రపంచమంతా గొప్ప సువార్త పంటను అనుగ్రహిస్తున్నాడు. ఇది కోత కాలము. దేవుడు ఆయన సంఘము తన దేశములో, ఇతర దేశాలలో కూడా ఆయనకు సంపూర్ణ సహకారాన్ని అందించునట్లు అనుగ్రహించును గాక,

**డ్వైట్ స్మిత్**